
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం : fb.com/vaartha

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

17-1-2025 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 349 పేజీలు: 14 వెల: 6.50




2లో భారీ ఎన్‌కౌంటర్

19 మంది మృతి

మృతుల్లో పలువురు మావోయిస్టు అగ్రనేతలు

8వ వేతన సంఘానికి కేంద్రం

# గ్రీన్‌సిగ్నల్



## త్వరలో చైర్మన్ నియామకం: కేబినెట్ నిర్ణయం

## ఉద్యోగుల జీతాలు, పెన్షన్లు భారీగా పెరిగే అవకాశం

**న్యూఢిల్లీ, జనవరి 16:** బడ్జెట్‌కు ముందే కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎగిరి గంతేసే న్యూస్ చెప్పింది. గురువారం జరిగిన కేంద్రమంత్రివర్గ భేటీలో 8వ వేతన సంఘం ఏర్పాటుకు ఆమోదం తెలిపారు. కేంద్ర ఉద్యోగులు, పెన్షనర్ల కరవు భత్యం 53 శాతానికి పెరిగిన తరుణంలో ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఎనిమిదో వేతన సంఘాన్ని ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకుంది. 8వ వేతన సంఘం ఎప్పుడు వేస్తారా.. అని కేంద్ర ఉద్యోగులు, పెన్షనర్లు చాలాకాలంగా ఎదురు చూస్తున్నారు. ఎట్టకేలకు దీనిపై మోడీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త వేతన సంఘం అమలుకు సంబంధించి పార్లమెంట్‌లో ప్రశ్నలు అడిగినప్పుడల్లా ప్రభుత్వం అలాంటి ప్రతిపాదనలేమీ లేవని చెబుతూ వచ్చిన ప్రభుత్వం.. ఇప్పుడు హఠాత్తుగా 8వ వేతన సంఘాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది.

గురువారం ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఇందులో కొత్త వేతన సంఘంఏర్పాటుకు సమావేశంలో నిర్ణయం తీసు కున్నట్లు మంత్రి తెలిపారు. కమిషన్ >>2

# ఇక జోరుగా ఆర్థిక వృద్ధి

### 2047నాటికి రాష్ట్రాన్ని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యం

### విద్యుత్ రంగంలో భారీ సంస్కరణలు

### గేమ్ ఛేంజర్‌గా మారనున్న 'పి-4': సిఎం చంద్రబాబు

**విజయవాడ,జనవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ మార్చడమే తన లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు పునరుద్ఘాటించారు.ప్రస్తుతం రూ.2.6లక్షలుగా ఉన్న తలసరి ఆదాయం, అప్పటికి రూ.58.14లక్షలు అవుతుందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయ్యిందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఎపిజిఎస్డిపి ఫస్ట్ అడ్వాన్స్ ఎస్టిమెట్ 2024- 25పై సిఎం మీడియాతో పవర్ పాయింట్ ప్రజంటేషన్ చేస్తూ మాట్లాడారు. గత ప్రభుత్వ హయంలో అమరావతిని భ్రష్టుపట్టించారన్నారు వైసీపీ ప్రభుత్వ హయాంలో అమరావతి, పోలవరం నిర్మాణం ఆగిపోయాయన్నారు.

90లలో వచ్చిన ఆర్థిక, ఐటీ సంస్కరణలు అందిపుచ్చుకున్నామని వ్యాఖ్యానించారు. వాటిని ఆచరించి రెండో దశ సంస్కరణలు అమలు చేశామన్నారు. విద్యుత్, ఓపెన్ స్కై పాలసి, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు ఇలా వేర్వేరు మోలిక సదుపాయాలకు శ్రీకారం చుట్టామని తెలిపారు. వీటన్నిటి వల్లే సంపద వచ్చింది, ఆదాయం పెరిగిందని గుర్తు చేశారు. పాలనలో టెక్నాలజీని సమన్వయం చేశామన్న సిఎం ఇప్పుడు ఐటీ ప్రజలను అగ్రపథాన నిలుపుతోందని తెలిపారు. సంపద సృష్టిస్తాం, ఆదాయం పెంచుతామని చంద్రబాబు అన్నారు. అభివృద్ధి వల్ల సంపద వచ్చి ప్రభుత్వ ఆదాయం పెరుగుతుందని, ఆదాయం పెరిగితే పథకాల ద్వారా పేదరికం నిర్మూలించవచ్చని తెలిపారు.ఈ లక్ష్యంతోనే తమ ప్రభుత్వం విద్యుత్, ఓపెన్ స్కై పాలసి, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు ఇలా వేర్వేరు మోలిక సదుపాయాలకు శ్రీకారం చుట్టామని తెలిపారు. పాలనలో టెక్నాలజీని సమన్వయం చేశామన్న సిఎం ఇప్పుడు ఐటీ ప్రజలను అగ్రపథాన నిలుపుతోందని తెలిపారు. సంపద సృష్టిస్తాం, ఆదాయం >>2



# ఉపగ్రహాల అనుసంధానం సక్సెస్



రోదశీలో రెండు ఉపగ్రహాల అనుసంధానం దృశ్యం

## శ్రీహరికోటలో మూడో లాంచ్‌ప్యాడ్‌కు కేంద్రం ఆమోదం

## రూ. 3985 కోట్లతో నిర్మాణం

**శ్రీహరికోట (తడ), జనవరి 16 ప్రభాతవార్త:** గగనతలంలో మరోసారి ఇస్రో గేమ్ ఛేంజర్ అయింది. ఒకేరోజు భారత జాతి మొత్తాన్ని ప్రపంచం తమ వైపు తిప్పుకునేలా చేసింది. గత నెల 30వ తేదీన శ్రీహరికోట నుంచి ప్రయోగించిన పిఎస్ఎల్‌వి-సి60 రాకెట్ రెండు ఉపగ్రహాలను రోదశిలోకి ప్రవేశపెట్టింది. వాటి అనుసంధాన ప్రక్రియ కొంత ఆలస్యమైనప్పటికీ గురువారం దిగ్విజయంగా ఆ ఘట్టాన్ని మన శాస్త్రవేత్తలు పూర్తి చేశారు. మూడురోజుల ముందే ఇస్రో నూతన సారధిగా బాధ్యతలు >>2

## నేడు మంత్రివర్గ సమావేశం

**విజయవాడ,జనవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నేడు ఏపీ కేబినెట్ భేటీ జరగనుంది. రేపు ఉదయం 11 గంటలకు క్యాబినెట్ సమావేశం ప్రారంభమవుతుంది. అయితే ఈ కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలను తీసుకోవాలని నిర్ణయించినట్లు సమాచారం. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం పైన భేటీలో చర్చించనున్నట్లు తెలుస్తుంది. రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన నాటి నుండి చెబుతున్న >>2

## విశాఖ స్టీల్‌కు కేంద్రం

# భారీ ప్యాకేజి!

### రూ. 11,500 కోట్ల ఆర్థిక సాయానికి కేబినెట్ ఆమోదం

**విశాఖపట్నం జనవరి 16 ప్రభాతవార్త:** విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ పునరుద్ధరణకు కేంద్ర ప్రభుత్వం రూ.11,500 కోట్ల ఆర్థిక ప్యాకేజి ప్రకటిస్తూ కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ప్యాకేజి నిధుల రూపంలో కాకుండా, సాంకేతిక సహాయంగా అందించనుందని తెలుస్తోంది. ప్రస్తుతం ప్లాంట్‌లో మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌లు ఉన్నప్పటికీ, ఆర్థిక ఇబ్బందుల కారణంగా రెండే పనిచేస్తున్నాయి. ఈ పరిస్థితిని మెరుగుపరిచేందుకు, కొత్తగా మూడు ఎలక్ట్రిక్ ఆర్క్ ఫర్నేసులు ఏర్పాటు చేయాలని కేంద్రం యోచిస్తోంది. ఒక్కో ఫర్నేస్ ఏర్పాటుకు సుమారు రూ.2,500 నుండి రూ.3,000 కోట్లు ఖర్చవుతుందని అంచనా. మొత్తం రూ.7,500 కోట్ల వ్యయంతో ఈప్రాజెక్టును చేపట్టనున్నారు. ఈ ప్రతిపాదన ప్రకారం, ఉత్పత్తి సామ >>2




17-01pg2exHMNWJQE.qxd:17-01pg2exHMNWJQE.qxd 1/1/02 7:04 AM Page 1





గురువారం ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళా సందర్భంగా భారీ స్థాయిలో జరిగిన భక్తుల పుణ్యస్నానాల దృశ్యం

# ఇక జోరుగా ఆర్థిక వృద్ధి

>> పెంచుతామని చంద్రబాబు అన్నారు. అభివృద్ధి వల్ల సంపద వచ్చి ప్రభుత్వ ఆదాయం పెరుగుతుందని, ఆదాయం పెరిగితే పథకాల ద్వారా పేదరికం నిర్మూలించవచ్చని తెలిపారు.

టిడిపి పాలనలో 13.5 శాతం గ్రోత్ ఉంది.. ఇకపై ఈ గ్రోత్ రేట్ 15 శాతం పెంచాలని చూస్తున్నాం. 2047 నాటికి ఈ వృద్ధి సాధిస్తే 58 లక్షల14 వేలు 916 కోట్ల తలసరి ఆధాయం సాధిస్తాం. ఏపీ నుంచి అమెరికా వెళ్లిన వారు అక్కడి వారి కన్నా ఎక్కువ సంపాదిస్తున్నారు. ఆ ఎన్విరాన్మెంట్ ఇక్కడ కూడా కల్పిస్తే మన ఆదాయం కూడా భారీగా పెరుగుతుంది. వృద్ధిరేటును డబుల్ చేస్తే నాలుగున్నర రెట్లు ఆదాయం పెరిగిపోతుంది. గత ఏడాది కంటే ఈ ఏడు 4.03 శాతం వృద్ధి రేటు పెరిగింది. 1 శాతం ఆదాయం పెరిగితే ఏటికేడు ఆధాయంలో పెరుగుదల వస్తుంది. ఈ ఏడాది గ్రోత్ రేటు 12. 94శాతం పెరిగింది. రాష్ట్ర సొంత ఆదాయం, అటు ఎఫ్ఆర్‌బీఎం కూడా ఇలా వెళితే భారిగా పెరుగుతుంది. ఈ వృద్ధి రేటు సాధించకపోతే అప్పు చేయాలి అప్పుడు డెట్ ట్రాప్‌లోకి వెళ్లిపోతాం. ఆదాయం పెరిగితేనే ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి. గత ఏడాది వృద్ధి రేటు 8.20 ఉంటే ఇప్పుడు 12.94 శాతంకు చేరింది. ఆల్ ఇండియా గ్రోత్ కంటే 3.24 శాతం అధనంగా గ్రో అయ్యాయి. 2019-24 కాలంలో పర్ క్యాపిటా ఇన్ కం కూడా పడిపోయింది.స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ 2047 ద్వారా రాష్ట్ర ప్రగతికి ప్రణాళికలు చేశామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రతీ వ్యక్తి, వారి కుటుంబం అన్న స్థాయిలో పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. సామాజిక సంక్షేమం కోసం పెన్షన్లు పెంచి ఇస్తున్నామని గుర్తు చేసారు. కుటుంబ వ్యవస్థ భారత్‌లో బలంగా ఉందన్న ముఖ్యమంత్రి ప్రతీ ఇంటినీ జియో ట్యాగింగ్ చేయడంతో పాటు ప్రతీ వ్యక్తిని అనుసంధానం చేస్తున్నామని తెలిపారు స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ 2047 ద్వారా రాష్ట్ర ప్రగతికి ప్రణాళికలు చేశామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రతీ వ్యక్తి, వారి కుటుంబం అన్న స్థాయిలో పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. సామాజిక సంక్షేమం కోసం పెన్షన్లు పెంచి ఇస్తున్నామని గుర్తు చేసారు. కుటుంబ వ్యవస్థ భారత్‌లో బలంగా ఉందన్న ముఖ్యమంత్రి ప్రతీ ఇంటినీ జియో ట్యాగింగ్ చేయడంతో పాటు ప్రతీ వ్యక్తిని అనుసంధానం చేస్తున్నామని తెలిపారు.ప్రతీ వ్యక్తి , కుటుంబం, సమాజం ఆనందంగా ఉండాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. అందుకే పి4 విధానం అమలు చేయాలని నిర్ణయించామన్నారు. పి4 ఒక గేమ్ ఛేంజర్ అవుతోందని పేర్కొన్నారు. గతంలో పి3 సంపద సృష్టికి ఉపయోగపడిందని గుర్తు చేసారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి పెరిగిందన్నారు. ప్రతీ అంశంలోనూ ప్రజలను భాగస్వాములను చేస్తామని తెలిపారు.

స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్‌కు 16 లక్షల మంది స్పందించారని జాతీయ విజన్ డాక్యుమెంట్‌కు కూడా అన్ని స్పందనలు రాలేదన్నారు. దాని ఆధారంగానే 10 సూత్రాలు రూపొందించామని తెలిపారు. ఎపికి పోలవరం జీవనాడి అని.. కానీ వైసీపీ హయాంలో పోలవరాన్ని గోదావరిలో కలిపేశారని మండిపడ్డారు. గత పాలకులు రాష్ట్రంలో ఎవరికీ స్వేచ్ఛ లేకుండా చేశారన్నారు. రాష్ట్రంలో వైసీపీ హయాంలో వ్యవస్థలను భ్రష్టు పట్టించారని విమర్శించారు. రాష్ట్రానికి రావాలంటే భయపడ్డారన్నారు. పారిశ్రామిక వేత్తలను కూడా భయపెట్టారని తెలిపారు. సంపద సృష్టించి, ఆదాయాన్ని పెంచుతామని.. ఆదాయం పెరిగితే పేదవాళ్లకు సంక్షేమ పథకాలను అమలు చేసి పెద్దవాళ్లను పైకి తీసుకురావచ్చని చెప్పుకొచ్చారు. అప్పట్లో ఆర్థిక సంస్కరణలు ఫలితాలను ఇచ్చాయన్నారు. తాను వాటిని మనసా వాచా నమ్మానన్నారు. విద్యుత్ సంస్కరణలు తీసుకువచ్చి వెలుగులు పెంచానని.. కానీ తాను అధికారాన్ని కోల్పోయానని తెలిపారు. ఐటీని తీసుకువచ్చానని.. ఈరోజు ఐటీ అనేక కుటుంబాల్లో జీవనోపాధి కలిపించిందన్నారు. హైదరాబాద్.. ఇండియాలో నెంబర్ 1 అయ్యి తెలంగాణకు బ్యాక్ బోన్‌గా మారిందని.. తెలంగాణకు హైదరాబాద్ ద్వారా అత్యధిక తలసరి ఆదాయం వస్తుందన్నారు. ఐటీ తిండి పెడుతుందా అని చాలా మంది ఎగతాళి చేశారని.. ఐటీ ఇప్పుడు ఎక్కడికో తీసుకెళ్తోందన్నారు. ఆర్థిక సంస్కరణలు అప్పట్లో వేరే మార్గం లేకుండా చేశారని.. అయితే రెండో తరం సంస్కరణలను తాను మొదలుపెట్టినట్లు తెలిపారు. పవర్ సెక్టార్ రిఫార్మ్స్, విమానాశ్రయాలకు ఓపెన్ స్కై పాలసీ, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు, రోడ్లకు శ్రీకారం చుట్టామన్నారు. నెల్లూరు నుంచి చెన్నైకి తరువాత గోల్డెన్ క్వార్డలైటర్‌లు వచ్చాయని... సంపద వచ్చింది ఆదాయం పెరిగిందని తెలిపారు. నేను పెన్షన్ పెంచాను.. దీని వలన వారిని చూసేందుకు పిల్లలు ముందుకు వస్తున్నారు. మనుషులను మనుషులుగా ట్రీట్ చేస్తున్నారు. కుటుంబ సభ్యులను అందరినీ కనెక్ట్ చేస్తున్నాను. ఇల్లు అన్నింటికీ జియో ట్యాగింగ్ చేయిస్తున్నాను. ఎందుకంటే ఇవన్నీ కూడా ప్రభుత్వ కార్యక్రమాల అమలు కోసమే. పి4 అనేది ఒక గేమ్ చేంజర్‌గా మారుతుంది. సమాజంలో ఆర్థికంగా స్థిరపడిన వారు అట్టడుగు స్థాయి ఉన్నవారిని పైకి తీసుకురావాల్సి ఉంటుంది. ఇందుకోసం జీఎస్‌డీపీ ముఖ్యం. నేను అనుకున్న లక్ష్యానికి భవిష్యత్తులో రీచ్ అవుతాము. మేము తయారు చేసిన విజన్ డాక్యుమెంట్‌పై 16 లక్షల మంది తమ అభిప్రాయాలను ఇచ్చారు. చివరకు కేంద్రం వికసిత భారత్‌కు కూడా అన్ని అభిప్రాయాలు రాలేద్దు అని ముఖ్యమంత్రి అన్నారు.

తలసరి ఆదాయం 58 లక్షల కోట్ల మేర పెరిగే అవకాశం ఉంది. ప్రజలకు ఇవన్నీ అర్థం కాకపోయినా వారి జీవన ప్రమాణాలతో ముడిపడి ఉన్న అంశం ఇది అని సిఎం పేర్కొన్నారు. ప్రస్తుతం జీఎస్డీపీ రూ. 16,06,109 కోట్లుగా ఉంది.. 12.94 శాతం వృద్ధిరేటు ఉంది. 2014-19 మధ్య 13.5 శాతం వృద్ధి రేటు నమోదు అయ్యింది. 2019-24 మధ్య అది 10.93 శాతానికి మాత్రమే పరిమితం అయిందని సిఎం చంద్రబాబు తెలిపారు. జాతీయ వృద్ధి రేటుతో పోలిస్తే ఎపి వృద్ధి రేటు 2.8 శాతం ఎక్కువగా నమోదు అయిందన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రస్తుత ధరల ప్రకారం 3,169 డాలర్ల తలసరి ఆదాయం ఉందని చెప్పారు. ప్రస్తుత ధరల్లో 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.2,68,653 తలసరి ఆదాయం నమోదు అయిందన్నారు. ప్రస్తుతం వ్యవసాయ రంగంలో 15.86 వృద్ధి నమోదు అయ్యింది. ఆక్వా కల్చర్ రంగంలోనూ ఎక్కువ వృద్ధి నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. దేశంలో జనాభా తగ్గుతోంది. సౌత్ ఇండియా జనాభాలో డేంజర్ జోన్‌లో ఉంది. సంపద కాదు జనాభాను కూడా సృష్టించాలన్నారు. సంపదతో పాటు జనాభా సృష్టి జరగాలని సీఎం పేర్కొన్నారు.

# కేంద్రం గ్రీన్‌సిగ్నల్

>> చైర్మన్‌ను త్వరలోనే నియమిస్తామన్నారు. ఈ కమిషన్ వచ్చే యేడాది అంటే 2026 నాటికి తన నివేదికను సమర్పిస్తుందని తెలిపారు.

**2016లో అమల్లోకి వచ్చిన 7వ వేతన సంఘం..**

పే కమిషన్ చరిత్రను పరిశీలిస్తే.. 7వ వేతన సంఘం కంటే ముందు ప్రతి 10 సంవతర్సాలకు ఒకసారి 4వ,5వ, 6వ వేతన కమిషన్‌ల కాలవ్యవధి సమానంగా 10 సంవత్సరాలు ఉండేది. ప్రస్తుతం అమలులో ఉన్న 7వ వేతన సంఘం.. 2016లో అమలులోకి వచ్చింది. 2025 డిసెంబరుతో 10 సంవత్సరాలు పూర్తవుతుంది. అయితే ఈ గడువు కంటే ముందే.. ప్రభుత్వం ఎనిమిదో వేతన సంఘాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది.

**కొత్త పే కమిషన్‌లో కనీస వేతనం ఎంత..?**

8వ వేతన సంఘం అమల్లోకి వచ్చిన తర్వాత కేంద్ర ఉద్యోగుల జీతాలు భారీగా పెరిగే అకాశం ఉంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ కనీసం 2.86గా నిర్ణయించే అవకాశం ఉంటుందట. ఇదే జరిగితే, ఉద్యోగులు కనీస బేసిక్ జీతంలో పెరుగుదల భారీగా ఉంటుంది. అంటే కనీసం.. రూ. 51,480 ఉండొచ్చు. ప్రస్తుతం కనీస మూల వేతనం రూ. 18,000 ఉంది. దీంతోపాటు.. పెన్షనర్ల కనీస పెన్షన్ ప్రస్తుతం ఉన్న రూ. 9,000 నుంచి రూ. 25,740 కి పెరిగే అవకాశం ఉంది. కేంద్ర ఉద్యోగుల వేతనాన్ని నిర్ణయించడంలో ఈ ఫిట్‌మెంట్ అంశం కీలక పోషిస్తుండడం గమనార్హం. 7వ వేతన సంఘం లెక్కలను పరిశీలిస్తే, ఉద్యోగులకు అందే అన్ని అలవెన్సులు కాకుండా బేసిక్ జీతం, ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ ఆధారంగా వారికి అందే మొత్తం జీతం నిర్ణయించబడుతుంది.

**7వ వేతన సంఘం అమలు వల్లే..**

2016 జనవరి నుంచి నరేంద్రమోడీ నేతృత్వంలోని ప్రభుత్వం 6వ వేతన సంఘం సిఫార్సులకు బదులు 7వ వేతన సంఘం సిఫారసులను అమలులోకి తెచ్చింది. ప్రభుత్వ ఉద్యోగులకు 7వ వేతన సంఘం కింద 2.57 ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ వర్తించబడింది. ఫలితంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల బేసిక్ శాలరీ 2.57తో గుణించబడుతుంది. ఇది ఉద్యోగుల ప్రాథమిక వేతనంలో 2.57 శాతం పెరుగుదలకు సమానం. మునుపటి పే కమిషన్‌లో ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ 1.86. ఇది ప్రభుత్వ ఉద్యోగుల మూల వేతనంలో 1.86 శాతం పెరుగుదల ఉంది.

# భారీ ప్యాకేజి!

>> ర్థ్యాన్ని పెంచి, అంతర్జాతీయ మార్కెట్లో నాణ్యమైన ఉక్కును ఎగుమతి చేయాలనే లక్ష్యం ఉంది. ఇప్పటికే సిఎం చంద్రబాబు నాయుడు ప్రధాని నరేంద్ర మోడీతో భేటీ అయ్యి, స్టీల్ ప్లాంట్‌కు ఆర్థిక సహాయం కోరిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్రం శుక్రవారం అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉంది. అయితే, కార్మిక సంఘాలు, స్థానిక ప్రజలు ఈ ప్యాకేజిపై మిశ్రమ స్పందన వ్యక్తం చేస్తున్నారు. ప్లాంట్‌కు ఇది కొత్త ఊపిరి ఇస్తుందనేవారి కంటే, దీని వల్ల ప్రైవేటీకరణకు మార్గం సుగమమవుతుందేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నవారూ ఉన్నారు. ప్రధాని మోదీ విశాఖపట్నం పర్యటన సందర్భంగా ఈ ప్యాకేజీపై స్పష్టత రానున్నట్టు సమాచారం. ఈ నిర్ణయం ప్లాంట్ భవిష్యత్తుపై ఎంతవరకు ప్రభావం చూపుతుందో వేచి చూడాలి. దీనిపై స్టీల్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకుడు అయోధ్య రామ్ మాట్లాడుతూ, విశాఖ స్టీల్ ప్లాంటుకు ఆర్థిక సహకారం కాకుండా సేయిల్‌లో విలీనం చేయటం ఒకటే మార్గమని అన్నారు.

# కృష్ణా జలాల పంపిణీలో ఎపికి ఊరట

**విజయవాడ.జనవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా నదీ జలాల పంపిణీ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి భారీ ఊరట లభించింది. నీటి వాటాల పంపిణీపై కృష్ణా నదీ జలాల ట్రైబ్యునల్‌లో ఉపశమనం లభించింది. ఈ విషయంలో ఎపి వాద నలతో ట్రిబ్యునల్ ఏకీభవించింది. 2023 ఆర్డినెన్స్ ప్రకారం నీటి కేటాయింపులపై.. విడివిడిగా వాదనలు వినేందుకు ట్రిబ్యునల్ సమ్మతి తెలిపింది. ఫిబ్రవరి 19, 20, 21 తేదీల్లో మూడు రోజులపాటు.. రాష్ట్ర వాదనలు వినేందుకు ట్రిబ్యునల్ అంగీకారం తెలిపింది.

తొలుత విభజన చట్టంలోని సెక్షన్ 89 మేరకు.. ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులపై వాదనలు వినిపించారు. 811 టిఎంసిల్లో ఎపి వాటా 512 టిఎంసిలను కొనసాగించాలన్న ఎపి వాదనలు వినేందుకు ట్రిబ్యునల్ అనుమతి ఇచ్చింది. అయితే, ఈ మొత్తం నీటిలో తెలంగాణకు 299 టిఎంసిలు మాత్రమే దక్కుతాయని ఎపి వాదనలు వినిపించ నుంది.



న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ వద్ద సింగపూర్ అధ్యక్షుడు షణ్ముగరత్నం దంపతులకు స్వాగతం పలుకుతున్న రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ

# భారీ ఎన్‌కౌంటర్

## 19 మంది మృతి
## మృతుల్లో పలువురు మావోయిస్టు అగ్రనేతలు

**చర్ల, జనవరి16, ప్రభాతవార్త :** తెలంగాణ ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని బీజాపూర్ జిల్లా పూజరికాంకేర్ అటవీ ప్రాంతంలో గురువారం మావోయిస్టులకు భద్రతా బలగాల మధ్య హోరాహోరీ ఎదురుకాల్పులు జరిగాయి.ఈ ఎదురుకాల్పుల్లో 19 మంది మావోయిస్టులు మృతిచెందారు. తెలంగాణ సరిహద్దుకు కూత వేటు దూరంలో ఉన్న పూజరి కాంకేర్ అటవి ప్రాంతంలో మావోయిస్టులు సమావేశం అయ్యారన్న పక్కా సమాచారంతో చత్తీస్‌గఢ్ చెందిన డిఆర్జీ ఎస్టీఫ్ సిఆర్‌పిఎఫ్ కోబ్రా బలగాలు ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో మావోయిస్టుల రహస్య ప్రాంతాన్ని చుట్టు ముట్టిన బలగాలు వారి రాకను గమనించిన మావోలు తప్పించుకునే క్రమంలో భద్రతా బలగాలపై కాల్పులు జరిపారు.దీంతో భద్రతా బలగాలు సైతం కాల్పులకు దిగారు.ఇరువురి మద్య హోరాహోరీగా జరిగిన ఎదురుకాల్పుల్లో 19 మంది మావోయిస్టులు మృతిచెందగా మరి కొంత మంది గాయాలపాలైనట్లు తెలిసింది. గడిచిన నెలరోజుల వ్యవధిలో వరుసగా ఎన్ కౌంటర్లు చోటుచేసుకున్నాయి. ఏడాది కాలంలో భద్రతా బలగాలు జరిపిన దాడిలో సుమారు 220 మావోయిస్టులు మృతిచెందగా అనేక మంది లొంగిపోయారు. మావోయిజాకన్ని రెండేళ్లలో కూకటివేళ్లతో పెకిలి స్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చత్తీస్‌గఢ్ ముఖ్య మంత్రి విష్ణుదేవ్ సాయి ప్రకటించిన విధంగానే భద్రతా బలగాలు దండకారణ్యాన్ని జల్లెడ పడుతున్నాయి.ఏడాది కాలంగా మావోయిస్టులపై పట్టు సాదిస్తున్న బలగాలను ఎలాగైనా ఎదురుదెబ్బ తియ్యాలని భావించిన మావోలు ఐఇడి పేల్చి తొమ్మిది మందిని హాతమర్చారు.ఈ ఘటనలో ఎనిమిది మంది డిఆర్జీ బలగాలతో పాటు వాహన డ్రైవర్ మృతిచెందిన సంఘటన తెలిసిందే. మావోయిస్టు చర్యలకు ధీటుగా బదులిస్తామని చత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి ప్రకటించిన పదిరోజుల్లోనే పూజర్ కాంకేర్ అటవి ప్రాంతంలో గురువారం జరిగిన ఎదురు కాల్పుల్లో 19 మందిని హాతమర్చడం తీవ్ర చర్చంశనీయాంశం అయ్యింది.



# రేపు, ఎల్లుండి రాష్ట్రంలో అమిత్‌షా పర్యటన

**విజయవాడ,జనవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రెండు రోజుల పర్యటించను న్నారు. ఈ నిమిత్తం ఈ నెల 18వ తేదీన ఆయన విజయవాడ (గన్నవరం) విమానాశ్ర యానికి రాబోతున్నారని గురువారం బిజెపి ప్రకటించింది. ఈ పర్యటనలో భాగంగా అమిత్ షా 18వ తేదీ రాత్రి ఢిల్లీ నుంచి గన్నవరం విమానాశ్రయానికి చేరుకోను న్నారు. ఆ రోజు రాత్రి ఉండవల్లిలోని సిఎం చంద్రబాబు నివాసంలో భేటీ అవుతారని.. అనంతరం విజయవాడలోని హోటల్లో బస చేయనున్నారు. 19వ తేదీన కృష్ణా జిల్లా, గన్నవరం సమీపంలో నిర్మించిన ఎన్డీఆర్ఎఫ్, ఎన్ఐడిఎం ప్రాంగణాలను కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి ఆయన ప్రసంగించనున్నారు.

# పాకల సముద్రతీరంలో విషాదం
## సముద్ర స్నానానికి వెళ్లి ముగ్గురు మృతి
### ఒకరు గల్లంతు, ఒకరిని కాపాడిన మత్స్యకారులు

**సింగరాయకొండ,జనవరి 16,ప్రభాతవార్త:** సరదాగా స్నానం చేసేందుకు వెళ్లి ముగ్గురు మృతి చెంది ఒకరు గల్లంతై, ఒకరిని కాపాడిన సంఘటన గురువారం ఉదయం చోటు చేసుకుంది. స్థానికులు, మెరైన్ పోలీసులు తెలిసిన వివరాల మేరకు పొన్నలూరు మండలం , తిమ్మపాలెం గ్రామం శివన్న పాలెంకి చెందిన నోసిన జెస్సికా (15),నోసిన మాధవ (25),నెల్లూరు జిల్లా కందుకూరు మండలంకు చెందిన కల్లగుంటకు చెందిన కొండాబత్తిన యామిని (16)తో కలిసి సంక్రాంతి సంబరాలను ఘనంగా ముగించుకొని గురువారం ఉదయం సింగరాయకొండ మండల పరిధిలోని పాకల సముద్ర తీరంలో సముద్ర స్నానానికి బయలుదేరి వెళ్లారు. ఈ క్రమంలో సముద్రంలో అలలు తాకిడితో ఉత్సాహంగా మునిగే సమయంలో అలల ఉధృతి ఎక్కువ కావడంతో నలుగురు గల్లంతయ్యారు. వీరిలో ఒకరిని స్థానిక మత్స్యకారులు సహాయంతో కాపాడారు. వీరిలో ఇద్దరు మహిళలు,ఒక యువకుడి మృతదేహాలు ఒడ్డుకు చేరాయి. వీరిలో గల్లంతైన ఇంకో యువకుడు సింగరాయకొండ వడ్డిపాలెంకి చెందిన తమ్మిశెట్టి పవన్‌కకుమార్‌గా గుర్తించారు. ఈ గల్లంతైన యువకుడు కోసం మెరైన్ పోలీసులు స్థానిక మత్స్యకారుల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. మృతి చెందిన వారిలో పొన్నలూరు మండలం తిమ్మపాలెం పంచాయతీకి చెందిన జెస్సిక, నోసిన మాధవ, కొండాబత్తిన యామిని ఈ ముగ్గరుని ఒడ్డుకు చేర్చారు. ఈ ముగ్గరు ఒకే కుటుంబానికి చెందిన బంధువులుగా గుర్తించారు. సమాచారం తెలుసుకున్న సిఐ హాజరత్తయ్య సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి తక్షణ చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతి చెందిన ముగ్గురును పోస్టుమార్టం నిమిత్తం కందుకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. సముద్రంలో గల్లంతైన తమ్మిశెట్టి పవన్‌కుమార్ కుటుంబ సభ్యులు హైదరాబాదులో నివాసం ఉంటారు. సంక్రాంతి పండుగ సందర్భంగా సింగరాయకొండ పట్టణానికి వచ్చారు. తమ్మిశెట్టి అంకమ్మకు ఒక్కగానొక్క కుమారుడు పవన్‌కుమార్‌కు ఇటీవల ఉద్యోగం కూడా వచ్చిందని ఒక్కగానొక్క కుమారుడు సముద్రంలో గల్లంతు కావడంతో బోరున విలపిస్తున్నారు.

# అనుసంధానం సక్సెస్

>> చేపట్టిన నారాయణన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగింది. బుధవారం 3985 కోట్ల రూపాయలను శ్రీహరికోటలో మూడవ లాంచ్ ప్యాడ్‌కు కేటాయిస్తున్నట్లు కేంద్ర క్యాబినేట్ నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాజెక్టుతో భవిష్యత్‌లో అతి పెద్ద ఉపగ్రహాలను మన రాకెట్ల ద్వారా ప్రయోగించడానికి ఉపయోగం ఏర్పడుతుంది. ఇప్పటికే ఇక్కడ రెండు లాంచ్ ప్యాడ్లు ఉన్నాయి. భవిష్యత్ అవసరాల కోసం మూడవది ఏర్పాటు చేస్తున్నారు. సూళ్లూరుపేట, శ్రీహరికోటతో పాటు పరిసర ప్రాంతాల్లో ఉన్న ఇప్పటి నెల్లూరు, తిరుపతి జిల్లాలకు మరిన్ని ఉపాధి అవకాశాలు లభిస్తాయని, భారీ ప్రాజెక్టులు వస్తాయని నమ్ముతున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోటలోని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ సతీష్ ధావన్ స్పేస్ సెంటర్‌లో రూ.3,985 కోట్ల పెట్టుబడితో మూడో లాంచ్ ప్యాడ్ ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించారు. అంతరిక్ష మౌలిక సదుపాయాల్లో దేశానికి ఇది ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది. మొదటి, రెండో లాంచ్ ప్యాడ్లను పరిశీలిస్తే, ఈ రెండింటి కంటే ఇది చాలా ఎక్కువ సామర్థ్యాన్ని కలిగి ఉంది. కొత్త లాంచ్ ప్యాడ్ ఇస్రో నెక్స్ట్ జనరేషన్ లాంచ్ వెహికల్స్ కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీహరికోటలో ప్రయోగ మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం, రెండో లాంచ్ ప్యాడ్‌కు బ్యాకప్‌గా పనిచేయడం ఈ ప్రాజెక్ట్ లక్ష్యం. ఈ కొత్త లాంచ్ ప్యాడ్ భవిష్యత్తులో భారత మానవ అంతరిక్ష యాత్రలకు ఇస్రో సామర్థ్యాన్ని పెంచుతుందని, నాలుగేళ్లలో ఇది పూర్తవుతుందని ప్రభుత్వ ప్రకటన తెలిపింది. మూడో లాంచ్ ప్యాడ్ కేవలం నెక్స్ట్ జనరేషన్ లాంచ్ వెహికల్ (ఎన్‌జిఎల్‌వి) మాత్రమే కాకుండా సెమీ క్రయోజనిక్ స్టేజ్‌తో లాంచ్ వెహికల్ మార్క్ 3 (ఎల్వీఎం3) వాహనాలకు, అలాగే ఎన్జీఎల్వీ యొక్క స్కేల్‌అప్ కాన్ఫిగరేషన్లను సపోర్ట్ చేసేలా డిజైన్ చేయబడుతుంది. ఈ ప్రాజెక్టులో విస్తృతమైన పరిశ్రమ భాగస్వామ్యం ఉంటుంది. మునుపటి లాంచ్ ప్యాడ్లను ఏర్పాటు చేయడంలో ఇస్రో అనుభవాన్ని ఉపయోగించడం, ఇప్పటికే ఉన్న లాంచ్ కాంప్లెక్స్ సౌకర్యాలను గరిష్టంగా ఉపయోగించడం కూడా ఇందులో భాగం. ఇస్రో స్పాడెక్స్ మిషన్ ఇస్రో తన స్పేస్ డాకింగ్ ఎక్స్ పెరిమెంట్ (స్పాడెక్స్)లో భాగంగా ఉపగ్రహాల డాకింగ్‌ను విజయవంతంగా నిర్వహించింది. డాకింగ్ తరువాత రెండు ఉపగ్రహాలను నియంత్రించడం విజయవంతమైందని సంస్థ ధృవీకరించింది. అంతరిక్ష చరిత్రలో భారత్ పేరు మార్మోగిపోయింది. గుడ్ మార్నింగ్ ఇండియా ఇస్రో స్పాడెక్స్ మిషన్ చారిత్రాత్మక విజయాన్ని సాధించింది. ఈ క్షణాన్ని చూసినందుకు గర్వంగా ఉంద్ది అని ఎక్స్‌లో ఇస్రో తెలిపింది. దీంతో అమెరికా, రష్యా, చైనా తర్వాత శాటిలైట్ డాకింగ్ ను విజయవంతంగా నిర్వహించిన నాలుగో దేశంగా భారత్ అవతరించింది. శాటిలైట్ డాకింగ్ పీఎస్ఎల్వీ ద్వారా ప్రయోగించిన రెండు చిన్న వ్యోమనౌకలను ఉపయోగించి స్పేస్ డాకింగ్‌ను పూర్తి చేసింది. అత్యంత తక్కువ ఖర్చుతో కూడిన సాంకేతిక ప్రదర్శన స్పాడెక్స్ మిషన్ అని ఇస్రో తెలిపింది. అంతరిక్షంలో భాగస్వామ్య లక్ష్యాలను సాధించడానికి బహుళ రాకెట్ ప్రయోగాలు అవసరమయ్యే మిషన్లకు డాకింగ్ టెక్నాలజీ కీలకం. అంతకు ముందు జనవరి 12న ఇస్రో రెండు వ్యోమనౌకలను ఒకదానికొకటి మూడు మీటర్ల దూరంలోకి తీసుకువచ్చి సురక్షిత దూరానికి తరలించే ప్రయోగాన్ని నిర్వహించింది. ఇస్రో 2024 డిసెంబర్ 30న స్పాడెక్స్ మిషన్ను ప్రయోగించింది. శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి 24 పేలోడ్లతో ఎస్డీఎక్స్01 (ఛేజర్), ఎస్డీఎక్స్ 02 (టార్గెట్) అనే రెండు చిన్న ఉపగ్రహాలను మోసుకెళ్లిన పీఎస్ఎల్వీ సీ60 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. నింగిలోకి దూసుకెళ్లిన 15 నిమిషాల తర్వాత 220 కిలోల బరువున్న రెండు వ్యోమనౌకలను ప్రణాళిక ప్రకారం 475 కిలోమీటర్ల వృత్తాకార కక్ష్యలో ప్రవేశపెట్టారు.

**ఇస్రో సరికొత్త రికార్డు**

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో నూతన ఏడాది ప్రారంభంలోనే మరో సరికొత్త చరిత్ర సృష్టించింది. ఇటీవల నింగిలోకి పంపిన రెండు ఉపగ్రహాలను విజయవంతంగా అనుసంధానం చేసింది ఇస్రో. ఈ ఘనత సాధించిన నాలుగో దేశంగా భారత్ అవతరించింది. స్పేడెక్స్ డాకింగ్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి అయినట్లు ఇస్రో ఈరోజు (గురువారం) ఎక్స్ వేదికగా వెల్లడించింది. గత డిసెంబర్ 30న షార్ నుంచి పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సీ 60 పీఎస్ఎల్వీలో జంట ఉపగ్రహాలను ఇస్రో నింగిలోకి పంపించింది. ప్రయోగ వేదిక నుంచి పీఎస్ఎల్వీ బయలుదేరిన 15 గంటల 9 నిమిషాలకు స్పేడెక్స్ 1బీ, 15 గంటల12 నిమిషాలకు స్పేడెక్స్ 1ఏ రాకెట్ నుంచి విడిపోయాయి. ఆ తరువాత వీటి డాకింగ్ కోసం మూడు సార్లు ప్రయత్నించగా పలు కారణాల వల్ల ఇది వాయిదా పడుతూ వచ్చింది. చివరకు గురువారం వీటి అనుసంధాన ప్రక్రియను చేపట్టారు. ఈ క్రమంలోనే రెండు ఉపగ్రహాల మధ్య దూరాన్ని 15 మీటర్ల నుంచి 3 మీటర్లకు తీసుకువచ్చారు. అక్కడ ఉపగ్రహాలను హోల్డ్ చేసి డాకింగ్‌ను మొదలుపెట్టారు. ఇది విజయవంతం అయినట్లు ఇస్రో తమ పోస్టులో తెలియజేసింది. దీని కోసం శ్రమించిన సాంకేతిక బృందానికి, యావత్ భారతీయులకు అభినందనలు తెలిపింది. ఇప్పటి వరకు చైనా, రష్యా, అమెరికా మాత్రమే అంతరిక్షంలో రెండు ఉపగ్రహాలను అనుసంధానం చేస్తున్నాయి. ఈ ప్రయోగంతో ఈ తరహా సాంకేతికతలో భారత్ కూడా వాటి సరసన చేరింది. మొత్తానికి ఇస్రో మరో మైలురాయి చేరింది. రెండు ఉపగ్రహాలను సాంకేతికంగా అనుసంధానం చేసే వరుసలో భారత్ చేరింది. అంతరిక్షంలో స్పేడెక్స్ డాకింగ్ అనేది శాస్త్ర, సాంకేతికపరంగా చాలా క్లిష్టమని చెప్పుకోవచ్చు. కానీ ఇస్రో మాత్రం స్పేడెక్స్ డాకింగ్‌ను విజయవంతంగా పూర్తి చేసి అంతరిక్షంలో రెండు శాటిలైట్స్‌ను దగ్గరకు చేర్చి మరోసారి ప్రపంచ దేశాలకు భారత్ సత్తా ఏంటో చూపించింది. చైనా, రష్యా, అమెరికా సరసన భారత్‌ను చేర్చడం గర్వకారణం. దాదాపు వందకిలోల మీటర్ల వేగాన్ని ఒక్కసారిగా 0.013 కిలోమీటర్ల వేగానికి తగ్గించి అనుసంధానం చేయాల్సి ఉంటుంది. 220 కేజీల బరువున్న ఒక్కో శాటిలైట్‌ను ఒక్కచోటకు చేర్చి కలిపారు. రెండు ఉపగ్రహాలను ఒకదగ్గరకు చేర్చడంలో ఇస్రో సక్సెస్ అవడంతో ఇస్రోలో సంబరాలు చేసుకుంటున్నారు. గగనంలో అద్భుత ప్రయోగం విజయవంతం కావడం, మరోపక్క కేంద్రం మూడవ లాంచ్ ప్యాడ్‌కు ఆమోదం తెలపడం ఇస్రో చరిత్రలో మరుపురాని ఘటనలుగా శాస్త్రవేత్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# నేడు మంత్రివర్గ సమావేశం

>> ప్రభుత్వం ఆగస్టు 15వ తేదీన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పిస్తారని అంతా భావించారు. అప్పటినుంచి ఇప్పటివరకు ఏ పండుగ వచ్చినా ఎపిలో మహిళలు ఆశగా ఎదురు చూస్తూనే ఉన్నారు. ఈ సంక్రాంతికి మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకం అందిస్తారని భావించినప్పటికీ సంక్రాంతికి కూడా ఈ పథకాన్ని అందించలేకపోయారు.

ఇప్పుడు ప్రజలు ఉగాది పైన ఆశలు పెట్టుకున్న వేళ శుక్రవారం జరగనున్న క్యాబినెట్ భేటీలో ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం పైన చర్చ జరపనున్నారు. ఇది మాత్రమే కాకుండా రైతు భరోసా హామీలు, పలు కంపెనీలకు భూ కేటాయింపులు, వైన్ షాపుల్లో 10శాతం గీత కార్మికులకు కేటాయించటం తదితర అంశాల పైన కూడా క్యాబినెట్ భేటీలో చర్చించనున్నారు.

తెలంగాణ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు పైన అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న వేళ ఈ విషయం పైన కూడా క్యాబినెట్ భేటీలో మంత్రులు చర్చించనున్నారు. ఇక ఇదే సమయంలో వాలంటీర్ల వ్యవస్థను ఏపీ ప్రభుత్వం పక్కన పెట్టడంతో రేపు వాలంటీర్లు అమరావతిలో జరిగే ఏపీ క్యాబినెట్ భేటీకి వెళ్లి సీఎం చంద్రబాబు నాయుడుకు వినతిపత్రం కూడా ఇవ్వాలని నిర్ణయించారు.

## వారం - వర్జ్యం

తేది : 17-01-2025, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
చవితి తె.5.31
మఖ మ.12.44
వర్జ్యం : రా.9.26-11.10
దు.ఉ.9.03-9.48, 2) మ.12.47-1.32
శుభసమయం: ఉ.7.00-8.00
మ.4.50-5.30
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. వివాదాలకు దూరంగా వుండండి. ఆర్థిక పరిస్థితి అనుకూలం.

**వృషభం:** కోర్టుకు సంబంధిత విషయాలలో అనుకూల ఫలితాలు సాధిస్తారు. గృహం కొనుగోలు యత్నాలు.

**మిథునం:** కొత్త వ్యాపారాలను ప్రారంభించానికి గాను కావలసిన వనరులను సమకూర్చుకొనే యత్నాలను ప్రారంభిస్తారు.

**కర్కాటకం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. కోపతాపాలకు దూరంగా వుండండి.

**సింహం:** మనోనిబ్బరంతో ముందడుగు వేసి ముఖ్యమైన వ్యవహారాలు పూర్తి చేస్తారు.

**కన్య :** బంధుమిత్రుల సలహాలు తీసుకొంటారు. ఉద్యోగయత్నాలు ఫలిస్తాయి. వాహనయోగం.

**తుల :** కుటుంబసభ్యుల సహాయ సహకారాలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో మార్పులు వుంటాయి

**వృశ్చికం:** పొగడ్తలకు లొంగిపోతారు. వాటి వెనుక దాగి ఉన్న లోగుట్టును పసిగట్టరు. సోదరుల కలయిక.

**ధనుస్సు:** విద్యా వాణిజ్యరంగములలో ప్రోత్సాహకర వాతావరణము నెలకొంటుంది. మానసిక ప్రశాంతత.

**మకరం:** అతిథి మర్యాదలకు అధికంగా ఖర్చు చేస్తారు. గృహం, వాహనాలు కొనుగోలు యత్నాలు.

**కుంభం:** పిల్లలకు వివాహ విషయముల ప్రస్తావన వస్తుంది. రహస్య సమాచారము తెలుస్తుంది.

**మీనం :** తత్ సంబంధీకుల స్వతంత్ర నిర్ణయములు ఇబ్బందిని కలిగించవచ్చును.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## మౌంట్ అబూలో జర్నలిస్టుల జాతీయ మహాసభలు..

**విజయవాడ జనవరి 16 ప్రభాతవార్త ప్రతినిధి:** పెన్ జాతీయ సంఘం నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ న్యూఢిల్లీ సంఘ జాతీయ మహాసభలు రాజస్థాన్ స్టేట్, మౌంట్ అబూలో నిర్వహిస్తున్నట్లు ఎన్ యు జే (న్యూఢిల్లీ) కార్యదర్శి బడే ప్రభాకర్ తెలిపారు. ఫిబ్రవరి నెల 16 నుంచి 18 వరకు 3 రోజులపాటు జరిగే ఈ సమావేశాలకు పలువురు కేంద్ర మంత్రులు, రాజస్థాన్ స్టేట్ నేతలు, జాతీయ మీడియా ప్రతినిధులు పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున పాత్రికేయులు పాల్గొననున్నట్లు తెలిపారు. ప్రయాణానికి సంబంధించి ఫ్లైట్/ట్రైన్ టిక్కెట్లు ముందుగా రిజర్వేషన్ చేసుకోవలసి ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ఆ సభలకు విచ్చేసి ప్రింట్అండ్ ఎలక్ట్రానిక్ న్యూస్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సంఘ సభ్యులు తమ పేర్లను రెండు రోజుల్లో నమోదు చేసుకోవలసినదిగా ప్రభాకర్ పేర్కొన్నారు. వివరాలకు పెన్ సంఘ నేతలను సంప్రదించ వచ్చన్నారు. సమావేశాలు అనంతరం పర్యాటక ప్రదేశాల సందర్శన ఉంటుందన్నారు. సమావేశాలకు రాదలుచుకున్న సభ్యులు వెంటనే స్పందించి వివరాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.

## కొల్లేరు సరస్సు సరిహద్దుల వ్యవహారం..

### సుప్రీంకోర్టులో విచారణ..



**విజయవాడ జనవరి 16 ప్రభాతవార్త ప్రతినిధి:** కొల్లేరు సరస్సు సరిహద్దుల వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. గత ఏడాది డిసెంబర్‌లో విచారణ తరువాత చేపట్టిన కార్యాచరణను ఏపీ రాష్ట్ర ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానం దృష్టికి తీసుకువచ్చింది. సరిహద్దులను వచ్చే మూడు నెలల్లో ఖరారు చేయనున్నాట్లు కోర్టుకు చెప్పింది. గత ఏడాది అక్టోబర్ నుంచి ఇప్పటివరకు సుమారు 5 వేల ఎకరాల్లో ఆక్రమణలు తొలగించినట్లు పేర్కొంది. మిగిలిన ఆక్రమణలు కూడా తొలగించే పనిలో ఉన్నట్లు చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అఫిడవిట్‌ని పరిశీలించిన సుప్రీంకోర్టు తదుపరి నివేదిక దాఖలు చేయాలని ఆదేశించింది. విచారణను జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌ల ధర్మాసనం మార్చి 19కి వాయిదా వేసింది. అప్పటి లోపు మిగిలిన వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.

## టోకెన్ కోసం క్యూలైన్‌లో దివ్యాంగురాలు ఇబ్బంది

**- ప్రత్యేకలైన్‌లో అనుమతించని టిటిడి సెక్యూరిటీ**



**తిరుమల,జనవరి 16ప్రభాతవార్తప్రతినిధి:** రండి... రండి పదిరోజుల వైకుంఠద్వార దర్శనం చేసుకోండి...సామాన్యభక్తులకు సకల సౌకర్యాలు కల్పించాం...ఆఫ్‌లైన్‌లో టిటిడి అన్ని వస
తులతో టోకెన్లు అందిస్తున్నామంటూ ప్రకటనలు చేసినా క్రిందిస్థాయిలో టిటిడి సెక్యూరిటీ సిబ్బంది అమలుచేయడంలో విఫలమయ్యారు. ఇందుకు నిదర్శనంగా వైకుంఠద్వారదర్శన టోకెన్లకోసం వృద్ధులు, దివ్యాంగులను ప్రత్యేక క్యూలైన్‌లో అనుమతించాల్సి ఉన్నా తిరుపతి శ్రీనివాసంలోని టిటిడి సెక్యూరిటీ వారిని ఏమాత్రం ప్రత్యేక లైన్‌లో అనుమతించక సాధారణలైన్‌లోనే రావాలని చెప్పడంతో దివ్యాంగురాలు కుటుంబం చేసేది లేక అవస్థలు పడాల్సివచ్చింది. చివరిరోజులుగా వైకుంఠద్వార దర్శనాలకు 18,19వతేదీ టోకెన్లు అందుకునేందుకు గురువారం భక్తులు అనూహ్యంగా శ్రీనివాసం కౌంటర్ల వద్దకు వచ్చారు. ఇక్కడ సెక్యూరిటీ సిబ్బంది బెంగుళూరునుండి వచ్చిన దివ్యాంగురాలు బృంద కుటుంబసభ్యులను ప్రత్యేకంగా వెలుపలగేట్‌ద్వారా పంపాల్సి ఉన్నా అనుమతించకపోవడం వారి ఆవేదనకు గురయ్యారు. ఇలాంటి ఘటనలు చివరిరోజు టోకెన్లకు భక్తులు భారీగా రావడంతో చవిచూడాల్సి వచ్చింది. కొందరు సెక్యూరిటీ సిబ్బంది టిటిడి ఉద్యోగులు, వారి కుటుంబసభ్యులు, సిబ్బందిని ప్రత్యేకంగా లైన్లలో లోపలకు తీసుకోవడంచ,దివ్యాంగురాలికి అది వర్తించదని చెప్పడం కొసమెరుపు.



# చివరి రెండు రోజుల వైకుంఠద్వార దర్శనాలకు భారీ డిమాండ్

**- ఆఫ్‌లైన్‌లో టోకెన్లకు అనూహ్యంగా పెరిగిన భక్తులు**

**తిరుమల,జనవరి 16ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన ధనుర్మాసంలో తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు చివరిరెండురోజులు భక్తుల నుండి భారీగా డిమాండ్ కనిపించింది. తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణునివాసం, భూదేవికాంప్లెక్స్ మూడుప్రాంతాల్లో ఆఫ్‌లైన్‌లో టిటిడి వైకుంఠద్వార దర్శన టోకెన్లు జారీచేస్తున్న విషయం విదితమే. ఒకరోజు ముందు దర్శనటోకెన్లను భక్తులు అందుకునేలా చూస్తున్నారు. ఈనెల 10వతేదీ వేకువజామున వెంకన్న ఆలయంలో ఆగమోక్తంగా తెరచుకున్న వైకుంఠద్వారంలో 10వతేదీ వైకుంఠ ఏకాదశి, 11న ద్వాదశి పర్వదినాలతో బాటు మరో ఎనిమిదిరోజులు ఈ ద్వారాలను తెరచివుంచి భక్తులను అనుమతిస్తున్నారు. వరుసగా నాలుగు రోజులు సెలవులు వచ్చినా 12,13,14,15 తేదీల్లో తిరుమలకు సామాన్యభక్తులు పెద్దగా చేరుకోలేదు. పైగా ఆన్‌లైన్‌లో రోజువారీగా విడుదల చేసి భక్తులు 300 రూపాయలు ఎస్ఇడి టిక్కెట్లు 14వేలు, శ్రీవాణి బ్రేక్ 2వేలు టిక్కెట్లు, ఆఫ్‌లైన్‌లో తిరుపతిలో 43వేలవరకు టోకెన్లు పొందిన భక్తులు మాత్రమే ఆలయంలోనికి చేరుకుని వైకుంఠద్వార దర్శనం చేసుకునే వెసలుబాటు కలిగింది. ఇలా గతవారం రోజులు 4.73లక్షలమంది వరకు భక్తులు వైకుంఠద్వార దర్శనాలు చేసుకున్నారు. అయితే చివరగా 18,19వతేదీల్లో రెండురోజులు వైకుంఠద్వార దర్శనాలకు ఆఫ్‌లైన్‌లో టోకెన్లకు భక్తులు అనూహ్యంగా పోటెత్తారు. టిటిడి సమాచారం మేరకు ఒకరోజు ముందు దర్శన టోకెన్లు జారీచేస్తారు. అయితే అనూహ్యంగా భక్తుల రద్దీ పెరగడంతో గురువారం ఉదయం నుండి 18వతేదీకి (9వరోజు వైకుంఠద్వార దర్శనాలు)సంబంధించి టోకెన్లను నిరంతరాయంగా ఏకధాటిగా జారీచేశారు. సాయంత్రం 3.30గంటలవరకు 43వేల టోకెన్లు పూర్తిగా భక్తులు అందుకోవడంతో , ఆ తరువాత నుండి 19వతేదీ చివరిరోజు వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించిన టోకెన్లు జారీ చేశారు. తిరుపతిలోని మూడు ప్రాంతాల్లో భక్తుల రద్దీ అనూహ్యంగా పెరగడంతో క్యూలైన్లలో బారులుతీరారు. సమాచారం అందుకున్న టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆదేశాలతో ఏవిఎస్ఒ సతీష్‌కుమార్ శ్రీనివాసం, విష్ణునివాసం, భూదేవికాంప్లెక్స్ కౌంటర్ల వద్దకు చేరుకున్నారు. క్యూలైన్లలో భక్తులు సాఫీగా ముందుకు కదిలేలా, ఎక్కడా తోపులాట జరగకుండా సెక్యూరిటీ సిబ్బందితో నియంత్రించారు.క్యూలైన్ల వద్ద అన్నప్రసాదాలు, తాగునీరు. వైద్యశిబిరాలు కొనసాగించారు. భక్తులు నిరంతరాయంగా శ్రీవారి సేవకులతో సేవలందించారు. కాగా మకరసంక్రాంతి పర్వదినాన శబరిమల అయ్యప్పస్వామి దర్శనం ముగించుకున్న స్వాములు కూడా తిరుమలకు రావడం విశేషం. పెద్దసంఖ్యలో అయ్యప్పస్వాములు తిరుమలకు చేరుకోవడం, గత నాలుగురోజులు భోగి,సంక్రాంతి, కనుమ,ముక్కనుమ పండుగల్లో తెలుగురాష్ట్రాల నుండి ,తమిళనాడు నుండి పెద్దగా భక్తులు రాకపోవడంతో క్యూలైన్లు ఖాళీగా కనిపించాయి. అంతేగాక టోకెన్లు కూడా వచ్చిన భక్తులు వచ్చినట్లే గత మూడురోజులు సంతృప్తిగా అందుకున్నారు. ఒక్కసారిగా గురువారం మధ్యాహ్నానికి తిరుపతిలో టోకెన్లు జారీకేంద్రాల వద్ద భక్తుల సంఖ్య పెరిగింది. మధ్యాహ్నం 2గంటలకు 18వతేదీ రాత్రి 11గంటల దర్శనం స్లాట్ టోకెన్లు 3వేలు మాత్రమే ఉండటంతో వాటిని జారీచేసేశారు.

## పుణ్యక్షేత్రం సమస్యల వలయంగా మారింది

# ప్రత్యేక నిధులు ఇచ్చి ఆదుకోండి

### సిఎంకు విన్నవించిన శ్రీకాళహస్తి ఎమ్మెల్యే



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు వినతి పత్రం అందిస్తున్న సుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,జనవరి 16 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం సమస్యల వలయంగా మారింది. అభివృద్ధి చేద్దామంటూ మున్సిపాలిటిలో నిధుల్లేదు.దేవస్థానం నిధులు ఉపయోగించటానికి అధికారులు నిబంధనలు వర్తించవంటున్నారు. కాబట్టి శ్రీకాళహస్తి రాజకీయ చరిత్రలో నభూతో అన్నట్లు ప్రజలు తెలుగుదేశం పార్టీకి 43వేల ఓట్లు మెజారిటితో గెలిపించారు. కాబట్టి ప్రత్యేక నిధులు మంజూరు చేసి ఆదుకోవాలని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు సంక్రాంతి పండగ సంబరాల తరువాత తిరుగుపయనమైన సందర్భంగా మొరబెట్టుకున్నారు. విమానాశ్రయంలో ఎంఎల్‌ఏ ముఖ్యమంత్రిని కలసి వినతి పత్రం అందించారు. ముఖ్యంగా రైతులకు ఎంతో మేలు చేకూర్చే గోపాలకృష్ణారెడ్డి కలల రూపం సుమారు లక్ష ఎకరాలకు అదనపు ఆయకట్టు సదుపాయం కల్పించే 'సోమశిల-స్వర్ణముఖి' కాలువకు ఓ వైపు నిధుల కొరత, మరో వైపు భూసమస్య చోటు చేసుకుందని దానిని పరిష్కరించాలన్నారు.ఈ ప్రాజెక్టు పూర్తి అయితే శ్రీకాళహస్తి నియోజకవర్గానికి చెందిన రైతులకు సాగునీటితోపాటు తిరుపతి ప్రజలకు మంచినీటి సదుపాయం కల్పించుటకు అవకాశం ఉంటుందని వివరించారు. శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో శివరాత్రిని బ్రహ్మోత్సవాలుగా నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో మరో నెల రోజుల్లో శివయ్య పండగ వస్తుంది. కానీ పట్టణ పొలిమేరల్లోని రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఊరందూరులో, బొక్కసం పాళెంలలో దేవాలయాలున్నాయి. అక్కడకు సరైన రోడ్డు మార్గాల్లేవు. అలాగే చరిత్ర ప్రసిద్ది చెందిన గుడిమల్లం ఆలయం ఉంది.కానీ అక్కడకు తిరుపతి,శ్రీకాళహస్తి నుంచి వెళ్ళటానికి సరైన రోడ్డు మార్గాల్లేవు.కానీ ఆర్‌అండ్‌బి వద్ద నిధుల్లేవంటున్నారు. కాబట్టి ప్రత్యేక నిధులు మంజూరు చేసి ఆదుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును అభ్యర్థించారు.కాగా పుణ్యక్షేత్రానికి సోలార్ ప్రాజెక్టును ప్రత్యేక నిధులతో అనుమతించాలని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి అభ్యర్థించారు.ఇక ఇటీవల భారీ వర్షాలకు చెరువులు దెబ్బతిన్నాయి.

## తెలుగు రాష్ట్రాల రైల్వే పిసిసిఎంగా రమేష్



**గుంతకల్లు రైల్వే,జనవరి 16,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎన్ రమేష్ బాధ్యతలు చేపట్టారు. ఇండియన్ రైల్వేస్ ట్రాఫిక్ సర్వీస్ 1992బ్యాచ్‌కి చెందిన రమేష్,బ్యాచిలర్ ఆఫ్ సైన్స్,లా(బి.ఎస్‌సి,బి. ఏ.,ఎల్.ఎల్.బి) లలో పట్టభద్రులు,ప్రస్తుత నియామకానికి ముందు ఆయన నైరుతి రైల్వేలో చీఫ్ క్లెయిమ్స్ ఆఫీసర్‌గా విధులను నిర్వర్తించారు. మూడు దశాబ్దాల తన రైల్వే కెరీర్‌లో బెంగళూరు ఆయన డివిజన్‌లో సీనియర్ డివిజనల్ సేఫ్టీ ఆఫీసర్,సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్,న్యూడిల్లీలోని రైల్వే మంత్రికి డైరెక్టర్/పబ్లిక్ గ్రీవెన్స్,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్/కో-ఆర్డినేషన్,నైరుతి రైల్వేలో చీఫ్ ట్రాన్స్‌పోర్టేషన్ మేనేజర్,చీఫ్ కమర్షియల్ మేనేజర్,చీఫ్ క్లెయిమ్స్ ఆఫీసర్ వంటి అనేక కీలక పదవులను నిర్వహించారు. ఆయన భారత ప్రభుత్వ జాయింట్ సెక్రటరీగా ఎంపానెల్ చేయబడ్డారు. 2014-2019లో రైల్వే మంత్రి వద్ద ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్/సమన్వయ అధికారిగా పనిచేస్తున్నప్పుడు వ్యయ భాగస్వామ్య ప్రాతిపదికన రైల్వే ప్రాజెక్టులను చేపట్టడానికి భారత రైల్వేలతో ఒక ఎం.ఓ.యు(అవగాహన ఒప్పందం)పై సంతకం చేయడానికి ఆయన అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను సమన్వయం చేయడంలో కీలకపాత్ర పోషించారు.

# తిరుమల సమాచారం

## మహాకుంభమేళాలో శ్రీవారికి స్నపనతిరుమంజనం, చక్రస్నానం



**తిరుమల,జనవరి 16ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోనే అతిపెద్ద ధార్మిక సమ్మేళనమైన ప్రయాగ్‌రాజ్ మహాకుంభ మేళా దశాశ్వమేధ ఘాట్ వద్ద గురువారం ఉత్సవ మూర్తులకు స్నపన తిరు మంజనం, చక్రస్నానం వేడుకగా నిర్వ హించారు. మహాకుంభమేళా భక్తుల సౌలభ్యం కోసం టిటిడి అక్కడ శ్రీవారి నమూనా ఆలయాన్ని నిర్మించి భక్తులకు స్వామివారి సేవలు, నిత్యకైంకర్యాలు జరిపింప జేస్తోంది. గురువారం ఉదయం తిరుమల శ్రీవారి ఆలయ ప్రధానఅర్చకుడు వేణుగోపాలదీక్షితులు ఆధ్వర్యంలో అర్చకులు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామికి పవిత్రంగా నది ఒడ్డున కన్నుల పండువగా స్నపనతిరుమంజనం నిర్వహించారు.

గంగానదిలో చక్రస్నాన మహోత్సవం భక్తులను భక్తిపారవశ్యానికి లోనుచేసింది. వేదపండితులు శ్రీసూక్తం, భూసూక్తం, పురుషసూక్తం, నారాయణసూక్తం తతదితర సూక్తాలను అర్చకులు వల్లించారు. అభిషేకానంతరం తులసీమాలలతో ఉత్సవమూర్తులను అలంకరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డిపిపి కార్యదర్శి శ్రీరామ్‌రఘునాథ్, ఎస్టేట్ అధికారి గుణభూషన్‌రెడ్డి, సూపరింటెండెంట్ గురురాజస్వామి, అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

## సమయపాలనలో వందశాతం మైలురాయికి చేరుకున్న గుంతకల్లు డివిజన్

**గుంతకల్లు రైల్వే,జనవరి 16,ప్రభాతవార్త** రైల్వే బోర్డు నిర్దేశిత లక్ష్యంలో భాగంగా సమయపాలన లక్ష్యాన్ని వందశాతం మైలురాయిని చేరుకొని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ చరిత్రలో సరికొత్త రికార్డు నమోదు చేసింది. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో ఈ నెల 14వ తేదీ అర్థరాత్రి 12గంటల నుంచి 15వ తేదీ అర్థరాత్రి 12గంటల వరకు 24గంటలపాటు తిరిగిన 130మెయిల్/ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను అధికార యంత్రాంగం పర్యవేక్షణలో రైలు సిబ్బంది నిర్ణీత వేగంతో రైలు సర్వీసులను నడపడం ద్వారా వందశాతం సమయపాలన మైలురాయిని చేరుకొని సరికొత్త రికార్డును నెలకొల్పింది.


**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ - విశాఖపట్నం**
గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్, 31-31-21, సాయిబాబా వీధి, నారాయణ భవన్, డాబా గార్డెన్స్, విశాఖపట్నం - 530 020.

**ఓ.ఎ.నెం.661/2022**

డెట్ రికవరీ ట్రిబ్యునల్ (ప్రక్రియ) రూల్స్, 1993 యొక్క రూల్ 5 లోని సబ్-రూల్ (2ఎ)తో చదువబడే, చట్టం యొక్క సెక్షన్ 19 లోని సబ్ సెక్షన్ (4) ప్రకారం సమన్లు
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎస్ఎమ్ఇ సెంటర్, ప్రాతినిధ్యం వహించువారు చీఫ్ మేనేజర్ ... దరఖాస్తుదారు
మరియు
మెస్సర్స్ ఉషా ఏజెన్సీస్, ప్రాతినిధ్యం వహిస్తున్న యజమానురాలు: శ్రీమతి ఉషా దేవి దుగార్ & వేరొకరు
టు,
డి1 : మెస్సర్స్ ఉషా ఏజెన్సీస్, ప్రాతినిధ్యం వహిస్తున్న యజమానురాలు : శ్రీమతి ఉషా దుగార్, ప్లాట్ నెం.48, అప్పారెల్ పార్క్, ఇండస్ట్రియల్ ఏరియా, ఆటో నగర్, విశాఖపట్నం - 53012.
డి2: శ్రీమతి ఉషా దేవి దుగార్, యజమానురాలు: మెస్సర్స్ ఉషా ఏజెన్సీస్, ఫ్లాట్ నెం.007, 10వ అంతస్తు, బ్లాక్-ఎ, సెలెస్ట్ టవర్స్, ఐనాక్స్ ఎదురుగా, గాజువాక, విశాఖపట్నం - 530026. వేరొక చిరునామా: డి.నెం.26-24-1/1, చైతన్య నగర్, పాత గాజువాక, విశాఖపట్నం - 530026. ... ప్రతివాదులు

**పేపరు ప్రచురణ ద్వారా సమన్లు**

గౌరవనీయ ప్రిసీడింగ్ ఆఫీసర్ / రిజిస్ట్రార్ వారి సమక్షమున ఓ.ఎ.నెం.661/2022, తేది.31.01.2025న జాబితా (లిస్టెడ్) చేయటమైనది.
రుణం రూ.61,92,311.51 పై వసూలు కొరకు మీ పైన వేసిన దావా (ఓ.ఎ) ననుసరించి, చట్టం యొక్క 19(4) సెక్షన్ క్రింద సదరు దరఖాస్తు పైన గౌరవనీయ ట్రిబ్యునల్ సమన్లు / నోటీసు జారీ (దరఖాస్తు డాక్యుమెంట్లు కాపీలు వగైరాతో మా సమక్షమున అందచేయబడతాయి) చేయబడినది. చట్టం యొక్క 19వ సెక్షన్ (4) వ సబ్-సెక్షన్ తదనుగుణంగా, మీరు, ప్రతివాదులు ఈ క్రింది అంశాలు గమనించవలెను:
1) సమన్లు జారీ చేసిన 30 రోజులలోగా కోరిన ఉపశమనం ఎందుకు మంజూరు చేయకూడదో కారణం చూపాలి.
2) ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన ఎస్సెట్స్ లేదా ఆస్తులు కాకుండా ఇతర ఆస్తులు మరియు ఎస్సెట్స్ వివరాలను వెల్లడించాలి.
3) ఆస్తులు ఎటాచ్‌మెంట్ కొరకు దరఖాస్తు విచారణ మరియు డిస్పోజల్ పెండింగ్‌లో ఉన్నందున, సెక్యూర్డ్ ఎస్సెట్స్ లేదా అటువంటి ఇతర ఎస్సెట్స్ మరియు ఆస్తులు ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన వాటితో లావాదేవీలు చేయుట లేదా విక్రయించుట నుండి మిమ్మల్ని నిరోధించడమైనది.
4) ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన లేదా బహిరంగ పరచిన సెక్యూర్డ్‌గా ఇచ్చిన ఎస్సెట్స్ మరియు / లేదా ఇతర ఎస్సెట్స్ మరియు ఆస్తులు పైన మీరు సాధారణ వ్యాపారం మినహా, వాటిని ట్రిబ్యునల్ ముందస్తు అనుమతి లేకుండా విక్రయించుట, లీజు లేదా ఇతరత్రా లావాదేవీల ద్వారా మీరు బదిలీచేయ వీలులేదు.
5) సెక్యూర్డ్ అస్తులు లేదా ఇతర ఆస్తులు అమ్మకం ద్వారా వచ్చిన అదాయానికి మీరు బాధ్యత వహించాలి మరియు అట్టి విక్రయ ఆదాయాన్ని సదరు ఆస్తులు సెక్యూరిటీ ఇంటరెస్ట్ కలిగియున్న బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థలు నందు నిర్వహిస్తున్న ఖాతా నందు జమ చేయవలెను.
ఇందుకు సంబంధించి లిఖిత స్టేట్‌మెంట్‌ను దాని కాపీని దరఖాస్తుదారునికి దాఖలు చేస్తూ తేది.31.01.2025న ఉదయం 10.30 గంటలకు ప్రిసైడింగ్ ఆఫీసర్/ రిజిస్ట్రార్ సమక్షంనకు హాజరు కావలసినదిగా కూడా మీకు సూచించడమైనది అట్లు చేయనిచో దరఖాస్తు మీ పరోక్షమున విచారించబడుతుంది మరియు నిర్ణయించబడుతుంది.
(ఇది నా స్వహస్తాలతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో 31 డిసెంబరు, 2024న ఇవ్వడమైనది)
సం/- అధీకృత అధికారి వారి సంతకం
సమన్లు జారీ చేయు వారు



**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ - విశాఖపట్నం**
గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్, 31-31-21, సాయిబాబా వీధి, నారాయణ భవన్, డాబా గార్డెన్స్, విశాఖపట్నం - 530 020.

**ఓ.ఎ.నెం.464/2024**

డెట్ రికవరీ ట్రిబ్యునల్ (ప్రక్రియ) రూల్స్, 1993 యొక్క రూల్ 5 లోని సబ్-రూల్ (2ఎ)తో చదువబడే, చట్టం యొక్క సెక్షన్ 19 లోని సబ్ సెక్షన్ (4) ప్రకారం సమన్లు
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎస్ఎమ్ఇ, విశాఖపట్నం, ప్రాతినిధ్యం వహించువారు చీఫ్ మేనేజర్ ... దరఖాస్తుదారు
మరియు
మెస్సర్స్ శ్రీ సత్య రత్న అసోసియేట్స్ & వేరొకరు
టు,
డి1 : మెస్సర్స్ శ్రీ సత్య రత్న అసోసియేట్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న యజమాని : శ్రీ నెదునూరి రామకృష్ణ కిశోర్, తండ్రి: సత్యనారాయణ రావు, డి.నెం.47-7-35, 4వ లేన్, ద్వారకా నగర్, విశాఖపట్నం - 530016.
డి2: శ్రీ నెదునూరి రామకృష్ణ కిశోర్, తండ్రి : సత్యనారాయణ రావు, యజమాని : మెస్సర్స్ శ్రీ సత్య రత్న అసోసియేట్స్, డి.నెం.9-36-18, ఫ్లాట్ నెం.5, గాయత్రి నిలయం, పిఠాపురం కాలనీ, విశాఖపట్నం - 16. వేరొక చిరునామా: 1-65-32, ప్లాట్ నెం.72, ఎమ్ఐజి-1, సెక్టార్-2, ఎమ్‌విపి కాలనీ, విశాఖపట్నం - 530017. ... ప్రతివాదులు

**పేపరు ప్రచురణ ద్వారా సమన్లు**

గౌరవనీయ ప్రిసీడింగ్ ఆఫీసర్ / రిజిస్ట్రార్ వారి సమక్షమున ఓ.ఎ.నెం.464/2024, తేది.03.02.2025న జాబితా (లిస్టెడ్) చేయటమైనది.
రుణం రూ.30,14,522.88 పై వసూలు కొరకు మీ పైన వేసిన దావా (ఓ.ఎ) ననుసరించి, చట్టం యొక్క 19(4) సెక్షన్ క్రింద సదరు దరఖాస్తు పైన గౌరవనీయ ట్రిబ్యునల్ సమన్లు / నోటీసు జారీ (దరఖాస్తు డాక్యుమెంట్లు కాపీలు వగైరాతో మా సమక్షమున అందచేయబడతాయి) చేయబడినది. చట్టం యొక్క 19వ సెక్షన్ (4) వ సబ్-సెక్షన్ తదనుగుణంగా, మీరు, ప్రతివాదులు ఈ క్రింది అంశాలు గమనించవలెను:
1) సమన్లు జారీ చేసిన 30 రోజులలోగా కోరిన ఉపశమనం ఎందుకు మంజూరు చేయకూడదో కారణం చూపాలి.
2) ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన ఎస్సెట్స్ లేదా ఆస్తులు కాకుండా ఇతర ఆస్తులు మరియు ఎస్సెట్స్ వివరాలను వెల్లడించాలి.
3) ఆస్తులు ఎటాచ్‌మెంట్ కొరకు దరఖాస్తు విచారణ మరియు డిస్పోజల్ పెండింగ్‌లో ఉన్నందున, సెక్యూర్డ్ ఎస్సెట్స్ లేదా అటువంటి ఇతర ఎస్సెట్స్ మరియు ఆస్తులు ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన వాటితో లావాదేవీలు చేయుట లేదా విక్రయించుట నుండి మిమ్మల్ని నిరోధించడమైనది.
4) ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన లేదా బహిరంగ పరచిన సెక్యూర్డ్‌గా ఇచ్చిన ఎస్సెట్స్ మరియు / లేదా ఇతర ఎస్సెట్స్ మరియు ఆస్తులు పైన మీరు సాధారణ వ్యాపారం మినహా, వాటిని ట్రిబ్యునల్ ముందస్తు అనుమతి లేకుండా విక్రయించుట, లీజు లేదా ఇతరత్రా లావాదేవీల ద్వారా మీరు బదిలీచేయ వీలులేదు.
5) సెక్యూర్డ్ అస్తులు లేదా ఇతర ఆస్తులు అమ్మకం ద్వారా వచ్చిన అదాయానికి మీరు బాధ్యత వహించాలి మరియు అట్టి విక్రయ ఆదాయాన్ని సదరు ఆస్తులు సెక్యూరిటీ ఇంటరెస్ట్ కలిగియున్న బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థలు నందు నిర్వహిస్తున్న ఖాతా నందు జమ చేయవలెను.
ఇందుకు సంబంధించి లిఖిత స్టేట్‌మెంట్‌ను దాని కాపీని దరఖాస్తుదారునికి దాఖలు చేస్తూ తేది.03.02.2025న ఉదయం 10.30 గంటలకు ప్రిసైడింగ్ ఆఫీసర్/ రిజిస్ట్రార్ సమక్షంనకు హాజరు కావలసినదిగా కూడా మీకు సూచించడమైనది అట్లు చేయనిచో దరఖాస్తు మీ పరోక్షమున విచారించబడుతుంది మరియు నిర్ణయించబడుతుంది.
(ఇది నా స్వహస్తాలతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో 31 డిసెంబరు, 2024న ఇవ్వడమైనది)
సం/- అధీకృత అధికారి వారి సంతకం
సమన్లు జారీ చేయు వారు


# మళ్లీ రాజుకుంటున్న విశాఖ ఉక్కు ఉద్యమం

## దేశవ్యాప్త ఉద్యమానికి కార్మిక సంఘాల పిలుపు

**విశాఖపట్నం, గాజువాక, జనవరి 16 ప్రభాతవా ర్త** విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కార్మిక సంఘాలు చేసిన వివిధ ఉద్యమాలకు ఉక్కు యాజమాన్యం కానీ కేంద్ర ప్రభుత్వం కానీ స్పందించలేదు. అంతేకాకుండా ఈ నెలాఖరులోగా అధిక సంఖ్యలో ఉద్యోగులకు విఆర్ఎస్ ఇచ్చి బయటకి పంపించడానికి రంగం సిద్ధమైంది. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ సుమారు 1400 రోజులపాటు కార్మికులు రిలే నిరాహార దీక్షలు చేసినప్పటికీ, ఉక్కు యాజమాన్యం ఏమాత్రం వెనక్కి తగ్గలేదు. దీంతో దేశంలోని కార్మిక సంఘాలన్నీ ఏకమై దేశవ్యాప్త ఉద్యమానికి పిలుపునివ్వడం అనూహ్యపరిణామం. స్టీల్ ప్లాంట్ చరిత్రలోనే ఇంత పెద్ద ఉద్యమానికి కార్మిక సంఘాలు పిలుపు ఇచ్చిన దాఖలాలు లేవు. గత నాలుగు నెలలుగా స్టీల్ ప్లాంట్ ఉద్యోగులకు జీతాలు లేకపోవడంతో పాటు, విఆర్ఎస్ పేరుతో కార్మికులను, ఉద్యోగులను స్టీల్ యాజమాన్యం ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. దీంతో విశాఖ స్టీల్ ప్లాంట్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు దేశంలోని ప్లాంట్ల సంఘాల నాయకులను కూడదీసి దేశవ్యాప్త ఉద్యమానికి సన్నాహాలు చేస్తోంది. ఇందులో భాగంగా సిఐటియు జాతీయ ప్రధానకార్యదర్శి తపన్‌సేన్ ఆధ్వర్యంలో కోల్కతాలో శుక్రవారం కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తప్పన్ సేన్ మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ పై కేంద్ర ప్రభుత్వంలోని బిజెపి తన నిరంకుశ వైఖరిని అత్యంత వేగంగా అమలు చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. అందులో భాగంగానే విశాఖ స్టీల్ ప్లాంట్ లో విఆర్ఎస్ ప్రవేశపెట్టి తద్వారా ప్లాంటును తన తాబేదారులకు కట్టబెట్టే ప్రక్రియను ప్రారంభించిందని ఆయన వివరించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రభుత్వ రంగంలోనే కొనసాగుతూ దీనికి సొంత ఐరన్ ఓర్ గనులను కేటాయించడమే పరిష్కారమని ఆయన అన్నారు. నేడు ప్రభుత్వం ఒరిస్సాలోని సెయిల్ ఐరన్ ఓర్ గనులను అదాని ప్రైవేటు సంస్థకు కేటాయిస్తూ నిర్ణయం చేశారని, దీనిని వ్యతిరేకిస్తూ అక్కడ ఉద్యమం సాగుతోందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. విశాఖ స్టీల్ కార్మికులకు నాలుగు నెలల నుండి జీతాలు చెల్లించకుండా కార్మికుల పై జరుపుతున్న నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా ఉద్యమం చేయాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ ను సెయిల్లో విలీనం చేయాలని, సొంత గనులు కేటాయించాలని ఈ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. కనుక స్టీల్ పరిశ్రమ పట్ల ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఉద్యమాలను మరింత ఉధృతం చేయడానికి దేశవ్యాప్తంగా ఉన్న స్టీల్ కార్మికులు ఉద్యమానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ వర్కింగ్ కమిటీ సభ్యుడు మాట్లాడుతూ ఈ సమావేశంలో ఫెడరేషన్ వర్కింగ్ కమిటీ సభ్యులు జె.అయోధ్య రామ్ దేశంలో ఉన్న బొకారో బిలాయి, రూర్కెలా, సేలం, ఇస్కో, దుర్గాపూర్ తదితర స్టీల్ ప్లాంట్ల కార్మిక సంఘాలతో కలిసి దేశవ్యాప్త ఉద్యమానికి పిలుపునిచ్చామని చెప్పారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగులకు గడిచిన నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని, ఉద్యోగులను భయపెట్టి బయటకు పంపించాలన్న ఆలోచనలో విశాఖ స్టీల్ ప్లాంట్ యాజమాన్యం ఉందని ఆరోపించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు

గడిచిన 40 సంవత్సరాల నుంచి సొంత ఓర్, కోల్ మైన్ లు లేకుండా చేసి కర్మాగారాన్ని నష్టాలు బాట పట్టించాలని ఆరోపించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ని సెయిల్ లో విలీనం చేస్తే దేశంలోనే ఉత్తమ స్టీల్ ప్లాంట్ గా గుర్తింపు లభిస్తుందని ప్రయోజనం అన్నారు.

## తెలుగు రాష్ట్రాల రైళ్ల నిర్వహణ ప్రధానాధికారిణిగా తొలి తెలుగు మహిళ!



**గుంతకల్లు రైల్వే,జనవరి 16,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో క్షేత్రస్థాయి నుంచి మొదలు జాతీయస్థాయిలో రైల్వే బోర్డుకు మధ్య ప్రధాన సంధానకర్తగా,సమన్వయకర్తగా తెలుగు రాష్ట్రాల నుంచి మొట్టమొదటి మహిళా ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్‌గా తొలి తెలుగు మహిళగా కె పద్మజా బాధ్యతలు చేపట్టారు. సికింద్రాబాద్‌లోని జోనల్ ప్రధాన కేంద్రమైన రైల్ నిలయంలో జరిగిన కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్(పిసిఓఎం)గా ఆమెను పూర్తిస్థాయి అధికారిణిగా నియమిస్తూ రైల్వేబోర్డు ఆదేశాలు జారీ చేసింది. దీంతో పద్మజా పిసిఓఎంగా బాధ్యతలు చేపట్టారు. కె పద్మజా ఐఆర్‌టిఎస్ నేపథ్యం :- 1994లో అప్పటి ఉమ్మడి ఏపిలో రాష్ట్ర డిజిపిగా పనిచేసిన డాక్టర్ ఎం.వి భాస్కరరావు కుమార్తె అయిన పద్మజా తన 24వ ఏటా యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ జాతీయ స్థాయిలో నిర్వహించిన సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో ఇండియన్ రైల్వేస్ ట్రాఫిక్ సర్వీస్(ఐఆర్‌టిఎస్) క్యాడర్‌కు ఎంపికైన ఆమె బ్యాచిలర్ ఆఫ్ సైన్స్,బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లలో పట్టభద్రులయ్యారు. పిసిఓఎంగా నియామకానికి ముందు దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనే జర్(పి.సి.సి.ఎం)గా విధులను నిర్వ ర్తిస్తూ, ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్(పి.సి.ఓ.ఎం)గా అదనపు బాధ్యతలను కూడా నిర్వహించేవారు. భారతీయ రైల్వేలో తన 31సం॥ల రైల్వే సర్వీసును హైదరాబాద్ డివిజన్‌లో సహాయ కమర్షియల్ సూపరింటెండెంట్‌గా 1994జనవరి 3న ప్రారంభం నాటి నుంచి తన కెరీర్‌ను ప్రారంభించారు.

వార్త

ఎవరూ నీకు ప్రావీణ్యాన్ని సంపాదించి పెట్టలేరు. నీకై నీవే దాన్ని సంపాదించుకోవాలి.

న-కార్డినల్ న్యూమాన్

# పసుపు పండుగ

దేశంలోనే ప్రప్రథమంగా పసుపు ఉత్పాదనల ఎగుమతులు పెంచే లక్ష్యంగా పసుపుబోర్డు ఏర్పడడం రైతాంగానికి శుభపరిణామం. రైతులకు సాగులాభదాయకంగా, వినియోగదారులకు నాణ్యమైన పసుపు అందజేయాలన్న తలంపుతో ఏర్పడిన జాతీయ పసుపు బోర్డు లక్ష్యం నెరవేరితే ఇక దేశంలో 'పసుపు పండగే' మరి! దేశంలో ప్రధానంగా తెలంగాణ, మహారాష్ట్ర తమిళనాడు ఆంధ్రప్రదేశ్‌లలో మొత్తం 3.24 లక్షల హెక్టార్లలోఎకరాలలో సాగు చేస్తున్నారు. ఇండియాలో పండించే పసుపులో ఈ రాష్ట్రాలలో సాగు మొత్తం 63.4 శాతంగా నమోదైంది. ఇవిగాక ఒరిస్సా, కర్ణాటక, పశ్చిమ బెంగాల్, గుజరాత్, మేఘాలయ, అస్సాంలలో కూడా పసుపు పండుతోంది. ఈ సంక్రాంతి కానుకగా దేశంలోని పసుపు సాగు రైతుల కలలసాకారంగా జాతీయ పసుపు బోర్డును ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. నిర్ణయం తీసుకోవడమే తరువాయిగా నిజామా బాద్ కేంద్రంగా ఆ ప్రాంతంలో పసుపు రైతుల కడగండ్లు తెలిసిన పసుపు రైతునే పసుపు బోర్డు తొలి ఛైర్మన్‌గా నియమించడం ఆహ్వానించదగిన విషయం. ఎన్నో ఏళ్లుగా పసుపు బోర్డు కోసం పసుపు రైతాంగం తపస్సు చేస్తోంది. వారు చాలా ఏళ్లుగా పసుపు ఉత్పత్తులకు, ఎగుమతులకు గిట్టుబాటు ధర లేక, ఆదాయం రాక కొంతమంది పసుపు సాగును వదిలి పెట్టలేక వదిలి ప్రత్యామ్నాయ పంటల సాగులోకి మారారు. ఆ యేటి కాయేడు రైతులు గతఏడాది పసుపు సాగుకు దూరమ య్యే పరిస్థితిలో ఉండగా తాజాగా సరైన సమయానికి కేంద్రం సరైన నిర్ణయం తీసుకొందనే చెప్పాలి. 2019 ఎన్నికల్లో మాత్రం 180 మంది పసుపు రైతులు పసుపు బోర్డు కావాలన్న కోరికకు మద్దతుగా లోక్‌సభ ఎన్నికల్లో నామినేషన్లు వేసి తమ తీవ్ర ఆకాంక్షలను దేశం యావత్తూ తెలియచేసే ప్రయత్నం చేశారు. అప్పట్నించీ రాజకీయ పార్టీలన్నీ కూడా 'పసుపు బోర్డు' కావాలన్న పల్లవిని అందుకున్నాయి. అంతకు ముందే పసుపు బోర్డుకావాలన్న డిమాండ్ ఉన్నా ప్రభుత్వాలు పట్టించుకోలేదు. ఇంతకాలం సుగంధ ద్రవ్యాల బోర్డులో 'పసుపు' విభాగం కలిసి ఉండేది ఆ బోర్డు తీసుకునే నిర్ణయాలతో పసుపు రైతులు సంతృప్తిగా లేకపోవడమే కాక తమ గురించి పట్టించుకునే ప్రత్యేక బోర్డు కావాలని పట్టుపట్టారు. నేడు పసుపు బోర్డును ప్రత్యేకంగా ప్రకటించడం పసుపు రైతాంగానికి శుభ సమాచారమే. పసుపు బోర్డువల్ల కేవలం పసుపు రైతులకే కాకుండా పర్యాటకం, ప్యాకేజీ యూనిట్లు తదితర ఏర్పాటు ద్వారా ఉపాధి కలుగుతుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది. ప్రత్యేకించి పసుపు బోర్డు, పసుపు విరివిగా సాగు చేస్తున్న నిజామాబాద్‌లో దాని కార్యస్థానాన్ని ఏర్పాటు చేయడం, పసుపు రైతునే దానిక ధిపతిగా నియమించడం వల్ల పసుపు బోర్డు దేశవ్యాప్త పసుపు సాగుదారులకు విశేషమైన మేలు చేయగలదు. ఇప్పుడు తాజాగా నిజామాబాద్ కేంద్ర స్థానంగా పసుపు బోర్డును ఏర్పాటు చేయడం వల్ల తెలంగాణ ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు పసుపు రైతులకు మరింత అందుబాటులో వుండి వారి సమస్యలకు పరిష్కారం చూపగలదన్న విశ్వాసం రైతుల్లో కలుగుతోంది. పసుపు బోర్డు ఏర్పాటు, ఆ వెంటనే దాని కార్యాచరణకు అవసరమైన ఏర్పాటు చేసేందుకు కేంద్ర మంత్రి పియూష్ గోయెల్ తన భుజస్కందాలమీద వేసుకున్నారు. ఈ బోర్డు ఏర్పాటు పసుపు సాగుదారుల్లో ఎంతో ఆనందోత్సాహాలు నింపింది. ఇదంతా ఇలా ఉంటే వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా పసుపు రైతులకు పనిముట్లను రాయితీపై అందించాలని తెలంగాణ రైతు కమిషన్ తమ డిమాండ్‌లనుకేంద్రం ముందుంచింది. పసుపు బోర్డు ఏర్పాటులో దేశంలోని ఏప్రాంతానికి గానీ, ఏ రాష్ట్ర ప్రభుత్వానికిగానీ ఏ పసుపు రైతాంగ సంఘాలకు గానీ భిన్నాభిప్రాయంలేనే లేదు. కాగా దేశంలోనిచాలా ప్రాంతాలలో పసుపు సాగులో అత్యాధునిక పద్ధతులను ఉపయోగించడం లేదు. పాత పద్ధతుల్లోనే సాగు నిర్వహణ, యాజమాన్యం పద్ధతులు లేవని రైతాంగం వాపోతోంది. కూలీల కొరత, అధునాతన యంత్రాల లేమి రైతులకు సాగువ్యయం ఎక్కువవుతోంది. ఇంకా సాంప్రదాయ పద్ధతులను వారు విడనాడలేదు. వారు సాగుచేస్తున్నారు. దేశ కాల మానపరిస్థితుల రీత్యా వ్యవసాయాభివృద్ధిలో చోటు చేసుకున్న మార్పుల కనుగుణంగా సాగు యాజమాన్యం ఉండాలని పసుపు రైతు భావిస్తున్నాడు. పసుపుబోర్డు ఏర్పాటులో ఎవరి ప్రమేయమున్నా ఎవరి పట్టు ఉన్నా దానిని పూర్తిస్థాయి బోర్డుగా తీర్చిదిద్దడంలో అందరూకలిసి సానుకూలంగా ముందుకు కదలాలి. కేంద్ర రాష్ట్ర వ్యవసాయశాఖలు, రెండూ సమన్వయంగా నిజామాబాద్‌ను అంతర్జాతీయ స్థాయికి ఎదిగేటట్లు చేయగల ప్రణాళికలతో పసుపు బోర్డును తీర్చిదిద్దాలి. ఇక ఈబోర్డు నిర్వహణకు రానున్న బడ్జెట్‌లో నిధులు కేటాయింపు, సిబ్బంది, అధికారులను నియమిస్తామని కేంద్ర మంత్రి భరోసా కూడాఉంది. ఈలోగా రెండేళ్లలో పసుపు ఉత్పత్తులను రెండింతలుచేసే లక్ష్యంతో బోర్డు ముందుకుసాగాల్సి ఉంది. వీటికితోడు అన్నిరాష్ట్రాల పసుపురైతులు, పరిశోధనా కేంద్రాలు, వ్యవసాయ శాఖలను చేరదీసి ఉమ్మడి కార్యాచరణతో బోర్డు నాయకత్వంలో ముందడుగు వేయడం బోర్డుముందున్న లక్ష్యం. కొత్త వంగడాల రూపకల్పన, అధికోత్పత్తి నివ్వగల విత్తనాల సరఫరాతో పాటు ధరల స్థిరీకరణ, మార్కెటింగ్ వంటి అంశాలపై చొరవచూపడం పుసుపు బోర్డు చేపట్టాల్సిన తక్షణ కర్తవ్యంగా భావిస్తే అదే దేశానికి నిజమైన పసుపు పండగగా భావిద్దాం.

మాటకు మాట ప్రతీకారం కాదు, మౌనమే దానికి సమాధానం.



ప్లినీ

విజయం వల్ల లాభాలు ఆశించేవారు ఆ విజయాన్ని పొందేందుకు తిప్పలు పడక తప్పదు.



డబ్ల్యు.ఎమర్సన్

# భక్తినే కొలబద్దగా పరిగణించాలి!

**ఎవరి నమ్మకాలు వారివి. ఎవరి ఇష్టాలు వారివి. కాలానుగుణంగా నిబంధనలు, పాత సాంప్రదాయాలను కాదని మార్చినా తప్పులేదు. వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలగనంత వరకూ, భక్తికి ఏనిబంధన అడ్డురానంతవరకూ ఇలాంటి సున్నిత విషయాలలో జోక్యం ప్రభుత్వపరంగా బహు తక్కువగా ఉండటం సబబుగా ఉంటుంది. సంస్కార పూరితమైన సాంప్రదాయాలను కాదనకూడదు. మార్పును ప్రతిబింబించే నిబంధనలూ కాదనకూడదు. భక్తి ముఖ్యం. దేవాలయంలో శుచీ-శుభ్రత ముఖ్యం. భక్తుడు ఏకాగ్రత కోల్పోకుండా దేవుడిని కొలవటమే కొలబద్దగా గుర్తించాలి.**



రావులపాటి సీతారాంరావు

పవిత్రంగా దేవుడ్ని, దేవాలయాలలో ప్రార్థించటం ముఖ్యమా? ఆడా, మగా, ఆ మాట కొస్తే అందరు భక్తులు 'డ్రెస్ కోడ్' గుళ్లల్లో పాటించడం ముఖ్యమా అన్న అంశం ఈ మధ్యకాలంలో ప్రాధాన్యత సంతరించుకుంది. బళ్లల్లో 'డ్రెస్ కోడ్'ను ఆచరించటం చాలావరకు విధాయకంగా మారింది. అందరూ ముఖ్యంగా బాల్యంలో భేదభావాలు లేని విధంగా పెరగటం, చదువుకోవటం ముఖ్యమని ఆచరణలో ఆ సూత్రాన్ని పాటించడం తప్పులేదు. కానీ గుళ్లకు 'డ్రెస్‌కోడ్' నియమం అవసరమా అన్నది లోతుగా విశ్లేషించటంలో తప్పులేదేమో అని అనిపిస్తున్నది. పూర్వకాలంలో మగవారు ధోతులూ, అంగవస్త్రాలను ధరించేవారు. మహా అయితే చొక్కాలు ఆచ్ఛాదన కోసం వేసుకొనేవారు. కాలక్రమేణా వస్త్రధారణలో మార్పులొచ్చాయి. మన దేశంలోనే అనేక ప్రాంతాలలో వస్త్రధారణ విభిన్న రీతులలో ఉండటం గమనిస్తూనేఉన్నాం. చలి విపరీతంగా ఉండే ఉత్తర దేశంలోని ప్రాంతాలలో గుళ్లల్లో పూజారులు పూర్తిగా శరీరమంతటా వస్త్రాలు ధరించే పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. అక్కడ పవిత్రతకూ, శుచికే, శుభ్రతకే ప్రాధాన్యం ఇస్తారు కానీ, కేవలం చొక్కాలూ లేకుండా, శరీరాలపైనా ఎలాంటి ఆచ్ఛాదన లేకుండా దేవాలయాలు దర్శించాలనే నిబంధనలు అక్కడి వాతావరణానికి అనుకూలం కాకపోవడంవల్ల పాటించడం లేదు. కానీ దక్షిణాదిన మాత్రం శుచీ, శుభ్రతతోపాటు వస్త్ర నియమాలు కొన్ని గుళ్లల్లో కఠినంగా అమలు చేస్తుండటం ఇప్పటికీ చూస్తూనే ఉన్నాం. పోను పోను ఇదివరిటికంటే మరింత కఠినంగా నిబంధనలు మార్చి పవిత్రతకూ, ప్రార్థనకూ ఉండే ప్రాధాన్యతను గమనించని రీతిలో ఆచారాల పేరిట, సాంప్రదాయాల పేరిట కొన్ని దేవాలయాల్లో దర్శనాలు అనుమతిస్తుండటం కాలానుగుణ మార్పులను పరిగణనలోకి తీసుకోకపోవడం వల్లనే. ఈ సందర్భంగా మీడియాలో కూడా కొన్ని వార్తలు రావటం గమనార్హం. కేరళలోని శ్రీ నారాయణ ధర్మసంఘం ట్రస్ట్ అధిపతి స్వామి సచ్చితానంద కొన్ని వారాల క్రిందట గుళ్లల్లోకి మగవారు చొక్కాలు ధరించి దైవదర్శనాలు చేసుకోవడం కేరళలో అనుమతించాలని కోరారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా ఆయనను సపోర్ట్ చేశారు. ఈ ఆలోచన సహజంగానే కొంత వివాదానికి దారితీసింది. కొంతమంది కాలానుగుణంగా ఈ మార్పును దేవాలయాలల్లో అనుమతించాలని, మరికొందరు సాంప్రదాయ రీతిని కాదనకూడదని భిన్నాభిప్రాయాలు వెలువరించారు. 2017 సంవత్సరంలో కేరళ ప్రభుత్వం నాన్- బ్రాహ్మిన్ పూజారులను దేవాలయాలలో పూజలకు అనుమతినిచ్చింది. ప్రస్తుతం ఈ వస్త్రధారణ విషయంలో కేరళలో వివాదాలు మొదలయ్యాయి. కేరళలో కమ్యూనిస్టు సిద్ధాంతం ఎంత పటిష్టంగా ఉందో, అంత పటిష్టంగా సాంప్రదా యాలు పాటించాలనే పట్టింపు కూడా ఉండడం అక్కడి సమాజంలోని భిన్న ఆలోచనలకు అద్దం పడుతున్నది. అయితే కేరళలో దేవాలయాల్లో ఒకే తరహా పద్ధతిని పాటించని దాఖలాలు కూడా ఉన్నాయి. గురువాయూర్ విషయంలో ఆ విషయం స్పష్టపడుతూనే ఉంది. ఆడవారి వస్త్రధారణ విషయంలో 2013వరకూ కేవలం చీరెలు ధరించిన మహిళలనే దేవాలయంలోకి అనుమతించేవారు. తర్వాత సాల్వార్స్ వేసుకోవడం అనుమతించడానికి ప్రత్యేక కారణం ఉత్తరదేశంలోని ఆడవారు ఎక్కువగా ఆ డ్రెస్‌లు వాడటంవల్లనే. ఈ మధ్యన దక్షణాది ప్రాంతాలలోని కొన్ని దేవాలయాలలో ఈ డ్రెస్ నిబంధనలుకఠినతరంగా అమలు చేస్తున్నారు. భక్తిముఖ్యం, వస్త్రధారణకాదు, ప్రార్థన ముఖ్యం కాలంచెల్లిన సాంప్రదాయాలుకాదు. దేవునిముందు అందరూ సమానులే అందరికి ఆరాధనచేసే హక్కు ఉంటుంది. ఉండాలి. అంతేకాని ఇలాంటి విషయాలకు ప్రాధాన్యత నిస్తూ సమాజంలోని ఎక్కువ మందిని దేవాలయాలకూ, దేవుళ్లకూ దూరం చేయకూడదనే ఆలోచన ఈమధ్య దేశంలో బలం పుంజుకుంటున్నది. శుచీ, శుభ్రత లాంటి నియమాల ఆచరణకు ఎవరికీ అభ్యంతరం ఉండకూడదు. పూర్వకాలంలో తడిబట్టలతో పూజలు చేసినా, దేవాలయాలను సందర్శించి నా, శుభ్రతను దృష్టిలో పెట్టుకొని ఆ కాలానికి తగ్గట్లు విధించిన నిబంధనలా భావించాలి గాని, సహేతుకత లేని ఏ నిబంధననూ ఈఆధునిక యుగంలో పాటించాలని పట్టుపట్టడం మూఢనమ్మకాలను ఆచరించడానికే అని అను కోకతప్పదు. చర్చిలలో ప్రార్థనలు జరిపేటప్పుడు పాదరక్షల విషయంలో నిబంధనలు లేవు. సిక్కు దేవాలయాలలో తలకు ఆచ్ఛాదన ప్రార్థన చేసేటప్పుడు పాటిస్తారు. అదే విధంగా నమాజ్ చేసేటప్పుడు ముస్లిం మతస్థులు తలమీద టోపీ లాంటిది ధరించి ప్రార్థనలలో పాల్గొనటం మనం గమనిస్తూనే ఉన్నాం. వారి ఆచార వ్యవహారాలనూ, సాంప్రదాయాలను అనుసరించి ఆ విధమైన పద్ధతులు, ఆ మతస్థులు ఎవరూ సహేతుక కారణాలతో అభ్యంతరం పెట్టనంతవరకూ ఎవరికి ఎందుకు అభ్యంతరం ఉండాలి? అదే విధంగా సనాతన సాంప్రదాయాలు, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా భక్తిని మరింత పెంచేవిధంగా ఉన్నంతవరకూ సనాతన భావాలు అంటూ చీటికిమాటికి విజ్ఞత లోపించిన వారు తప్పుపట్టడం అవివేకం. మూర్ఖత్వం అని భావించక తప్పదు. ఎవరి మతం వారిది. ఎవరి నిబంధనలు వారివి. అన్యమత ద్వేషంతో, లౌకిక రాజ్యాంగాన్ని ఆమోదించిన మనదేశంలో అకారణంగా ఆచార సంపదను తక్కువ చేయడం ఎవరూ హర్షించరు. అంతర్లీనంగా దేవాలయాలకు సంబంధించిన ఇలాంటి విభేదాలు ఇతర రాష్ట్రాలలో అంతగా బయటకు రావు. కానీ కేరళలో మొదటి నుంచీ లిట్రసీరేట్ ఎక్కువగా ఉండటం వల్లనోఏమో సమాజపరంగా ఉన్న సమస్యలు బాహాటంగానే చర్చించుకొనే సత్సాంప్రదాయం ఉండటంవల్ల ఇట్టే బయటపడతాయి. నంబూద్రీపాద్‌బ్రాహ్మణుడైనా, కమ్యూనిస్టు సిద్ధాంతాలను కాచి వడబోసి ముఖ్యమంత్రిస్థానంలోకి వెళ్లిన వాడవటంచేత తన కులాన్ని ఎన్నడూ వెనకేసుకొని రాలేదు. అట్టడుగు వర్గాల వారికే ఆయన అధికారంలో ఉన్నంతవరకూ అండగాఉన్నారనే పేరు సంపాదించుకున్నారు. కేరళలోని సాంప్రదాయ వాదులూ వారి వాదాన్ని వదులుకోలేదు. అగ్రవర్ణాలకు చెందినవారు ఇలాంటి విషయాలల్లో వెనక్కు తగ్గిన దాఖలాలులేవు. ఉదాహరణకు సుగిన్ జి.నాయర్ అనే ఆయన ఎర్నా కులంలోని శివుని దేవాలయం నుంచి ప్రార్థనలు చేస్తూ బయటకు వచ్చినప్పుడు ఒక మాట ఈ వస్త్రధారణ విషయంలో మీడియా వారు అడిగితే చెప్పారట! 'నేను ఎన్నో ఏళ్లనుంచి పై శరీరం మీద వస్త్రం లేకుండా దేవాలయంలో పూజ చేసుకోవడానికి అలవాటుపడ్డాను. నిబంధనలు మార్చి నన్ను షర్టుతో దేవాలయంలోకి అనుమతించినా, నా పద్ధతే నేను పాటిస్తాను. షర్టులేకుండా గర్భగుడి ప్రవేశ ద్వారం దగ్గర భక్తితో ప్రార్థన చేయడం నాకు ఇష్టం. అదే చేస్తాను. రూల్స్ మారినంత మాత్రాన నేను షర్టుతోనే భగవంతుడ్ని ప్రార్థించాలని నన్ను ఎవరూ బలవంతపెట్టలేదు గదా! అని తాపీగా భుజం మీద ఉన్న షర్టును ఆలయం బయట వేసుకొని తాపీగా ఏవో శ్లోకాలు చదువుకుంటూ వెళ్లిపోయారట. ఎవరి నమ్మకాలు వారివి. ఎవరి ఇష్టాలు వారివి. కాలానుగుణంగా నిబంధనలు, పాత సాంప్రదాయాలను కాదని మార్చినా తప్పులేదు. వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలగనంతవరకూ, భక్తికి ఏనిబంధన అడ్డురానంతవరకూ ఇలాంటి సున్నిత విషయాలలో జోక్యం ప్రభుత్వపరంగా బహు తక్కువగా ఉండటం సబబుగా ఉంటుంది. సంస్కార పూరితమైన సాంప్రదాయాలను కాదనకూడదు. మార్పును ప్రతిబింబించే నిబంధనలూ కాదనకూడదు. భక్తి ముఖ్యం. దేవాలయంలో శుచీ-శుభ్రత ముఖ్యం. భక్తుడు ఏకాగ్రత కోల్పోకుండా దేవుడిని కొలవటమే కొలబద్దగా గుర్తించాలి. •



# జమిలి ఎన్నికలు సాధ్యమేనా?

డాక్టర్ మోటె చిరంజీవి

దేశంలో జమిలీ ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం లభించింది. 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' బిల్లు త్వరలోనే పార్లమెంట్‌లో ముందుకు రానుంది. దీనికి సంబంధించి రాజ్యాంగంలోని 129వ సవరణ బిల్లు సైతం ఆమోదించింది. కేంద్ర ప్రభుత్వం జమిలికే మొగ్గు చూపుతుండడంతో దీనికోసం ఉన్న అడ్డంకులన్నీ తొలగించుకునేందుకు సన్నద్ధమవుతోంది. పార్లమెంట్ నుండి పంచాయితీ ఎన్నికలు అన్నీ ఒకేసారి నిర్వహించేందుకు సమాయత్తం చేస్తోంది. మొత్తం రెండు దశల్లో ఈ ఎన్నికలు జరగనున్నాయి. తొలి దశలో పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు, అవిపూర్తైన వంద రోజుల్లోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగుతాయి. దీని కోసం దేశవ్యాప్తంగా ఒకే ఓటరు జాబితాను ఉపయోగించబోతున్నారు. జమిలి ఎన్నికలు అంటే వన్ నేషన్, వన్ ఎలక్షన్. దేశానికి ఒక్కసారే ఎన్నికలు, మిగిలిన ఐదేళ్లు పరిపాలనపై దృష్టిపెట్టాలన్న దృక్పథంతో జమిలిని తెరపైకి తీసుకొచ్చారు. గతంలో జమిలి ఎన్నికలకు సంబంధించి కోవింద్ కమిటీ సిఫార్సు చేసిన విషయం తెలిసిందే. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌కు కేంద్ర కేబినెట్ ఆమోదించడంతో ఇక రెండు ప్రక్రియలు మిగిలున్నాయి. ఈ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించాలి. ఈ శీతాకాల సమావేశాల్లోనే ఈబిల్లును ప్రవేశపెట్టేందుకు కేంద్రం నిర్ణయించింది. బిల్లు అమల్లోకి రావాలంటే రాజ్యాంగంలోని ఆరు ఆర్టికల్స్ సవరణ చేయాల్సి ఉంది. రాజ్యాంగ సవరణలు చుసినట్లయితే లోక్‌సభ, రాజ్యసభ కాలపరిమితి చెందిన ఆర్టికల్ 83, రాష్ట్రాల అసెంబ్లీకు ఐదేళ్లగడువుని నిర్దేశించే ఆర్టికల్ 172(1)సవరణ. ఎమర్జెన్సీ పరిస్థితులొస్తే సభ కాలపరిమితిని ఏడాది దాటకుంటా వీలు కల్పించే ఆర్టికల్ 83(2) సవరణ. లోక్‌సభను





రద్దు చేసేలా రాష్ట్రపతికి అధికారాలిచ్చే ఆర్టికల్ 85(2) సవరణ. రాష్ట్రాల అసెంబ్లీ రద్దు అధికారాన్ని గవర్నర్‌కుఇచ్చే ఆర్టికల్ 174(2) సవరణ. రాష్ట్రాల్లో రాష్ట్రపతి పాలనకువీలు కల్పించే ఆర్టికల్ 356సవరణ ఇలా కొన్ని ఉన్నాయి. ఎన్నికల కమీషన్‌కు సంబంధించిన ఆర్టికల్ 324సవరణచేశారు. దేశంలో ఇప్పటి వరకూ అంటే స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 1957, 1962, 1967లో ఒకేసారి ఎన్నికలు జరిగాయి. ఆ తరువాత పరిస్థితులుమారి అడపా దడపా జరుగుతున్నాయి. జమిలి ఎన్నికల ప్రతిపాదన తొలిసారిగా 1980లో వచ్చింది. ఆ తరువాత 1999లో లా కమీషన్ కూడా జమిలి ఎన్నికలకు ఒకే చెప్పింది. పార్లమెంట్‌లోబిల్లు ఆమోదం పొందడంతో పాటు ఆరు ఆర్టికల్స్ సవరించాల్సి ఉంది. ఆ తరువాత సగం రాష్ట్రాలు ఒకే చెప్పాల్సి ఉంది. అన్నీ అనుకూలిస్తే 2027లో జమిలి ఎన్నికలు నిర్వహించాలనేది కేంద్రం ఆలోచనగా ఉంది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్‌సభకు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలను నిర్వహించడమే జమిలి ఎన్నికల ప్రధాన ఉద్దేశం. గతంలో జరిగిన, ఆ తర్వాత వాస్తవానికి మన దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ కొత్తదేమీ కాదు. 1952లో తొలి సాధారణ ఎన్నికలు మొదలుకొని, 1967 వరకు లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు చాలావరకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే అనంతర కాలంలో సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడకపోవడం, గడువుకు ముందే పలు రాష్ట్రాల శాసన సభలను బర్తరఫ్ చేయడం, తదితర కారణాలతో జమిలి ఎన్నికలు పట్టాలు తప్పాయి. దీంతో లోక్‌సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు జరుగుతున్నాయి. జమిలి ఎన్నికలు జరుగాలంటే దాదాపు 18 రాజ్యాంగ సవరణలు, ప్రజాప్రాతినిధ్య చట్టంలో మార్పులు చేయాల్సిన అవసరం ఉన్నదని కోవింద్ కమిటీ తాజా నివేదికలో స్పష్టం చేసింది. ముఖ్యంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 356, ఆర్టికల్ 324, ఆర్టికల్ 83(2), ఆర్టికల్ 172(1), ఆర్టికల్ 83కు సంబం ధించి పలు సవరణలు అవసరమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. •

# తిరుపతి తొక్కిసలాటలో తప్పెవరిది?

ఎం కె కుమార్

తిరుపతిలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా టోకెన్ల జారీ సమయంలో చోటుచేసుకున్న తొక్కిసలాట భక్తుల హృదయాలను కలచివేసింది. ఈ ఘటనకు పలు కారణాలు ఉన్నప్పటికీ, ముఖ్యంగా భక్తుల నియంత్రణలోపం, భద్రతా చర్యలలోపం, భారీ భక్తులరద్దీ, టోకెన్ల జారీ ప్రక్రియలో పొరపాట్లు, గేట్ల అకస్మాత్తుగా తెరవడం ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. క్యూలైన్లలో ఉన్న భక్తులను ఒకేసారి పెద్దసంఖ్యలో విడుదల చేయడం గందరగోళానికి దారితీసింది. భద్రతా సిబ్బంది తక్కువగా ఉండటం, భక్తులకు తగిన మార్గదర్శనం అందించకపోవడం పరిస్థితిని మరింత వేగంగా విషమం చేసింది. వైకుంఠ ఏకాదశి సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఏర్పాట్లు తక్కువయ్యాయి. టోకెన్ల జారీని తిరుపతిలోనే పరిమితం చేయడం వల్ల గందరగోళం మరింత పెరిగింది. పోలీసు అధికారి గేట్లను అనాలోచితంగా తెరవడంవల్ల ఈ సంఘటన చోటుచేసుకుందని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ విషాదానికి స్పందనగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిలు బాధితులను పరామర్శించారు. అయితే, ఈ ఘటన రాజకీయ విమర్శలకు వేదికగా మారింది. విపక్షాలు ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపగా, అధికార పక్షం బాధ్యత తీసుకున్నట్లు ప్రకటించింది. టోకెన్ల కోసం భక్తులు పెద్ద సంఖ్యలో గేటు వద్ద గుమికూడడంతో తొక్కిసలాట జరిగింది. సాక్షుల కథనాల ప్రకారం, భక్తులు వెనుక నుంచి బలవంతంగా ముందుకు తోసుకోవడం వల్ల పరిస్థితి మరింత గందరగోళంగా మారింది. భాషా అడ్డంకులు కూడా కీలక పాత్ర పోషించాయి, ఎందుకంటే తమిళం, కన్నడ మాట్లాడే భక్తులు, పోలీసుల సూచనలు అర్థం చేసుకోలేకపోయారు. పోలీసులు మైక్ ద్వారా భక్తులను వెనక్కి జరగమని పలుమార్లు హెచ్చరించినా, వారు వినిపించుకోలేదు. మధ్యాహ్నం నుంచే భక్తుల రాక పెరిగిపోవడంతో గేటు ముందు భారీ గుంపు ఏర్పడింది. అయితే వెనుక భాగం ఖాళీగానే ఉండిపోయింది. గేట్లు తెరవకముందే భక్తులు ముందుకు దూసుకురావడం వల్ల పరిస్థితి అదుపు తప్పింది. ఈ గందరగోళంలో భక్తులు కిందపడిపోయి ఊపిరాడక మృతి చెందిన ఘటన తీవ్ర విషాదకరంగా మారింది. సమన్వయం లోపం, నిర్వాహకుల తగిన జాగ్రత్తలేని నిర్వహణ ఈ ఘోరానికి దారితీశాయి. ఈ సంఘటన తర్వాత తిరుమలలో రాజకీయ పోరాటాలు, అధికారి విభేధాలు, సమన్వయ లోపాలు వెలుగుచూశాయి. ముఖ్యంగా టీటీడీ ఛైర్మన్, ఈవో మధ్య జరిగిన వివాదం అధికార వ్యవస్థలో విభేధాల తీవ్రతను చూపించింది. తిరుమలలో ఉన్నత పదవులపై అధికారుల మధ్య ఆధిపత్య పోరు భక్తులకు సౌకర్యాల క్రమం తప్పడానికీ, దేవుడి సేవలో గౌరవాన్ని తగ్గించడానికీ దారితీస్తోంది. ఈ పరిణామాలు కేవలం భక్తి కోసం వచ్చిన భక్తుల జీవితాలకు ముప్పుగా మారడమే కాకుండా, తిరుపతి చరిత్రలో ఈ సంఘటనచెడు గుర్తింపును తీసుకొచ్చింది. దీనిని దృష్టిలో ఉంచుకొని పాలకులు, అధికారులు వారి ధర్మబద్ధమైన విధులను సమర్థంగా నిర్వహించేందుకు కట్టుబడి ఉండాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. టీటీడీ పాలక మండలి, అధికారుల మధ్య నెలకొన్న విభేదాలు తొలగించడం, భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో సమన్వయాన్ని పెంపొందించడం కీలకంగా మారింది. వైకుంఠ ఏకాదశి రోజున జరిగిన ప్రమాదం విధ్వంసానికి కారణమైన లోపాలను గుర్తించి, బాధ్యత వహించాల్సిన వారు బాధ్యత స్వీకరించాలి. మృతుల కుటుంబసభ్యులు తీవ్ర శోకంలో మునిగిపోగా, గాయపడిన భక్తులు స్విమ్స్ ఆసుపత్రి, పద్మావతి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం ప్రకటించినా, ఆ ప్రాణనష్టాన్ని పూడ్చలేకపోవడం బాధాకరం. ఈ ఘటనపై న్యాయ విచారణకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ప్రభుత్వం వెల్లడించింది. తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనాల కోసం భక్తులు పెద్ద ఎత్తున తరలి రావడంతో, 90 కౌంటర్లను తొమ్మిది ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. మంగాపురం వంటి ఇతర ప్రాంతాల్లో టోకెన్లు జారీ చేయకపోవడం వల్ల తిరుపతిలో భక్తుల రద్దీ భారీగా పెరిగిందని పలువురు భక్తులు తెలిపారు. పురుషులు, మహిళలు, చిన్నపిల్లలు ఉన్నారని కూడా చూడకుండా, కొందరు భక్తులు బలవంతంగా ముందుకు దూసుకువెళ్లారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మధ్యాహ్నం నుంచే టోకెన్ల కోసం భారీగా భక్తులు కేంద్రాలవద్ద గుమికూడగా, రాత్రి 8గంటల వరకు ఒత్తిడి తారాస్థాయికి చేరింది. రాత్రి 9గంటల నుండి క్యూలైన్లలో ప్రవేశం ప్రారంభించడంతో, బైరాగిపట్టెడ, విష్ణు నివాసం, ఇందిరా మైదానం కేంద్రాలవద్ద తొక్కిసలాటలు చోటుచేసుకున్నాయి. ఈఘటన భక్తుల భద్రతాపరమైన ఏర్పాట్లలో లోపాలను మరోసారి వెలుగులోకి తెచ్చింది. భక్తులు, బాధితుల కుటుంబాలు ఈ విషాదానికి కారణమైన నిర్వాకంపై తీవ్రఆవేదనవ్యక్తం చేస్తున్నారు. తిరుపతిలో జరిగిన తొక్కిసలాట వంటి దుర్ఘటనలు భక్తులభద్రతను సవాలుగా నిలిపాయి. ఈ సమస్యల పరిష్కారానికి కొన్నిమార్గాలను సూచించడం అవసరం. టోకెన్ల జారీ పద్ధతిలో మార్పులు ముఖ్యమైనవి. భక్తులు ఆన్ లైన్‌లోనే టోకెన్లుపొందే విధానం అమలుచేస్తే కౌంటర్ల వద్దగుమికూడే పరిస్థితి తగ్గుతుంది. జాబితా ప్రకారం సమయ స్లాట్లు కేటాయించడం, ప్రత్యేకమైన అవసరాలు ఉన్నవారికి ప్రత్యేక సదుపాయాలు కల్పించడం ప్రయోజనకరం. ప్రత్యక్ష కౌంటర్ల సంఖ్యను పెంచి, చుట్టుపక్కల ప్రాంతాల్లో వాటిని విస్తరించడమూ ఆవశ్యకం. టోకెన్ల సమయ నియంత్రణ ద్వారా భారీ సంఖ్యలో భక్తులను ఒకేసారి అనుమతించడం తగ్గించి, నియంత్రణతో దర్శనం అనుమతించవచ్చు. భద్రతా చర్యల్లో పోలీసుల సంఖ్యను పెంచి, క్యూలైన్‌లను సులభంగా నియంత్రించగల విధానా లు తీసుకోవాలి. ఎమర్జెన్సీ పరిస్థితుల కోసం మెడికల్ టీమ్స్‌ను సిద్ధంగా ఉంచడం కూడా కీలకం. సమాచార వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల భక్తులకు అవగాహన పెరుగుతుంది. స్పీకర్ల ద్వారా దిశానిర్దేశం చేసి గేట్లు తెరవడం లేదా క్యూలైన్ నియమాలు స్పష్టంగా తెలియజేయ వచ్చు. ప్రవాహ నియంత్రణలో భాగంగా, చిన్నచిన్న సమూహాలను మాత్రమే క్రమపద్ధతిలో అనుమతిస్తే, తొక్కిసలాట ముప్పు తక్కువ అవుతుంది. సంక్షిప్తంగా, భక్తుల సంఖ్య తగ్గించే ప్రయత్నాలు, భద్రతా సిబ్బంది మెరుగుదల, సాంకేతిక పరిష్కారాలు, స్పష్టమైన సమాచార మార్గాలు తీసుకుంటే ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా నియంత్రించవచ్చు. •

# ప్రజావాక్కు



## వయసు నిర్ధారణ పత్రాలు ఇవ్వాలి

వయసు నిర్ధారణ పత్రాలు అన్నిసచివాలయాల్లో ఇవ్వాలి ఆంధ్రప్రదేశ్‌లోని కొంతమంది వృద్ధులకు ఆధార్ కార్డులో వయసు తప్పుగా నమోదు జరిగింది. వారికి 75 లేదా ,65 సంవత్సరాలు వయసు ఉన్నప్పటికీ ఆధార్ కార్డులో 45, 56, 58, సం.లు ఉన్నట్లుగా నమోదు అయింది.! ఆ కారణంగా పలువురు వృద్ధులకు వృద్దా ప్య పింఛను పొందే అర్హత కోల్పోయారు. అందువల్ల ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని వార్డు, గ్రామ సచివాలయాల్లో ప్రత్యేక కౌంటర్‌లు పెట్టి వృద్ధులకు వయసు నిర్ధారణ పత్రాలు ఇవ్వాలి. ఈ కౌంటర్‌లు నిరంతరం పనిచేయాలి. ఇవి పనిచేసే తీరుపై జిల్లా కలెక్టర్‌లు పర్యవేక్షణ ఉండాలని అర్హత వున్న వారికి వయసు నిర్ధారణ పత్రాలు ఇవ్వాలి.

-శీరాపు శ్రీనివాసరావు, విజయనగరం

## జాతీయ హోదా ఇవ్వాలి

నిజామాబాద్‌కి పసుపు బోర్డ్ ప్రకటించి తెలంగాణకు కేంద్రం సంక్రాంతి బహుమతి అందించింది. కాజీపేటలో రైల్వేకోచ్ ఫ్యాక్టరీ మామూనూర్ లో విమానాశ్రయం వరంగల్‌కి పత్తి పరిశోధన కేంద్రం మంజూరు చేయడం ద్వారా తెలంగాణ అభివృద్ధికి కేంద్రం బాసటగా నిలుస్తుంది అనే సందేశాన్నికేంద్రం తెలంగాణ ప్రజలకు ఇచ్చినట్టు అయింది. ఇక నిన్నటికి నిన్న రీజనల్ రింగ్ రోడ్ దక్షిణ భాగానికి పచ్చజెండా ఊపడం గొప్ప అయితే మరిన్ని ప్రాజెక్ట్ మిగిలిపోయి ఉన్నాయి. ఒకటి రీజనల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగం, ఐటీ ఐఆర్ ప్రాజెక్ట్ కరీంనగర్ లో ఏఇ ట్రిబుల్‌ఈ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్‌కి జాతీయ హోదా ఇవ్వవల్సి ఉంది.

-భారత అవినాష్, జనగామ

## చట్టపరమైన చర్యలు ఏవి?

పల్నాడు జిల్లాలో సరస్వతీ ఇండస్ట్రీస్ సంస్థ అటవీ శాఖ భూములను ఆక్రమించడం, దళితులకు ప్రభుత్వం ఇచ్చిన ఎస్సైన్డ్ భూములు కొనుగోలు చేయడాన్ని రెవెన్యూ శాఖ అధికారులు విచారించి ధృవీకరించారు. అలాగే కడప జిల్లాలో వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి అటవీ శాఖ భూములను ఆక్రమించినట్లు పత్రికల్లో కథనాలు వస్తున్నాయి. ఇలాంటిచట్టవిరుద్ధమైన ఆక్రమణలపై అటవీ శాఖ మౌనం వహించడం ఆశ్చర్యంగాఉంది. రాష్ట్ర అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ దీనిపై దృష్టి సారించాలి!

- జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణా జిల్లా

## నిర్విఘ్నంగా సాగుతున్న కుంభమేళా

జనవరి 13వ తేదీన ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగ్‌రాజ్‌లో ప్రారంభమైన మహా కుంభమేళా ఆద్యంతం ఆనందంగా ముగిసింది. దాదాపు కోటిన్నరపైగా భక్తులు, గంగా, యమునా, అంతర్వాహిని అయిన సరస్వతి త్రివేణి సంగమంలో అత్యంత చలిలో స్నానం చేయడం విశేషం. రాష్ట్రప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం, భక్తులు కూడా కట్టుబాట్లు పాటించడంవలన అంతటి జనసమోహంఉన్నా ఏప్రమాదం లేకుండా మొదటి రోజు నిర్విఘ్నంగా సాగిపోయింది. ఫిబ్రవరి 26 ఆఖరి రోజువరకు ఇలాగే కొనసాగితే అంతకన్నా కావాలసిందే మిటి? భక్తులు, దాతలవల్ల నాలుగు లక్షల కోట్లరూపాయల పైనే ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నారు. ఈ మహా మేళా మరల నూట నలభై నాలుగు సంవత్సరాల తరువాత వస్తుందట.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## పోలీసులకు బెదరింపులా!

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోలీసు వ్యవస్థ గాడిన పడుతున్నదని భావిస్తున్న తరుణంలో కొంతమంది ఎమ్మెల్యేలువారిపై బెదిరింపులకు దిగటం చూస్తున్నాం! అధికారపక్షానికి చెందిన గుడివాడ ఎమ్మెల్యే అనుచరులు ఏకంగా విధి నిర్వహణలో ఉన్న పోలీసులను గుడివాడ రండి, మీ అంతు చూస్తాం అనేవరకు వెళ్లారు! అదీ ఒక నిందితుడ్ని విచారిస్తున్న సమయంలో! సదరు ఎమ్మెల్యే ఇలా అరాచక శక్తులను చేరదీయడం, ప్రోత్సహించడం ఆశ్చర్యంగా ఉంది! అలాగే పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్ విధి నిర్వహణలో ఉన్న డిఎస్‌పిని పిలిపించిమరీ బెదిరించారు! ఇలా పోలీసులను బెదిరించడం నేరం, ప్రభుత్వం ఉదాసీనంగా ఉంటే ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళతాయి?

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## మానవత్వం చూపుదాం

నేడు ఎందరో నిర్భాగ్యులు పట్టెడన్నం దొరకక ఆకలికి అలమటిస్తూ ధీనంగా రోడ్డు ప్రక్కన బ్రతుకుతున్నారు. మరికొందరు అనాధాశ్రయాలలో కాలం వెళ్లదీస్తున్నారు. కొందరు దాతలు, కొన్ని స్వచ్ఛంద సంస్థలు వారి ఆకలి తీరుస్తున్నారు. కానీ అది సరిపోవడంలేదు. మనం రోజు మనకోసం ఎంతోఖర్చుచేస్తాం. వాటిలో కొన్ని అనవసర ఖర్చులు ఉంటాయి. ఆ డబ్బులతో పేదవాళ్ల ఆకలి తీరిస్తే భగవంతుడు కూడా సంతోషిస్తాడు. కాబట్టి ప్రతిఒక్కరు తమకున్నంతలో ఇతరులకు సహాయపడాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

17-1Pg5.qxd:17-1Pg5.qxd 1/1/02 6:03 AM Page 1



# 111 మంది రైతుల ఆమరణ దీక్ష



## 101 మంది రైతుల ఢిల్లీ ఛలోమార్చ్

**ఛండీఘర్, జనవరి 16:** రైతు సమస్యలపై కేంద్రం ఇచ్చిన హామీలను అమలుచేయాలని కోరుతూ నిరవధిక నిరాహారదీక్ష చేపట్టినరైతునేత జగ్‌జీత్‌సింగ్ దల్లేవాల్‌కు మద్దతుగా హర్యానా సరిహద్దు ఖనౌరీలో 111 మందిరైతులు నిరవదిక దీక్షను చేపట్టిన సంగతి తెలిసిందే. మరోవైపు జగ్‌జీత్‌సింగ్ దల్లేవాల్ దీక్షను విరమింపచేసేం దుకు కేంద్రం రైతులకిచ్చిన డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలని కోరుతూ మరో 101 మంది రైతులు ఢిల్లీకి శంభు సరిహద్దుల మీదుగా మార్చ్ నిర్వహించాలని నిర్ణయించారు. ఈనెల 21వ తేదీ శంభు సరిహద్దునుంచి ఈ ర్యాలీ జరుగు తుంది, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి తమ డిమాండ్లను నెరవేర్చుకునేందుకే ఈ ర్యాలీచేస్తు న్నట్లు రైతులు తెలిపారు. కనీస మద్దతుధరకు చట్టబద్ధత కల్పించాలని కోరారు. కిసాన్ మజ్ దూర్ మోర్చా నాయకుడు కోఆర్డినేటర్ సర్వన్‌సింగ్ పాంధేర్ మాట్లాడుతూ 101 మంది రైతులు గతంలోమూడు పర్యాయాలు ఢిల్లీకి మార్చ్ నిర్వహించేందుకు సిద్ధం అయ్యారని డిసెంబరు ఆరు, ఎనిమిది, 14వ తేదీల్లో శంభు సరిహద్దునుంచి ఈ ర్యాలీ తీయాలని నిర్ణయించా రని, అయితే హర్యానా పోలీసులు ఈర్యాలీని భగ్నం చేసారన్నారు. రైతుల డిమాండ్లను అంగీక రించకపోగా కేంద్రం కావాలనే తిరస్కరిస్తోందని, నిరంతర నిరసన ఉద్యమం కొనసాగుతుందని హెచ్చరించారు. ఎస్‌కెఎం, కెఎంఎంలు రెండూ కూడా 101 మంది రైతులతో మార్చ్‌ను ఈ నెల 21వ తేదీ నిర్వహించాలని నిర్ణయించాయ న్నారు. ప్రభుత్వం డిమాండ్లను పెడచెవిన పెడుతోందని చర్చలు జరిపేందుకు కూడా సిద్ధంగా లేదని ఆయన ఆరోపించారు. అందు వల్లనే రెండు రైతు వేదికలుకూడా తమ నిరవధిక ఆందోళనను మరింత ఉధృతం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈనెల 15వ తేదీనే 111 మంది రైతులు ఆమరణదీక్షకు పూనుకు న్నారు. తమ రైతునేత దల్లేవాల్‌కు మద్దతుగా ఈ దీక్షలుచేస్తున్నట్లు తెలిపారు. రైతు నాయ కుడు జగ్‌జీత్ సింగ్ దల్లేవాల్ నిరవధిక దీక్ష గత ఏడాది నవంబరు 26వ తేదీ ఖనౌరి సరిహద్దు వద్ద ఆమరణదీక్షకు పూనుకున్నారు. నేటికి 52 రోజులుగా ఆయన దీక్షలోనే కొనసాగుతున్నారు. ఇదే దీక్షను కొనసాగిస్తే ఆయన కీలక అవయ వాలు దెబ్బతినేప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరించినా ఆయన పెడచెవిన పెడుతున్నారు. దీనితో బిఎన్‌ఎస్‌ఎస్ సెక్షన్ 163 పరిదిలో హర్యానా పోలీసులు నిషేధాంక్షలు ప్రకటించారు. గతేడాది ఫిబ్రవరి 13వ తేదీనుంచి రైతులు పంజాబ్ హర్యానా సరిహద్దుల్లో దీక్షలుచేస్తున్న సంగతి తెలిసిందే. ఢిల్లీకి మార్చ్ చేయాలని నిర్ణయించినా పోలీసులు భగ్నంచేసారు. తమ పంటలకు గిట్టుబాటుధరలు లభించాలని, అలాగే కనీసమద్దతుధరలను చట్టబద్ధంచేయాలని కోరు తున్న సంగతి తెలిసిందే.



# దేశ చరిత్రను వక్రీకరిస్తున్న ఆర్‌ఎస్‌ఎస్

## బెంగాల్ సిఎం మమతా బెనర్జీ ధ్వజం

**కోల్‌కత్తా, జనవరి 16:** అయోధ్యలో రామ మందిరం ప్రతిష్టాపన రోజునే భారత్ నిజమైన స్వాతంత్ర్యాన్ని పొందిందని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ఇటీవలచేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. బెంగాల్ సిఎం మమతా బెనర్జీ ఈ వ్యాఖ్యలపై స్పందిస్తూ దేశచరిత్రను వక్రీకరించడానికి ఆర్‌ఎస్‌ఎస్ పన్నుతున్న పథకమని విమర్శించారు. భగవత్ చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నానని అవిభారత దేశ చరిత్రకు వ్యతిరేకమైనవని ఇటువంటి రాజ్యాంగ వ్యతిరేక అసంబద్ధమైన వ్యాఖ్యలతో దేశ చరిత్రను వక్రీకరించే ప్రయత్నంచేస్తున్నారు. దేశాన్ని మతం ఆధారంగా విభజించాలని చూస్తే మేం ఊరుకోమని దేశం కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టడానికి సిద్ధంగా ఉన్నామని మమతా అన్నారు.

ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం భూపేష్‌బాగెల్ మాట్లాడుతూ భగవత్ తన వ్యాఖ్యల ద్వారా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి అసంఖ్యాక త్యాగాలుచేసిన వారిని అవమానించారని దుయ్యబట్టారు. ఆయన ప్రకటనను వ్యతిరేకిస్తూ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలను బిజెపి తప్పుగా వక్రీకరించి ప్రచారంచేస్తోందని విమర్శించారు. దేశానికి నిజమైన స్వాతంత్ర్యం రామమందిరప్రతిష్టాపన రోజునే వచ్చిందని ఇటీవల ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్‌మోహన్ భగవత్‌చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పుపట్టారు.



# బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌కు కత్తిపోట్లు

## ప్రాణాపాయం లేదన్న వైద్యులు

**ముంబయి, జనవరి 16:** బాలివుడ్ చిత్రపరిశ్రమ ఒక్కసారిగా ఖంగుతిన్నది. ప్రముఖనటుడు సైఫ్ ఆలీఖాన్‌పై చోరీకి వచ్చిన నిందితుడు కత్తిపోట్లకు గురిచేసాడన్న అంశం బాలివుడ్ మొత్తం తెల్లారే సరికి పాకిపోయింది. ముంబయిలోని బాంద్రాలో సైఫ్ ఆలీఖాన్ నివాసంలోనే గురువారం తెల్లవారుజామున 2.30 గంటలకు ఈ హీరోపై దాడిజరిగింది. సైఫ్ ఆతడి కుటుంబసభ్యులు మంచి నిద్రలో ఉండగా మెట్లమార్గం గుండా ఇంట్లోకి ప్రవేశించిన ఒక దుండగుడిని గుర్తించి సైఫ్ రెండో కుమారుడు జేహ్ కేర్‌టేకర్ అరుపులు కేకలు వేయడంతో సైఫ్ వెంటనే మేలుకొని వచ్చాడు. దుండగుడిని ప్రతిఘటిం చిన సైఫ్‌పై ఈ దుండగుడు తనవద్ద ఉన్న కత్తితో ఆరుసార్లు పొడిచాడు. ఈక్రమంలోనే సైఫ్ వెన్నుముకలో దుండగుడి కత్తిమొన అలాగే ఉండిపోయిందని వైద్యులు సైతం తెలిపారు. పోలీసులు వెంటనే రంగంలోకి దిగి మొత్తం వివరాలను సేకరించారు. పక్కింటి సిసి ఫుటేజిని పరిశీలించినపోలీసులు ఒక ఆగంతకుడు మెట్లు దిగి వెళుతున్నట్లు గుర్తించారు. మెట్లమార్గంతోనే దుండగుడు ప్రవేశించి తిరిగి అలాగే పరారయి నట్లు కూడా పోలీసులు గుర్తించారు.

ఏడు ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి తక్షణమే గాలింపు చర్యలుచేపట్టారు. కాగా అగ్నిప్రమా దాలు సంభవించే సమయంలో వినియోగించే మెట్ల మార్గంలోనే దొంగ సైఫ్ ఇంట్లోకి ప్రవేశిం చాడని తేలింది. అయితే నిందితుడు దొంగతనం కోసమే వచ్చినట్లు భావిస్తున్నామని ఇప్పటికే నిందితుడిని గుర్తించారని, పదిబృందాలు ఈకేసు దర్యాప్తుకోసం పనిచేస్తునానయని స్థానిక డిసిపి దీక్షిత్ గేడమ్ పేర్కొన్నారు. సైఫ్ కుటుంబంలో పనిచేసేఐదుగురు సిబ్బందిని ప్రశ్నించారు. నటుడుఉండే హౌసింగ్ సొసైటీలో కొన్ని ఇళ్లకు మరమ్మతులు జరుగుతున్నాయి. దీనితో బయటనుంచి పనివారు వచ్చిపోతు న్నారు. కాగా ఆరు కత్తిగాయాలు తగలిన సైఫ్‌ను వెంటనే ఆసుపత్రికి తరలించేందుకు కార్లు సిద్ధంగా లేకపోవడంతో పెద్దకుమారుడు ఇబ్రహీం ఆలీఖాన్ ఆటోలో ఆసుపత్రికి తీసుకువెళ్లాడు. లీలావతి ఆసుపత్రిలోచేరిన సైఫ్‌కు వైద్యులు వెన్నెముకలో దిగబడిన 2.5 అంగుళాల కత్తిముక్కను వెలికితీసి శస్త్రచికిత్స చేసి ద్రవాలు లీక్ కాకుండా కట్టడిచేసారు. అలాగే మణికట్టు ఇతర భాగాల్లో జరిగిన గాయాలకు కాస్మెటిక్ సర్జరీచేసి అప్పటికప్పుడు తక్షణ చికిత్సలుచేసారు.

అక్కడి ఇళ్లల్లో ఫ్లోర్ పాలిషింగ్‌చేసే కార్మికులను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉండగా సైఫ్ ఆలీఖాన్‌పై దాడి బిష్ణోయ్ గ్యాంగ్‌పనే అంటూ వస్తున్న వార్తలను పోలీ సులు ఖండించారు. ఈ దాడికి బిష్ణోయ్ గ్యాంగ్‌కు ఎలాంటిసంబంధం లేదని తేల్చి చెప్పారు. నిందితుడు కేవలం సొమ్ములకోసమే ఇంటికి వచ్చినట్లు భావిస్తున్నామన్నారు. సిసిటివి ఫుటేజి ఆధారంగా నిందితుడి ఫోటోను కూడా విడుదలచేసారు.

కాగా బాలివుడ్ చిత్రపరిశ్రమలోని సీనియర్ నటుడిపై జరిగిన దాడి ఇపుడు రాజకీయ రంగు పులుముకుంది. సాక్షాత్తూ సంపన్నవర్గంలోని ప్రముఖ నటుడికే భద్రత కరువైతే ముంబయిలో సామాన్యమధ్యతరగతిప్రజల సంగతేమిటంటూ ఠాకరే శివసేన, ఆమ్ ఆద్మీపార్టీ కాంగ్రెస్‌లు బిజెపిపై దుమ్మెత్తిపోస్తున్నాయి. దీనిపై ముఖ్యమంత్రి ఫడ్నవిస్ స్వయంగా రంగంలోకి దిగి కౌంటర్లు ఇస్తుండటం గమనార్హం. యాక్టర్‌పై దాడిని శాంతిభద్రతల సమస్యకు ముడిపెట్టవద్దంటూ ఆయన హితవు పలికారు.

# హిండెన్‌బర్గ్ రిసెర్చి సంస్థకు మూత!

## కార్యకలాపాలు విరమిస్తున్నట్లు ప్రకటించిన నాథన్ ఆండర్సన్



**న్యూఢిల్లీ, జనవరి 16:** హిండెన్‌బర్గ్ రీసెర్చ్ అమెరికాకు చెందిన షార్ట్ సెల్లింగ్ సంస్థ. ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ నివేదిక ఏ స్థాయిలో ప్రకంపనల్ని సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. దేశ కార్పొరేట్ వర్గాల నుంచి రాజకీయ రంగం దాకా ఈ అంశం కుదిపేసిన విషయం తెలిసిందే. ఆ సంస్థ ఇచ్చిన రిపోర్ట్ దెబ్బకి అదానీ షేర్లు కుదేలయ్యాయి. ఈ సంస్థ రిపోర్ట్ భారత స్టాక్ మార్కెట్లనుకూడా వణికించింది. అయితే తాజాగా ఈ సంస్థ సంచలన నిర్ణయం ప్రకటించింది. కంపెనీ కార్యకలాపాలను మూసివేస్తున్నట్లు సంస్థవ్యవస్థాపకుడు నాథన్ ఆండర్సన్ తాజాగా ప్రకటించారు. సంస్థ మూసివేత గురించి కొంత కాలంగా తన ఆత్మీయులు, కుటుంబ సభ్యులు, సన్నిహితులతో చర్చించినట్లు చెప్పారు. అనేక చర్చల అనంతరం సంస్థను మూసివేయాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలిపారు. హిండెన్‌బర్గ్ రీసెర్చ్ మూసివేత వెనుక ఎలాంటి బెదిరింపులు, భయాలు, ఆరోగ్య కారణాలు, వ్యక్తిగత అంశాలూ లేవని స్పష్టం చేశారు. తమ ప్రణాళికలు, ఐడి యాలు ముగియడంతోనే ఈ నిర్ణయానికి వచ్చినట్లు వివరించారు.

హిండెన్‌బర్గ్ నా జీవితంలో ఓ అధ్యాయం మాత్రమే. సంస్థ స్థాపించినప్పుడు నన్ను నేను నిరూపించుకునేందుకు ఎంతో కష్టపడేవాడిని. అయితే ఇప్పుడు నేను కంఫర్ట్‌జోన్‌లో ఉన్నానని అనిపిస్తోంది. ఈ సంస్థ వల్ల ఎంతో సాహసం చేశాను. ఎన్నో ఇబ్బందులు, సవాళ్లు, ఒత్తిళ్లను ఎదుర్కొన్నా. అయినప్పటికీ ఎంతో ఉత్సాహంగా పనిచేశా. ఇదంతా నాకో ప్రేమకథలా అనిపిస్తోంది. ఇకపై నా భవిష్యత్తు కార్యాచరణపై దృష్టి పెడతాను అని నాథన్ అండర్సన్ పేర్కొన్నారు. రెండేళ్ల క్రితం అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే.

అదానీ గ్రూప్‌పై 106 పేజీల రిపోర్ట్‌నురిలీజ్ చేసింది. అదానీ గ్రూప్ అవకతవకలకు పాల్పడుతున్నదని, స్టాక్ మార్కెట్లలో గ్రూప్ కంపెనీల షేర్ల విలువ పెరిగేలా అక్రమాలకు దిగుతున్నదని సంచలన ఆరోపణలు చేసింది. దీంతో అదానీగ్రూప్ మార్కెట్ విలువ ఏకంగా రూ.12 లక్షల కోట్లు హరించుకుపోయింది. అదానీ సంస్థల్లో ఆయా కంపెనీల పెట్టుబడులు, ముఖ్యంగా ప్రభుత్వ రంగ బీమా సంస్థ ఎల్‌ఐసి కొన్న వాటాలపై పెద్ద ఎత్తున దుమారం రేగింది. చివరకు అదానీ వ్యాపార విస్తరణకు కేంద్రంలోని నరేంద్రమోడీ సర్కార్ సహకరించిందని, దీనిపై లోతుగా దర్యాప్తు జరగాలని పార్లమెంట్‌లో విపక్షాలన్నీ పట్టుబట్టింది తెలిసిందే.



## కాల్పుల విరమణ ఒప్పందం వేళ..

# గాజాపై విరుచుకుపడిన ఇజ్రాయెల్

**జెరూసలేం, జనవరి 16:** పదిహేను నెలలుగా కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలుకుతూ బుధవారం ఇజ్రాయెల్-హమాస్ ఓ అంగీకారానికి వచ్చినట్లు అధికారిక వర్గాలు వెల్లడించిన కొన్ని గంటల్లోనే ఇజ్రాయెల్ గాజాపై తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. గాజా కాల్పుల విరమణ ఒప్పందం ఆదివారం నుంచి అమలులోకి రానున్న నేపథ్యంలో ఇజ్రాయెల్ గాజాపై పెద్దఎత్తున విరుచుకుపడింది. ఈ చర్యలతో స్థానికులు భయభ్రాంతులకు గురయినట్లు సివిల్ ఎమర్జెన్సీ సర్వీస్ వెల్లడించింది. దాడిలో పదుల సంఖ్యలో భవనాలు కుప్పకూలగా.. పలువురు గాయపడినట్లు పేర్కొంది.

అక్టోబరు 7, 2023న సరిహద్దులు దాటి ఇజ్రాయెల్‌లోకి ప్రవేశించి 1200 మంది ఇజ్రాయెల్ పౌరులను హతమార్చి, 250 మందిని బందీలుగా చేసుకోవడంద్వారా హమాస్ మధ్య ఆసియాలోయుద్ధానికి బీజంవేసింది. హమాస్‌కు మద్దతుగా హెజ్‌బొల్లా, హూతీ ఉగ్రవాదులు ఇజ్రాయెల్‌పై దాడులకు దిగాయి. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య పరస్పర క్షిపణి దాడులకు పాల్పడ్డాయి. 46 వేల మంది పాలస్తీనియన్లు ఇజ్రాయెల్ దాడుల్లో మృతి చెందారు. ఈ యుద్ధాన్ని నివారించడానికి ప్రపంచ దేశాలు కృషిచేస్తున్నాయి. ఈనేపథ్యంలో కొన్ని నెలలుగా కాల్పుల విరమణ కోసం ఈజిప్టు, ఖతార్ ఇరు పక్షాలతో చర్చలు జరుపుతూ వచ్చాయి.

ఈ ఒప్పందానికి అమెరికా మొదటి నుంచి మద్దతుగా ఉంది. ప్రస్తుతం జరిగిన కాల్పుల విరమణ ఒప్పందానికి ఖతార్ మధ్యవర్తిత్వం వహించింది. ఎట్టకేలకు కాల్పుల విరమణ ప్రతిపాదనకు అంగీకరించినట్లు హమాస్ తెలిపింది. అయితే ఒప్పందం తుది ముసా యిదాపై ఇంకా కసరత్తు జరుగుతోందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కార్యాలయం పేర్కొంది. మరోవైపు తాజా ఒడంబడికకు నెతన్యాహు కేబినెట్ ఆమోదం తెలపాల్సి ఉంది. కొద్ది రోజుల్లోనే ఈ లాంఛనం పూర్తి కావచ్చని భావిస్తున్నారు. ఈ ఒప్పందం ఆదివారం నుంచి అమలులోకి వస్తుందని ఖతార్ ప్రధాని షేక్ మహమ్మద్ బిన్ అబ్దుల్ రహ్మాన్ అల్‌థానీ ప్రకటించారు.

# కాశ్మీర్‌లో అంతుచిక్కని మరణాలు



## నెలన్నర వ్యవధిలో 15 మంది మృతి!

**శ్రీనగర్, జనవరి 16:** జమ్ముకశ్మీర్‌లోని రాజౌరీని అంతుచిక్కని మరణాలు వెంటాడుతున్నాయి. జిల్లాలోని బుధాల్ గ్రామంలో గడిచిన నెలన్నర వ్యవధిలో అనుమానాస్పద రీతిలో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 15కు చేరుకుంది. మరో చిన్నారి పరిస్థితి విషమంగా ఉంది. అయితే ఈ మరణాలకు బ్యాక్టీరియా లేదా వైరస్ కారక సాంక్రమిక వ్యాధులు కారణం కాదని ప్రాథమికంగా తేలినట్లు అధికారులు వెల్లడించారు. దీంతో ఇక్కడి పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నామని చెప్పిన ప్రభుత్వం దర్యాప్తు కోసం 11 మందితో ప్రత్యేకబృందాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రకటించింది. రాజౌరీ జిల్లాలోని బుధాల్ గ్రామంలో గత డిసెంబర్ 7న సహపంక్తి భోజనం నిర్వహించారు. ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు ఇక్కడ భోజనం చేసిన అనంతరం అస్వస్థతకు గురికాగా వారిలో అయిదుగురు ప్రాణాలు కోల్పోయారు. డిసెంబర్ 12న మరో కార్యక్రమంలో విందు ఆరగించిన మరో కుటుంబంలోని తొమ్మిదిమంది అనారోగ్యం బారినపడ్డారు. అందులో ముగ్గురు చనిపోయారు. జనవరి మూడోఘటన చోటుచేసుకుంది. ఓ కుటుంబంలోని పదిమంది తీవ్ర అస్వస్థతకు గురికాగా ఆరుగురు చిన్నారులే. వీరిలో ఓ పదేళ్ల బాలిక చనిపోగా 15 ఏళ్ల అబ్బాయి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. ఇలా గడిచిన నెలన్నర వ్యవధిలోనే మొత్తంగా 15 మంది చనిపోవడం ఆ గ్రామంలో భయాందోళనలకు కారణమైంది. ఈ అంతుచిక్కని మరణాలకు గల కారణాలను గుర్తించేందుకు వైద్య ఆరోగ్యశాఖ ముమ్మర ప్రయత్నాలు చేసింది. బాధితుల నుంచి నమూనాలను సేకరించి దేశవ్యాప్తంగా ఉన్న అత్యున్నత ల్యాబ్‌లకు పంపించింది. ఎన్‌ఐవి, ఎన్‌సిడిసి, ఎన్‌ఐటిఆర్, డిఆర్‌డిఇతో పాటు చండీగఢ్, జమ్మూలలో ఉన్న పరిశోధక ల్యాబ్‌లలో పరీక్షించినప్పటికీ వైరస్ లేదా బ్యాక్టీరియా కారకాలు లేవని తేలింది. ఐఐటిఆర్ నిర్వహించిన విశ్లేషణలో మాత్రం ఆ నమూనాల్లో విషపూరిత పదార్థాలు ఉన్నట్లు గుర్తించింది. దీంతో మరింత అప్రమత్తమైన ప్రభుత్వం అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలని వివిధ శాఖలను ఆదేశించింది. తొలి ఘటన వెలుగు చూసిన మరుసటి రోజే అక్కడి ఆహార, నీటి నమూనాలను సేకరించేందుకు వైద్య బృందాన్ని రంగంలోకి దింపినట్లు రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. సీనియర్ వైద్యులు, పరిశోధకులు తాజా పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు తెలిపింది. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అవసరమైన చర్యలన్నీ తీసుకుంటోందని జమ్మూ కశ్మీర్ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సకీనా ఇటూ పేర్కొన్నారు.



# సమాధిని తవ్వి మృతదేహం వెలికితీత

## కేరళలో ఉద్రిక్తంగా మారిన స్వామి జీవసమాధి

**తిరువనంతపురం, జనవరి 16:** రాష్ట్రరాజధాని తిరువనంతపురంలో గోపన్‌స్వామి అనే వ్యక్తి జీవసమాధి అంశం వివాదాస్పదంగా మారింది. ఆ సమాధిని తవ్వాలని హైకోర్టు ఉత్తర్వులు జారీచేయడంతోపోలీసులు సమాధిని తవ్వి ఆయన మృతదేహాన్ని వెలికితీసారు. సమాధి వద్దకు ఉదయం ఏడు గంటల సమయంలో చేరుకున్నామని దానిని తవ్వడాన్ని కుటుంబ సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించడంతో భారీ భద్రత నడుమ కాంక్రీటుతో నిర్మించిన గోపన్ స్వామి సమాధిని తవ్వామని పోలీసులు పేర్కొన్నారు. లోపల ఆయన మృతదేహం ధ్యాన స్థితిలో ఉందని, ఛాతివరకూ పూజాసామగ్రి నింపి ఉందని తెలిపారు. మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం తిరువనంతపురంలోని మెడికల్ కళాశాలకు తరలించినట్లు వెల్లడించారు. గోపన్‌స్వామి అలియాస్ మణ్యన్ జీవసమాధి అయ్యారని కొన్ని రోజుల క్రితం ఆయన కుటుంబీకులు పోస్టర్లు ప్రచురించారు. బంధువులు స్థానికులకు తెలియకుండా ఆతడిని నెయ్యటింకర లోని ఓ దేవాలయం సమీపంలో పూడ్చిపెట్టడంతో ఆయన మృతిపై పలు అనుమానాలు వ్యక్తం అయ్యాయి. అయితే ఎవరూ చూడకుండా తనను సమాధి చేయాలని గోపన్ చెప్పినట్లు ఆయన కుమారులు సనందన్; రాజేశన్ పేర్కొన్నారు.

ఈ విషయం కలెక్టర్ దృష్టికి వెళ్లడంతో సబ్ కలెక్టర్ ఆల్ఫ్రెడ్ ఓవీ తన సిబ్బందితో వెళ్లి సమాధిని తవ్వాలని ఆదేశించారు. ఈ చర్యను గోపన్‌స్వామి భార్య కుమారులు అడ్డుకున్నారు. దీనితో అధికారులు న్యాయపరంగా ముందుకు వెళ్లారు. సమాధిని తవ్వాలని హైకోర్టు ఆదేశించడంతో మరోసారి ఆప్రాంతంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ ఘటనపై విచారణ జరిపిన హైకోర్టు సమాధిని తవ్వి తీరాల్సిందేనని ఆదేశించింది.

# ఎన్నికల్లో కృత్రిమ మేధ వినియోగంపై ఇసి నజర్

**న్యూఢిల్లీ, జనవరి 16:** అన్నిరంగాల్లోను కృత్రిమమేధ వినియోగం భారీ ఎత్తున పెరుగుతున్న సంగతి తెలిసిందే. ఇపుడు ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో కూడా ఆయా పార్టీలు దీన్ని వినియోగిస్తున్నాయి. కొన్నిపర్యాయాలు పార్టీలు సృష్టించే తప్పుడు కంటెంట్ ఓటర్ల అభిప్రాయాలను మార్చే అవకాశం ఉన్నందున ఎన్నికల కమిషన్ అప్రమత్తం అయింది. ఈ క్రమంలోనే అన్ని పార్టీలకు సూచనలు జారీ చేసింది. ఎన్నికల ప్రచారంలో ఎఐని వినియోగిస్తున్న పార్టీలు వారు సృష్టించే కంటెంట్ పారదర్శకంగా ఉండాలని ఇసి సూచించింది. అభ్యర్థులు వాటిపై జవాబుదారీతనంతో వ్యవహరించాలని అడ్వయిజరీలో పేర్కొంది. ఈ టెక్నాలజీ ద్వారా క్రియేట్‌చేసిన ఆడియో, విడియోలు చిత్రాలపై ఎఐ జనరేటెడ్, సింథటిక్ కంటెంట్ వంటి సంకేతాల లేబుళ్లు ఉండాలి. ప్రచార ప్రకటనలను వ్యాప్తిచేసే సమయంలో సింథటిక్ కంటెంట్ వినియోగించినా దానికి డిస్‌క్లెయిమర్స్ ఇవ్వాల్సి ఉంటుంది. కాగా ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్టీలు ఎఐని వినియోగిస్తున్నాయి. దీనితో నకిలీ కంటెంట్ ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలవేళ బాధ్యతాయుతంగా వ్యవహరించేందుకు కీలక నిర్ణయం తీసుకున్న ఈసీ కొత్త నిబంధనలతో అడ్వయిజరీ జారీచేసింది. అయితే సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌లు వేదికగా నైతికత బాధ్యతాయుతంగా నడుచుకోవాలని గత ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల సమయంలోనూ ఇసి మార్గదర్శకాలు జారీచేసింది.

# ట్రంప్ బెదరింపులపై ఎదురుదాడికి కెనడా పిఎం యత్నం



**ఒట్టావా, జనవరి 16:** భరించలేని స్థాయిలో టారిఫ్‌లు విధిస్తానని అమెరికా కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదరిస్తున్న నేపథ్యంలో కెనడా ప్రధాని ట్రూడో మరోసారి స్పందించారు. తాము వాణిజ్య యుద్ధాన్ని కోరుకోవడం లేదని.. అవసరమైతే మాత్రం దానికి ప్రతిస్పందించడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. దేశ రాజధానిలో ఆయన ప్రావిన్షియల్, టెరిటోరియల్ నాయకులతో సమావేశమై అమెరికా నుంచి పొంచి ఉన్న టారిఫ్‌ల ముప్పుపై చర్చించారు. ప్రతిస్పందన విషయంలో ఉన్న ప్రతి అవకాశాన్ని చర్చించినట్లు ట్రూడో పేర్కొన్నారు. దీని వల్ల వచ్చే భారాన్ని కెనడాలోని అన్ని ప్రాంతాలు సమానంగా పంచుకోవాలని.. ఏదో ఒక ప్రాంతంపై మాత్రమే మోపకూడదని నిర్ణయించుకొన్నట్లు చెప్పారు. అమెరికా నుంచి జరిగే దిగుమతి చేసుకొనే స్టీల్, గాజు ఉత్పత్తులపై, ఫ్లోరిడా ఆరెంజ్ జ్యూస్‌పైనా టారిఫ్‌లు విధించాలని నిర్ణయించారు. మరోవైపు అల్బార్టా ప్రావిన్స్ ప్రీమియర్ డేనియల్ స్మిత్ స్పందిస్తూ.. అమెరికాకు చమురు, విద్యుత్తు ఉత్పత్తి తగ్గిపోతే ఇబ్బందులు ఎదురవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. కెనడాలోని ఆ ప్రావిన్స్ నుంచే అత్యధికంగా చమురు అమెరికాకు ఎగుమతి అవుతుంది. కానీ, ఒంటారియో ప్రీమియర్ మాత్రం దేశం మొత్తం ఒక్కటిగా ట్రంప్‌ను ఎదుర్కోవాలని పేర్కొన్నారు. ఇక అమెరికా-కెనడాలు కీలక వ్యాపార భాగస్వాములు. అమెరికాలోని 36 రాష్ట్రాలకు అత్యధిక ఎగుమతుల కేంద్రంగా కెనడా నిలిచింది. నిత్యం 3.6 బిలియన్ డాలర్ల విలువైన వస్తుసేవలు సరిహద్దులు దాడి వెళుతుంటాయి. ఇప్పటికే కెనడా ప్రభుత్వం సరిహద్దు భద్రతకు బిలియన్ డాలర్లు వెచ్చించాలని నిర్ణయించింది. ముఖ్యంగా మాదకద్రవ్యాలు, మానవ అక్రమ రవాణాను కట్టడి చేయడానికి ఈ మొత్తం వినియోగించనుంది. ట్రంప్ సోమవారం అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు.

# నేనేమీ నవాజ్‌షరీఫ్‌ను కాదు!

## మాజీ ప్రధానిపై ఇమ్రాన్ సంచలన వ్యాఖ్యలు

**కరాచి, జనవరి 16:** సైన్యంతో ఒప్పందంచేసుకుని జైలునుంచి బయటకు వచ్చేందుకు తానేమీ నవాజ్‌షరీఫ్‌ను కాదని పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ అన్నారు. ఎటువంటి వ్యూహాలు పన్నినా సైన్యంతో అంగీకారానికి వచ్చే ప్రసక్తేలేదన్నారు. జైళ్లలో ఉన్న పిటిఐ పార్టీకార్యకర్తలపట్ల అమానవీయంగా ప్రవర్తిస్తున్నారని సైన్యం, ప్రభుత్వంపై ఆయన నిప్పులు చెరిగారు. పిటిఐ పార్టీకి సైనిక మద్దతుగల షెహబాజ్‌షరీఫ్ సర్కారుకు మధ్య సయోధ్య చర్చలుజరుగుతున్న వేళ ఆయన ఈమేరకు ట్వీట్‌చేసారు. పాకిస్థాన్‌లో రాజకీయ ఖైదీలపట్ల అమానవీయంగా ప్రవరిస్తున్నారు.

సైనిక కస్టడీలో ఉన్న మా పార్టీ కార్యకర్తలను తీవ్ర వేధింపులకు గురిచేస్తున్నారు. నేను కూడా వేధింపులకు లోనయ్యానని మా పార్టీని అణిచివేసేనక్రమంలో మొత్తం వ్యవస్థనే ఉల్లంఘించారని ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు, ఇతర న్యాయస్థానాలను ఆశ్రయించినా విచారణకు అనుమతించడంలేదన్నారు. అంతర్జాతీయ వేదికలపై గొంతు వినిపించడంతప్ప వేరే మార్గం లేకుండా పోయిందన్నారు.

17-1Pg6exHMNWJQE.qxd:17-1Pg6exHMNWJQE.qxd 1/1/02 7:08 AM Page 1



# గణతంత్ర దినోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

## - ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

**విజయవాడ,జనవరి 16,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ ఈ నెల 26న ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరగనున్న 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు పటిష్టమైన విస్తృత ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ సన్నాహక ఏర్పాట్లను గురువారం రాష్ట్ర సచివాలయం నుండి వర్చువల్ గా సంబంధిత అధికారులతో ఆయన సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 26వ తేదీ ఉదయం 9.గం.లకు మున్సిపల్ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ ముఖ్య అతిధిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించ నున్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, ఇతర న్యాయమూర్తులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొననున్న దృష్ట్యా పటిష్టమైన బందో బస్తుతో పాటు విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈవేడుకలకు హాజరయ్యే ప్రముఖులతో పాటు ప్రతి ఒక్కరికీ తగిన సీటింగ్ ఏర్పాట్లు, అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు. ఈవేడుకల ప్రాంగణంలో తగిన త్రాగునీటి వసతి, పారిశుద్ధ్య నిర్వహణ, తాత్కాలిక మరుగు దొడ్లు, బారీ కేడింగ్, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల నేపథ్యంలో రాజ్ భవన్, హైకోర్టు, అసెంబ్లీ, రాష్ట్ర సచివాలయం,సియం క్యాంపు కార్యాలయం సహా ఇతర ముఖ్య భవనాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని సిఎస్ అధికారులను ఆదేశించారు. ఈసారి గణతంత్ర దినోత్సవం ఆదివారం వచ్చినందున ఈ వేడుకలకు పాఠశాల పిల్లలను తరలించే అంశంపై విద్యాశాఖ అధికారులు, విజయవాడ జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. వివిధ శాఖల వారీగా చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించి తగు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.అంతకు ముందు పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేష్ కుమార్ వివిధ శాఖల వారీగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై వివరించారు. వాటిలో ముఖ్యంగా పోలీస్ శాఖ తరపున స్టేడియం లోపల వెలుపల తీసుకోవాల్సిన బందోబస్తు ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ వంటి ఏర్పాట్లపై సూచనలు జారీ చేశారు. సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా ముఖ్య అతిధి వారి గణతంత్ర దినోత్సవ సందేశం తయారీ మరియు ప్రచురణతో పాటు సరిపడిన ప్రతులు సిద్ధం చేసి అందరికీ పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

అలాగే పటిష్టమైన పబ్లిక్ అడ్రస్ సిష్టం, మీడియా లైవ్ కవరేజికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు వీలుగా కనీసం 14 శాఖలకు సంబంధించిన శకటాల ప్రదర్శనకు చర్యలు తీసుకోవాలన్నారు.



గణతంత్ర దినోత్సవేడుకల నిర్వహణపై సమీక్ష నిర్వహిస్తున్న సీఎస్ కె.విజయానంద్

# రాష్ట్రంలో అతిపెద్ద సౌరప్రాజెక్టు

## రూ.10వేల కోట్లపెట్టుబడితో ఏర్పాటు : సిఎం చంద్రబాబు



**విజయవాడ,జనవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** ఆసియాలోనే అతిపెద్ద సౌర ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు కానున్నట్లు ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.గురువారం సౌర విద్యుత్తు అంశంపై మీడియాతో ఆయన ప్రస్తావించారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే ప్రభుత్వ సోలార్ ఎనర్జీ ఉత్పత్తిని దృష్టిలో ఉంచుకుని పలు సంస్థలతో ఒప్పందాలు చేసుకుంటుందన్నారు.ఈ క్రమంలో రూ.10 వేల కోట్ల పెట్టుబడితో 930 మెగావాట్ల సౌర విద్యుత్తు ప్లాంట్‌తో పాటు 465 మెగావాట్ల బ్యాటరీ స్టోరేజి ప్రాజెక్టును ఈ ప్రాజెక్టు ద్వారా నిర్మాణ దశలో 1,000 మందికి ప్రత్యక్షంగా 5 వేల మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుంది. సెకితో కలిసి ఎన్‌యూ సన్‌టెక్ చేపట్టే ఈ ప్రాజెక్టును 24 నెలల్లో ప్రారంభించాల్సి ఉంటుంది. 25 ఏళ్ల కాలానికి విద్యుత్తు కొనుగోలు చేసేలా సెకి ఒప్పందం కుదుర్చుకోనుంది. ఇక్కడ ఉత్పత్తి చేసే విద్యుత్తును దేశంలోని వివిధ పంపిణీ సంస్థలకు సరఫరా చేస్తుంది. బిల్డ్‌ఓన్‌ఆపరేట్ (బీఓటీ) విధానంలో ప్రాజెక్టును ఏర్పాటు చేయనున్నారు. ఏపీలో ప్రతి ఇల్లు, కార్యాలయం సౌరశక్తి ఉత్పత్తి కేంద్రాలుగా మారాలని సీఎం చంద్రబాబు ప్రయత్నాలు చేస్తున్నారు. చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో త్వరలో సౌరకాంతులు వెదజల్లనున్నాయి. పీఎం సూర్యఘర్ పథకం ఇక్కడ ప్రత్యేకత సంతరించుకోనుంది. ఇక్కడి గృహవిద్యుత్తు కనెక్షన్లను సౌర వ్యవస్థతో అనుసంధానించడానికి చేపట్టనున్న పైలట్ ప్రాజెక్టు త్వరలో ప్రారంభం కానుంది. నియోజకవర్గం పరిధిలో 50 వేల గృహ కనెక్షన్లకు సౌరవిద్యుత్తు ఏర్పాటు లక్ష్యంగా అధికారులు చర్యలు ప్రారంభించారు. కుప్పం నియోజకవర్గంలో ఎలక్ట్రిక్ కోఆపరేటివ్ సొసైటీ (రెస్కో) కి 1.30 లక్షల విద్యుత్తు కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో గృహవినియోగ కనెక్షన్లు 77 వేలు ఉండగా వాటిలో సరాసరి 50 వేల కనెక్షన్లు సౌర విద్యుత్తు అందించేందుకు ఎస్పీడీసీఎల్, రెస్కో అధికారులు గుర్తించారు. ఇక ఇటీవల ఎన్టీపీసీ విద్యుత్ వ్యాపార్ నిగమ్ లిమిటెడ్ తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ప్రభుత్వ కార్యాలయాలపై 300 మెగావాట్ల సౌర విద్యుత్ ఫలకాల ఏర్పాటు కోసం ఒప్పందం చేసుకుంది. సీఎం చంద్రబాబు సమక్షంలో ఎన్టీపీసీ ఏపీ నెడ్ క్యాప్ సంస్థలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, భవనాలపై సౌర విద్యుత్ ఫలకాలను అమర్చేందుకు వీలుగా ఇరు సంస్థల మధ్య ఒప్పందం కుదిరింది. 2025 నాటికి ప్రభుత్వ కార్యాలయాలపై సౌర విద్యుత్ ఉత్పత్తి కోసం సౌర ఫలకాలను అమర్చాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# దుర్గమ్మను దర్శించుకున్న డిజిపి

**ఇంద్రకీలాద్రి, జనవరి 16, ప్రభాతవార్త :** దుర్గమ్మవారిని రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు దంపతులు గురువారం దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మ దర్శనానంతరం దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను ఇఓ కె రామచంద్ర మోహన్ అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. ఈ సందర్భంగా డిజిపి దంపతులు సంక్రాంతి ఉత్సవాలకు ఏర్పాట్లు చేసిన బొమ్మల కొలువును వీక్షించారు. - నిత్యాన్నదానానికి విరాళం: దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి గురువారం తూర్పుగోదావరి జిల్లా వేట్లపాలెంకు చెందిన అమతం శైలేంద్రనాథ్, పద్మావతిలు రు.1లక్ష విరాళాన్ని డిప్యూటి ఇఓ ఎం రత్నరాజుకు అందించారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసి అనంతరం దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.



# యువ క్రికెటర్ నితీష్ కుమార్ రెడ్డికి మంత్రి లోకేష్ అభినందనలు

**విజయవాడ,జనవరి 16,ప్రభాతవార్తప్రతినిధి:** ఆస్ట్రేలియాలో ఇటీవల జరిగిన టెస్ట్ సిరీస్ లో అసమాన ప్రతిభను కనబరిచిన ఆల్ రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. తెలుగు వాడి సత్తా చాటిన నితీష్ ను మంత్రి లోకేష్ అభినందించారు. రాష్ట్రంలో యువ ఔత్సాహక క్రీడాకారులకు నితీష్ స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. నితీష్ ను మంగళగిరి చేనేత శాలువా, జ్ఞాపికతో మంత్రి సత్కరించారు. ఈ సందర్భంగా నితీష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన స్పోర్ట్స్ పాలసీ చాలా బాగుందని అన్నారు. అయితే అందులో క్రికెట్ ను కూడా చేర్చి యువ క్రీడాకారులను ప్రోత్సహించాలని కోరారు. ఇందుకు మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. నితీష్ వెంట ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కేశినేని చిన్ని, కార్యదర్శి సానా సతీష్ తదితరులు ఉన్నారు.

# క్రీడా వికాస కేంద్రాల అభివృద్ధికి రూ.35కోట్లతో మరమ్మతులు

## రెండవ దశలో రూ.120కోట్లు అవసరం: శాప్ చైర్మన్ ఎ.రవినాయుడు



**శ్రీకాళహస్తి,జనవరి 16 ప్రభాతవార్త:** రాష్ట్రాన్ని క్రీడాంధ్ర ప్రదేశ్‌గా తీర్చి దిద్దుటకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నారని శాప్ చైర్మెన్ అనిమిని రవినాయుడు గురువారం తెలిపారు. శ్రీకాళహస్తిలో రూ.35లక్షలతో మూల పద్ద క్రీడా వికాశ కేంద్రాన్ని మరమ్మత్తులు చేసి గురువారం క్రీడాకారులకు కానుకగా అందించారు.ఈ కేంద్రాన్ని ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో చేపట్టిన క్రీడా వికాశ కేంద్రాలను అర్థాంతరంగా గాలికి వదలి పెట్టారని రవినాయుడు వివరించారు.ప్రస్తుతం రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి క్రీడాకారులకు మౌళిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తుందని ఆయన వివరించారు. రాష్ట్రంలో 50శాతం కన్నా పూర్తి అయిన కెవికేలను మార్చి లోపల పూర్తి చేయుటకు రూ.35కోట్లు కేటాయించినట్లు వివరించారు. 50శాతం కన్నా తక్కువ పూర్తి అయిన వాటిని ఒరెండవ దశలో పూర్తి చేయుటకు సుమారు రూ.120కోట్లు నిధులు అవసరమని శాప్ ప్రతిపాదనలు సిద్దం చేసిందని వివరించారు.ఈ నిధులు మంజూరుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భరోసా ఇచ్చారన్నారు. ఈమేరకు మొదటి దశలో ఉన్న క్రీడా వికాశ కేంద్రాలను పూర్తి చేయటానికి నిర్ణయించామన్నారు.ఈ నేపథ్యంలో మూడు నెలల క్రితం శ్రీకాళహస్తిలో వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన క్రీడా వికాశ కేంద్రాన్ని బాగుకు ఇచ్చిన మాట ప్రకారం రూ.35లక్షలతో బాగు చేసామన్నారు. ఇక్కడ క్రీడాకారులకు బ్యాడ్మింటన్,యోగాహాల్, మల్టీపర్పస్ జిమ్,క్రీడా పరికరాలను అందుబాటులో ఉంచామని వివరించారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు తనకు సెప్టెంబర్ నెలలో శాప్ చైర్మెన్‌గా బాధ్యతలు అప్పగించారన్నారు. తాను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న క్రీడా మైదానాలను పరిశీలించామన్నారు. గత ఐదేళ్ళలో క్రీడా మైదానాలను నిర్లక్ష్యం చేసారన్నారు.అసంపూర్తిగా ఉన్న కేవీపిలను పూర్తి చేయుటకు అంచనా ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి సమర్పించగా వెంటనే నిధులు మంజూరుకు అనుమతించారన్నారు. క్రీడాకారుల భవిష్యత్తు పట్ల శాప్ చిత్తశుద్దితో ఉందన్నారు. వారికి మెరుగైన క్రీడా వసతులను కల్పించుటకు ప్రత్యేక శ్రద్ద వహిస్తుందన్నారు. క్రీడాంధ్ర ప్రదేశ్ యే లక్ష్యంగా పని చేస్తున్నామని వివరించారు. ప్రభుత్వోద్యోగాల్లో ప్రస్తుతం క్రీడా కోటా 2శాతం ఉందన్నారు.దానిని 3శాతానికి పెంచామన్నారు. అలాగే క్రీడాకారుల ప్రోత్సాహకాలను భారీగా పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదే అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులను తయారు చేయుటకు రాష్ట్రంలో అన్ని జిల్లాల్లోనూ క్రీడా సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఒరెండేళ్ళలో రాష్ట్రంలో అన్ని క్రీడా సదుపాయాలను కల్పించి 2027లో రాష్ట్రంలోనే జాతీయ స్థాయి పోటీలు నిర్వహించుటకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యంగా శాప్‌ను అభివృద్ధి చేస్తున్నారన్నారు. ముఖ్యంగా పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులను క్రీడల పట్ల ఆసక్తి పెంచుటకు ప్రతి పాఠశాలలోనూ క్రీడామైదానాలను ఏర్పాటు చేయాలని లోకేష్ అన్నారు.

# ఆర్టీసికి భారీ లాభాలు తీసుకొచ్చిన సంక్రాంతి పండుగ

**విజయవాడ,జనవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీఎస్ ఆర్టీసీకి సంక్రాంతి పండుగ భారీ లాభాలు తీసుకొచ్చిపెట్టింది. ఆర్టీసీ యాజమాన్యం ప్రణాళికయుతంగా తీసుకున్న నిర్ణయాలు, ప్రయాణీకుల రద్దీకి అనుగుణంగా ఏర్పాటు చేసిన బస్సు సర్వీసులు మంచి ఫలితాన్ని ఇచ్చాయి.ఆర్టీసీకి కాసులు పండించాయి. పండుగ ముగుస్తున్న తరుణంలో ప్రాథమిక అంచనాలను అనుసరించి ఆర్టీసీ ఇప్పటి వరకు రూ.12.5కోట్లు ఆదాయం లభించింది.ఈ ఆదాయం తుది లెక్కలు తరువాత మరింత పెరిగే అవకాశం ఉంది. స్పెషల్ సర్వీసులు, రాయతీలు బాగానే వర్కవుట య్యాయి. ఫలితంగా.. ఏపీఎస్ ఆర్టీసీకి కోట్లల్లో లాభాలు చేకూరాయి. సంక్రాంతి పండుగ అంటేనే ఆంధ్రప్రదేశ్ ప్రజలకు పెద్ద పండుగ. ఎవరు ఎక్కడ స్థిరపడినా.. పండుగ వేళ స్వగ్రామానికి చేరుకుని.. కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతుంటారు. ఇందుకోసం నెలా, రెండు నెలల ముందు నుంచే ట్రైన్ టికెట్లు, బసు టికెట్లు బుక్ చేసుకుంటుంటారు. అయినా సరే చాలా మందికి టికెట్లు దొరకవంటే పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. అందుకే.. ప్రయాణికులు సౌకర్యార్థం ఏపీఎస్ ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులను నడిపింది. పండుగ సందర్భంగా.. జనవరి 8 నుంచి 13 వరకు 3400 సర్వీసులు నడిపించగా.. జనవరి 16 నుంచి 20వ తేదీ వరకు ఏకంగా 3800 సర్వీసులు నడిపించింది ఏపీఎస్ఆర్టీసీ.సంక్రాంతి పండుగకు నడిపే బస్సుల్లో ప్రయాణీకులపై ఎలాంటి అదనపు ఛార్జీలు వసూలు చేయమని సంస్థ ఎండీ ప్రకటించారు. అలాగే..

రానూపోనూ టికెట్లు ఒకేసారి ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వారికి 10 శాతం డిస్కౌంట్ కూడా కల్పించింది. ప్రయాణికులకు ఈ రాయితీ నచ్చడంతో ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణానికి మొగ్గుచూపారు.

ఇదే సందర్భంలో సంక్రాంతికి అధిక సంఖ్యలో ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేరవేసి ఏపీఎస్ఆర్టీసీ సరికొత్త రికార్డు సాధించింది. దీంతో సంస్థకు కాసుల పంట పండింది. సంక్రాంతి పండుగ కోసమని 7200 బస్సులు రాను పోను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఇప్పటి వరకూ ఏపీఎస్ఆర్టీసీలో సంక్రాంతికి 4 లక్షల మంది ప్రయాణికులు ప్రయాణాలు సాగించారు.

# చీకటిలో దాగి వెలుగుపై విషం

## అభిమానుల రుణం తీర్చుకోలేనిది! సినీహీరో మంచు మనోజ్



**చంద్రగిరి, జనవరి 16 ప్రభాతవార్త:** చీకటిలో దాగి వెలుగుపై విషం చిమ్ముతున్నారంటూ తన కుటుంబ సభ్యుల తీరును సినీ హీరో మంచు మనోజ్ దుయ్యబట్టారు. తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, ఏ.రంగంపేట సమీపంలోని మోహన్‌బాబు యూనివర్శిటీ వద్ద బుధవారం మంచు మనోజ్ అనుచరులు పళణి, వినాయకలపై హేమాద్రి నాయుడు, కిరణ్ దాడికి పాల్పడినట్లు గురువారం చంద్రగిరి పోలీస్ స్టేషన్‌లో డిఎస్పీ ప్రసాద్, సిఐ సుబ్బరామిరెడ్డిలకు ఫిర్యాదు చేశారు. ఆ మేరకు తమపై దాడికి ఉపయోగించిన పోలీస్ లాఠీ వంటి లాఠీని పోలీసులకు అందజేశారు. వీరితో పాటు మంచు మనోజ్, మంచు మౌనిక పోలీస్ స్టేషన్ వచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ 8 ఏళ్ళ పాటు సినిమాలకు దూరంగా వున్నప్పటికీ నన్ను ఆధరిస్తున్న అభిమానుల రుణం తీర్చుకోలేనిదని అన్నారు. తన కుమార్తెకు ఇది మొదటి సంక్రాంతి కావడంతో మా ఇంటికి వెళదామని వస్తే అడ్డుకున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తన అనుచరుల ద్వారా తాను వస్తున్నట్లు తెలుసుకుని స్కూల్ వద్దకు పిలిపించుకుని వార్నింగ్ ఇచ్చారన్నారు. బుధవారం తాను తన అభిమానులతో కలసి నారావారిపల్లికి వెళ్ళి నారా లోకేష్, నారా రోహిత్ కలిసినట్లు తెలిపారు. అయితే తన కుటుంబ విషయాలు ఏపీ వారితో చెప్పుకుని సాయం కోరలేదన్నారు. తన అవ్వ తాతలకు నివాళులర్పించేందుకు వెళితే రాళ్ళదాడి చేయించారని ఆవేదన చెందారు. కళాశాలలో, హాస్టల్స్ లోని సమస్యలను తన తండ్రి మోహన్‌బాబుకు చెబుతామంటే కనీసం కలవనీయడంలేదన్నారు. నా తమ్ముళ్ళ వంటి వారిపై దాడి చేయించినందున పోలీసులకు ఫిర్యాదు చేయించినట్లు తెలిపారు. నాకు అభిమానులు దేవుడిచ్చిన వరమని అన్నారు. తాను ఎక్కడికీ పారిపోలేదనీ, వాళ్ళే చీకటిలో దాక్కుని తనపై విషం చిమ్ముతున్నట్లు ఆవేదన చెందారు. మీడియా మాట్లాడుతుండగానే ఒక్కసారి కడుపులో కండరాలు పట్టేయడంతో మనోజ్ విలవిలలాడారు.

# వి.సి.ఐ ఇన్‌స్పెక్షన్‌కే పరిమితమైన పశువైద్య ప్రొఫెసర్‌లు

## మళ్లీ డెప్యుటేషన్‌పై తిరుపతి, గన్నవరానికి బదలీ ఉత్తర్వులు

### మూడు నెలల్లోనే 18 మంది ప్రొఫెసర్‌లు వెనక్కి, గరివిడి పశు వైద్యకళాశాలలో దయనీయ పరిస్థితి

**గరివిడి (విజయనగరం జిల్లా),జనవరి 16 ప్రభాతవార్త :** విజయనగరం జిల్లా గరివిడి పశు వైద్య కళాశాల పట్ల ఉన్నతాధికారులు ,పాలకులు ఉదాశీన వైఖరి తో కళాశాల పరిస్థితి అగమ్యగోచరంగా తయారవుతోంది.విద్యార్థుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారుతోంది.ఉత్తరాంధ్రలో ఉన్న ఏకైక పశువైద్య కళాశాల పట్ల అటు పాలకులు, ఇటు ఉన్నతాధికారులు దృష్టి సారించకపోవడంతో కళాశాలలో ప్రస్తుతం విద్యార్జన చేస్తున్న విద్యార్థుల పరిస్థితి అయోమయంగా మారే పరిస్థితులు సాక్షాత్కరిస్తున్నాయి. గరివిడి పశువైద్య కళాశాల కు 2024 నవంబరు 12,13,14 తేదీల్లో ఢిల్లీ నుంచి కళాశాల ఇనస్పెక్షన్‌కు వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (విసిఐ) బృందం వస్తున్నారని ఆగమేఘాల మీద 40 మంది ప్రొఫెసర్‌లను తిరుపతి, గన్నవరం నుండి శ్రీవెంకటేశ్వర పశు విశ్వవిద్యాలయం గరివిడి పశు వైద్య కళాశాలకు బదలీ చేశారు. గరివిడి పశు వైద్య కళాశాలలో ప్రొఫెసర్‌ల కొరత ఉన్న నేపథ్యంలో పరిపాలన అనుమతులు మంజూరు కి అవరోధం కలగకుండా ఉండేందుకు గాను విసిఐ అధికారులకు చూపించేందుకు గత ఏడాది నవంబరు 11న 40 మంది ప్రొఫెసర్‌లను బదలీ చేశారు. అయితే ఇనస్పెక్షన్ పూర్తి అయిన మూడు నెలల వ్యవధిలోనే మళ్లీ 18 మంది ప్రొఫెసర్‌లను తిరిగి డెప్యూటేషన్‌పై తిరుపతి, గన్నవరం బదలీ చేస్తూ తిరుపతి వెంకటేశ్వర పశు విశ్వవిద్యాలయం డీన్ డాక్టర్ కె.వి.బ్రహ్మయ్య గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటికే గరివిడి పశువైద్య కళాశాలలో ప్రొఫెసర్‌ల కొరతతో విద్యార్థులకు పాఠాలు బోధించే నాధుడు లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ప్రొఫెసర్లను బదలీ చేయడం పట్ల పశు వైద్య విద్యార్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ పశువైద్య కళాశాలను కాపాడేందుకు స్తానిక ఎంఎల్ఎ , ఉమ్మడి జిల్లా మంత్రులు, ఉన్నతాధికారులు ప్రయత్నించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆ దిశగా అడుగులు వేయకపోతే ఈ ఏడాది ఏప్రిల్ నెలలో విద్యాభ్యాసం పూర్తిచేసే విద్యార్థులు , తరువాతి విద్యా సంవత్సరం విద్యార్థుల పరిస్థితి దారుణంగా మారే అవకాశం ఉంటుంది. కొత్త వారు ఇక్కడ జాయిన్ అయ్యేందుకు సుముఖత చూపే అవకాశం ఉండదు.

బోధకులు కొరత ఉండే కళాశాలలో చేరేందుకు ఉత్సుకత చూపే అవకాశాలు సన్నగిల్లే పరిస్థితులు కల్పించకుండా అధికారులు, పాలకులు గరివిడి పశువైద్య కళాశాలపై దృష్టి సారించాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉన్నాయి.తగినంత మంది ప్రొఫెసర్‌లతో ఉన్నత ప్రమాణాలతో విద్యాబోధన జరిపించాలని విద్యార్థులు తల్లిదండ్రులు ముక్తకంఠంతో కోరుతున్నారు.



# రహదారులపై కన్పిస్తున్న రద్దీ

# మళ్లీ నగరబాట పట్టిన ప్రజలు

**విజయవాడ,జనవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్రాంతి పండుగ సెలవులకు జన్మనిచ్చిన పల్లెలకు,పట్టణాలకు వచ్చిన ప్రజలు తిరిగి నగరబాట పట్టారు. స్వగ్రామాల్లో సంక్రాంతి పండుగ వేడుకల్లో ఉత్సాహంగా ,ఉల్లాసంగా పాల్గొన్న వారంతా తిరిగి హైదరాబాద్ బాట పట్టారు. హైదరాబాదులో ఉంటున్న ఏపీకి చెందిన వారంతా సంక్రాంతి పండుగకు తరలివచ్చారు. పండుగ అనంతరం తిరిగి హైదరాబాదుకు బయలుదేరి వెళ్తున్నారు. దీంతో విజయవాడ హైదరాబాద్ జాతీయ రహదారిపై వాహనాలు బారులు తీరుతున్నాయి. కార్లు బైకులు ఇతర వాహనాలపై తరలి వెళ్తున్నారు. కంచికచర్ల మండలం కీసర టోల్ గేట్ వద్ద వాహనాలు ఒక్కొక్కటిగా హైదరాబాద్ వైపు వెళ్తున్నాయి. నందిగామలోని వై జంక్షన్ వద్ద వెహికల్ అండర్ పాస్ వంతెనకు అనుసంధానంగా రహదారులు నిర్మిస్తున్నారు. ఈ ప్రాంతంలో నిర్మాణ పనుల వలన సర్వీస్ రోడ్ నుంచి హైదరాబాద్ వైపు వాహనాలు పంపిస్తున్నారు. సర్వీస్ రోడ్డు మొత్తం గుంతల పడి అధ్వానంగా ఉండటంతో వాహనాలు వెళ్లేందుకు ఇబ్బందికరంగా ఉంది. దీనివల్ల కార్లు ముందుకు వెళ్లడం కష్టంగా ఉంది. ఒకదాని తర్వాత ఒకటి వరుసగా తరలి వెళ్తున్నాయి. ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని పలు ప్రాంతాలకు ఏపీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. విజయవాడ నుంచి హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, తదితర ప్రాంతాలకు 116 అదనపు సర్వీసులను అందుబాటులోకి తీసుకొచ్చింది. అదనపు బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం కల్పించామని పేర్కొంది. సాధారణ ఛార్జీలే వసూలు చేస్తున్నట్లు ఏపీఎస్ ఆర్టీసీ తెలిపింది ఏపీ నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న వాహనాల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. దీంతో విజయవాడహైదరాబాద్ జాతీయ రహదారిపై వాహనాలు బారులు తీరాయి. ఈ క్రమంలోనే కంచికచర్ల మండలం కీసర టోల్ ప్లాజా వద్ద రద్దీ నెలకొంది.కార్లు బైకులు ఇతర వాహనాలపై తరలి వెళ్తున్నారు. కంచికచర్ల మండలం కీసర టోల్ గేట్ వద్ద వాహనాలు ఒక్కొక్కటిగా హైదరాబాద్ వైపు వెళ్తున్నాయి. నందిగామలోని వై జంక్షన్ వద్ద వెహికల్ అండర్ పాస్ వంతెనకు అనుసంధానంగా రహదారులు నిర్మిస్తున్నారు. ఈ ప్రాంతంలో నిర్మాణ పనుల వలన సర్వీస్ రోడ్ నుంచి హైదరాబాద్ వైపు వాహనాలు పంపిస్తున్నారు. సర్వీస్ రోడ్డు మొత్తం గుంతల పడి అధ్వానంగా ఉండటంతో వాహనాలు వెళ్లేందుకు ఇబ్బందికరంగా ఉంది. దీనివల్ల కార్లు ముందుకు వెళ్లడం కష్టంగా ఉంది. ఒకదాని తర్వాత ఒకటి వరుసగా తరలి వెళ్తున్నాయి. తెలంగాణలోని పంతంగి టోల్‌ప్లాజా వద్దకు భారీగా వాహనాలు చేరుకుంటున్నాయి.



సంక్రాంతి ముగియడంతో నగరాలకు వెళ్తున్న వారి కార్లతో జాతీయ రహదారులపై రద్దీ

# ఎన్డీఏ అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి రూ. నాలుగు లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి : సిఎం చంద్రబాబు

**విజయవాడ,జనవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు.అమరావతి పనులు జరుగుతున్నాయి. గురువారం ఆయన రాష్ట్రానికి ఆదాయ,అర్జన అంశాలపై సమీక్షను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధితో పాటు రాష్ట్రానికి ఆదాయాన్ని వృద్ధి చేయాలన్నారు. పోలవరం పనులు వేగవంతం చేశాం. అమెరికా సిలికాన్ వ్యాలీలో నీరు లేక రూ. 4 లక్షల కోట్ల ఆస్తి బూడిదయ్యింది. అందుకే నీటి భద్రత చాలా ముఖ్యం. పోలవరం పూర్తయ్యే నాటికి గోదావరి పెన్నా నదుల అనుసంధానం చేస్తాము. టెక్నాలజీ సాయంతో వ్యవసాయం లాభసాటిగా మార్చడంతో పాటు ఖర్చు తగ్గించే విధానాలపై దృష్టి పెట్టాను. ఏపీలో మౌలిక సదుపాయాల కల్పనపైన దృష్టి పెట్టాను. స్వచ్ఛాంధ్రప్రదేశ్ నినాదాన్ని ప్రజల్లోకి ఉధృతంగా తీసుకెళ్తున్నాము. గత ఐదేళ్ల గుంతల రోడ్లుతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఆరు నెలల్లోనే రోడ్లు వేశాం. సంక్రాంతికి ఇంటికి వెళ్లిన వారందరూ రోడ్లను చూసి సంతోషం వ్యక్తం చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఒక వ్యక్తి ఆనందంగా ఉంటే ఆ కుటుంబం ముందుకుపోతుంది. కొన్ని కుటుంబాల్లో పిల్లలు తల్లిదండ్రులను చూసుకోలేని పరిస్థితి. నేను రూ. 4 వేలు పెన్షన్ ఇవ్వడంతో ఇప్పుడు తల్లిదండ్రులను పిల్లలు చూసుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. వృద్ధులు, వితంతువులకు రూ. 4 వేలు, దివ్యాంగులకు రూ. 6 వేలు, కిడ్నీ రోగులకు రూ. 10 వేలు ఇచ్చాం. మంచం మీద నుంచి లేవలేని స్థితిలో ఉన్నవారికి రూ. 15 వేలు ఇస్తున్నాము. గడిచిన ఐదేళ్లలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైంది. వ్యవస్థలు భ్రష్టుపట్టాయి. మూడు రాజధానుల పేరుతో అమరావతిని సమాధి చేశారు. ఏపీ జీవనాడి పోలవరాన్ని గోదావరిలో కలిపేశారు. గత పాలనలో ఎవ్వరికీ స్వేచ్ఛ లేదు. ఇక్కడ పుట్టి పెరిగిన వారు కూడా రాష్ట్రానికి రావాలన్నా , పెట్టుబడులు పెట్టాలన్నా భ కుటుంబ వ్యవస్థ వల్ల భద్రత ఉంటుందని చంద్రబాబు అన్నారు. నేడు ఆధార్ వల్ల ఎవరు ఏంటో వెంటనే తెలిసిపోతోంది. పూర్తి వివరాలు వచ్చేస్తున్నాయి. ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ పెట్టినా, పెన్షన్ ఇచ్చినా, రైతు భరోసా ఇచ్చినా విడివిడిగా ఇస్తున్నారు.



ఆదాయ అర్జనలపై సీఎం చంద్రబాబు సమీక్ష చేస్తున్న దృశ్యం

### సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన ఇస్రో సైంటిస్ట్ ఎంపికైన జడగం రమేష్

**విజయవాడ.జనవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** ఇస్రో ఇటీవల నిర్వహించిన పరీక్షలో ఆలిండియా 9వ ర్యాంకు సాధించి సైంటిస్ట్‌గా ఎంపికైన తెలుగు యువకుడు జడగం రమేష్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును గురువారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రమేష్ తండ్రి శ్రీనివాసులు డ్రైవర్‌గా, తల్లి రామలక్ష్మి టైలర్‌గా పనిచేస్తూ కష్టపడి చదివించారని తెలుసుకున్న ముఖ్యమంత్రి వారిని అభినందించారు. చంద్రయాన్3 ల్యాండర్ మిషన్ టీమ్‌లో ఒకరిగా పనిచేసిన రమేష్, భవిష్యత్‌లో మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు.



## ఐటీలో విశాఖకు ఉజ్వల భవిష్యత్

నామినేటెడ్ పోస్టుల్లో యువతకు ప్రాధాన్యమిస్తామన్న లోకేష్

వార్త 8వ పేజీలో



## మాట ఇస్తే .. నిలబెట్టుకునేది కూటమి ప్రభుత్వం

8 లో..





# రాజుకుంటున్న ఉద్యమం

## విశాఖ ఉక్కు

- దేశవ్యాప్త ఉద్యమానికి పిలుపు
- కోల్ కత్తలో స్టీల్ వర్కర్స్ ఫెడరేషన్ వర్కింగ్ కమిటీ సమావేశం
- హాజరైన విశాఖఉక్కు కార్మిక నాయకులు

**విశాఖపట్నం, జనవరి,16, ప్రభాతవార్త**

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కార్మిక సంఘాలు చేసిన వివిధ ఉద్యమాలకు ఉక్కు యాజమాన్యం కానీ కేంద్ర ప్రభుత్వం కానీ స్పందించలేదు. అంతేకాకుండా ఈ నెలాఖరులోగా అధిక సంఖ్యలో ఉద్యోగులకు విఆర్ఎస్ ఇచ్చి బయటకి పంపించడానికి రంగం సిద్ధమైంది. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ సుమారు 1400 రోజులపాటు కార్మికులు రిలే నిరాహార దీక్షలు చేసినప్పటికీ, ఉక్కు యాజమాన్యం ఏమాత్రం వెనక్కి తగ్గలేదు. దీంతో దేశంలోని కార్మిక సంఘాలన్నీ ఏకమై దేశవ్యాప్త ఉద్యమానికి పిలుపునివ్వడం అనూహ్యపరిణామం. స్టీల్ ప్లాంట్ చరిత్రలోనే ఇంత పెద్ద ఉద్యమానికి కార్మిక సంఘాలు పిలుపు ఇచ్చిన దాఖలాలు లేవు. గత నాలుగు నెలలుగా స్టీల్ ప్లాంట్ ఉద్యోగులకు జీతాలు లేకపోవడంతో పాటు, విఆర్ఎస్ పేరుతో కార్మికులను, ఉద్యోగులను స్టీల్ యాజమాన్యం ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. దీంతో విశాఖ స్టీల్ ప్లాంట్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు దేశంలోని ప్లాంట్ల సంఘాల నాయకులను కూడదీసి దేశవ్యాప్త ఉద్యమానికి సన్నాహాలు చేస్తోంది. ఇందులో భాగంగా సిఐటియు జాతీయ ప్రధానకార్యదర్శి తపన్సేన్ ఆధ్వర్యంలో కోల్కతాలో శుక్రవారం కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తప్పన్ సేన్ మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ పై కేంద్ర ప్రభుత్వంలోని బిజెపి తన నిరంకుశ వైఖరిని అత్యంత వేగంగా అమలు చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. అందులో భాగంగానే విశాఖ స్టీల్ ప్లాంట్ లో విఆర్ఎస్ ప్రవేశపెట్టి తద్వారా ప్లాంటును తన తాబేదారులకు కట్టబెట్టే ప్రక్రియను ప్రారంభించిందని ఆయన వివరించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రభుత్వ రంగంలోనే కొనసాగుతూ దీనికి సొంత ఐరన్ ఓర్ గనులను కేటాయించడమే పరిష్కారమని ఆయన అన్నారు. నేడు ప్రభుత్వం ఒరిస్సాలోని సెయిల్ ఐరన్ ఓర్ గనులను అదాని ప్రైవేటు సంస్థకు కేటాయిస్తూ నిర్ణయం చేశారని, దీనిని వ్యతిరేకిస్తూ అక్కడ ఉద్యమం సాగుతోందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. విశాఖ స్టీల్ కార్మికులకు నాలుగు నెలల నుండి జీతాలు చెల్లించకుండా కార్మికుల పై జరుపుతున్న నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా ఉద్యమం చేయాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ ను సెయిల్లో విలీనం చేయాలని, సొంత గనులు కేటాయించాలని ఈ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. కనుక స్టీల్ పరిశ్రమ పట్ల ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఉద్యమాలను మరింత ఉధృతం చేయడానికి దేశవ్యాప్తంగా ఉన్న స్టీల్ కార్మికులు ఉద్యమానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ వర్కింగ్ కమిటీ సభ్యుడు మాట్లాడుతూ ఈ సమావేశంలో ఫెడరేషన్ వర్కింగ్ కమిటీ సభ్యులు జె.అయోధ్య రామ్ దేశంలో ఉన్న బొకారో బిలాయి, రూర్కెలా, సేలం, ఇస్కో, దుర్గాపూర్ తదితర స్టీల్ ప్లాంట్ల కార్మిక సంఘాలతో కలిసి దేశవ్యాప్త ఉద్యమానికి పిలుపునిచ్చామని చెప్పారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగులకు గడిచిన నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని, ఉద్యోగులను భయపెట్టి బయటకు పంపించాలన్న ఆలోచనలో విశాఖ స్టీల్ ప్లాంట్ యాజమాన్యం ఉందని ఆరోపించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు గడిచిన 40 సంవత్సరాల నుంచి సొంత ఓర్, కోల్ మైన్ లు లేకుండా చేసి కర్మగారాన్ని నష్టాలు బాట పట్టించాలని ఆరోపించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ని సెయిల్ లో విలీనం చేస్తే దేశంలోనే ఉత్తమ స్టీల్ ప్లాంట్ గా గుర్తింపు లభిస్తుందని ప్రయోజనం అన్నారు. ఇప్పటికైనా విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేట్ ఎక్కించాలని ఆలోచనలను కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో యు.రామస్వామి, ఓ వి రావు, స్టీల్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి లలిత్ మిశ్రా తదితరులతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న స్టీల్ వర్కర్స్ ఫెడరేషన్ వర్కింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్కు కేంద్రం భారీ..

# ఆర్థిక ప్యాకేజ్!

**11,500 కోట్ల ఆర్థిక సాయానికి క్యాబినెట్ ఆమోదం?**

**విశాఖపట్నం, జనవరి,16, ప్రభాతవార్త**

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు కేంద్ర ప్రభుత్వం రూ.11,500 కోట్ల ఆర్థిక ప్యాకేజీ ప్రకటిస్తూ కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ప్యాకేజ్ నిధుల రూపంలో కాకుండా, సాంకేతిక సహాయంగా అందించనుందని తెలుస్తోంది. ప్రస్తుతం ప్లాంట్లో మూడు బ్లాస్ట్ ఫర్నేసులు ఉన్నప్పటికీ, ఆర్థిక ఇబ్బందుల కారణంగా రెండే పనిచేస్తున్నాయి. ఈ పరిస్థితిని మెరుగుపరిచేందుకు, కొత్తగా మూడు ఎలక్ట్రిక్ ఆర్క్ ఫర్నేసులు ఏర్పాటు చేయాలని కేంద్రం యోచిస్తోంది. ఒక్కో ఫర్నేస్ ఏర్పాటుకు సుమారు రూ.2,500 నుండి రూ.3,000 కోట్లు ఖర్చవుతుందని అంచనా. మొత్తం రూ.7,500 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. ఈ ప్రతిపాదన ప్రకారం, ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచి, అంతర్జాతీయ మార్కెట్లో నాణ్యమైన ఉక్కును ఎగుమతి చేయాలనే లక్ష్యం ఉంది. ఇప్పటికే ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యి, స్టీల్ ప్లాంట్కు ఆర్థిక సహాయం కోరిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్రం శుక్రవారం అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉంది. అయితే, కార్మిక సంఘాలు, స్థానిక ప్రజలు ఈ ప్యాకేజీపై మిశ్రమ స్పందన వ్యక్తం చేస్తున్నారు. ప్లాంట్కు ఇది కొత్త ఊపిరి ఇస్తుందనేవారి కంటే, దీని వల్ల ప్రైవేటీకరణకు మార్గం సుగమమవుతుందేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నవారూ ఉన్నారు. ప్రధాని మోదీ విశాఖపట్నం పర్యటన సందర్భంగా ఈ ప్యాకేజీపై స్పష్టత రానున్నట్టు సమాచారం. ఈ నిర్ణయం ప్లాంట్ భవిష్యత్తుపై ఎంతవరకు ప్రభావం చూపుతుందో వేచి చూడాలి. దీనిపై స్టీల్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకుడు అయోధ్య రామ్ మాట్లాడుతూ, విశాఖ స్టీల్ ప్లాంటుకు ఆర్థిక సహకారం కాకుండా సేయిల్ లో విలీనం చేయటం ఒకటే మార్గమని అన్నారు.






## విరబూసిన మామిడి పూతతో మురిసిపోతున్న రైతులు

4 లో..

# రాజకీయ చదరంగంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు బలి

## ఒత్తిడి తట్టుకోలేక నలిగిపోతున్న వైనం

**అనకాపల్లి, జనవరి, 16, ప్రభాతవార్త**

ముందు చూస్తే నుయ్యి... వెనుక చూస్తే గొయ్యి చందంగా ఉంది ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు పని. రాజకీయ నాయకుల వత్తిడిని తట్టుకోలేక కొంతమంది ఉద్యోగాలు వదిలేస్తుండగా మరి కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాలు 679 మండలాలు,13,324 గ్రామాలు ఉన్నాయి. దాదాపు 13324 గ్రామాలలో పనికి ఆహార పథకంలో ఎంతో మంది కూలీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధిని పొందుతున్నారు. ఈ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు బయట ఉద్యోగాలు మానేసి గ్రామంలోని ఉంటూ తాము ఉపాధి పొందవచ్చునని, గ్రామాలలో ఉండి తమ వృత్తి భాద్యతలు నెరవేరుస్తున్నారు. కానీ వారు స్థానిక నాయకుల రాజకీయ చదరంగంలో బలి పశువులవుతున్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా ఆ ప్రభుత్వానికి అనుగుణంగా వీరు నడుచుకుంటున్నా గ్రామంలోని కొన్ని వ్యక్తిగత కక్షల వల్ల వీరు సమస్యలను ఎదుర్కొంటున్నారు. గ్రామంలోని వీరిపై ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి పొందుతున్న వారిలో ఒకరు ఇద్దరు వ్యక్తిగత ప్రలోభాలకు లోబడి ఫిర్యాదులు చేస్తుండడంతో వీరి బ్రతుకులు ఆగమ్య గోచరంగా మారుతున్నాయి. వృత్తిలో సక్రమంగా విధులు నిర్వహిస్తున్న వీరిపై కొంతమంది స్థానిక నాయకులకు సంబంధించిన వారికి పనికి రాకపోయినా మస్తర్లు వేయించాలని కోరడం, కమిషన్లు ఇవ్వాలని అడగడం వీటన్నిటినీ చెయ్యలేక ఎదిరిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు పై ఫిర్యాదులు చేయించడం చేస్తున్నారు. కానీ ఈ ఉపాధి హామీ పథకంలో కొన్ని లక్షల మంది పనిచేస్తున్న ఎవరో ఒకరు ఇద్దరు చేస్తున్న ఫిర్యాదులకు రాష్ట్ర వ్యాప్తంగా చాలా మంది ఫీల్డ్ అసిస్టెంట్లు బలి అవుతున్నారు. గ్రామాల్లో ఇదే వృత్తి బ్రతుకు తెరువుగా భావించి వారి బ్రతుకులు వెళ్లదీస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు న్యాయం కోసం ఎదురుచూస్తున్నారు. కొంతమంది ఈ వేధింపులు తాళలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అన్యాయాన్ని ఎదిరించే ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ తన సొంత శాఖలో జరుగుతున్న అన్యాయానికి ఫీల్డ్ అసిస్టెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలకు కచ్చితంగా న్యాయం చేస్తారని ఫీల్డ్ అసిస్టెంట్లు వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు.



## క్రికెటర్ నితీష్ కుమార్ రెడ్డిని అభినందించిన మంత్రి నారా లోకేష్



**విశాఖపట్నం, జనవరి,16, ప్రభాతవార్త**

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ , ఏసీఏ కార్యదర్శి రాజ్య సభ ఎంపి సానా సతీష్ ఆధ్వర్యంలో ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్-గావస్కర్ సిరీస్లో సత్తా చాటిన వైజాగ్ కి చెందిన నితీష్ కుమార్ రెడ్డి గురువారం ఉండవల్లిలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నివాసంలో ఆయన్ను కలిశారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ క్రికెటర్ నితీష్ కుమార్ రెడ్డిను అభినందించి శాలువాతో సత్కరించి వెంకటేశ్వరస్వామి ప్రతిమను బహుకరించారు. నితీష్ కుమార్ రెడ్డి తో మాట్లాడి తన క్రికెట్ విశేషాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో యువ క్రీడాకారులకు సహకారం అందించాలని సూచించారు. అలాగే ఏసీఏ అధ్యక్షుడు ఎంపి కేశినేని శివనాథ్, ఏసీఏ కార్యదర్శి రాజ్య సభ ఎంపి సానా సతీష్ లతో క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా వుంటుందని తెలిపారు. నితీష్ కుమార్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని విజయాలతో పాటు సరికొత్త రికార్డ్స్ సాధించాలని మంత్రి నారా లోకేష్ ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఏసీఏ ఉపాధ్యక్షుడు పి.వెంకట రామ ప్రశాంత్, కోశాధికారి దండమూడి శ్రీనివాస్, ఏసీఏ కౌన్సిలర్ దంతు గౌరు విష్ణుతేజ్, కె.ముత్యాలరెడ్డి పాల్గొన్నారు.

# నేటి నుండి జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు

## జాయింట్ కలెక్టర్ జాహ్నవి

**అనకాపల్లి, జనవరి, 16, ప్రభాతవార్త**

జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు -2025 పోస్టర్లను, కరపత్రాలను జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి గురువారం ఆవిష్కరించారు. జిల్లాలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను పకడ్బందీగా, చిత్తశుద్ధితో నిర్వహించాలని ఆమె అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలపై రవాణా, పోలీసు శాఖల అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. అనంతరం జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు- 2025 పోస్టర్లను, కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు చాలా ముఖ్యమైనవన్నారు. ప్రమాదాల వల్ల ఒక ప్రాణాన్ని పోగొట్టుకున్నా తిరిగిరాని పరిస్థితి ఉందని, ఇతరుల పొరపాటు వల్ల ప్రాణాలు కోల్పోవచ్చుని, ప్రమాదాలు జరుగకుండా సురక్షిత డ్రైవింగుపై అందరికీ విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. రహదారి భద్రత కార్యక్రమాలు ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా చేపట్టాలన్నారు. జిల్లాలో జనవరి 16వ తేదీ నుంచి ఫిబ్రవరి 15వతేదీ వరకు జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈనెల 17వ తేదీన రహదారి భద్రతపై అవగాహన కల్పించేందుకు స్వచ్ఛంద సంస్థలు, డ్రైవింగ్ స్కూల్ ఇన్స్ట్రక్టర్స్, రిటైర్డ్ ఏపీఎస్ఆర్టీసీ సిబ్బంది తో వాలంటీర్లను గుర్తించి వారికి శిక్షణ ఇవ్వాలన్నారు. ఈనెల 18 నుంచి 21వ తేదీ వరకు మద్యం సేవించి వాహనం నడపే వారిని గుర్తించడం, అధిక వేగంతో నడిపే వాహనాలను స్పీడ్ గన్ తో గుర్తించడం, హెల్మెట్ లేకుండా, సీట్ బెల్ట్ లేకుండా వాహనం నడపడం, సెల్ ఫోన్ డ్రైవింగ్ మొదలైన వాటిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలన్నారు. ఈనెల 22 నుంచి 23వ తేదీ వరకు జిల్లాలో జాతీయ, రాష్ట్ర రహదారులలో గుర్తించిన బ్లాక్ స్పాట్లలో జాయింట్ ఇన్స్పెక్షన్ చేయడం చేసి అక్కడ తగిన భద్రతా చర్యలు చేపట్టడం చేయాలన్నారు. అనకాపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కూడా బ్లాక్ స్పాట్లలో పరిశీలన చేయాలన్నారు. ఈనెల 24వ తేదీన డ్రైవర్లకు హెల్త్ చెకప్ చేయించడం, 25వ తేదీన అవగాహన కార్యక్రమాలు చేపట్టడం, 26, 27వ తేదీలలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేసి వాకథాన్ లు నిర్వహించడం, 30, 31వ తేదీలలో బైక్ ర్యాలీలు నిర్వహించడం లాంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఇలా వచ్చే నెల 15వ తేదీ వరకు రహదారి భద్రత మాసోత్సవాలలో పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని, ఇందుకు అధికారులంతా చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి జి. మనోహర్, అనకాపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఎం వెంకట నారాయణ, మోటార్ వెహికల్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, రవాణా, పోలీస్, శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## చింతపల్లి అసిస్టెంట్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్‌గా నవజ్యోతి మిశ్రా బాధ్యతలు స్వీకరణ

చింతపల్లి, జనవరి 16, ప్రభాతవార్త



చింతపల్లి సబ్ డివిజన్ ఏఎస్పీగా నవ జ్యోతి మిశ్రా గురువారం బాధ్యతలు స్వీకరించారు. బీహార్ రాష్ట్రానికి చెందిన నవజ్యోతి మిశ్రా 2021 బ్యాచ్‌లో ఐపీఎస్ శిక్షణ పూర్తి చేసుకుని గ్రేహౌండ్స్ అసాల్ట్ కమాండర్‌గా విధులు నిర్వహించారు. ఇంతవరకు ఇక్కడ డిఎస్పీగా పనిచేసిన షేక్ షహబాజ్ అహ్మద్ సెలవు పై వెళ్లారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్పి నవజ్యోతి మిశ్రా మాట్లాడుతూ చింతపల్లి సబ్ డివిజన్ భౌగోళిక పరిస్థితులను అధ్య యనం చేస్తానన్నారు. అలాగే ప్రజల సమస్య లను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. శాంతిభద్రతల కల్పనకు కృషి చేస్తామన్నారు. అలాగే గంజాయి సాగు, రవాణా వంటివి నిరోధించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటానని అన్నారు. పర్యాటక ప్రాంతం కావడంతో కొత్తగా వచ్చే వ్యక్తులపై దృష్టి పెడతామన్నారు. అనంతరం నూతన ఎస్పీకి పోలీసు సిబ్బంది, పాత్రికేయులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి గూడెంకొత్త వీధి కొయ్యూరు సిఐలు ఎం.వినోద్ బాబు, వరప్రసాద్, పీ.వీ. రమణ, ఎస్సైలు సూరిబాబు, వీరబాబు, కృష్ణ వర్మ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## విశాఖ స్టీల్‌ప్లాంట్‌కి మళ్ళీ కొత్తఆశలు

### జనసేన పార్టీ పీఏసీ సభ్యులు కోన తాతారావు వెల్లడి

విశాఖపట్నం, జనవరి 16, ప్రభాతవార్త

ప్రైవేటీకరణ నుంచి బయట పడిందనే సంకేతం కేంద్రం ప్రభుత్వం ఇచ్చిందని జనసేన పార్టీ పీఏసీ సభ్యుడు కోన తాతారావు చెప్పారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే ఆంధ్రుల బలమైన సెంటుమెంటుకు ఎన్డీఏ కూటమి ఇచ్చిన గౌరవంగా భావిస్తున్నామని అన్నారు. గురువారం జరిగిన కేంద్ర కాబినెట్ సమావేశంలో విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటికరణ నుంచి కాపాడాలనే నిర్ణయం తీసుకోవడం హార్సదాయకం అని అన్నారు. అత్యవసరంగా నిర్వహణ ఖర్చులుకు 10,300 కోట్ల ప్యాకేజి ఇవ్వటానికి సిద్దపడింది. పూర్తి కెపాసిటితో 3 బ్లాస్ట్ ఫర్నీసులు నడపటానికి కావాల్సిన ముడి సరుకుకి లేక ఆల్టర్నేటివ్ ఏర్పాట్లు చేయటానికి 7000 కోట్ల రూపాయలు వరకు సమాకూర్చాలనే ఆలోచనకు నిర్ణయం తీసుకుంటున్నారు. గత 5 నెలలుగా ఉద్యోగులకు అరకొర వేతనాలు,కాంట్రాక్టు కార్మికులు వేతనాలు లేకుండ అష్ట కష్టాలు పడుతున్న వేలాదిమందికి సత్వర రిలీఫ్ గా కేంద్ర ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయానికి ధన్యవాదాలు తెలిపారు. ప్రధాన మంత్రిని ఒప్పించటంలో ముఖ్య మంత్రి చంద్రబాబు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ చూపించిన చొరవ ఆంధ్రులు మరువలేనిదని తాతారావు అభివర్ణించారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం...!

### - 20 ఏళ్ల తర్వాత పాత జ్ఞాపకాలతో ఒక్కటిగా కలిసిన వైనం



కూనవరం, జనవరి 16, ప్రభాతవార్త

కూనవరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం జరిగింది. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2003-04 బ్యాచ్కు చెందిన పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 20 ఏళ్ల తర్వాత ఒక్కటిగా కలుసుకున్నారు. అలనాటి జ్ఞాపకాలను, తీపి గుర్తులను పంచు కుంటూ నెమరు వేసుకున్నారు. పలు ప్రాంతాల్లో ఉద్యోగాలు, వ్యాపారంలో స్థిరపడిన వీరంతా 20 ఏళ్ల తర్వాత కూనవరం వచ్చి ఆనందంగా గడిపారు. ముందుగా వీరంతా పాఠశాలను సందర్శించారు. పలువురు పూర్వ విద్యార్థులు కూనవరం హైస్కూల్లో చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆనందంగా గడిపారు. అనంతరం మిత్రులందరూ కలిసి వర రామచంద్రపురం మండలం దారపల్లి ప్రాంతంలో వన సమారాధనను ఆనందోత్సవాలతో ఏర్పాటు చేసుకుని ఈ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నాచుపల్లి వెంకన్న, యలం గౌతం సూరం వెంకట్, మచ్చ వినయ్ ప్రసాద్, కొండ పద్దయ్య, పదముత్యం వెంకటేష్, చీమల కృష్ణార్జునరావ్, బొగ్గ రామారావు, కొండా శ్రీను, కాలేపు ఉమామహేశ్వరి, స్వాతి, అపర్ణ, సౌందర్య, లలిత, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ బకాయిలను వెంటనే చెల్లించాలి

చింతపల్లి, జనవరి 16, ప్రభాతవార్త



చింతపల్లి డివిజన్ పరిధిలో ఉచిత విద్యుత్తుకు అర్హులు కాని ఎస్సీ ఎస్టీలు విద్యుత్ బకాయిలను వెంటనే చెల్లించాలని కార్యనిర్వాహక ఇంజనీర్ (డి. ఈ ఈ.) కోట్ల సన్నీ బాబు అన్నారు. గురువారం స్థానిక విద్యుత్ కార్యాలయంలో ఈ. ఈ. వి. ప్రభాకర్‌తో కలిసి మాట్లాడుతూ, ఉచిత విద్యుత్తుకు అర్హులు కాని ఎస్సీ ఎస్టీలు విద్యుత్ బకాయిలు చెల్లించడం లేదని అటువం టివారు వెంటనే చెల్లించాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ కులాలకు చెందిన వ్యక్తులకు 10 ఎకరాల పొడి భూమి లేదా మూడు ఎకరాల తడి భూమి ఉంటే అర్హులు కారన్నారు. అలాగే ప్రభుత్వ సంస్థలు ఉంటూ నెలకు 12 వేల రూపాయలు కంటే అధిక ఆదాయం ఉన్నవారు, అలాగే ఆదాయం పన్ను చెల్లిస్తున్న వారు ఎస్సీ ఎస్టీలకు ఉచిత విద్యుత్తు అర్హులు కారని, వీరు విద్యుత్ బిల్లులు తప్పనిసరిగా చెల్లించాలని అన్నారు. విద్యుత్ వినియోగదారులు సమస్యలు ఏమైనా ఉంటే సచివాలయంలో సరి చేయించుకుని పరిష్కరించుకోవాలన్నారు. ఇంతవరకు చింతపల్లి సబ్ డివిజన్ పరిధిలో 5770 ఎస్సీ ఎస్టీలు విద్యుత్తు వినియోగదారులు విద్యుత్ బిల్లులను చెల్లించలేదని, ఇందులో రూ 5 వేలు పైబడిన బకాయి పడిన విద్యుత్ వినియోగదారులు 1074 మంది ఎస్సీ ఎస్టీలు ఉన్నారన్నారు. మీరు ఇప్పటివరకు 1.74 కోట్లు విద్యుత్ బకాయి చెల్లించాల్సిందన్నారు. మీరెవరు ఇప్పటివరకు ఈ బిల్లులను చెల్లించ లేదన్నారు. వినియోగదారులు వెంటనే బిల్లులు చెల్లించాలన్నారు. లేనిచో సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేస్తామన్నారు. నోటీసులందిన 15 రోజుల్లో విద్యుత్ బకాయిలు చెల్లించాలని, లేనిచో విద్యుత్తు కనెక్షన్లు తొలగించే అవకాశం ఉందని డి.ఈ.ఈ సన్నీ రాంబాబు తెలిపారు.

## కోడి పందాలు, పేకాటలపై పోలీసులు దాడులు

### 35 మంది పై కేసు నమోదు

నక్కపల్లి, జనవరి 16, ప్రభాతవార్త

నక్కపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో నిబంధనలను ఉల్లంఘించి కోడిపందాలు, పేకాటలు నిర్వహిస్తున్న శిబిరాలపై సీఐ కే. కుమార్ స్వామి ఆధ్వర్యంలో ఎస్సై సన్నిబాబు తన తోటి సిబ్బందితో కలిసి నాలుగు రోజులపాటు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 13 కేసులు నమోదు చేసి వారి వద్ద నుంచి 17 కోళ్లు 25310 నగదు స్వాధీనపరుచుకున్నామని తెలిపారు. 13 కేసుల్లో 8 కేసులు కోడి పందాలు ఐదు పేకాట కేసులు నమోదు చేశామని ఎస్సై సన్నిబాబు తెలిపారు. ఈ కేసుల్లో పట్టుబడిన 35 మందిని కోర్టులో హాజరు పర్చన్నామని తెలిపారు.

## జనవరి 16 నుంచి ఫిబ్రవరి 15 వరకు రహదారి భద్రత మాసోత్సవాలు

మాధవదార, జనవరి,16, ప్రభాతవార్త



రహదారి భద్రత పై ప్రజలందరికీ అవగాహన కల్పించేందుకు దేశంలో గత 36 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం జనవరి నెలలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు నిర్వహిస్తున్నారని జిల్లా కలెక్టర్ హరింద్ర ప్రసాద్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వాల జిల్లా స్థాయి అధికారుల పర్యవేక్షణలో కేంద్ర మరియు రాష్ట్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వశాఖ ఆదేశాల ప్రకారం జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను జనవరి 16 జనవరి నుండి ఫిబ్రవరి 15 వరకు నిర్వహించబడుతుందన్నారు.అందులో భాగంగా గురువారం విశాఖపట్నం జిల్లాలో కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ హరింద్ర ప్రసాద్ చేతులు మీదుగా జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు -2025 కు సంబంధించిన ప్రచార కరపత్రాలను విడుదల చేసారు.ఇందులో భాగంగా ఉప రవాణా కమిషనర్ ఆదినారాయణ,ప్రాంతీయ రవాణా శాఖ అధికారులు మరియు వాహన తనిఖీ అధికారులు,తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. వాహనాలు నడిపెటప్పుడు ప్రతిఒక్కరు శ్రధవహించి తమ గమ్యాలన్ని సురక్షితంగా చేరుకోవాలని ఉపరవాణా కమిషనర్ ఆదినారాయణ అన్నారు.

## భీమిలి ఎమ్మార్వో కార్యాలయ అటెండర్ ముస్తఫా ఆత్మహత్య

విశాఖపట్నం, జనవరి,16, ప్రభాతవార్త

భీమిలి ఎమ్మార్వో కార్యాలయంలో పనిచేస్తున్న ముస్తఫా ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ముస్తఫా ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. సీతమ్మధార ఆర్ అండ్ బీ క్వార్టర్స్ భార్య ఇద్దరు పిల్లలతో నివాసముంటున్నాడు. మద్యానికి బానిసై అప్పులు చేశాడు. వాటిని తీర్చలేక పురుగుల మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డాడని తెలుస్తోంది. ద్వారక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మీనాక్షి కూచిపూడి డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శన

మధురవాడ, జనవరి, 16, ప్రభాతవార్త



శిల్పారామం విశాఖపట్నం నందు నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలు ముగింపు లో భాగంగా గురువారం సాయంత్రం 6గం. కు మీనాక్షి కూచిపూడి డాన్స్ అకాడమీ విశాఖపట్నం వారిచే శాస్త్రీయ , జానపద నృత్యం ప్రదర్శించబడిరదని పరిపాలనాధికారి టి. విశ్వనాథ్ రెడ్డి తెలిపారు.

## ఐటీలో విశాఖకు ఉజ్వల భవిష్యత్

### నామినేటెడ్ పోస్టుల్లో యువతకు ప్రాధాన్యమిస్తామన్న లోకేష్

విశాఖపట్నం, జనవరి,16, ప్రభాతవార్త

విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ను టిడిపి యువనేత, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కుమారుడు గంటా రవితేజ, లోకేష్ స్వగ్రామమైన నారావారిపల్లెలో సంక్రాంతి సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిశారు. టీసీఎస్ సెంటర్ ను విశాఖకు తీసుకురావడంలో లోకేష్ కృషిని అభినందిస్తూ ఐటీ హబ్ విశాఖకు మరిన్ని అంతర్జాతీయ కంపెనీలను వచ్చేలా చూడాలని కోరారు. ఈనెల 20 నుంచి 24 మధ్య స్విట్జర్లాండ్ దావోస్ పర్యటనలో రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు తీసుకురావాలని కోరారు. కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు, ముఖ్యంగా యువతకు నామినేటెడ్ పోస్టుల భర్తీలో ప్రాముఖ్యత ఇవ్వాలని కోరారు. ఆర్థిక రాజధాని విశాఖకు భవిష్యత్ లో ఇంకా అనేక కంపెనీలు వచ్చే అవకాశముందని, దీంతో యువతకు పుష్కలమైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని లోకేష్ ఈ సందర్భంగా తెలిపారు. తొందర్లోనే భర్తీ చేయబోయే నామినేటెడ్ పోస్టుల్లో యువతకు ప్రాధాన్యమిస్తామని హామీ ఇచ్చారు.

## మాట ఇస్తే .. నిలబెట్టుకునేది కూటమి ప్రభుత్వం

### వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్

విశాఖపట్నం, జనవరి,16, ప్రభాతవార్త

ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకునేది కోటమి ప్రభుత్వం మాత్రమేనని ఎం.ఆర్.డి.ఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ అన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమను మళ్లీ బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం 11,500 కోట్ల రూపాయల ప్యాకేజీని ప్రకటించిందని ఆయన చెప్పారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షిస్తూ కార్మికులకు అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తుందని ఆయన తెలియజేశారు. ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించిన కేంద్రానికి ప్రణవ్గోపాల్ ధన్యవాదాలు తెలియజేశారు. విశాఖ ఉక్కు కోసం ఆలోచన చేసిన సీఎం చంద్రబాబు, యువగళంలో నారా లోకేష్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. స్టీల్ ప్లాంట్ లో సభ పెట్టి భరోసా నిచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఉత్తరాంధ్ర వాసులు తరుపున హృదయ పూర్వక ప్రణవ్గోపాల్ ధన్యవాదాలు తెలియజేశారు.

## 19న పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చౌక దుకాణ దారుల నియామక రాత పరీక్ష

పాడేరు,జనవరి16,ప్రభాతవార్త



ఈ నెల 19న పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాత భవనంలో చౌక దుకాణ దారుల (డీలర్) నియామకాలకు ల్నిర్వహించే రాత పరీక్ష కు అభ్యర్థులకు ఆదివారం ఉ-10.30 నుండి 12.00 గంటల వరకు రాత పరీక్షలు నిర్వహించనున్నామని పాడేరు సబ్ కలెక్టర్ సౌర్యామాన్ పటేల్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థులు ఉదయం 9గంటలకే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని అయన సూచించారు. అభ్యర్థులకు గమనిక, అనంతగిరి, అరకువేలి, డుంబ్రిగుడ, పెదబయలు, పాడేరు, జి.మాడు గుల, చింతపల్లి, జి.కే వీధి మండల అభ్యర్థులు మీ తహ సీల్దార్ కార్యాలయములో మీ హాల్ టికెట్‌లు మీ తహ సీల్దార్ కార్యాలయాలకు పంపించటం జరిగిందని కావున అభ్యర్థులందరు మీ హాల్ టికెట్స్‌ను తీసుకొనవలసినదిగా సబ్ కలెక్టర్ కోరారు. పై తెలిపిన తహసీల్దార్ కార్యాలయపు సిబ్బంది మీ మండలానికి చెందిన అభ్యర్థులందిరికి 17వ తేదీ, 18వ తేదీలలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి హాల్ టికెట్ అభ్యర్థులకు జారీ చేయవలసినదిగా సబ్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్ ఆదేశించారు.

## 19న పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మవారి తీర్ధ మహోత్సవం





పాడేరు,జనవరి16,ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్యదైవం, మన్యం ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం ఈ నెల 19న ఘనంగా నిర్వహించనున్నామని ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబు నాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా 19న పాడేరు మోదకొండమ్మ అమ్మవారి ఆడి టోరియంలో ఆదివారం ఉదయం 10గంటల నుండి ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించనున్నా మాన్నారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేయనున్నామాన్నారు. అదే విధంగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి నగదు బహుమతితో పాటుగా షీల్డులు అందజేస్తామన్నారు. ముగ్గుల పోటీల్లో పాల్గొనదలచిన వారు 8247809821, 8985081256 ఫోన్ నెంబర్లకు తమ వివరాలు అందజేయాలన్నారు. అమ్మవారి తీర్థమహోత్సవం సందర్భంగా సాయంత్రం ఐదు గంటల నుండి భాజా బజంత్రీలు, నేల వేషాలు, మందుగుండు సామగ్రి కల్చుతూ అమ్మవారి ఉత్స వ విగ్రహం ఊరేగింపు నిర్వహించనున్నామాన్నారు. రాత్రి ఆలయం సమీపంలో పలు జిల్లాలకు చెందిన వారి కాంబినేషన్లో గ్రాండ్ ఈవెంట్స్ డాన్స్ బేబీ డాన్స్ తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నామని కొటిబాబు తేలిపారు. కావున అమ్మవారి తీర్థ మహోత్సవంలో భక్తులు హాజరై అమ్మవారి తీర్థ మహో త్సవం విజయవంతం చేయాలనీ ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబు కోరారు.

## బోని గోస్తనీ వాటర్ వర్క్స్ నుంచి ఐఐఎంకు మంచి నీటి సరఫరా

ఆనందపురం, జనవరి, 16, ప్రభాతవార్త



ఆనందపురం మండలంలోని గంభీరంలో ఉన్న ఐఐఎంవి (ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ విశాఖపట్నం) కు బోని వద్దగల గోస్తని వాటర్ వర్క్స్ నుంచి తాగునీటిని సరఫరా చేయడానికి ఏర్పాటు చేస్తున్నారు. ఈ మేరకు సుమారు 12 కిలోమీటర్లు పొడవున పైప్ లైన్ ను ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకోసం సుమారు రూ. 9 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. గంభీరంలో సుమారు 300 ఎకరాలలో ఐఐఎం ను నిర్మించారు. కాగా పరిసర ప్రాంతాల్లోనే నీటి వనరులు ఉన్న అవి తాగడానికి అంత సురక్షితం కాదని భావించిన అధికారులు బోని గోస్తని వాటర్ వర్క్స్ నుంచి తాగునీటిని సరఫరా చేయడానికి నిర్ణయించారు. ఇప్పటికే బోని నుంచి విశాఖపట్నం పరిసర ప్రాంతాలకు త్రాగునీరు సరఫరా అవుతోంది. కాగా గోస్తనీ వాటర్ వర్క్ నుంచి పైపుల ద్వారా సరఫరా అయిన నీటిని ఐఐఎం

## చెరువులో అక్రమ నిర్మాణాలపై చర్యలు



పెందుర్తి, జనవరి, 16, ప్రభాతవార్త

పెందుర్తి మండలం 97వ వార్డ్ కార్మిక నగర్ చెరువులో అక్రమ నిర్మాణాలపై పెందుర్తి తాసిల్దార్ ఉక్కు పాదం, ఈ చెరువులో నిర్మించిన అనేక అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు రావడంతో పెందుర్తి తాసిల్దార్ ఆనంద్ కుమార్ ఆదేశాల మేరకు గురువారం నాడు రెవిన్యూ సిబ్బంది అక్రమంగా వేసిన షెడ్లను తొలగించారు. ఈ సందర్భంగా విఆర్వో విజయకుమార్ మాట్లాడుతూ త్వరలోనే చెరువులో మిగతా అక్రమ నిర్మాణాలు పై చర్యలు చేపడతామని తెలిపారు ఈ చర్యలలో భాగంగా వీఆర్వో శంకర్ వీఆర్ఏ దేముడు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా భూలక్ష్మి అమ్మవారి పండగ

ఆనందపురం, జనవరి, 16, ప్రభాతవార్త



ఆనందపురం పంచాయతీ పొడుగు పాలెం గ్రామంలో గురువారం భూలక్ష్మి అమ్మవారి పండగను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు భూమాత తమను ఆశీర్వదించి పంటలలో మంచి దిగుబడిన అందించే ఆదరించాలని కోరుకుంటూ ప్రతి ఏడాది ముక్కను రోజున గ్రామస్తులు ఉత్సవాన్ని నిర్వహిస్తుంటారు గ్రామంలో గల అందరూ ఇంటిల్లపాది చీరచార్యులతో అమ్మవారి గుడికి ఊరేగింపుగా వెళ్లి మొక్కలు చెల్లించుకుంటారు ఈ సందర్భంగా గ్రామంలో హింది భోజనాలు ఏర్పాటు చేస్తారు భూలక్ష్మి అమ్మవారి పండగ సందర్భంగా గ్రామంలో కోలహాలు నెలకొంది

## విరబూసిన మామిడి పూతతో మురిసిపోతున్న రైతులు

పద్మనాభం, జనవరి, 16, ప్రభాతవార్త

మండలంలో వివిధ గ్రామాలలో ఉన్న మామిడి తోటలలో పూత విరబూయడంతో రైతులు మురిసి పోతున్నారు. ఈ సంవత్సరం చెట్లు విరిగినట్లు పూత రావడంతో రైతుల కళ్లలో ఆనందం వెల్లివిరిస్తుంది. ఈ పూతకు తగ్గ కాయలు కాస్తే తమకు ఆర్థిక ఇబ్బందులు తొలగితాయని రైతులు వాపోతున్నారు. మండలంలో రెడ్డిపల్లి,నర్సాపురం, తునివలస, చిన్నాపురం, కొవ్వాడ, అనంతవరం, పెంట, గందవరం, కోరాడ, కుద్రపల్లి, బాందేవుపురం, విజయరామపురం తదితర గ్రామాలలో సుమారు వెయ్యి ఎకరాలలో మామిడి తోటలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. అయితే ఈ సంవత్సరం పూసిన పూత గతంలో ఎన్నడూ రాలేదని రైతులు చెప్పారు. వచ్చిన పూతను కురుస్తున్న మంచుదెబ్బ నుండి రక్షించుకోవడానికి రైతులు పలు సస్యరక్షణ చర్యలు చేపడుతున్నారు. అలాగే అనేక రకాల పురుగు మందులను పిచికారి చేస్తున్నారు. చివరికి ఈ మామిడి పూత నిలబడి రైతుల ఆశలను నెరవేరుస్తుందా లెదా వెచి చూడాలి మరి

## గెద్దపేట,బుడ్డివలస గ్రామాలలో పూర్తయిన పల్లె పండుగ పనులు





పద్మనాభం, జనవరి, 16, ప్రభాతవార్త

మండలంలో గెద్దపేట, బుడ్డివలస గ్రామాలలో పల్లె పండుగ కార్యక్రమంలో బాగంగా కూటమి ప్రభుత్వం విడుదల చేసిన లక్షలాది రూపాయలతో టీడీపీ నాయకులు గెద్ద ప్రసాదు, మండల జనసేన అధ్యక్షుడు కె.రామస్వామినాయుడు, కిలారి రమణ ,చేపట్టిన సి.సి.రోడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసారు. సుమారు ముప్పై లక్షల రూపాయలతో ఆయా గ్రామాలలో పలు వీధిలలోను శ్మశానాలకు సి.సి.రోడ్లును నిర్మించారు. దీంతో ఆ గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఆయా గ్రామాలలో సి.సి.డ్రెయినేజీలను నిర్మించడానికి నిధులు కావాల్సి ఉందని నాయకులు తెలిపారు.

## ఎమ్మెల్సీ దువ్వారావు రామారావుకు ఘన సత్కారం

విశాఖపట్నం, జనవరి,16, ప్రభాతవార్త




శాశన మండలి సభ్యులు దువ్వారపు రామారావుకు ఇక్కడ ఘన సత్కారం అందింది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర టీఎన్టీయూసీ ఇంచార్జి, ఎమ్మెల్సీ దువ్వారపును సంక్రాంతి పండగ నేపథ్యంలో ఘనంగా సత్కరించారు. ఆ సంఘం రాష్ట్ర నాయకులు, శ్రమశక్తి అవార్డు గ్రహీత అల్లి అప్పలనారాయణ, 36వ వార్డు పార్టీ మాజీ అధ్యక్షులు ఆవల నారాయణస్వామి తదితరులు రామారావు నివాసంలో దువ్వారపును మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భ0గా ఆయన్ను దుశ్శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛంతో అభినందించారు. అనంతరం దువ్వారపు మాట్లాడుతూ ఏపీ రాష్ట్రంలో కుటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాల్ని నేతలు ప్రజలు వద్దకు తీసుకు వెళ్లాలని కోరారు. అప్పలనారాయణ మాట్లాడుతూ ఉమ్మడి విశాఖ జిల్లాలో ఉన్న ప్రభుత్వ సంస్థల్లో తమ సంఘాన్ని బలోపేతం చేయాలని కోరారు.

## ఎలాక్స్ ఆధారిత స్మార్ట్ అలారం గడియారం అమెజాన్ విడుదల

విశాఖపట్నం, జనవరి,16, ప్రభాతవార్త

డిస్‌ప్లేలు, అనుకూలీంకరించిన క్లాక్ ఫేస్‌లు కొత్త అలారం సౌండ్‌లను అందిస్తూ వాతావరణం పాటల ట్కెటిల్స్‌ను ఒక చూపులో చూడడాన్ని సులభతరం చేస్తుంది.వినియెఆగదారులు శక్తివంతమైన ధ్వని అనుభవాన్ని ఆస్వాదించవచ్చు ఇది స్పష్టమైన గాత్రాన్ని లోత్కెన బాస్‌ను అందిస్తుంది. బ్లాక్ , బ్లూ రంగులలో అందుబాటులో ఉండగా పరిచయ పరిమిత కాల ఆఫర్‌తో ఈకో స్పాట్‌ని పొందవచ్చు మా పరికరాల శ్రేణి ద్వారా వినియెఆగదారుల ద్కెనందిన జీవితాలకు సౌలభ్యాన్ని సౌకర్యాన్ని జోడిరచడానికి నిరంతరం కృషి చేస్తున్నాము నిబద్ధతను అందించడాన్ని కొనసాగిస్తుంది వినియెఆగారులు మెల్లగా మేల్కొని సమయంలో ఇష్టమైన సంగీతాన్ని అనుకూల స్మార్ట్ ల్కెట్లు గృహోకరణాలను నియంత్రించడం వాతావరణం వాటి క్యాలెండర్ ను చూడడం యాలక్స్ వారి బెడ్‌పై ఉన్న సౌలభ్యంతో వాయిస్ కమాండుక్లు ఇవ్వడం ద్వారా చేసుకొవచ్చు అని అమెజాన్ డివైజెస్ ఇండియా డ్కెరెక్టర్ కంట్రీ మేనేజర్ పరాగ్ గుప్తా తెలిపారు. ఎకోస్పాట్ అమెజాన్ బ్లికిట్ క్రామా ఆన్‌ల్కెన్ ఆఫ్‌ల్కెన్ స్టోర్ట్‌లలో బ్లాక్ బ్లూ రంగులలో కొనుగోలు చేయడానికి అందుబాటులో ఉంది. వినియెఆగదారులు రూ. 6,449 పరిచయ పరిమిత కాల్‌ఆఫర్‌తో ఈకో స్పాట్‌ని పొందవచ్చు.

## ఎన్.టి.ఆర్.వర్ధంతి వేడుకలకు టీడీపీ నాయకులు హాజరు కావాలి



పద్మనాభం, జనవరి, 16, ప్రభాతవార్త

రాష్ట్ర టీడీపీ అధిష్టానం పిలుపు మేరకు పద్మనాభం జంక్షనులో ఉన్న ఎన్.టి.ఆర్. పార్కులో ఈ నెల 18 న ఎన్.టి.ఆర్.వర్ధంతి వేడుకలు జరగనున్నట్లు మండల టీడీపీ అధ్యక్షుడు కోరాడ రమణ తెలిపారు. ఈ కార్యక్రమానికి టీడీపీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు ఉదయం తొమ్మిది గంటలకు తప్పకుండా హాజరు కావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా అవకాశం మేరకు పలు గ్రామాలలో సేవా కార్యక్రమాలను చేపట్టాలని ఆయన అన్నారు.

# లక్ష్మీపురం, దామునాపల్లి, గ్రామాల్లో సంక్రాంతి సంబరాలు

## కుటుంబ సమేతంగా పాల్గొన్న అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్

చోడవరం, జనవరి 16, ప్రభాతవార్త



లక్ష్మీపురం దామునాపల్లి గ్రామాల్లో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి తెలుగింట సాంస్కృతిక సాంప్రదాయల నడుమ అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ కుటుంబ సభ్యులకు చోడవరం ఎమ్మెల్యే కె ఎస్ఎన్ఎస్ రాజు ఆధ్వర్యంలో లక్ష్మీపురం దామునాపల్లి గ్రామాలలో భారీ స్థాయిలో ఘనస్వాగతం పలికారు. లక్ష్మీపురం గ్రామంలో జరిగిన ముగ్గుల పోటీలను తిలకించి బహుమతులను అందజేశారు అనంతరం దామునాపల్లిలో ఎడ్ల బండ్ల పరుగుల పోటీలు తిలకించి గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేశారు. అనంతరం పల్లె గ్రామాలలో తయారుచేసిన పిండి వంటలను ఎమ్మెల్యే రాజుతో కలిసి రుచి చూశారు ఈ సందర్భంగా అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో అం దునా ఉత్తరాంధ్రలో అనకాపల్లి జిల్లా పల్లె గ్రామాలలో తెలుగు దనం ఉట్టిపడేలా సంక్రాంతి సంబరాలు జరుపుకుంటున్న తరుణంలో నేను నా కుటుంబ సభ్యులతో మీ అందరి సమక్షంలో సంక్రాంతి సంబరాలు జరుపుకోవడం చాలా ఆనందగా ఉందని తెలియజేశారు. దేశ విదేశాల నలుమూలల నుండి స్వంత గ్రామాలకు చేరుకుని సంక్రాంతి సంబరాలు జరుపుకోవడం చాలా హర్షనీయమని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ తాతయ్య బాబు, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈర్లే శ్రీరామమూర్తి, విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ ప్రసంగించారు ఈ కార్య క్రమంలో మాజీ ఎంపీపీ వెంకట సత్యనారాయణ (పెదబాబు), మాజీ జెడ్పిటిసి కనిశెట్టి మచ్చిరాజు, మండల టిడిపి పార్టీ అధ్యక్షులు బొడ్డేడ నాగ గంగాధర్, టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు దేవరపల్లి వెంకట అప్పారావు, జనసేన సీనియర్ నాయకులు సిరిపురపు రమేష్, మండల పార్టీ అధ్యక్షులు మూలి నాయుడు, పట్టణ పార్టీ అధ్యక్షులు కర్రి రమేష్, లక్ష్మీపురం మాజీ సర్పంచ్ సిరిసోల్ల సత్యారావు, వైస్ ఎంపీపీ నాని కుమార్, చినబాబు, కూటమి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# స్కిల్ కేసు జగన్‌కు చెంపపెట్టు

అనకాపల్లి, జనవరి 16, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు స్కిల్ డెవలప్మెంట్ కేసులో సుప్రీంకోర్టులో ఊరట లభించడం అభినందనీయమని, ఇది జగన్‌కు చెంపపెట్టు అని మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగ జగదీశ్ అన్నారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉండగా అన్యాయంగా అక్రమంగా ఆధారాలు లేని స్కిల్ కేసును వేసి 53 రోజులు జైల్లో పెట్టి కోట్లాది రూపాయలు వెచ్చించి సుప్రీంకోర్టులో ఆక్రమ కేసులు వేయించి హైకోర్టు ఇచ్చిన బెయిల్ రద్దు చేయమని వేసిన కేసులో సుప్రీంకోర్టు జగన్ కేసు కొట్టి వేయడం జగన్ రెడ్డికి చెంప పెట్టని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గతంలో చంద్రబాబు నాయుడు పై వేసిన కేసులు ఎక్కడ రద్దు చేస్తారో ఆందోళనతో జగన్ రెడ్డి కొంతమంది జర్నలిస్టులకు డబ్బులు ఇచ్చి హైకోర్టులో సుప్రీంకోర్టులో కేసులు వేయించిన చట్టం ముందు నిలబడలేదని నిజం గెలిచిందని అన్నారు. చంద్రబాబు నాయుడు స్కిల్ కేసులో బెయిల్ రద్దు అవుతుందని అతి విశ్వాసంతో జగన్ రెడ్డి కూటమి ప్రభుత్వం రెండు నెలలలో కూలిపోతుందని పదే పదే అన్ని సమావేశాల్లో చెబుతూ వచ్చారని చివరికి జగన్ రెడ్డికి బంగపాటు తప్ప లేదని అన్నారు. సుప్రీంకోర్టు చార్జిషీట్ కూడా దాఖలు అయిందని, సాంకేతిక కారణాలతో కోర్టు దానిని తిప్పి పంపిందని, చంద్రబాబుకు బెయిల్ వచ్చి ఏడాదిన్నర దాటిందని బెయిల్ రద్దు పై వాదనలు వినడానికి కూడా కోర్టు అంగీకరించలేదని, ఇది వ్యక్తి స్వేచ్ఛకు సంబంధించిన విషయమని, జగన్ తో పాటు జర్నలిస్ట్ తిలక్ వేసిన కేసులు కూడా మీకేం సంబంధం అని సుప్రీంకోర్టు ప్రశ్నించిందని, అతనిపై తీవ్ర ఆగ్రహం వెలిబుచ్చిందని అన్నారు.

# గౌరీ పరమేశ్వరుల పోస్టర్ ఆవిష్కరణ



అనకాపల్లి, జనవరి 16, ప్రభాతవార్త

అనకాపల్లి గవరపాలెం గౌరీ పరమేశ్వరుల ఉత్సవం ఈ జనవరి 25 న జరుగు సందర్భంగా ఉత్సవ ప్రోగ్రాము తొలి కరపత్రిక ను అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు ఉత్సవ విశేషాలు తెలియజేస్తూ “ఈ సంవత్సరం 45 కార్యక్రమాలలో.. 37 భారీ స్టేజిలు, కలకత్తా వారి లైటింగ్, బాణాసంచా, ఉచిత వైద్యశిభిరం లతో అత్యంత భారీగా నిర్వహిస్తున్నామని, మీ ఆశీస్సులు, సహకారం అందించడమే కాకుండా అమ్మవారిని దర్శించి రథయాత్ర ని మీరే ప్రారంభించాలి “అని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కోశాధికారి కొణతాల నూక మహాలక్ష్మీనాయుడు, ఉత్సవ సంయుక్త కార్యదర్శి పి.వి. రమణ, జనసేన నాయకులు పీలా నాగ శ్రీను, కొణతాల మాధవ, దాడి బుజ్జి,ఉత్సవ ప్రతినిధులు కాంద్రేగుల విశ్వేశ్వరరావు, బుద్ధ రాజేష్, పొలిమేర రవి, గండేపల్లి మురళి, కొణతాల ప్రసాద్, కొణతాల రవి, భీశెట్టి ప్రసన్న, కొణతాల మురళి, పెంటకోట లక్ష్మీనారాయణ, కోరిబిల్లి ఉదయ్, దొడ్డి జీవన్, దొడ్డి జగన్నాధరావు, విల్లూరి రెడ్డి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# జీతాలు చెల్లించే వరకు ఆందోళన తప్పదు

## పండగ పూట తప్పని పస్తులు -విధులు బహిష్కరించి మోకాళ్లపై అర్ధ నగ్న నిరసన తెలిపిన గోవాడ షుగర్స్ కార్మికులు

చోడవరం, జనవరి 16, ప్రభాతవార్త

గోవాడ సుగర్స్ కార్మికులకు జీతాలు చెల్లించనందుకు నిరసనగా గురువారం కార్మికులు విధులు బహిష్కరించి అర్ధనగ్నంగా మోకాళ్లపై నిలబడి సామూహిక నిరసన తెలిపారు. తమకు జీతాలు చెల్లించే వరకు ఆందోళన తప్పదని హెచ్చరించారు. ఇప్పటికే వారం రోజులుగా ఆందోళన చేస్తున్నామని సంక్రాంతికి జీతాలు చెల్లిస్తామని ఎండి హామీ ఇచ్చినప్పటికీ పండగ పోయిన నేటికి ఎటువంటి స్పందన లేదన్నారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకుడు కే భాస్కరరావు మాట్లాడుతూ కార్మికులకు వివిధ రూపాల్లో ఆరున్నర కోట్లు రూపాయలు బకాయిలు చెల్లించాల్సిందని, కాంట్రాక్ట్ కార్మికులకు రెండున్నర సంవత్సరాల నుంచి జీతాలు చెల్లించలేదని ఈ నేపథ్యంలో ఏం తినాలి ఎలా బతకాలంటూ ప్రశ్నించారు. బకాయిలు వసూలు చేసి జీతాలు చెల్లిస్తామని చెప్పారు అన్నారు. కనీసం పండగ నాటికి కోటి రూపాయలు వసూలు చేసి చెల్లిస్తే కార్మికులకు కొంతవరకు పండగ గట్టెక్కేదనే కానీ ఒక పైస కూడా ఇవ్వకపోవడంతో పస్తులుగడ్పాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా సరే యాజమాన్యం తగు చర్యలు చేపట్టి రావలసిన బకాయిలు వసూలు చేసి కార్మికులకు జీతభత్యాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సమ్మె కొనసాగించక తప్పదని హెచ్చరించారు.



# పాడి రైతులకు ధైర్యాన్ని కల్పించే డైరీ విశాఖ డైరీ: రెడ్డి రామకృష్ణ



నక్కపల్లి, జనవరి 16, ప్రభాతవార్త

విశాఖ డైరీ కి పాలు పోసే రైతులకు పూర్తిస్థాయిలో ధైర్యం కల్పించే డైరీ ఏమైనా ఉందంటే అది విశాఖ డైరీ అని డైరీ డైరెక్టర్ రెడ్డి రామకృష్ణ అన్నారు. మండలంలోని న్యాయం పూడి గ్రామంలో స్థానిక పాల సొసైటీ ఆధ్వర్యంలో పాలు పోసే పాడి రైతుల కుటుంబాలకు పశువులకు దాన పెట్టే గిన్నెలను మేనేజర్ శ్రీను ఆధ్వర్యంలో బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రెడ్డి రామకృష్ణ మాట్లాడుతూ విశాఖ డైరీ ఈరోజు ప్రతి రైతుకు అండగా ఉందంటే దివంగత నేత ఆడారి తులసీరావ్ కల్పించిన అవకాశమేనని ఎన్నడు డైరీ పాలు పోస్తే ఏ ఒక్క రైతు కూడా ఆయనను మర్చిపోరని అన్నారు. రైతు అంటే ఎలా ఉండాలి పాడి ఉత్పత్తిలో ఎటువంటి మెలకువలు కలిగి ఉండాలి అనేది మార్గం చూపిం చిన వ్యక్తి అని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో విశాఖ డైరీకి పాలు పోసే రైతులకు చైర్మన్ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో అనేకమైన సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయనున్నామని చెప్పారు. ఇప్పటికే ఉత్తరాంధ్ర జిల్లాల్లో పాలు పోసే పాడి రైతులకు బోనస్తోపాటు ఇన్సూరెన్స్ ను అమలు చేయడం జరుగుతుందని తద్వారా పాడు రైతుకు కొంత ధైర్యం కలుగుతుందని ఏ ఒక్క పాడి రైతు నష్టపోకూడదని ఉద్దేశ్యముతో ఈ విధమైన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. సర్పంచ్ రెడ్డి వరహాలు, సూపర్వైజర్ కిరణ్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా నంది పండగ..!



నక్కపల్లి, జనవరి 16, ప్రభాతవార్త

మండల కేంద్రమైన నక్కపల్లిలో ముక్కనుము సందర్భంగా నంది ఘనంగా నిర్వహించారు. వందలాది



మంది భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకున్నారు పెద్ద ఎత్తున ఏర్పాటుచేసిన విద్యుత్ అలంకరణ విశేషంగా



ఆకట్టుకుంది. పలువురు పట్నానికి చెందిన ప్రముఖులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన సమాజ సేవకులు నవర నూకరాజు శర్మను గ్రామ పెద్దలు ఆలయ నిర్వాహకులు సత్కరించారు.

# ఒడ్డుకు చేరిన మృతదేహాయి గుర్తించిన పోలీసులు




నక్కపల్లి, జనవరి 16, ప్రభాతవార్త

ఎస్.రాయవరం మండలం రేవు పోలవరం సముద్ర తీరంలో బుధవారం గల్లంతైన మృతదేహం నక్కపల్లి మండలం పెద్ద తీనార్ల సముద్ర తీరానికి గురువారం కొట్టుకొచ్చింది. స్థానిక పోలీసులకు అందిన సమాచారం మేరకు మృతదేహాన్ని పరిశీలించిన ఎస్సై సన్నీ బాబు మృతుడు కాకినాడ జిల్లా పత్తిపాడు మండలం సింహాద్రిపురంకి చెందిన కాకర్ల మణికంఠ గా గుర్తించారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందజేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విజేతలకు బహుమతులు అందించిన విజయభాస్కర్

రంపచోడవరం, జనవరి 16, ప్రభాతవార్త



సంక్రాంతి సందర్భంగా దేవీపట్నం మండలం దొన్నలంక గ్రామంలో రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, రంపచోడవరం తెలుగు యువత అధ్యక్షులు విజయభాస్కర్ ఆధ్వ ర్యంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. రంప చోడవరం, దేవీపట్నం మండలాల నుండి సుమారు 28 టీంలు ఈ టోర్నమెంట్లో పాల్గొన్నారు. జనవరి ఆరో తారీఖున ప్రారంభమైన ఈ టోర్నమెంట్ పది రోజులపాటు జరిగి గురువారంతో ముగిసింది. చివరి ఫైనల్ మ్యాచ్ కు రంపచోడవరం నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు విజయభాస్కర్ పాల్గొని వీక్షించడం జరిగింది. అనంతరం ఫైనల్ మ్యాచ్లో పాల్గొన్న పెద్దూరు వెలగపల్లి టీంలలో పెద్దూరు టీం విజేతగా నిలిచింది. విజేతలుగా నిలిచిన పెద్దూరు టీంకి అలాగే రన్నర్స్‌గా నిలిచిన వెళగపల్లి టీం విజయ భాస్కర్ చేతుల మీదుగా బహుమతులు అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో విజయభాస్కర్ మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన ఈ క్రికెట్ టోర్నమెంట్లో 28 టీంలు పాల్గొనడం చాలా గొప్ప విషయం అని ప్రతి సంవత్సరం ఇదే విధంగా యువత ముందుకు రావాలని అన్నారు. వచ్చే సంవత్సరం సంక్రాంతికి అన్ని వసతులతో కూడిన క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటు చేసి ఇంతకంటే ఘనంగా క్రికెట్ టోర్నమెంట్ జరిపిస్తామని అన్నారు. అదే విధంగా గ్రామంలో ఉన్న పలు సమస్యలు తెలుసుకుని అన్నింటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవీపట్నం టిడిపి మండల అధ్యక్షులు మర్రి చెట్ల వెంకటేశ్వరరావు, సర్పంచ్ పొండ్ల శివారెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, కొండ్ల బుచ్చిరెడ్డి, దేవిపట్నం ఇన్చార్జి కెవి సత్యం రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆయుర్వేద వైద్యసేవలు వినియోగించుకోండి..డా.వి.ప్రమీల

రాజవొమ్మంగి, జనవరి 16, ప్రభాతవార్త



జడ్డంగి ప్రభుత్వ ఆసుపత్రిలో కొనసాగుతున్న ఆయు ర్వేద వైద్య సేవలను ఆరోగ్య పరిరక్షణకు వినియోగిం చుకోవాలని నూతన ఆయుర్వేద వైద్యాధికారిణి డా. వేములపల్లి ప్రమీల తెలియజేస్తున్నారు. గురువారం జడ్డంగి పి.హెచ్.సి వైద్యాధికారి డా.నాగార్జునను ఆమె కలిసారు. అనంతరం ప్రభాతవార్తతో ఆమె మాట్లా డుతూ జలుబు, దగ్గు, ముఖ, చర్మ వ్యాధులు, రక్తహీ నత, థైరాయిడ్, పైల్స్( ములశంఖ)తో బాటు అన్ని రకాల వ్యాధుల నివారణకు మందులు అందుబాటులో ఉన్నాయని ఆమె అన్నారు. థైరాయిడ్, ములశంఖ వ్యాధుల నివారణలో వైద్యసేవలకు సుదూర ప్రాంతా లకు వెళ్లకుండా అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఆయు ర్వేద వైద్యాన్ని పొందాలన్నారు. ఈకార్యక్రమంలో డా.నాగార్జున, యం.పి.హెచ్.ఇ.ఓ. కోసూరి లక్ష్మనరావు, స్టాఫ్ నర్స్ శిరీష, ఏ.ఎన్.యం.లు కుమారి, నూకాలమ్మ పాల్గొన్నారు.

# నేడు మూడు మండలాల్లో విద్యుత్ అంతరాయం

రాజవొమ్మంగి, జనవరి 16, ప్రభాతవార్త

జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా శుక్రవారం ఉదయం 8.30ని. నుండి మధ్యాహ్నం 1.30ని. వరకూ వై.రామవరం, అడ్డతీగల, రాజవొమ్మంగి మండలాల్లో అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపుదల జరుగుతుందని ఇ.ఇ. తానేటి గాబ్రియేలు తెలిపారు. 33 కె.వి.విద్యుత్ లైన్‌కు దగ్గరగా ఉన్న చెట్టు కొమ్మలు తొలగింపు కారణంగా జరిగే ఈ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరుతున్నారు.

# సేవ చేయడంలో ‘మాకు మహారాజ్...!

## అనాధ పిల్లలకు సాయం అందించిన రెవెన్యూ ఉద్యోగి



కొయ్యూరు, జనవరి 16, ప్రభాతవార్త

సమాజంలో నిత్యం ఏదో సేవా కార్యక్రమం చేస్తూ అనాధలను తనవంతుగా ఆదుకుంటూ ‘మాకు మహారాజు’ లా మారారంటూ కొయ్యూరు రెవెన్యూ ఉద్యోగి దుమంతి సత్యనారాయణను ఉద్దేశించి స్థానికులు కొనియాడుతున్నారు. మండలంలోని మంప పంచాయతీ, తుమ్మల బంధ గ్రామానికి చెందిన తల్లి సెగ్గే రత్నం 8 సంవత్సరాల క్రితం చనిపోగా, తండ్రి సెగ్గే మల్లేష్ రెండు నెలల క్రితం మృతి చెందగా వారి పిల్లలు సెగ్గే శివగంగ, బేబీ దుర్గ, విష్ణు అనాధలుగా మారారు. వీరు వృద్ధురాలైన తమ నానమ్మ సెగ్గే అక్కమ్మ వద్ద తలదాచుకుంటున్నారు. ఆ వృద్ధురాలు పెన్షన్ సొమ్ముతోనే పిల్లల బాగోగులు చూసు కుంటుంది. ఈ సంక్రాంతి పండుగకు ఈ అనాధ పిల్లలు కనీసం కట్టుబట్టలకు నోచుకోని దయనీయ స్థితిలో ఉండడాన్ని గమనించిన రెవిన్యూ ఉద్యోగి దుమంతి సత్యనారాయణ వారికి బట్టలు,రూ. 2వేల నగదు సాయంగా అందించి, పిల్లల చదువులలో తనవంతు సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. సర్పంచ్ ఇంగువ త్రినాధ్ మూర్తి పడాల్, దుమంతి రామకృష్ణ, వీరబాబు, లోవరాజు పాల్గొన్నారు.

# నూకరాయితోటలో ‘నువ్వా..,,? నేనా..?

## హిందూసంఘాలు, క్రైస్తవులు మధ్య విభేదాలు



కొయ్యూరు, జనవరి16, ప్రభాతవార్త

పండగ వేళ మండలంలోని మారుమూల బూదరాళ్ల పంచాయతీ, నూకరాయితోట గ్రామంలో అనూహ్య సంఘటన ఎదురయింది. హిందువులు, క్రైస్తవులు మధ్య విభేదాలు చోటుచేసుకుని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసుకునే పరిణామం సంభవించింది. గ్రామానికి చెందిన కొంతమంది హిందువులు సంక్రాంతి కనుమ పండగ సందర్భంగా సాంప్రదాయంగా బిందెలు అలంకరించి బియ్యం పప్పు బెల్లాలు సేకరిస్తుండగా, కొంతమంది క్రైస్తవులు అడ్డగించి, ఆ బిందెలను లాక్కుని ధ్వంసం చేసినట్టు గట్టి ప్రచారం సాగడంతో, మండలంలోని పలు హిందూ సంఘాలు హుటాహుటిన గ్రామానికి చేరుకొని ఆందోళన చేపట్టారు. అంతేకాక ఈ దుశ్చర్యకు పాల్పడిన అన్యమతస్తులను శిక్షించాలని కోరుతూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయనున్నట్టు హిందూ సంఘాల ప్రతినిధులు తెలిపారు. అలాగే ఆ అన్యమతస్తులు భేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేదంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని హిందూ సంఘాల ప్రతినిధులు ఈరే మల్లిబాబు, సద్ద వెంకటేశ్వర్లు, కాకూరి వీర్రాజు, బండారు సోమరాజు, పొత్తూరు దేముడు, దుచ్చరి కృష్ణ తదితరులు డిమాండ్ చేశారు.

# నేడు జీకే వీధి మండలంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాడేరు,జనవరి16,ప్రభాతవార్త

ఈ నెల 17వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలు నుండి మధ్యాహ్నం 2 గంటలు వరకు జి.కే.వీధి మండలం లోని 33/11కేవీ జి.కే.వీధి సబ్ స్టేషన్ పరిధిలోని 11కేవీ కుంకుమపూడి ఫీడర్ మరమత్తుల నిమిత్తం కుంకుమపూడి ఫీడర్ పరిధిలోని గ్రామాలూ అయినా కుంకుమపూడి, చిన్న అగ్రహారం, పెద అగ్రహారం, పీ.కే.గూడెం, కొమ్ముచంపంగి, పాములాయ్, తిములబంధ తదితర గ్రామాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉండును. వినియోగదారులు గమనించి సహకరించ వలసిందిగా పాడేరు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎవిఎన్ ఏం.అప్పారావు తెలిపారు. మరమ్మత్తులు అనంతరం విద్యుత్ సరఫరా పునరుద్ధరణ చేస్తామని ఈ ఈ అప్పారావు తెలిపారు.

# డేటా ఎంట్రీని వేగవంతం చేయాలి..

## డివిజనల్ పంచాయతీ అధికారి కుమార్

చింతపల్లి, జనవరి 16, ప్రభాతవార్త



స్వర్ణ పంచాయితీ డేటా నమోదును వేగవంతం చేయాలని డివిజనల్ పంచాయతీ అధికారి కుమార్ అన్నారు. గురు వారం మండలంలోని లంబసింగి పంచాయతీ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఇంటి స్థలం విషయమై లోకాయుక్తలు ఫిర్యాదు మేరకు ఫిర్యాదుదారులు గ్రామ పెద్దల సమక్షంలో విచారణ జరిపారు. అనంతరం ఆయన సచివాలయ సిబ్బందితో మాట్లాడారు. స్వర్ణ పంచాయితీ డేటా నమోదు చేయడం, ఎన్పీసీఐ బ్యాంకు లింకేజీ, హౌస్ హోల్డ్ జియో టాకింగ్ చేయాలని సచివాలయం సిబ్బందికి సూచనలు జారీ చేశారు. అలాగే రాబోయే వేసవి దృష్టిలో పెంచుకొని త్రాగునీరుకు ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యుఎస్‌వి శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు, ఎంపీటీసీ సభ్యులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

# ట్రాఫిక్ నిబంధనలు తెలుసుకోండి - ప్రమాదాలు నివారించండి



పార్వతీపురం, జనవరి 16, ప్రభాతవార్త

వాహనదార్లు ట్రాఫిక్ నిబంధనలు తెలుసుకుని ప్రమాదాలను నివారించ దానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థాయి రోడ్డు భద్రతా మాసోత్సవాలు ప్రారంభోత్సవం సందర్భంగా గోడపత్రికలు, కరపత్రాలను విడుదల చేశారు. జాతీయ రహదారుల సంస్థ (నేషనల్ హైవే అథారిటీ), రహదారుల మంత్రిత్వ శాఖ – రహదారులపై సురక్షిత ప్రయాణం (సడక్ సురక్ష అభియాన్) ప్రచారం – 2025లో భాగంగా ఫిబ్రవరి 15వ తేది వరకు జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు పై అవగాహన కార్యక్రమాలను కల్పించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా రోడ్డు భద్రతా ప్రచార సామగ్రి, కరపత్రాలు, బ్రోచర్లుతో అవ గాహనా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రోడ్డు భద్రత అవగాహన కోసం వాలంటీర్లను గుర్తించి శిక్షణ ఇవ్వడం, వాహన డ్రైవర్లకు ఆరోగ్య తనిఖీ, కంటి పరీక్షలు నిర్వహించడం, రోడ్డు భద్రత అమలు, రోడ్డు భద్రత అవగాహన కార్యకలాపాలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఎన్ హెచ్, ఎస్ హెచ్ లలో బ్లాక్ స్పాట్‌లను సరిదిద్దడానికి వ్యూహాన్ని సిద్ధం చేయడం, శిక్షణ పొందిన వాలంటీర్లు కళాశాల విద్యార్థులతో వాకథాన్ నిర్వహించడం, వివిధ కార్యక్రమాలు ద్వారా రోడ్డు ప్రమాదాలకు గల వివిధ కారణాల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక, జిల్లా రవాణా అధికారి టి.దుర్గాప్రసాద్ రెడ్డి, మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎం.శశి కుమార్, అడ్మిని స్ట్రేటివ్ ఆఫీసర్ జి.సీతారాం, అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌లు జి.సత్యనారాయణ, ఎన్.రమేష్ కుమార్, బి.కాశిరాం నాయక్, మెడికల్ ఆఫీసర్ పి.నారాయణరావు, హోంగార్డులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవోపేతంగా గోమాత పూజలు..



చీపురుపల్లి, జనవరి 16, ప్రభాతవార్త

చీపురుపల్లి పట్టణంలోని కస్పా వీధిలో గల శ్రీ శ్రీ దుర్గా మల్లేశ్వరి సేవా ట్రస్ట్ ఆధ్వ ర్యంలో గురువారం ముక్కోటి దేవతలకు వైభవోపేదముగా పూజలు నిర్వహించారు... దుర్గా మల్లేశ్వరి సేవా ట్రస్ట్ చైర్మన్ ముల్లు రమణ ఆధ్వర్యంలో అత్యంత కనుల పం డుగ గోమాత పూజను నిర్వహించారు. చీపురుపల్లి లో ముక్కనుమ పండుగ రోజున ముక్కోటి దేవతల గోమాత లక్ష్మీ పూజను మూడు కేజీల పిండివంటలతో పూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు ముల్లు రమణ గరివిడి మండలం, కుమరాం గ్రామం సర్పంచ్ ముల్లు. రమాదేవి, ముల్లు. దుర్గాప్రసాద్, ముల్లు వెంకటలక్ష్మణనాయుడు పవన్ కుమార్, ముల్లు.రమణ దంపతులు పాల్గొన్నారు.

# కొట్టక్కిగ్రామంలో మహిళా అనుమానస్పద మృతి

రామభద్రపురం, జనవరి 16, ప్రభాతవార్త



మండలం కొట్టక్కి గ్రామంలో రాత్రి ఒక మహిళ ఊరిపోసుకొని చనిపోయినట్లు మృతురాలి చెల్లి కూతు రైనా బొర్రా సత్యవతి ఫిర్యాదు మేరకు రామభద్రపురం పోలీస్ వారు రంగంలోకి దిగిరి రాత్రి తెల్లవారు జామున మృతురాలి నివాసంలో ఊరిపోసుకోని చని పోయినట్లు పోలీస్ వారు వెల్లడించిరి వివరాలు లోకి వెళితే మృతురాలి పేరు దండు సింహాచలం త్రినాధ 55 సంవత్సరాలు హిందూ కాపు కులస్థురాలు భర్త 9 సంవత్సరాల క్రితం మరణించాడు పిల్లలు లేరు ఫిర్యాదురాలు బొర్రా సత్యవతి తెల్లవారు జామున చూసేటప్పటికి మృతురాలు ఫ్యాన్‌కు ఊరిపోసుకొని మృతిచెందినట్టు గుర్తించింది వెంటనే రామభద్ర పురం పోలీస్ వారికి ఫిర్యాదు చేసింది ఈమె ఫిర్యాదు మేరకు పోలీస్ వారు రంగం లోకి దిగి డాగ్ స్క్వాడ్‌ని క్లూస్ టీం ను రప్పించి పరిశీలంప చేసిరి సదరు మృతురాలి మరణం సహజం కాదని గ్రామ స్థులు కొందరు అనుమానం వ్యక్తం చేసిరి పోలీస్ వారు అన్ని పరిశీలించి డీ ఎస్ పి శ్రీనివాస్ రావు, సిఐ నారాయణ రావు, ఎస్ ఐ వెలమల ప్రసాద్ రావు మృతురాలికి పంచనామా జరిపించి పోస్టుమార్టం నిమిత్తం బడంగి ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించిరి పోలీసువారు అన్ని కోణంలలో కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు ఇది ప్రాధమిక సమాచారం అన్నారు తదుపరి వివరాలు వెల్లడిచేస్తామన్నారు.

# పథకాలకు దేశనాయకుల పేర్లు పెట్టండి : గొంప

సాలూరు, జనవరి 16, ప్రభాతవార్త



గత ప్రభుత్వం పేదలకు ఇచ్చే జగనన్న కాలనీలా పేర్లు ఎన్టీఆర్ కాలనీలుగా పేరు మార్చే రాష్ట్ర ప్రభుత్వం జీవోను నిలుపుదల చేసి దేశ నాయకులు పేర్లు పెట్టాలని రాష్ట్ర రిపబ్లికన్ పార్టీ కార్యదర్శి గొంప. ప్రకాశ రావు సీఎం చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. ఆయన మాట్లాడుతు ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన కార్యాలయాలు, ప్రాజెక్టులు అలాగే కాలనీలకు ఆ పార్టీ నాయకులు పేర్లు కాకుండా దేశాని సేవచేసే నాయకులు పేర్లు పెడి తే సబబుగా ఉంటుందన్నారు. అలాగే గతంలో ఎన్టీఆర్ హెల్త్ యూని వర్సిటీ పేరును జగన్ ప్రభుత్వం రద్దు చేయడాన్ని ఖండించమన్నారు. గత ప్రభుత్వం చేసిన పొరపాటును ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం చేయడం మంచి సాంప్రదాయం కాదన్నారు. ఎందరో దేశ నాయకులు ఉన్నారని వారి పేర్లు పెడితే అందరికీ ఆమోదయోగ్యమని స్పష్టం చేశారు.

# కోడిపందాల శిబిరంపై దాడి.. ఎనిమిది మంది అరెస్ట్..

చీపురుపల్లి, జనవరి 16, ప్రభాతవార్త

చీపురుపల్లి మండలం మెట్టపల్లిలో జరుగుతున్న కోడిపందాల పై పోలీసు దాడి జరిపి ఎనిమిది మంది వ్యక్తులు అరెస్టు చేశారు. చీపురుపల్లి ఎస్సై ఎల్.దామోదర్ రావు కథనం మేరకు పోలీసులకు అందించిన సమాచారం మేరకు మెట్టపల్లిలో జరుగుతున్న కోడిపందాలు శిబిరం పైన పోలీసులు దాడి నిర్వహించారు. పందాలు నిర్వహిస్తున్న ఎనిమిది మంది నుంచి 15,280 నగదు ఎనిమిది సెల్ ఫోన్లు, ఆరు పందెం కోళ్ళు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వివరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.



# జన్‌మాన్ పనులు వేగవంతం చేయాలి

పార్వతీపురం, జనవరి 16, ప్రభాతవార్త

జన్ మాన్ పనులు వేగవంతం చేయాలని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అశుతోష్ శ్రీవాస్తవ ఆదేశించారు. గురువారం పార్వతీపురం ఐటీడీఏ కార్యాలయంలో పి.ఎం జన్‌మాన్ కార్యక్రమంలో భాగంగా జల్ జీవన్ మిషన్, అంగన్వాడి, ఆవాస్ యోజన, రహదారులు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జల్ జీవన్ మిషన్ క్రింద ప్రతి ఇంటికి తాగు నీరు అందించాలని ఆయన అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో పౌష్టిక ఆహారాన్ని అందించాలని, ప్రాథమిక విద్య పట్ల ఆసక్తి కల్పిం చాలని అన్నారు. గిరిజన గ్రామాల్లో చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన చెప్పారు. గిరి జనులు అందరికీ ఇళ్ళు నిర్మించాలని ఆయన పేర్కొన్నారు. మంజూరు అయిన అన్ని ఇళ్లు త్వరగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. గిరిజన గ్రామాలకు రహదారులు నిర్మాణంపై దృష్టి సారించాలని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు అధికారి విజయ గౌరి, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ నాగేశ్వర రావు, అధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా గృహలింగేశ్వర స్వామి తీర్థమహోత్సవం

## అలరించిన ఎడ్ల పందాలు



లక్కవరపుకోట, జనవరి 16, ప్రభాతవార్త

ఉత్తరాంధ్రలో పేరెన్నికగన్న శ్రీ గృహ లింగేశ్వర స్వామి కొండ తీర్థమహోత్సవం గురువారం వైభవంగా జరిగింది. ఈ తీర్థ మహోత్సవానికి విశాఖ, విజయనగరం జిల్లాలనుండి వేలాదిమంది భక్తులు తరలి వచ్చారు. ప్రతీ ఏటా ముక్కనుమరోజున ఈ తీర్థమహోత్సవం జరుగుతోంది. క్రింద కొండ గృహలో శివలింగం, కొండపైన కోదండరాముడు కొలువై భక్తులకు దర్శనమివ్వడం ఇక్కడ ప్రత్యేకత.పద్దెనిమిది గ్రామాల ప్రజలు ఈ తీర్థమహోత్సవాన్ని నిర్వహించి చుట్టాల బంధువులను పిలుచుకుంటారు.రేగ పంచాయతీ నిర్వహన కమిటీగా వ్యవహరిస్తూ భక్తులకు సౌకర్యాలు కల్పిస్తోంది. గెలుపొందిన వారికి రేగ సర్పంచ్ నీలకంఠం ఎంపీటీసీ బొడ్డు గణపతి ఇతర గ్రామ పెద్దలు బహుమతులు అందజేశారు.

# విసిఐ ఇన్స్పెక్షన్‌కే పరిమితమైన పశువైద్య ప్రొఫెసర్లు

## మళ్ళీ డెప్యూటేషన్‌పై తిరుపతి, గన్నవరంకి బదిలీ ఉత్తర్వులు



గరివిడి జనవరి,16 ప్రభాతవార్త


గరివిడి పశువైద్య కళాశాల పట్ల ఉన్నతాధికారులు, పాలకులు ఉదాసీన వైఖరి తో కళాశాల పరిస్థితి అగమ్యగోచరంగా తయారు కానుంది. విద్యార్థుల భవితవ్యం ప్రశ్నార్ధకంగా మారనుంది. ఉత్తరాంధ్ర లో ఉన్న ఏకైక పశువైద్య కళాశాల పట్ల అటు పాలకులు, ఇటు ఉన్నతాధికారులు దృష్టి సారించక పోవడంతో కళాశాల 2021 విద్యాభ్యాసం పూర్తి చేసే వారు,ప్రస్తుతం విద్యార్జన చేస్తున్న విద్యార్థులు పరిస్థితి అయోమయ మయ్యే పరిస్థితులు సాక్షాత్కరిస్తున్నాయి. గరివిడి పశువైద్య కళాశాల కు 2024 నవంబర్ 12,13,14 తేదీల్లో ఢిల్లీ నుండి కళాశాల ఇన్స్ పెక్షన్ కి వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా బృందం వస్తున్నారని ఆగమేఘాల మీద 40 మంది ప్రొఫెసర్ లను తిరుపతి, గన్నవరం నుండి శ్రీ వెంక టేశ్వర పశు విశ్వవిద్యాలయం అధికారులు గరివిడి పశువైద్య కళాశాలకు బదిలీ చేశారు. గరివిడి పశువైద్య కళాశాలలో ప్రొఫెసర్‌లు కొరత ఉన్న నేపథ్యంలో పరిపాలన అనుమతులు మంజూరు కి అవరోధం కలగకుండా ఉండేందుకు గాను విసిఐ అధికారులకి చూపించేందుకు గత ఏడాది నవంబర్ 11 న 40 మంది ప్రొఫెసర్ లను బదిలీ చేశారు. అయితే ఇన్స్ పెక్షన్ పూర్తి అయిన మూడు నెలలు వ్యవధి లొనే మళ్ళీ 18 మంది ప్రొఫెసర్ లను తిరిగి డెప్యూటీషన్ పై తిరుపతి, గన్నవరం బదిలీ చేస్తూ తిరుపతి శ్రీ వెంకటేశ్వర పశు విశ్వవిద్యాలయం డీన్ డా. కెవి బ్రహ్మయ్య గురువారం ఉత్త5జారీ చేశారు.ఇప్పటికే గరివిడి పశువైద్య కళాశాలలో ప్రొఫెసర్‌లు కొరతతో విద్యార్థులు పాఠాలు బోధించే నాధుడు లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ప్రొఫెసర్‌లను బదిలీ చేయడం పట్ల పశు వైద్య విద్యార్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ పశువైద్య కళాశాల ను కాపాడేందుకు స్థానిక ఎమ్మెల్యే, ఉమ్మడి జిల్లా మంత్రులు, ఉన్నతాధికారులు ప్రయత్నించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆదిశగా అడుగులు వేయక పోతే ఈ ఏడాది ఎప్రిల్ నెలలో విద్యాభ్యాసం పూర్తి చేసే విద్యార్థులు, తరువాత విద్యా సంవత్సరం విద్యార్థులు పరిస్థితి దారుణంగా మారే అవకాశం ఉంటుంది. కొత్త వారు ఇక్కడ జాయిన్ అయ్యేందుకు సుముఖత చూపే అవకాశం ఉండదు. బోధకులు కొరత ఉండే కళాశాలలో చేరేందుకు ఉత్సుకత చూపే అవకాశాలు సన్నగిల్లే పరిస్థితులు కల్పించకుండా అధికారులు, పాలకులు గరివిడి పశువైద్య కళాశాల పై దృష్టి పెట్టాల్సిన అవసరం, అవశ్యం ఎంతైనా ఉంది. తగినంత మంది ప్రొఫెసర్‌లతో ఉన్నత ప్రమాణాలతో విద్యాబోధన జరిపించాలని విద్యార్థులు తల్లిదండ్రులు ముక్త కంఠంతో కోరుతున్నారు.

# క్రికెట్ విజేత కల్లేపల్లి

లక్కవరపుకోట, జనవరి 16, ప్రభాతవార్త

మండలంలోని రేగ గ్రామంలో శుక్రవారం శ్రీ జరగబోయే శ్రీమరిడిమాంబ తీర్థ మహోత్సవం సందర్భంగా పదిహేను రోజులుగా జరిగిన మెగాక్రికెట్ పోటీల్లో కల్లేపల్లి జట్టు విజేతగా నిలిచింది. మొత్తం 40 టీములు పాల్గొనగా కల్లేపల్లి జట్టు ప్రథమస్థానం సంపాదించింది. ద్వితీయ స్థానం రేగ, తృతీయ స్థానం జడ్పీ హైస్కూలు కెపి.రేగ సంపాదించాయి. మొదటి బహుమతి పదివేలు, రెండువ బహుమతి ఐదువేలు, మూడువ బహుమతి మూడువేలు అందివ్వనున్నట్లు నిర్వాహక కమిటీ తెలిపింది.

# ముక్కనుమ సందర్భంగా భజన పోటీలు



లక్కవరపుకోట, జనవరి 16, ప్రభాతవార్త

మండలంలోని రేగ గ్రామంలో ముక్కనుమ సందర్భంగా భజన పోటీలు నిర్వహించారు. "విశ్వమంథా" ట్రష్టువారి సౌజన్యంతో భజనపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేసారు.ఈభజన పోటీలకు వేపాడ, కొత్తవలస, ఎల్. కోట,కోటపాడు మండలాలనుండి ఏడు బృందాలు పాల్గొన్నాయి. ఇందులో బొద్దాం, ఆకుల సీతంపేట, పోతంపేట, పింద్రంగి, చీపురువలస, సుందరయ్యపేట, పెదిరెడ్ల పాలెం గ్రామాల మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది. చివరకు బొద్దాం భజనబృందం మొదటి స్థానం కైవసం చేసుకొంది. విజేతలకు ట్రష్టు చైర్మన్ ఎం. అమ్మాజీ చేతులమీదుగా 20 వేలు నగదు ప్రధానం చేసారు.ఈ కార్యక్రమంలో సభ్యులు ఎం.శ్రీనివాసరావు, ఎం.సూర్యం మాస్టారు ,విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# షటిల్ బాడ్మింటన్ పోటీల విజేత రణస్థలం జట్టు

## విజేతలకు బహుమతులు అందజేసిన ఆనంద్‌కుమార్



నెల్లిమర్ల, జనవరి 16 ప్రభాతవార్త

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని అలుగోలు గ్రామంలో నిర్వహిం చిన కడగల తమ్మినాయుడు స్మారక ఆహ్వాన షటిల్ బాడ్మింటన్ పోటీల్లో శ్రీకాకుళం జిల్లా రణస్థలం జట్టు క్రీడాకారులు ప్రధమ బహుమతి సాధించారు.ద్వితీయ బహుమతిని అలుగోలు జట్టు, తృతీయ స్థానాన్ని విజయనగరం జట్టు దక్కించుకున్నారు. పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన టిడిపి మండల కమిటి అధ్యక్షుడు, ఎయిమ్ విద్యా సంస్థల అధినేత కడగల ఆనంద్‌కుమార్ చేతుల మీదుగా ప్రధమ విజేతకు ఐదు వేలు, ద్వితీయ విజేతకు మూడు వేలు, తృతీయ విజేతకు రెండు వేల రూపాయిల నగదు బహమతులతో పాటు శాశ్వత షీల్డులను అందజేశారు. ఈ బహుమతులను కూడా ఆనంద్‌కుమార్ సమకూర్చినట్లు పోటీల నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీర దారుఢ్య పె ంపుదలకు దోహదపడతాయని అన్నారు. ప్రతి ఒక్కరు రోజులో కొంత సమయం వ్యాయామానికి, క్రీడలకు కేటాయించాలని అన్నారు. మిగిలిన వారితో పోలిస్తే క్రీడాకారులకు మెరుగైన ఆరోగ్యం సిద్దిసు_ందని అన్నారు. తన తండ్రి కడగల తమ్మినాయుడు పేరిట షటిల్ టోర్నమెంటు నిర్వహణకు ముందుకు వచ్చిన కమిటి ప్రతినిధులను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. ఈ తరహా కార్యక్రమాలకు తన సహకారం ఎల్లపుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కురిమినేని దివాకర్,కెల్ల నారాయణప్పలనాయుడు గ్రామస్తులు, కమిటి ప్రతినిధులు పాల్గొన్నారు.

# వాలీబాల్ పోటీల విజేత కనిమెల్ల జట్టు

## ద్వితీయ, తృతీయ స్థానాలను దక్కించుకున్న గొర్లెపేట,శేరీపేట జట్లు

నెల్లిమర్ల,జనవరి 16 ప్రభాతవార్త



సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని గొర్లెపేట గ్రామంలో నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో పూసపాటిరేగ మండలం కనిమెల్ల జట్టు ప్రధమ బహుమతి సాధించింది. ఈ పోటీల్లో ద్వితీయ బహుమతి గొర్లెపేట జట్టు, తృతీయ బహుమతిని గరివిడి మండలం శేరీపేట జట్టు సాధించాయి. ఆ గ్రామంలో జరిగిన పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన టిడిపి మండల కమిటి అధ్యక్షుడు, విజయనగరం ఎయిమ్ విద్యా సంస్థల చైర్మన్ కడగల ఆనంద్‌కుమార్ విజేతలకు బహుమతులను అందజేశారు. ప్రధమ విజేతగా నిలిచిన కనిమెల్ల జట్టుకు పది వేల రూపాయిలు, ద్వితీయ విజేత గొర్లెపేట జట్టుకు ఏడు వేల రూపాయిలు, తృతీయ విజేత శేరీపేట జట్టుకు నాలుగు వేల రూపాయిలు నగదు బహుమతులుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ యువకులు చెడు అలవాట్లకు లోను కాకుండా ఆరోగ్యానికి మంచిని చేకూర్చే క్రీడల వైపు దృష్టి సారించాలని అన్నారు. క్రీడల్లో రాణించిన వారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న విషయాన్ని ప్రతి యువకుడు తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల క్రీడాకారులు, పోటీల నిర్వాహక కమిటి ప్రతినిదులు పాల్గొన్నారు.

# విలక్షణ ఉపాధ్యాయుడు బంగారయ్య

## వృత్తి బోధన,,,, ప్రవృత్తి సేవ -జిల్లా అధికారుల నుంచి ప్రశంసలు

నెల్లిమర్ల, జనవరి 16 ప్రభాతవార్త



విలక్షణ ఉపాధ్యాయుడు ఆయన.మిగిలిన ఉపాధ్యాయులతో పోలిస్తే ఆయన ఆదర్శ ఉపాధ్యాయుడు అని చెప్పవచ్చు. ఉపాధ్యాయ వృత్తికి శత శాతం న్యాయం చేయడమే కాకుండా అనుకున్న లక్ష్యాల మేరకు శత శాతం ఉతీ_ర్ణత సాధిస్తూ తనకున్న ఉదారత గుణం, సేవా దృక ్పధాన్ని జోడించి ముందుకు వెళ్తూ అటు ఉన్నతాధికారులతోనూ, ఇటు ఆయన పనిచేస్తున్న గ్రామ పెద్దలు, విద్యార్దుల తల్లిదండ్రలు నుంచి ప్రశంసలు అందుకుంటున్నారు. ఆయనే నెల్లిమర్ల మండలం తంగుడుబిల్లి ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు శివుకు బంగారయ్య.ఆయన ఏ గ్రామంలో పనిచేసినా కేవలం బోధనకే పరిమితం కాకుండా బోధనేతర సమయంలో కూడా విద్యా ర్దులకు ఉపయోగపడే విధంగా కార్య క్రమాలు చేస్తుంటారు. ప్రత్యేక తరగతులు బోధనతో పాటు తన స్వంత సొమ్ముతో పదో తరగతి విద్యార్దులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తుంటారు.ఎన్ఎంఎంఎస్ పరీక్షకు సన్నద్దమవుతున్న విద్యార్దులకు సైతం ఉచిత రీతిన స్టడీ మెటీరియల్‌ను అందజేస్తుండడం అలవాటుగా మార్చుకున్నారు.



పాఠశాలలో గణిత క్లబ్‌ల ఏర్పాటు ద్వారా ఆయన పనిచేసిన ప్రతి పాఠశాలలోనూ గణితంలో 100కు 100 మార్కులు సాధించే విధంగా విద్యార్దులను తీర్చిదిద్దుతుంటారు. అంతే కాకుండా వందకు వంద మార్కులు సాధించిన విద్యార్దులకు తన స ్వంత సొమ్ముతో ప్రోత్సా హక నగదు బహుమతులు అందజేస్తుంటారు. అలాగే తను పనిచేసిన పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్దులకు సైతం నగదు ప్రోత్సా హకాలు అందజేసు_ంటారు. పనిచేస్తున్న ప్రతి చోట ఉత్తమ సేవలు అందిస్తున్న బంగారయ్య మాస్టారు ఈ విద్యా సంవత్స రంలో ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎంపికై జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చేతుల మీదుగా అవార్డును ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.మొక్కల ఆవశ్యకతపై విద్యార్దులకు అవగాహన కల్పించి వారితో మొక్కలు నాటడం ద్వారా పాఠశాల ఆవరణను ఆహ్లాదంగా తీర్చిదిద్దుతుంటారు. తను పనిచేస్తున్న ప్రతి పాఠశాలలో కార్తీక మాసంలో విద్యార్దులకు కార్తీక వనభోజనం ఏర్పాటుచేసి భోజన ఏర్పాట్లను తన స్వంత సొమ్ము తో చేస్తుంటారు. అలాగే కోలాటపై శిక్షణ ఇచ్చి విద్యార్దుల్లో జానపద కళల పట్ల ఆసక్తిని పెంపొందించారు. మరణించిన తన తల్లిదండ్రులను మరిచిపోకుండా వారి స్మారకార్థం కూడా సేవా కార్యక్రమాలు చేస్తుండడం బంగారయ్య మాస్టారు ఆనవాయితీగా పెట్టుకున్నారు.తల్లి అచ్చమ్మ, తండ్రి సన్యాసప్పుడు పేరిట ఏటా స్వగ్రామం గంట్యాడ మండలం కొత్త వెలగాడ హరిజన కాలనీలో నిరుపేదలకు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని చీరలు పంపిణీ చేస్తుంటారు. 1998లో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడుగా ఎంపిక బంగారయ్య తొలుత ఎస్.కోట మండలం శిరుకొడిపాలెం (పెదఖండేపల్లి)లో చేరి అనంతరం అదే మండలంలోని కొత్త అడ్డతీగ గ్రామంలో పనిచేశారు. 2009లో స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొంది జామి మండలం కొట్టాం, లక్కవరపు కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో పనిచేసి ప్రశంసలు అందుకున్నారు. 2017లో బదిలీపై నెల్లిమర్ల మండల ం తంగుడుబిల్లి ఉన్నత పాఠశాలకు వచ్చారు. సేవా కార్యక్రమాల నిర్వహణలో బంగారయ్యకు తన సతీమణి , రెవెన్యూ శాఖలో విఆర్‌ఓగా పనిచేస్తున్న చింతల రామలక్ష్మి నుంచి అందుతున్న సహకారం మరువలేనిదని ఆయన పేర్కొన్నారు.

# పేదలకు దుప్పట్లు పంపిణీ

గజపతినగరం, జనవరి 16 ప్రభాతవార్త



జనసేన నాయకురాలు, సాగు నీటి వినియోగ దారుల సంఘం డైరెక్టర్ తాళ్లపూడి సౌమిత్రి త్రివేది జన్మదినోత్స వాన్ని పురస్కరిచుకుని గజపతినగరంలో పేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి జనసేన రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటి సభ్యురాలు, మాజీ మంత్రి పడాల అరుణతో పాటు పలువురు పార్టీ నాయకులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పడాల అరుణ మాట్లాడుతూ జన్మదినోత్స వాలను పురస్కరించుకుని సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల కమిటి అధ్యక్షుడు మునకాల జగన్నాధరావు, తాళ్లపూడి అప్పలనాయుడు, ఈశ్వరరావు, జుత్తాడ చిట్టిబాబు, జుతా_డ కృష్ణ, శంకరావు, తాళ్లపూడి రాంబాబు,జుత్తాడ లీల, మండల లక్ష్మునాయుడు, వెంకన్న, సూర్యారావు, ముద్దూరు కృష్ణ, ఐటి విభాగం కోఆర్డినేటర్ బోడసింగి సునీల్, మామిడి దుర్గాప్రసాద్,తాళ్లపూడి శరణ్య, శిరీష, అరుణ, మణి, టిడిపి నాయకుడు విసినిగిరి శివ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## అన్నా క్యాంటీన్‌కు రూ.25వేలు ఆర్థిక సహాయం

కోటబొమ్మాళి, జనవరి 16 ప్రభాతవార్త




రాష్ట్ర వ్యవసాయశాఖ, మత్స్యకార, పశుసంవర్ధకశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆర్థిక సహాయంతో స్థానిక ఎన్టీఆర్ భవన్ ఆవరణలో పేదలకు రూ.5లకే రుచికరమైన భోజనం అందిస్తున్న అన్నా క్యాంటీన్‌కు మండలం కురుడు పంచాయతీ చౌదరి కొత్తూరు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులునాళ్ల ఆదినారాయణ (చిన్ని) గురువారం రూ.25వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తన సోదరుడు నాళ్ల లక్ష్మీనారాయణ ప్రథమ వర్ధంతి సందర్భంగా అందజేస్తున్నానని ఈ మొత్తాన్ని అన్నా క్యాంటీన్ నిర్వాహకులు లాడి శ్రీనివాస్‌కు అందజేశానని ఆయన తెలిపారు.

## కొత్తమ్మతల్లికి బంగారు అభరణాలు వితరణ

కోటబొమ్మాళి, జనవరి 16 ప్రభాతవార్త



స్థానిక శ్రీకొత్తమ్మతల్లికి విశాఖపట్నంకు చెందిన కుమారి పిన్నింటి లిచత 12'420 గ్రాముల బంగారు అభరణాలను గురువారం ఆలయ కార్యనిర్వాహణాధికారి వాకచర్ల రాధాకృష్ణకు ఆలయ ప్రాంగణంలో అందజేశారు. ఈ కానుకలలో రెండు శతమానములు, ఒక బొట్టు, ఒక నత్తును ఉన్నాయని ఈఓ రాధాకృష్ణ తెలిపారు. అలాగే కొత్తమ్మతల్లి ఆలయంలో జరుగుతున్న నిత్య అన్నదానంకు ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందజేయాలని ఆయన భక్తులకు కోరారు.

## రాబోవు తరాలకు యువత మార్గదర్శకులుగా నిలబడాలి

### రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, జనవరి 16 ప్రభాతవార్త



రాష్ట్ర పురోభివృద్ధికి యువత పాత్ర అత్యంత కీలకమైనదని, రాష్ట్ర సంపద సృష్టించడంలో యువకుల కృషి అవసరమని రాబోవు తరాలకు యువత మార్గదర్శకులుగా నిలబడాలని, ప్రజలను చైతన్యవంతం చేయడంలో యువకులకు రాజకీయాలు అవసరమని యువత రాజకీయాల్లోకి రావడం ద్వారా రాష్ట్ర పురోభివృద్ధి సాధ్యమని రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘ పత్రికను నిమ్మాడ తన క్యాంపు కార్యాలయంలో ఆయన విడుదల చేశారు. శ్రీకాకుళం నగరంలో ఫిబ్రవరి 6వ తేదీ నుంచి 9వ తేదీ వరకు జరుగుతున్న ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలు విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన సంఘ అధ్యక్షులు చాపర సుందరలాల్, సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లండ వెంకటరావు ఆహ్వాన సంఘ ప్రధాన కార్యదర్శి మొజ్జాడ యుగంధర్, ఆహ్వాన సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మన్యంలో దట్టంగా కురుస్తున్న పొగమంచు

సీతంపేట, జనవరి 16 ప్రభాతవార్త



సీతంపేట మన్యంలో గత కొన్ని రోజులుగా పొగమంచు దట్టంగా కురుస్తోంది. దీంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 8 గంటల వరకు పొగ మంచు కారణంగా రహదారులు కనిపించని పరిస్థితి నెలకొంది. పొగమంచు దట్టంగా కురవడంతో ఆస్మా రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీరితో పాటు వృద్ధులు అనారోగ్యం పాలవుతున్నారు. జీడి మామిడి పంటలకు పొగ మంచు వలన పూత మాడిపోయే అవకాశం ఉంటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## డయేరియాతో వచ్చే డీహైడ్రేషన్‌కు డబ్ల్యుహెచ్ఓ ఓఆర్ఎస్‌తో ఉపశమనం

టెక్కలి, జనవరి 16 ప్రభాతవార్త

డయేరియా కారణంగా కలిగే డీహైడ్రేషన్‌కు డబ్ల్యుహెచ్ఓ ఓఆర్ఎస్‌తో ఉపశమనం లభిస్తుందని కెన్‌వ్యూ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ మనీష్ ఆనందని తెలిపారు. డయేరియా రోగుల్లో డీహైడ్రేషన్ తరిమి కొట్టడమే లక్ష్యంగా డబ్ల్యుహెచ్ఓ ఓఆర్ఎస్ విడుదల చేశామన్నారు. ఇది శాస్త్రీయ ఆధారాలతో, నిపుణుల సిఫారుసలతో తయారు చేశామన్నారు. ఈ కొత్త ఉత్పత్తి యాపిల్, ఆరెంజ్ రుచులలో లభ్యమవుతుందని పేర్కొన్నారు. ఇది భారతదేశంలో నెంబర్ వన్ రెడీ-టు-డ్రింక్ ఎలక్ట్రోలైట్ డ్రింక్ బ్రాండ్‌గా గుర్తింపు పొందిందన్నారు. శాస్త్రీయంగా తయారైన ఫార్ములాతో ఇరవై సంవత్సరాలుగా రెడీ-టు-డ్రింక్ ఎలక్ట్రోలైట్ కేటగిరిని ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. ఇది వరకు నాన్ డయేరియల్ రికవరీకి ఉపయోగపడే ఫ్లూయిడ్స్, ఎలక్ట్రోలైట్స్, ఎనర్జీ శ్రేణి హైడ్రేషన్ ఫార్ములేషన్ అందించామని తెలిపారు. ఈ పోర్ట్ ఫోలియోను విస్తరిస్తూ డయేరియా వల్ల కలిగే డీహైడ్రేషన్ కోసం ఓఆర్ఎస్‌ను విడుదల చేశామన్నారు.

## వెంకటేశ్వరస్వామి దేవాలయానికి పెరిగిన భక్తుల తాకిడి



సీతంపేట, జనవరి 16 ప్రభాతవార్త

తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో సీతంపేటలో ఏర్పాటు చేసిన శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయానికి గురువారం భక్తులు భారీగా తరలి వచ్చారు. పండగ సెలవులు కావడం మైదాన ప్రాంతాలకు చెందిన భక్తులు దర్శనానికి తరలి రావడంతో ఆలయంలో భక్తులతో సందడి నెలకొంది. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## బారువ, జాడుపూడిలలో బరంపురం పాసింజర్‌కు హాల్ట్ కల్పించండి

ఇచ్ఛాపురం, జనవరి 16 ప్రభాతవార్త

బారువ, జాడుపూడి రైల్వేస్టేషన్‌లలో విశాఖపట్నం-బరంపురం మధ్య నడిచే పాసింజర్‌కు హాల్ట్ కల్పించాలని డిఆర్‌యుసిసి సభ్యులు కట్టా సూర్యప్రకాశరావు కోరారు. ఈస్ట్‌కోస్ట్ రైల్వే ఖుర్దా డిఆర్ఎం హర్భజన్ సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. అమృత్ భారత్ స్టేషన్ అభివృద్ధిలో భాగంగా పడమర వైపు కాలిబాట వంతెన పొడిగించాలని, ప్రహరీగోడ నిర్మించాలని కోరారు. బాహుదానదికి వెళ్లే మార్గంలో రాష్ట్ర ప్రభుత్వం నిధులతో వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేస్తున్నట్లు చెప్పారు. విశాఖ ఎక్స్‌ప్రెస్ లింగంపల్లి వరకు, భువనేశ్వర్-పలాస మెము శ్రీకాకుళం రోడ్డు వరకు పొడిగించేందుకు ప్రతిపాదించినట్లు చెప్పారు. బెంగుళూర్-హౌరా, విశాఖపట్నం-అమృత్‌సర్, పూరి-చెన్నై, విశాఖపట్నం-షాలీమార్, పూరి-గాంధీదాం ట్రైన్లకు హాల్టు కల్పించాలని కోరారు.



## ఎంఈఓ కార్యాలయాన్ని తనిఖీ చేసిన డీఈఓ



ఇచ్ఛాపురం, జనవరి 16 ప్రభాతవార్త

స్థానిక ఎంఈఓ కార్యాలయాన్ని డీఈఓ తిరుమల చైతన్య తనిఖీ చేశారు. ఇటీవల విద్యావిధానంలో ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణల భాగంగా ఆయన పరిశీలన చేశారు. నూతన క్లస్టర్ విధానాల రూపకల్పనపై మండల స్థాయిలో సమీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ అప్పారావు, సిబ్బంది కామేష్, రవి, రాంబాబు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

## పదిహేడేళ్లు తర్వాత కలిసిన బారువ డిగ్రీ పూర్వ విద్యార్థులు

సోంపేట, జనవరి 16 ప్రభాతవార్త

2004-2007లో బారువ డిగ్రీ కళాశాలలో డిగ్రీ వరకు కలిసి చదివిన 40 మంది పూర్వ విద్యార్థులు గురువారం ఒకేచోట కలిసి ఒకరినొకరు పలకరించుకుని పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ పులకించిపోయారు. ఏళ్ల తరబడి కలవాలనుకునే ప్రయత్నం 17 ఏళ్ల తర్వాత కలిసే అరుదైన అవకాశం ఈ రోజు దక్కడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. గురువారం బారువ డిగ్రీ కళాశాల ఆవరణలో చెట్టు నీడన కలుసుకున్నారు. ఎక్కడెక్కడో ఉంటున్న మిత్రులకు 17 ఏళ్ల తర్వాత ఒకసారి కలుసుకునేసరికి ఉద్విగ్నభరిత వాతావరణం ఏర్పడింది. చిన్ననాటి సంఘటనలు కళ్ల ముందు ప్రత్యక్షమయ్యేసరికి ఆడుతూ పాడుతూ రోజంతా సందడి చేశారు. బారువకు భువనేశ్వర్ ప్రసాద్, ఆనింగి తేజేశ్వరరావు, మడ్డు కూర్మారావు, కాళీ ప్రసాద్, పోలాకి రమణ, ప్రవీణ్‌కుమార్‌ల చొరవతో అందరూ ఒకే చోట కలుసుకున్నారు. వీరిలో పది మంది వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు చేస్తూ మంచి స్థాయిలో ఉన్నారు. వీరంతా వారి వారి స్థాయిలు మర్చి పిల్లల్లా సందడి చేశారు. ఈ సందర్భంగా నాటి గురువులు ఇంగ్లీష్, హిస్టరీ లెక్చరర్లు రామారావులకు ఈ సందర్భంగా సన్మానించి గురువుల రుణాన్ని తీర్చుకున్నారు. తాము చదివిన కళాశాల అభివృద్ధికి తమ వంతు సాయంగా ఫ్యాన్లు, విద్యార్థులకు అవసరమైన ఇతర వస్తువులు అందజేశారు.



## నాడు "హర్షవల్లి" ... నేడు "అరసవిల్లి"





శ్రీకాకుళం. ప్రభాతవార్త

ఒకప్పుడు ఈ గ్రామాన్ని "హర్షవల్లి" అనేవారని క్రమ క్రమంగా "అరసవిల్లి" అయిందని చెపుతారు. దీనికి జనవ్యవహారంలో 'అర్షవెల్లి, యరసవెల్లి, అరిసివల్లి, అరసివిల్లి' మొదలగు పదములుగా ఉచ్చరించబడుచున్నది. అరసవిల్లిని 'హర్షవల్లి' అని సంస్కృతీకరించే ప్రయత్నం జరిగిందని గుర్తించబడినప్పటికీ, జనసామాన్యం చివరికి అరసవిల్లిగానే గుర్తించారు. సూర్యుని ఆదేశానుసారం హర్షుడు హర్షవల్లి అనేగ్రామాన్ని నిర్మించి అందులో సూర్యాలయాన్ని నిర్మించాడు. హర్షవల్లి సంస్కృతనామం చివరికి అరసవిల్లి లేదా అరసవల్లి అయినది. ఇక్కడ హర్షుడు అనగా సకలోత్తర పదాధినాధుడు హర్షుడుగా గుర్తించబడుచున్నది. 'ఆరోగ్యం భాస్కరాధీనం' అను నమ్మికను బట్టి సూర్యనారాయణ ఆలయం ఉన్న గ్రామం కావున ఇది హర్షదాయకమైన నామ సార్థక్యమును కలిగినదనే సమర్థన లేకపోలేదు. దీనిని అర్శోహర క్షేత్రం అని కూడా పెద్దలు అంటారు. అర్శస్సు అనగా మూలవ్యాధి. ఇదొక మొండి తెగులు. అట్టి జబ్బులను కూడా తొలగించు దివ్యక్షేత్రం అగుటచే అర్సవల్లిఅని కూడా అయిందంటారు.

### అరసవిల్లి ఆలయం పుష్కరిణి

ఇక్కడి సూర్యదేవాలయంలో కల ఈ స్వామిని స్వయంగా దేవేంద్రుడే ప్రతిష్ఠించాడని స్థలపురాణం ద్వారా తెలియుచున్నది. ఇక్కడ లభించిన శాసనాలు సా.శ. 7వ శతాబ్ధానికి చెందినవి. అందువల్ల యిది ప్రాచీన దేవాలయం అని చెప్పవచ్చు. భారతదేశంలో ఉన్న కొద్ది సూర్యదేవాలయాలలో ఇది ఒకటి. (ఒరిస్సాలో సుప్రసిద్ధమైన కోణార్క్ సూర్యదేవాలయంలో సైతం ఇక్కడి మాదిరిగా ఇప్పుడు నిత్యపూజలు జరగడంలేదు %ళి%ఆధారం చూపాలి%రి%). ఈ ఆలయాన్ని ఏడవ శతాబ్దంలో కళింగరాజు దేవేంద్రవర్మ నిర్మించినట్లు కొందరు పురావస్తు శాస్త్రజులు పేర్కొన్నారు.

## వనంలో వెలసిన దేవత...పైడిమాంబ అమ్మవారు

శ్రీకాకుళం. ప్రభాతవార్త

పైడిమాంబ లేదా పైడితల్లి ఉత్తరాంధ్ర ప్రజల దైవం, పూసపాటి రాజుల ఇలవేల్పు. అమ్మవారి దేవాలయం మూడు లాంతర్లు కూడలి వద్ద నిర్మించారు. అమ్మవారి ఉత్సవాలు 1758లో ప్రారంభమై 250 సంవత్సరాలుగా నిరాటంకంగా కొనసాగుతున్నాయి. సా.శ. 1757 ధాత నామ సంవత్సరం విజయదశమి వెళ్ళిన మంగళవారం నాడు విజయనగరం పెద్ద చెరువులోంచి అమ్మవారి విగ్రహాన్ని పతివాడ అప్పలస్వామి నాయుడు అనే వ్యక్తి పైకి తీశారు. ఆయనే అమ్మవారికి తొలి పూజారి అయ్యాడు. అప్పటినుండి ఇప్పటివరకు ఆ కుటుంబానికి చెందినవారే వంశపారంపర్యంగా పూజారులుగా ఉంటున్నారు. ప్రస్తుత పూజారి బంటుపల్లి బైరాగి నాయుడు ఆరో తరంవాడు. ఈ పూజారే సిరిమానోత్సవంలో సిరిమాను అధిరోహించి భక్తుల్ని ఆసీర్వదిస్తాడు.

### అమ్మవారి ఆత్మకథ

చారిత్రాత్మకంగా ఈమె పెద విజయరామరాజు చెల్లెలు. పసిప్రాయం నుండి అధ్యాత్మిక భావాలతో దేవీ ఉపాసన చేసేది. అన్న పొరుగు రాజ్యమైన బొబ్బిలిపై యుద్ధ సన్నాహాలు చేయడం ఆమెను కలతపెట్టింది. బుస్సీ కుట్రకు లొంగిపోయిన విజయరామరాజు చెల్లెలి యుద్ధ నివారణ ప్రయత్నాల్ని లెక్కచేయలేదు. 1757లో బొబ్బిలిపై యుద్ధం ప్రకటించాడు. వెలమ వీరులు తమ పౌరుష ప్రతాపాల్ని ఫణంగా పెట్టి విజయమో వీర స్వర్గమో అన్నట్లు పోరాడారు. కానీ విజయం విజయరామరాజునే వరించింది. ఆ రోజు రాత్రి దేవి కలలో కనిపించి అన్న ప్రాణాలకు వచ్చే ప్రమాదాన్ని ముందే హెచ్చరించింది. ఉపవాసదీక్షలో ఉన్న ఆమె పతివాడ అప్పలనాయుడు, మరికొందరు అనుచరుల్ని వెంటబెట్టుకొని బొబ్బిలి బయలుదేరింది. కొద్ది దూరం వెళ్ళగానే ఆమె అపస్మారక స్థితిలోకి జారుకుంది. తన ప్రతిమ పెద్దచెరువు పశ్చిమ భాగంలో లభిస్తుందని, దాన్ని ప్రతిష్ఠించి, నిత్యం పూజలు, ఉత్సవాలు చేయమని చెప్పి ఆమె దేవిలో ఐక్యమయ్యింది. అమ్మవారి జాతర సందర్భంగా సిరిమానోత్సవానికి చాలా ప్రాముఖ్యముంది. సిరిమాను అనేది భక్తి పూర్వకంగా జరుపుకునే ఒక ఉత్సవం. ఒక పొడుగాటి గడ చివర ఒక పీఠాన్ని తగిలించి ఆ కుర్చీలో పూజారి కూర్చొని గుడికి ప్రదక్షిణ చెయ్యడం ఈ ఉత్సవంలోని ప్రధాన భాగం

అమ్మవారి జాతరలో సిరిమాను సంబరం కీలకమైన ఘట్టం. సిరిమానోత్సవం ఆద్యంతం వీనుల విందుగా సాగుతుంది. ఈ సిరిమాను ఉత్సవానికి అసంఖ్యాకమైన భక్తులు వస్తుంటారు. ప్రతి సంవత్సరం ఇక్కడికి వచ్చే భక్తుల సంఖ్య వేలల్లో పెరుగుతోంది. పేరుకి గ్రామ దేవతే అయినా ఆ తల్లి కీర్తి మండలాలు, పట్టణాలు జిల్లాలు దాటి విశ్వవ్యాప్తమైంది. విజయనగరం, పైడితల్లి మహిమ గురించి ఎక్కడెక్కడ వాళ్లో తెలుసుకుని మరీ సిరిమాను సంబరం రోజున వ్యయప్రయాసల కోర్చి మరీ వస్తుంటుంటారు. ఆశేషమైన భక్తులను విశేషంగా ఆకట్టుకునే సిరిమాను ఉత్సవంలో మొదటి నుంచి చివరి వరకూ అన్నీ రసవత్తరమైన సన్నివేశాలే. సిరిమాను రథం ఊరేగింపులో ఎనిమిది ప్రధానమైన అంశాలుంటాయి. అన్నింటిలో కీలకమైందీ, విశేషమైందీ సిరిమాను సంబరం, సిరిమాను ఉపరితలంపై బిగించే ఇరుసు, దానిపై ప్రధాన పూజారి ఆసనం, అతని చేతిలో విసనకర్ర ప్రత్యేక ఆకర్షణలు, సిరిమాను తిరుగుతున్నంత సేపూ భక్తులు అరటిపళ్లు విసరడం ఆనవాయితీగా వస్తోంది. 33 మూరలు ఉండే సిరిమాను కోసం అంతటి మాను లభించడమే విశేషం. తల్లి మహిమను అదే పెద్ద తార్కాణం చూడముచ్చటగా, అత్యంత శోభాయమానంగా సువర్ణ వర్ణంతో కళకళలాడే సిరిమాను ప్రధాన ఆకర్షణ అయితే సిరిమాను ముందు సాగే బెస్తవారి వల, పాలధార, తెల్ల ఏనుగు, అంజలి రథం చేసేందుకు జనం ఎగబడుతుంటారు.

### బెస్తవారి వల

పైడితల్లి అమ్మ చరిత్రలో జాలర్లకు విశేషమైన స్థానం ఉంది. లోక పావని, కలియుగంలో ప్రత్యక్ష దైవంగా అలరారుతున్న పైడితల్లి దర్శన భాగ్యాన్ని మనకు కలిగించడంలో జాలర్లకు కీలక పాత్రం పోషంచారు. రెండున్నర శతాబ్ధాలకు మునుపు అమ్మతల్లి పెద్ద చెరువు గర్భంలో నిక్షిప్తమై ఉన్నప్పుడు ఆ తల్లి మూల విరాట్టును బయటకు తీయడంలో స్థానిక యూత వీధికి చెందిన జాలర్ల కృషి అమోఘం. అమ్మను మొదటిసారి చూసే భాగ్యం బెస్తవారికే దక్కింది. అమ్మవారి సేవపూర్వ జన్మసు కృతంగా భావించిన జాలర్లు ప్రధాన పూజారి అప్పలనాయుడిని ఒక కోరిక అడిగారని చరిత్ర చెబుతోంది. ప్రతీ ఏటా జరిగే సిరిమాను సంబరంలో అమ్మవారి సిరిమానుశ్రీన ముందు తమకు చోటు కల్పించాలనే జాలర్ల కోరికను అప్పలనాయుడు మన్నించాడు. ఈ కారణంగానే ఆనాటి నుంచి సిరిమాను సంబరంలో బెస్తవారి వలతో జాలర్లు ఉండటం ఆనవాయితీగా వస్తోంది.

### పాలధార


జాలరి వల వెనుక ఈటెలతో వచ్చే జనం సాధారణ జనం కాదు. వీరిని పూర్వీకులు మహాశక్తి స్వరూపులుగా పరిగణించారు. పాలధారంగా పిలిచే ఈ జనధార అమ్మవారి సైనిక శక్తిగా ప్రతిరూపంగా చెబుతుంటారు. వీరి చరిత్ర కూడా ఘనమైనదే. పూర్వం కోట వెనుక అడవిలో నివసించే ఆటవికులు కోటరక్షణగా ఉండేవారని కథనం. వారికి గుర్తుగానే సిరిమాను ఉత్సవంలో ఈటెలు ధరించి డప్పులు వాయిస్తూ సిరిమాను ఊరేగింపులో పాల్గొంటారు. వీరిని అమ్మవారి శక్తికి ప్రతిరూపాలుగా భక్తులు విశ్వసిస్తారు.

### తెల్ల ఏనుగు

సిరిమాను జాతరలో తెల్ల ఏనుగు మరో విశిష్టమైన ఆకర్షణ, గజపతులు వారి ప్రాభవాన్ని ప్రతిబింబించే విధంగా పట్టపుటేనుగును అమ్మవారి సిరిమాను సంబరంలో ఉంచేవారు. అయితే కాలక్రమేణా సంస్థానాలు, రాజ్యలు పోవడంతో 1956వ సంవత్సరం నుంచి పట్టపుటేనుగును ప్రతిబింబించే విధంగా ఏనుగు ఆకారంలో ఒక బండిని రూపొందించి సిరిమాను ముందు నడిపిస్తున్నారు. ఈ బండి మీద ఏడుగురు స్త్రీ వేషధారులు, ఒక పురుషుడు ఉంటారు. ఈ ఏడుగురు స్త్రీలు పైడితల్లి అక్కచెల్లెళ్లు కాగా పరుషుడు అమ్మవారి ఏకైక సోదరుడు పోతురాజుగా చెబుతుంటారు. అపురూప దేవతలందర్నీ ఒకే వేదికపై మనకు సాక్షాత్కరింపే చేసే ఆ ఏనుగు నిజంగా ఐరావతమే.

### అంజలి రథం

సిరిమాను సంబరంలో చివరిదైన చిత్రమైన అంశం అంజలి రథం. అమ్మవారి వైభోగానికి ఈ అంజలి రథం ప్రత్యేక నిదర్శనం. ఏలికా, పరిచారికమధ్య, అనుబంధానికి ఈ అంజలి రథం ప్రతీకగా నిలుస్తుంది. అంజలి రథంపై ఉండే ఐదుగురు స్త్రీలు అమ్మవారిని సేవించి ధరించిన పరిచారికలు. నాడు తల్లిపై వాళ్లు చూపించిన భక్తి ప్రవక్తులను నేటికీ గుర్తుకు తెచ్చేలా అంజలి రథంపై స్త్రీ వేషదారులు సిరిమాను ముందు అంజలి ఘటించి కనిపిస్తారు. తరతరాల సేవా నిరతికి భక్తి విశ్వాసాలకు మారుపేరే అంజలి రథం. బెస్తవారి వల, పాలధార, తెల్ల ఏనుగు, అంజలి రథం ముందు నడవగా వేషదారులు భక్తి పారవశ్యంతో కదంతొక్కి పరిగెడుతుండగా లక్షలాది మంది భక్తులు అమ్మవారి వైభవాన్ని తనివితీరా చూసి భక్తి భావంతో మమేకమవుతుంటారు. అమ్మవారు తన గుడి నుంచి బయటకు వచ్చి ముక్తమనోహరంగా అలంకరించిన సిరిమానుపై పూజారి వేశంలో ఆశీనులై ఊరేగుతారు. ఈ సిరిమానే నిదర్శనం సిరిమాను కోసం 33 మూరలు ఉండే వృక్షాన్ని కనిపెట్టడం సామాన్యులకు సాధ్యమయ్యే అంశం కాదు. ప్రతీ ఏటా సిరిమాను సంబరానికి సరిపడే వృక్షం లభించడం కూడా ఒక అద్భుతమైన ఘట్టం. 2021 లో సిరిమానును డెంకాడ మండలం, డెంకాడ పంచాయితి పరిదిలోని దొడ్డిబాడువ గ్రామం నుంచి తీసుకు వచ్చారు.



# ఆడపిల్లలకు ఆత్మస్థైర్యం నేర్పుతూ..



గీతిక తల్లి చనిపోయింది. నాన్న మద్యానికి బానిసయ్యాడు. మురికివాడలో నివాసం. ఆమె నిస్సహాయతను ఆసరాగా తీసుకుని పక్కింటి వ్యక్తి తనతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడు. దీంతో చలాకీగా ఉండే గీతిక ముభావంగా ఉండటానికి కారణాలు తెలుసుకున్నారు ఆమె స్నేహితు రాళ్లు. ధైర్యం చేసి అతడి దుర్బుద్ధిని అందరికీ తెలిసేలా చేశారు.

ఈ అమ్మాయిలంతా ముంబయి, థానే పరిసర ప్రాంతాల మురికివాడల పిల్లలు. అయితేనేం, అన్యాయం జరిగితే ప్రశ్నిస్తారు. ఆడపిల్లల హక్కులకోసం అనర్గళంగా మాట్లాడతారు. తోటి ఆడపిల్లల ఆత్మాభిమానం దెబ్బ తింటే ఆడ పులులైపోతారు. ఇంత ధైర్యం వీరికెక్కడిది అంటారా?. ముంబయిలోని అంధేరీ ప్రాంతంలో ఉన్న "వచా" ట్రస్ట్ ఇచ్చిన భరోసా ఇది. 1980లో మహిళల హక్కుల ఉద్యమంలో చురుకుగా ఉన్న కొందరు ఉద్యమకారిణులు కలిసి 'వచా'ను ఏర్పాటు చేశారు.

ఈ బృందానికి సోనాల్ శుక్లా నాయకత్వం వహించారు. 1990లో ఇది ట్రస్ట్ మారింది. అది మొదలు 3 దశాబ్దాలుగా బాలికల హక్కులకు గొంతుక విద్య, ఆరోగ్యం వంటి విషయాలపై పనిచేస్తోంది. నిజానికి ఇది మొదట ఓ గ్రంథాలయం. దీన్నే సాంస్కృతిక కేంద్రంగా, చర్చలు, ఉపన్యాసాలు నిర్వహించుకునే హాలుగానూ ఉపయోగించుకునేవారు. ఇప్పుడదే అనేకమంది మహిళలు, బాలికలకు పునరావాస కేంద్రంగా మారింది.

**సురక్షిత ప్రదేశాల ఏర్పాటుతో...** దోపిడీ, అణచివేత, వివక్షలేని సమాజం... ఏర్పాటు చేయాలనేదే మా లక్ష్యం. అవిద్య, ఆర్థిక స్వేచ్ఛ లేకపోవడమే ఆడపిల్లల వెనుకబాటుకి కారణమని గుర్తించి వారికి చదువు చెప్పాలనుకుంది. ఇందుకోసం ధారావీతో పాటు మరికొన్ని బస్తీల్లో పనిచేయడం ఆరంభించారు. మహిళలు ఒకరికొకరు చేయూతనిచ్చుకునేందుకు నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసింది సంస్థ. ఓ పక్క స్త్రీ హక్కులకోసం పోరాడు తూనే, మరోపక్క వారికి జీవననైపుణ్యాలు నేర్పుతోంది. ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది. ఎదిగే ఆడపిల్లల భవిష్యత్తుకి బంగారు బాటు వేసేందుకు చదువులు చెప్పిస్తోంది. ఈ క్రమంలోనే వారికి ఎన్నో సమస్యలు కనిపించాయి. ఇరుకు గదుల్లో లెక్కకు మించి నివసించడం, పోషకాహార లేమి, లైంగికహింస వంటి సమస్యలను తీర్చేందుకు తన వంతుగా పరిష్కారాలను వెతికింది. అంగన్వాడీలతో పనిచేయడంతోపాటు స్థానిక కమ్యూనిటీ హాళ్లు, ప్రభుత్వ భవనాలను అద్దెకు తీసుకుని బస్తీల్లోని కొన్ని ప్రదేశాలను సేఫ్ హౌస్‌గా తీర్చిదిద్దింది. కష్టంలో ఉన్న ఏ మహిళైనా ఇక్కడికి నిర్భయంగా రాగలిగే పరిస్థితులను కల్పించింది. ముంబయి, థానేలతో సహా 18 రిసోర్స్ సెంటర్లు నిర్వహిస్తున్నారు మొబైల్ లైబ్రరీ ఏర్పాటు చేసి హిందీ.. ఇంగ్లిష్, ఉర్దూ, మరాఠీ, గుజరాతీ, తమిళ్, తెలుగు భాషల్లో 3380కి పైగా పిల్లల పుస్తకాలను అందుబాటులో ఉంచారు.

# మీరు సరైన నీళ్లే తాగుతున్నారా ?



డీహైడ్రేషన్... పరిగా నీళ్లు తాగట్లేదు! చాలామంది మహిళల విషయంలో వినిపించే ఫిర్యాదే ఇది. కానీ రజతీ కాలిముత్తని 'మీరు సరైన నీళ్లు తాగలేదు' అన్నారు వైద్యులు. ఆ మాటే ఆశ్చర్యం కలిగించిందావిడకి. అదేంటో తెలుసుకుందామని పరిశోధన మొదలు పెట్టిన ఆమె. నీటి ఆంత్రప్రెన్యూర్ అయ్యారు..

దీంతో ఆ కాస్మెటాలజిస్ట్‌లో చేతులు కలిపాను. హైదరాబాద్, చెన్నై, బెంగళూరు సహా దక్షిణ భారతదేశంలోని ప్రధాన నగరాలన్నింటిలో శాఖలు ఏర్పాటు చేయ బడ్డాయి. చర్మసంబంధిత అంశాల్లో సాయం చేస్తుంది. ఇదే కాదు నిరుపేద అమ్మాయిల చదువుకు సాయపడ టం, ఉద్యోగాల కల్పన వంటివీ చేసేవారు. వీటన్నింటి తో రజతీ తీరిక లేకుండా గడిపేవారు. కోరుకున్న పనిలో ఎంత తీరిక లేకుండా గడిపినా అది కష్టమనిపించదు. అందుకే అలుపే లేకుండా పనిచేసేవారు. కానీ తట్టుకోవ దానికి శరీరమేమీ మెషీన్ కాదు కదా! మొరాయించింది. వైద్యుల సూచన మేరకు పరీక్షలు చేయించుకున్నారు. అప్పుడు 'మీ వయసు కంటే మీ బయలాజికల్ ఏజ్ రెండింతలు ఎక్కువగా ఉన్నాయి' అన్నారట వైద్యులు. అంతే కాదు, డీహైడ్రేషన్ ఎక్కువగా ఉందనీ చెప్పారట. మంచినీళ్లు సరిగ్గా తాగితే చాలనుకునేలోపే... సరిగ్గా కాదు, సరైన నీటిని తీసుకోవాలి అనడంతో షాకయ్యారు. నిపుణుల తో మాట్లాడాక అసలు విషయం అర్థమైందామెకు. దీనితో నీటిపై ఆసక్తి కలిగి పరిశోధనలు చేయాలనుకున్నారు. దీనికి సంబంధించి కోర్సులేమైనా ఉన్నాయా అని జర్మనీ లో పూర్తి చేశారు. 'వాటర్ సమలీయర్'గా మారారు.

**ఏమిటీ కెరియర్?** నీళ్ల రుచి అంటే ఏం చెబుతాం? మహా అయితే తీపి, ఉప్పు అంతే కదా! కానీ ఇంకా చాలా రుచులే ఉంటాయి. వాటిలో ఉన్న మినరల్ శాతం, అవి లభించే ప్రదేశం, కార్బోనేషన్... ఇలా చాలా వస్తువులను బట్టి అది మారుతుంటుంది. విదేశాల్లో ఏ వంటకానికి జోడీగా ఏ నీళ్లు సరిపోతాయో చెప్పడానికి ప్రత్యేక నిపుణులు ఉంటారు. వాళ్లనే వాటర్ సమలీయంగా పిలుస్తారు. అయితే నేను ఎంచుకున్న మార్గం వేరు. నీళ్ల లభించే ప్రదేశాన్ని బట్టి కూడా ఆరోగ్య ప్రయోజనాలు ఉం టాయి. ఎవరికి ఏవి మంచివో సూచించాలనుకున్నా అంటారు రజతీ. అందుకే హిమాలయాల్లో దొరికే నీటిని అందరికీ చేరువ చేయాలనుకున్నారు. 'రిథమ్' పేరుతో వాటిని మార్కెట్లోకి తీసుకొచ్చారు. దీనికోసం నాలుగేళ్లపాటు పరిశోధనలు జరిపారు. ఏడు దేశాల్లో 36 వేలకుపైగా కి.మీ.లు ఉన్నారు. పదుల నిపుణులను కలిశారు. బ్యాక్టీరియా వృద్ధి ఉండకూడదు. హైడ్రేషన్‌ని అంద జేయడంతోపాటు సహజ మినరల్స్ కలిగిన నీటిని తీసు కుంటే ఆరోగ్యం. ఇవి కృత్రిమ పద్ధతిలో దొరకవు. అం దుకే సహజ ఫిల్టరేషన్ అయిన, కాల్షియం, పొటాషి యం, సోడియం వంటి మినరల్స్ ఉన్న నీటిని అందరికీ అందుబాటులోకి తేవాలనుకున్నా. ఆ గుణాలన్నీ హిమాలయాల్లో ప్రవహించే గంగ నీటిలో కనిపించాయి. భూమిమీద మూడొంతులు నీళ్లే కానీ తాగగలిగినవి 1.2 శాతమే. సమలీయర్ అంటే నీటిని తాగి రుచిని చెప్ప లేదు. నీళ్లు ఎక్కడినుంచి వస్తున్నాయి. వాటినెలా శుద్ధి చేసుకోవాలి, వనరులను ఎలా కాపాడుకోవాలి వంటివీ చెప్పాలి. అందుకే వీటిపైనా దృష్టి పెడుతున్నా అంటోన్న రజతి మార్వెల్లే పేరుతో స్కిన్, హెల్త్‌కేర్ సంస్థనీ ఉన్నారు. కెరియర్, లక్ష్యా లంటూ పరుగెడతాం. వాటి మధ్య మన మనసునీ, శరీరాన్ని పట్టించుకోవాలి. వాటి ఆరోగ్యాన్ని సంరక్షించు కోవాలి. అప్పుడే

# చర్మాన్ని మెరిపించుకోవడానికి..



ముఖానికి **ప్యాక్ వేసుకోవడం** మనకు అలవాటే అయితే వాటితో పాటు అప్పుడప్పుడూ ఫేస్ పీల్స్ కూడా మేలు చేస్తాయంటున్నారు నిపుణులు. ఇంట్లో లభించే కొన్ని పదార్థాలను ఉపయోగించే పీల్స్‌తోనూ ముఖాన్ని మెరిపించుకోవచ్చంటున్నారు. ఆమెంటో తెలుసుకుందాం రండి.. అరకప్పు కీరాదోస గుజ్జు తీసుకుని అందులో గుడ్డులోని తెల్లసొన, చెంచా నిమ్మరసం వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్ వేసుకుని 20 నిమిషాలు ఆరనివ్వాలి, తర్వాత గోరువెచ్చని నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఇందులో ఉన్న కీరాదోస. పిగ్మెంటేషన్ సమస్యను తగ్గించడంతో పాటు ముడతలు, గీతల్ని కూడా దూరం చేస్తుంది. పైనాపిల్ బొప్పాయిఅరకప్పు పైనాపిల్ ముక్కలు, పావు కప్పు బొప్పాయి ముక్కలు తీసుకుని మెత్తని పేస్టులా చేసుకోవాలి. అందులో అరచెంచా తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి మాస్క్ వేసుకుని 20 నిమిషాలు ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చని నీటితో ఒసారి, చల్లని నీటితో మరోసారి ముఖాన్ని శుభ్రం చేసుకుని పొడి వస్త్రంతో తుడుచు కోవాలి. ఇలా చేస్తుంటే ఫలితం ఉంటుంది. పాలల్లో కొద్దిగా ఓట్స్ వేసి ఉడికించాలి. తర్వాత ఇందులో కాస్త పెరుగు, తేనె వేసి బాగా






కలపాలి. మిశ్రమం కాస్త చల్లబడిన తర్వాత బ్లాక్స్ ఉన్నచోట అప్లై చేసుకుని 20 నిమిషాలు ఆరనివ్వాలి. తర్వాత మీ చర్మానికి నప్పే క్లెన్సర్తో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఈ పీల్ మాస్క్ వేసుకోవడం వల్ల చర్మంపై ఉంటే బ్లాక్స్ సులభంగా తొలగిపోతాయి. బాగా గిలక్కొట్టిన కోడిగుడ్డు లోని తెల్లసొనలో మెత్తగా చేసుకున్న అరచెంచా అవకాడో గుజ్జు, రెండు చెంచాల తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్ అప్లై చేయాలి. 30 నిమిషాలు ఆరనిచ్చి తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ ముసుగు చర్మంలోని తేమను అధిక సమయం ఉంచేందుకు తోడ్పడు తుంది. ఫేస్ పీల్స్ వేసుకున్న తర్వాత ఎండలోకి వెళ్లే ముందు సన్ స్క్రీన్ లోషన్ తప్పనిసరిగా రాసుకోవాలి. లేదంటే ట్యాన్ ఏర్పడే ప్రమాదం ఉంటుందంటు

# చలిని తగ్గించేవి..



చలికాలంలో వెచ్చదనాన్ని పెంచే పరిష్కారాల కోసం ఎప్పటికప్పుడు కొత్తగా వెతుకుతుంటాం అలాంటి వారికోసమే ఇవి.. చలి పెరిగిపోయింది. ఎంత ముసుగు కప్పి పడుకున్నా... అటూ ఇటూ కదిలేసరికి దుప్పటి కాస్త పక్కకెళ్లిపోతుంది. ఒంట్లోకి చలి చేరి వణుకు పుట్టిస్తుంది. దీనికి తోడు నిద్రమత్తులో ఉన్న శ్రీవారు... మధ్యలో ఆ దుప్పటిని తన వైపునకు లాక్కొని కబ్జా చేస్తున్నారు. దీనితో అసలే అంతంత మాత్రంగా పట్టిన నిద్ర నుంచి మెలకువ వచ్చేస్తుంది. ఈ పరిస్థితి లేకుండా ఉండేందుకు చిన్నా, పెద్దా అందరికీ వేరబుల్ బ్లాంకెట్స్ వచ్చేశాయి. ఎంచక్కా దాన్ని డ్రెస్‌లో తొడుక్కుంటే చాలు హాయిగా నిద్ర పోవచ్చు. సోఫాలో కూర్చుని టీవీ చూస్తున్నా, కుర్చీలో కూర్చుని పని చేస్తున్నా కూడా ఇవి అనుకూలంగా ఉంటాయి. ఇదంతా విన్నాక వెంటనే ఒకటి కొని తెచ్చుకోవాలనిపిస్తోంది కదూ! ఈ సమయంలో వేడి నీళ్లతో స్నానం చేసినా, టవల్ చుట్టుకునే సరికి చలిగా అనిపిస్తుంది. దీనికి పరిష్కారంగా టవల్ వార్మర్ అక్కడకి వచ్చే సింది.



లో కార్బ న్ స్టీల్‌తో వీటిని తయారు చేయడం వల్ల షాక్ కొట్టదు. అవసర మైనప్పుడు టవల్‌ని వార్మర్ పై వేసి, టెంప రేచర్ని ఎంపిక చేసుకుని ఆన్ చేసుకుంటే చాలు. స్నానం పూర్తయ్యే ప్పటికి అవి వెచ్చగా అయిపోతాయి. వీటి లో వాయిస్ కంట్రోల్, వైఫై సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి.

# 'పాసివ్ అగ్రెసివ్' ప్రవర్తన ..

వైవాహిక జీవితంలో గత పదేళ్లగా భర్తను సింధు అర్థం చేసుకోలేకపోతోంది. కోపాన్ని తనలో దాచుకుని మాటలతో వ్యంగ్యాన్ని ప్రద ర్శించే భర్తతో వేగలేక సతమత మవుతోంది. ఇలా పిండి ఎదుటి వారిపై కోపం ఉంటే దాన్ని చూపించకుండా మరో మార్గంలో ప్రదర్శించ డాన్నే... 'పాసివ్ అగ్రెసివ్' ప్రవర్తన అంటున్నారు నిపుణులు. ఇటువంటి వారితో ఎలా నడుచుకోవాలో చెబుతున్నారిలా...

జీవితభాగస్వామిపట్ల కొన్నిసార్లు ఎదుటి వారికి కోపం, ప్రతికూలత వస్తుంటాయి. కానీ వాటిని పైకి వ్యక్తీకరించరు. అలాగని కోప్పడరు. తమకు నచ్చిన పరోక్ష విధానాన్ని ఎంచుకుంటారు. వ్యంగ్య సంభాషణ, అవతలి వారిని నిరక్ష్యంగా చూడటంతోపాటు తమ ఆలోచనలను పైకి చెప్పరు. పూర్తిగా నిశ్శబ్దాన్ని ఆశ్రయిస్తారు. పైగా తమకు నచ్చినట్లుగా ఎదుటివారు ఉండటం లేదనుకుంటూ లోలోపల వాళ్లపై ద్వేషాన్ని పెంచుకుంటారు. సందర్భం కోసం ఎదురుచూసి మరీ విమర్శిస్తారు. ఈ ' పాసివ్ అగ్రెసివ్ బిహేవియర్ దంపతుల్లో ఏ ఒక్కరికున్నా ఎదుటివారికి అది తీవ్ర ఇబ్బంది కలిగిస్తుంది. సంసారంలో ఎప్పు డైనా ఏదైనా సమస్య వచ్చిన ప్పుడు ఈ ప్రవర్తన ఉన్నవాళ్లు పరిష్కారాన్ని ఆలోచించడానికి కూడా ముందుకురారు. అయితే సమస్య పెద్దదై నష్టం వస్తే మాత్రం ఎదుటి వారే కారణ మని విమర్శించ డానికి వెనకా డరు. పైగా ఈ బిహేవియర్ ఉన్నవాళ్లు సంతోషంగానూ ఉండలేరు. తమలో తాము ఒంటరి తనాన్ని అనుభవిస్తూ, తీవ్ర కుంగుబాటుకు లోనవుతారు. ఇవన్నీ దాంపత్య బంధాన్ని బీటలు వారేలా చేస్తాయి. ఇటువంటి వారిపట్ల ఎలా వ్యవహరించాలంటే, ముందుగా వారి ప్రవర్తనా విధానం, దాని వెనక ఉన్న కారణాలను తెలుసుకోవాలి. వారి చర్యల వెనక ఉన్న ఆలోచనలనూ అర్థం చేసుకోవాలి. ఆయా సమయాల్లో ఆలస్యం చేయకుండా వాళ్ల ప్రవర్తన గురించి వాళ్లతోనే సున్నితంగా వివరించాలి. వాదన లేదా కోపం వ్యక్తం చేయడానికి భయపడు తున్నారేమో తెలుసుకోవాలి. ఏం కావాలనుకుంటున్నారు, భాగ స్వామి ఎలా ఉండాలని కోరుకుంటారు వంటివాటితోవాళ్ల అవసరాలేంటో కూడా అడగాలి. అభిప్రాయ భేదాలెన్ని ఉన్నాయో చర్చించడానికి అవతలి వారిని సిద్ధం చేయాలి.



దంపతులిద్దరూ తమ కోసం కొంత సమ యాన్ని కేటాయించుకోవడం, ఎదుటివారు చెప్పేది పూర్తిగా వినడం భాగస్వామిలో భరోసా నింపుతాయి. వాళ్ల మనసులో ఏముందో స్పష్టంగా తెలుసుకోవచ్చు. ఈ రకమైన ప్రవర్తనను తగ్గించొచ్చు.

# ఆఫీస్‌లో ఫ్రెండ్లీగా, సంతోషంగా..



**మనలో చాలామందికి రోజులో సగం కంటే ఎక్కువ సమయం ఆఫీస్‌లోనే గడిచి పోతుంది. అలాంట ప్పుడు ప్రదేశాన్ని ఆనందంగా, ఆనందంగా మార్చుకుంటేనే ప్రశాంతంగా పనిచేసుకోగలుగుతాం.. పనిలో నాణ్యత, ఉత్పాదకతను అందించగలుగు తాం. ఆఫీస్‌లో సహోద్యోగులతో స్నేహం పెంచుకోవడం ముఖ్యమంటున్నారు నిపుణులు. మరి, అదెలాగో తెలుసు కుందాంరండి..**

- కొంతమంది మన పనేదో మనది.. ఇతరులతో అవసరం లేదన్నట్లుగా వ్యవహరిస్తారు. కానీ కొన్ని పనులకు ఇతరుల సహాయం అవసరం ఉన్నా, లేకపోయినా.. ఆ పనుల బృందంతో కలిసి చేయాల్సి వస్తుంది. ఇలాంటప్పుడు సహోద్యోగులతో సులభంగాపోతేనే పనులు విజయవంతంగా పూర్తవుతాయి. కాబట్టి అందరితో కలిసిపోతూ మీకు సందేహం ఉన్న విషయాల్లో సహోద్యోగుల సలహాలు తీసుకోవడం మంచిది. వాళ్లతో చెలిమి పెరుగుతుంది. పనిలో అనుభవమూ గడిస్తారు.
- ఆఫీస్ పనుల్లో కొంతమంది ఉద్యోగులు చురుగ్గా ఉన్నారు. యాజ మాన్యం నిర్వహించే కొన్ని రకాల యాక్టివిటీల్లో మాత్రం పాల్గొనడానికి ఆసక్తి చూపారు. కానీ సహోద్యోగుల మధ్య స్నేహం పెరగాలంటే అవి ముఖ్యమే అంటున్నారు నిపుణులు. ఈ నెలకోసారి బృంద సభ్యులంతా కలిసి లంచ్/డిన్నార్కి వెళ్లడం, క్యాజువల్గా నిర్వహించే డిబేట్స్‌లో పాల్గొనడం, ఆటలు వ్యాయామాల్లో పాల్గొనడం.. అక్కడ చేయాలి. అప్పుడే సహోద్యోగుల మధ్య కమ్యూనికేషన్ పెరిగి స్నేహ బంధం ఏర్పడుతుంది. ఆఫీస్‌లో వివిధ విభాగాలుంటాయి. కొన్నిసార్లు వాళ్లతోనూ కలిసి పని చేయాలి. కాబట్టి వాళ్లు ఈ కార్యక్రమాలను నిర్వహించడం వల్ల మీరు హాజరు కావడం, మీ బృందం ఏదైనా హాలిడే పార్టీ చేసుకున్నా వాళ్లను ఆహ్వానించడం.. నగరంలో చేస్తే ఆయా విభా గాలకు చెందిన ఉద్యో గులనూ స్నేహం పెంచుకోవచ్చు. !! ఆటలు, వినోదం, వంట చేయడం, పుస్త కపఠనం.. ఇలా ఇద్దరు వ్యక్తుల మధ్య ఏదో ఒక ఉమ్మడి ఆసక్తి ఉంటుంది. లేదంటే బృంద సభ్యుల్లో ఉన్న ఉమ్మడి ఆసక్తేంటో గుర్తించాలి. దీని గురించి పదే పదే సహోద్యోగులతో చర్చించడం, ఒకరి అభిప్రాయాలు మరొకరు పంచుకోవడం.. నిలదీస్తే వాళ్లతో బంధం మరింతగా బలపడుతుంది.

**చేసే పనిలో కావచ్చు..** లేదంటే వ్యక్తిగతంగా కావచ్చు.. కొంతమంది సహోద్యోగులు ఇబ్బంది పడడం గమనిస్తుంటాం. అలాంటప్పుడు చూసీ చూడనట్లుగా కాకుండా.. మీకు చేతనైనంత సహాయం చేయండి. వాళ్లు ఆ సమస్య నుంచి బయటపడే మార్గం చూపండి ఇలా మీరు చేసిన సహాయాన్ని వాళ్ళు తప్పకుండా గుర్తుపెట్టుకుంటారు. ఇద్దరి మధ్య స్నేహం పెరగడానికి ఇదీ ఓ మార్గమే!

- టీమ్‌తో కలిసి బయటికి డిన్నర్/లంచ్‌కి వెళ్లడమే కాకుండా.. మీరూ మీ ఇంట్లో అకేషనల్‌గా ఓ చిన్న పార్టీ ఏర్పాటుచేయచ్చు.. లేదంటే అందరూ కలిసి పాట్లక్ పార్టీ ప్లాన్ చేసుకోవచ్చు. దీనికి కాస్త వినోదాన్ని జోడిస్తే సహోద్యోగుల మధ్య దూరాలన్నీ తొలగిపోయి స్నేహం పెరుగుతుంది.
- ఇంట్లో ప్రత్యేక వంటకాలు, స్నాక్స్ ఆఫీస్కు తెచ్చుకుంటారు కొందరు. అయితే అందరి ముందు తినడానికి మొహమాటపడుతుంటారు. అదే వాటిని తలా కొంచెం సహోద్యోగులతో పంచుకుంటే ఇబ్బంది పడాల్సిన అవసరం ఉండదు.. అప్పుడు ఒక రకమైన ఆహ్లాద కరమైన వాతావరణం ఏర్పడుతుంది. అలాగే దానివల్ల సహోద్యోగులతో స్నేహం కూడా పెరుగుతుంది.



- ఒకరు అందంగా తయారై ఆఫీసక్కు రావచ్చు.. మరొకరు ఫ్యాషనబుల్ డ్రస్ వేసుకొని రావచ్చు.. ఇంకొకరు పనిలో చక్కటి ప్రతిభ కనబర్చచ్చు.. ఇలాంటి వాళ్లను చూసి ఈర్ష్య పడ కుండా.. చక్కటి కాంప్లిమెంట్ ఇవ్వండి. వాళ్లూ హ్యాపీగా ఫీలవుతారు. మీతో సులభంగా కలిసి పోతారు. 1 కొన్ని సంస్థలు 'ఓపెన్ ఆఫీస్ వర్క్ స్పేస్ పద్ధతి'ని పాటిస్తుంటాయి. అంటే, హోదా లతో సంబంధం లేకుండా అందరూ కలిసి ఒకే చోట కూర్చొని పనిచేయడమన్న మా! దీనివల్ల కూడా ఉద్యోగుల మధ్య వాతావరణం పెరుగుతుందంటున్నారు నిపుణులు. అలాగే చేసే పనుల్లో వచ్చిన ఆలోచనల్ని అప్పటికప్పుడే పంచుకోవచ్చు. సందేహాల్ని వెంటనే నివృత్తి చేసుకోవచ్చు. ఇలాంటి స్నేహపూర్వక వాతావరణం మన చుట్టూ ఉంటే ప్రశాంతంగా పని చేసుకోగలుగుతాం. వచ్చే పనిలో నాణ్యత, ఉత్పాదకత పెరుగుతాయి. కెరీర్‌లోనూ ఉన్నత స్థానానికి చేరుకోగలుగుతాం.

# ఆచార, సంప్రదాయాలు

**సంక్రాంతి పండుగను** ఒక్కో ప్రాంతంలో ఒక్కో ఆచార, సంప్రదాయ రీతుల్లో జరుపుకొంటారు. తమిళనాడులోని శివగంగై జిల్లా సలుగైపురం గ్రామంలో మాత్రం కాస్త వైవిధ్యంగా చేసుకుంటారు. అక్కడ ఒక వర్గం ప్రజలు పచ్చైనాచ్చి చిటారి, పొన్నగి అమ్మవార్లను కులదైవాలుగా భావిస్తున్నారు. ఇక్కడి మహిళలు కనుమ రోజున మెట్టెలు, గాజులు... ఇలా ఏ ఆభరణాలు ధరించకుండా కేవలం తెల్లచీర కట్టుకొని, కుండలు తలపై పెట్టుకొని ఆ అమ్మవారి ఆలయాల ముందు పొంగళ్లు డతారు. దేవతల ముందు ధనిక, పేద తేడా లేదు, అందరూ సమానమే అని చాటడమే ఈ ఆచారం వెనక ఉద్దేశమట. అంతే కాదు, ఇక్కడ గుడి ముందు చెరకుతో ఊయల కట్టి అందులో నిమ్మ కాయలు పెట్టి మొక్కులు చెల్లిస్తారు. ఆ తర్వాత వాటిని అక్కడే వేలం వేస్తారు. ఆ కాయలు కొంటే అనుకున్న పనులు జరుగుతాయని ఇక్కడివారి నమ్మకం. దీనితో ఒక్కో నిమ్మకాయ సుమారు రూ. 40 వేలు, చెరకుగడ సుమారు రూ.16 వేలు పలుకుతాయట. అదేవిధంగా సేలం జిల్లా నత్తకరై గ్రామంలో 300ఏళ్ల పురాతన నల్లసేవన్ ఆలయంలో ఐదేళ్లకోసారి పొంగల్ పండుగ రోజున చుట్టుపక్కల గ్రామాలకు చెందిన వివాహిత స్త్రీలు... వింత వేషంలో సూర్యోదయానికి ముందు పొంగళ్లు పెట్టి మొక్కులు తీర్చుకుంటారు. ఆడపిల్లలతో కుమ్మీకూడి ఆడిస్తారు పుదుకోట్టై జిల్లా సెరియలూరు గ్రామంలో ఉన్న ఆడపిల్లలు... బతుకమ్మ తరహా 'కుమ్మీ' అనే జానపద నృత్యాన్ని ఆడతారు. రజస్వల కానీ ఆడపిల్లలు ముందుగా వ్రతం చేసి... సంక్రాంతి రోజున పొంగళ్లు వండి, వాటితో పాటు పువ్వులు, వేప, చెరకు, బెల్లం తదితర పదార్థాలను పెట్టిన వెదురు బుట్టను తలపై పెట్టుకొని ఊరేగింపుగావెళ్లి... సమీప ప్రాంతంలో ఉన్న రాకాచ్చి అమ్మవారి వద్ద పెట్టి కుమ్మీ ఆడతారు. ఆపై పొంగలి తప్ప మిగిలిన వస్తువులను గొయ్యి తీసి పూడ్చి పెడతారు.

ఆధ్యాత్మికం

# సేమియా బొబ్బట్లు



**కావలసినవి:** సేమియా, గోధుమపిండి కప్పుల చొప్పున, పంచదార, కొబ్బరి తురుము ముప్పావు కప్పు చొప్పున, నూనె రెండు స్పూన్లు, నెయ్యి తగినంత, ఉప్పు రుచికి సరిపడా, బాదం, జీడిపప్పు రెండు టేబుల్స్పూన్ల చొప్పున, యాలకుల పొడి అర చెంచా. **తయారీ** ఒక గిన్నెలో గోధుమపిండి, తగినన్ని నీళ్లు, ఉప్పు, నూనె వేసి కలిపిన పిండి మెత్తగా అయ్యిందనుకున్నాక పక్కన పెట్టండి బాదం, జీడిపప్పులను గ్రైండ్ చేయండి కడాయిలో నెయ్యి వేడయ్యాక.. సేమియాను వేయించి.. లేతరంగులలోకి మారాక పళ్లెంలోకి తీయండి. అదే కడాయిలో రెండు కప్పుల నీళ్లను మరిగించి.. అందులో వేయించిన సేమియా, పంచదార వేసి దగ్గర వరకు ఉడికించండి. సెగ తగించి.. కొబ్బరి తురుము, బాదం, జీడిపప్పుల పొడి, యాలకుల పొడి వేసి కలియబెట్టి. నిమిషం తర్వాత సెగ తీసేయండి. సేమియా మిశ్రమం చల్లారాక.. చిన్న బాల్స్ చేయండి గోధుమపిండితో చపాతీ చేసి.. మధ్యలో సేమియా ముద్ద ఉంచి మరోసారి రోల్ చేయండి అన్నీ అయ్యాక.. నేతితో రెండు వైపులా కాల్చుకోండి. అంతే టేస్ట్ సేమియా బొబ్బట్లు తయారై పోతాయి. వీటి మీద కాస్త నెయ్యి రాసుకొని తింటే.. మరింత రుచిగా ఉంటాయి. పంచదార వద్దనుకుంటే బెల్లం వేయొచ్చు. ఒకసారి చేసి చూడండి.. మీకు తప్పకుండా నచ్చుతాయి.

# అరటితో బిపికి చెక్



ఆధునిక జీవనశైలి కారణంగా చాలామంది నడివయసుకు చేరుకునే సరికే అధిక రక్తపోటు (బీపీ) బారినపడుతున్నారు. అయితే, ఫ్రాంటియర్స్ న్యూట్రిషన్ అనే జర్నల్‌లో ప్రచురితమైన ఓ అధ్యయనం ప్రకారం అరటి, యాపిల్ పండ్లు తినేవారిలో ఏ కారణంతోనైనా మరణించే ముప్పు దాదాపు 40 శాతం తక్కువని తేలింది. వారంలో మూడు నుంచి ఆరుసార్లు అరటి, యాపిల్ తింటే మంచిదని ఈ అధ్యయనంలో వెల్లడైంది. అరటిపండ్లలో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది కాబట్టి బీపీ నియంత్రణకు దోహదపడుతుండవచ్చని పరిశోధకులు భావిస్తున్నారు. కానీ పియర్స్, ద్రాక్ష, పైనాపిల్ పండ్ల నుంచి మాత్రం ఇలాంటి ప్రయోజనాలు ఆశించలేమని పరిశోధకులు తెలిపారు.

17-1-25 TERA PAGE 8.qxd:17-1-25 TERA PAGE 8.qxd 1/1/02 6:07 AM Page 1



# 'సంతాన ప్రాప్తిరస్తు' నుంచి స్పెషల్ పోస్టర్ రిలీజ్

విక్రాంత్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా సంతాన ప్రాప్తిరస్తు. ఈ సినిమాను మధుర ఎంటర్ టైన్‌మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్‌పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. అల్లు శిరీష్ హీరోగా ఏబీసీడీ సినిమా, రాజ్ తరుణ్‌తో అహా నా పెళ్లంట అనే వెబ్ సిరీస్ రూపొందించిన దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, ఎక్స్ ప్రెస్ రాజా, ఏక్ మినీ కథ లాంటి చిత్రాలకు స్క్రీన్ ప్లే అందించిన రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే రాస్తున్నారు. మ్యూజికల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌గా సంతాన




ప్రాప్తిరస్తు సినిమా తెరకెక్కుతోంది. మకర సంక్రాంతి పర్వ దినం సందర్భంగా ప్రేక్షకులకు శుభాకాం క్షలు తెలియ జేస్తూ సంతాన ప్రాప్తిరస్తు సినిమా నుంచి స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో హీరో విక్రాంత్, హీరోయిన్ చాందినీ ఆకట్టుకుంటున్నారు. పోస్టర్‌లో ప్రెగ్నెన్సీ కిట్ ఉండటం ఆసక్తి కరంగా ఉంది. ఒక కాంటెంపరరీ ఇష్యూ ను కథలో చూపిస్తూ వినోదాత్మకంగా సంతాన ప్రాప్తిరస్తు సినిమాను రూపొం దిస్తున్నారు దర్శకుడు సంజీవ్ రెడ్డి. ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ క్రియేట్ చేస్తున్న ఈ సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. నటీనటులు విక్రాంత్, చాందినీ చౌదరి, వెన్నెల కిషోర్, అభినవ్ గోమటం, మురళీధర్ గౌడ్, జీవన్ కుమార్, తాగుబోతు రమేష్, రచ్చ రవి తదితరులు, టెక్నికల్ టీమ్: కాస్ట్యూమ్ డిజైనర్స్: అశ్వత్ భైరి, కె ప్రతిభ రెడ్డి, ప్రొడక్షన్ డిజైనర్: శివకుమార్ మచ్చ, సినిమాటోగ్రఫీ: మహి రెడ్డి పండుగుల మ్యూజిక్ డైరెక్టర్: సునీల్ కశ్యప్, డైలాగ్స్: కల్యాణ్ రాఘవ్.

# 'ఆర్‌సి 16'లో రామ్‌చరణ్‌కు జోడీగా జాన్వీ కపూర్

గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్, సెన్సేషనల్ డైరెక్టర్ బుచ్చిబాబు సానా కలయికలో భారీ బడ్జెట్ పాన్ ఇండియా సినిమా రూపొందుతోన్న సంగతి తెలిసిందే. ఉప్పెన వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత బుచ్చిబాబు డైరెక్ట్ చేస్తోన్న సినిమా ఇది. ఆర్‌సి 16గా రూపొందుతోన్న ఈ సినిమా కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం సినిమా షూటింగ్ శర వేగంగా జరుగుతోంది. ఆర్‌సి16లో రామ్‌చరణ్ కు జోడీగా బాలీవుడ్ బ్యూటీ డాల్ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, కరుణడ చక్రవర్తి శివరాజ్‌కుమార్, విలక్షణ నటుడు జగపతి బాబు, మీర్జాపూర్ ఫేమ్ దివ్యేందు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలున్నాయి. ఈ ఎక్స్‌పెక్టేషన్స్‌ను మరింత పెంచుతూ జగపతిబాబు ఆసక్తికరమైన విషయాన్ని తెలియజేశారు. తన పాత్రకు సంబంధించి బిహైండ్ ది సీన్ వీడియోను ఆయన షేర్ చేశారు. అంకిత భావంతో తనకిచ్చిన పాత్రలో ఒదిగిపోయే నటుడిగా జగపతిబాబుకి పెట్టింది పేరు. జగపతి బాబు షేర్ చేసిన వీడియో ఇప్పటికే అందరినీ



ఆకట్టుకుంటోంది. ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ 'చాలా కాలం తర్వాత ఆర్‌సి 16కోసం బుచ్చిబాబు సానా చాలా మంచి పాత్రనిచ్చారు. ఈ సినిమాలో నా లుక్ చూసి నాకెంతో సంతృప్తి కలిగింది' అన్నారు. తాజాగా ఈ వెర్సటైల్ యాక్టర్ సినిమాలో తన లుక్ గురించి చేసిన వ్యాఖ్యలతో అందరిలో మరింత ఆసక్తి, అంచనాలు పెరిగాయి. జగపతిబాబు ఇప్పటి వరకు చూడనటువంటి సరికొత్త అవతార్‌లో మనకు కనిపించబోతున్నారు. ఆర్‌సి 16కు ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎ.ఆర్.రెహమాన్ సంగీతాన్ని అందిస్తున్నారు. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ రత్నవేలు సినిమాటోగ్రఫీని, ప్రొడక్షన్ డిజైనర్‌గా అవినాష్ కొల్ల వర్క్ చేస్తున్నారు. సరికొత్త కథ, కథనాలతో అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను ఇచ్చేలా ఆర్‌సి 16ను రూపొందిస్తున్నారు. సినిమా షూటింగ్, నటీనటులు, సాంకేతిక నిపుణులకు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే తెలియజేస్తామని చిత్ర యూనిట్ ప్రకటించింది.

# 'ప్రొడక్షన్ నం.1'లో పాయల్ రాజ్‌పుత్ ప్రధాన పాత్ర



ఆర్‌ఎక్స్ 100 మూవీతో తెలుగు యూత్ గుండెల్లో బాణాలు దింపింది పాయల్ రాజ్‌పుత్. పంజాబి నుంచి వచ్చిన ఈ ముద్దుగుమ్మ తొలి సినిమాతోనే ఇక్కడ రచ్చ రచ్చ చేసింది. అమ్మడు అందాల ఆరబోత తో స్క్రీన్ అంతా షేక్ అయిపోయింది. ఆ తర్వాత "మంగళవారం" మూవీ సూపర్ హిట్‌తో పాయల్ కు ఇండస్ట్రీలో స్పెషల్ క్రేజీ ఏర్పడింది. కుర్రాళ్లకు హాట్ ఫెవరెట్‌గా మారిపోయింది. ఈక్రమంలో మరో పాన్ ఇండియా మూవీతో వస్తోంది ఈ బ్యూటీ. ఈ సారి ఎవ్వరూ ఎక్స్‌పెక్ట్ చేయలేనంత ఫర్ఫామేన్స్‌తో పాయల్ రాజ్‌పుత్ ప్రధాన పాత్రలో సినిమా టికెట్ ఎంటర్టైన్‌మెంట్స్ అండ్ అర్జున్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ప్రొడక్షన్ నం. 1 చిత్రం సిద్ధం కాబోతుంది. డైరెక్టర్ ముని కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం అందిస్తున్న ఈ మూవీ జనవరి 24న హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో ప్రారంభం కానుంది. ఈ చిత్రంలో పాయల్ రాజ్‌పుత్ పాత్ర చాలా ఎమోషనల్‌గా ఉండబోతోంది. ఈ మూవీ ప్రారంభోత్సవానికి పలువురు సినీ ప్రముఖులు హాజరు కానున్నారు. సినిమాకు సంబంధించిన పూర్తివివరాలు ప్రారంభం రోజు మూవీ మేకర్స్ ప్రకటిస్తారు.

# 'కిల్లర్' మూడో షెడ్యూల్ షూటింగ్

శుక్ర, మాటరాని మోనమిది, ఏ మాస్టర్ పీస్ వంటి డిఫరెంట్ సినిమాలతో మూవీలవర్స్ దృష్టిని ఆకట్టుకుంటున్న దర్శకుడు పూర్వాజ్ కిల్లర్ అనే సెన్సేషనల్ సైఫై యాక్షన్ థ్రిల్లర్ మూవీని రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో ఆయన హీరోగా పాత్రలో నటిస్తుండటం విశేషం. జ్యోతి పూర్వజ్ హీరోయిన్‌గా నటిస్తుండగా, మరో ఇద్దరు హీరోలుగా విశాల్ రాజ్, గౌతమ్ యాక్ట్ చేస్తున్నారు.

ఏయు అండ్ఐ మరియు మెర్జ్ ఎక్స్ ఆర్ సంస్థతో కలిసి థింక్ సినిమా బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు పూర్వాజ్ ప్రజయ్ కామత్, ఎ. పద్మనాభరెడ్డి ఈ కొలాబ్రేషన్‌లో నిర్మాణమవుతున్న రెండవ చిత్రమిది. కిల్లర్ పార్ట్ 1 డ్రీమ్ గర్ల్ మూవీ ప్రస్తుతం రెగ్యులర్ షూటింగ్‌లో ఉంది. ఈ సినిమా మూడో షెడ్యూల్ షూటింగ్ జరుపుకుంటోంది. ఈ షెడ్యూల్‌లో లీడ్ ఆర్టిస్టులంతా పాల్గొంటున్నారు. సినిమాలోని కీలక సన్నివేశాలను ఈ తాజా షెడ్యూల్‌లో చిత్రీకరిస్తున్నారు. లవ్,రొమాన్స్, రివేంజ్, ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్, థ్రిల్లర్ అంశాలతో కిల్లర్ పార్ట్ 1 డ్రీమ్ గర్ల్ సినిమాను రూపొందుతోంది. సరికొత్త సైఫై యాక్షన్ థ్రిల్లర్‌గా కిల్లర్ పార్ట్ 1 డ్రీమ్ గర్ల్ సినిమా ప్రేక్షకులకు మెమొరబుల్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వనుంది. నటీనటులు జ్యోతి పూర్వజ్, పూర్వాజ్, విశాల్ రాజ్, గౌతమ్, తదితరులు. టెక్నికల్ టీమ్: సినిమాటోగ్రఫీ: జగదీశ్ బొమ్మిశెట్టి, మ్యూజిక్ అషీర్ ల్యూక్, సుమన్ జీవరత్నం, వీఎఫ్ఎక్స్, వర్చువల్ ప్రొడక్షన్ మెర్జ్ ఎక్స్ఆర్, పీఆర్ఓ: జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్), బ్యానర్స్: థింక్ సినిమా, మెర్జ్ ఎక్స్ఆర్, ఏయు అండ్ ఐ. నిర్మాతలు: పూర్వాజ్, ప్రజయ్ కామత్, ఎ. పద్మనాభ రెడ్డి.






# 'బ్రహ్మ ఆనందం' టీజర్ లాంచ్ ఈవెంట్

మళ్లీ రావా, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ, మసూద వంటి సూపర్ డూపర్ హిట్ చిత్రాలతో 100శాతం సక్సెస్ రేటుని సాధించి అందరి దృష్టిని ఆకర్షించింది స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ ఈ ప్రొడక్షన్ నుంచి నుంచి రానున్న నాలుగో సినిమా 'బ్రహ్మ ఆనందం'. హాస్య బ్రహ్మ పద్మశ్రీ అవార్డ్ గ్రహీత బ్రహ్మానందం, ఆయన కుమారుడు రాజా గౌతమ్ ప్రధానపాత్రల్లో నటించిన ఈ చిత్రంలో ప్రియా వడ్లమాని, ఐశ్వర్య హోలక్కల్ హీరోయిన్స్‌గా నటించారు. శ్రీమతి సావిత్రి, శ్రీ ఉమేష్ కుమార్ సమర్పకులుగా డెబ్యూ డైరెక్టర్ ఆర్.వి.ఎస్.నిఖిల్ దర్శకత్వంలో రాహుల్ యాదవ్ నక్కా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఫిబ్రవరి 14న రిలీజ్ కాబోతోంది. ఈ క్రమంలో తాజాగా ఈ మూవీకి సంబంధించిన టీజర్‌ను లాంచ్ చేశారు. ఈ మేరకు గురువారం నాడు నిర్వహించిన టీజర్ లాంచ్ ఈవెంట్‌లో.. 'పద్మశ్రీ' బ్రహ్మానందం మాట్లాడుతూ.. 'బ్రహ్మ ఆనందం చిత్రానికి నిర్మాత రాహుల్ మెయిన్ పిల్లర్. వరుసగా మూడు హిట్లు ఇవ్వడం అంటే మామూలు విషయం కాదు. సెట్‌లో ప్రతీ పని దగ్గరుండి చేసుకుంటారు. నిఖిల్ వచ్చీ రావడంతోనే లెన్షన్ పడుతూ కాస్త తేడాగా కనిపించాడు. మీ కోసం, మీ పేరు మీదే సినిమా కథను రాసుకున్నాను అని, మీరు ఒప్పుకోకపోతే సినిమాను చేయను అని కాస్త తడబడుతూ చెప్పాడు. హీరో ఎవరు? అని అడిగా. రాజా గౌతమ్ అని చెప్పారు. ఆ తరువాత వెన్నెల కిషోర్ నుంచి ఫోన్ వచ్చింది. సరదాగా, నవ్వుతూ షూటింగ్ చేశాం. మితేష్ ఫోటోగ్రఫీ అద్భుతంగా ఉంటుంది. శాండిల్య మ్యూజిక్ ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది. వెన్నెల కిషోర్ అద్భుతంగా నటించారు. సెట్‌లో యాక్టింగ్ చేసేటప్పుడే నాకు నవ్వొచ్చేది. ఈ చిత్రంలో అందరూ గొప్పగా నటించారు. నా లెగసీని కంటిన్యూ చేసే వారిలో కిషోర్ ఒకరు. దివిజ ఎంతో సహజంగా నటించింది. ఈ సినిమాకు ఒరూపం రావడానికే ఎన్నెన్నో ట్విస్టులు వచ్చాయి. వాటిపైనే ఓ సినిమా చేయొచ్చు. టీం అందరికీ ఆల్ ది బెస్ట్' అని అన్నారు. వెన్నెల కిషోర్ మాట్లాడుతూ, 'బ్రహ్మ ఆనందం వంటి మంచి చిత్రంలో మంచి పాత్రను నాకు ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. బ్రహ్మానందం అంటేనే కింగ్ ఆఫ్ కామెడీ. గాడ్‌ఆఫ్ కామెడీ. అన్నం ఉడికిందో లేదో ఒక్క మెతుకు చూస్తే చాలన్నట్టు.. ఈ మూవీ ఎలా ఉంటుందో చెప్పడానికి ఈ టైటిల్ చాలు. బ్రహ్మానందంతో షూటింగ్ అంటే.. ఎంతో సరదాగా ఉంటుంది అన్నారు. రాజా గౌతమ్ మాట్లాడుతూ, 'బ్రహ్మ ఆనందం టీజర్‌లోని లాస్ట్ షాట్ ఒక్కటి చూస్తే ఈ సినిమా నాకు ఎందుకు అంత స్పెషల్ అన్నది అందరికీ అర్థం అవుతుంది. మా నాన్నతో ఇలా ఈ సినిమాతో స్క్రీన్ షేర్ చేసుకోవడం చాలా ఆనందంగా ఉంది. మా నాన్న, వెన్నెల కిషోర్‌తో చాలా కంఫర్టబుల్‌గా పని చేశాను. నేను ఈ పాత్రను చేయగలను అని నమ్మకంతో అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్ అన్నారు. డైరెక్టర్ ఆర్వీఎస్ నిఖిల్ మాట్లాడుతూ, 'బ్రహ్మ ఆనందం కథను పట్టుకుని తిరుగుతున్న టైంలో రాహుల్ దొరకడం నా అదృష్టం. నా డైరెక్షన్ టీం ఎంతో సపోర్ట్‌గా నిలిచింది. హీరోయిన్లంతా కూడా చక్కగా నటించారు. వెన్నెల కిషోర్ ఈ చిత్రానికి బ్యాక్ బోన్‌లా నిలిచారు. హీరో రాజా గౌతమ్ అద్భుతంగా నటించారు అన్నారు. ప్రియా వడ్లమాని మాట్లాడుతూ, 'ఇంత మంచిచిత్రంలో నేను నటించినందుకు చాలా ఆనందంగా అనిపిస్తుంది. ఈ మూవీ డెస్టినీ వల్లే నాకు వచ్చింది. ఈ చిత్రం మీ అందరి ఆశీస్సులతో పెద్ద విజయం సాధించాలి' అని అన్నారు.




# ఫిబ్రవరి 26న 'రాక్షస' విడుదల

కన్నడ డైనమిక్ ప్రిన్స్ ప్రజ్వల్ దేవరాజ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం రాక్షస. ఈ చిత్రాన్ని శివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 26న ఒరిజినల్ వెర్షన్ కన్నడతో పాటు తెలుగులోనూ రిలీజ్ చేయనున్నారు. గతంలో శివరాజ్ కుమార్ నటించిన వేద చిత్రాన్ని విడుదల చేసిన ఎంవీఆర్ కృష్ణ రాక్షస ట్రైలర్ నచ్చి తెలుగు రైట్స్‌ను దక్కించుకున్నారు. కంచి కామాక్షి కోల్‌కతా కాళీ క్రియేషన్స్ బ్యానర్‌పై రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు. సంక్రాంతి సందర్భంగా హీరో ఫస్ట్ లుక్‌ను పోస్టర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఇందులో ప్రజ్వల్ దేవరాజ్ డిఫరెంట్ లుక్‌లో కనిపిస్తూ ఆకట్టుకున్నారు. లోహిత్ హెచ్ దర్శకత్వం వహించిన ఈ టైమ్ లూప్ హారర్ చిత్రం నుంచి విడుదలైన ఫస్ట్ లుక్ సినిమాపై ఆసక్తిని పెంచింది. ఈ సందర్భంగా నిర్మాత ఎంవిఆర్ కృష్ణ మాట్లాడుతూ, ఈ చిత్రం ప్రేక్షకులకు థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్‌ను అందిస్తుంది. సంక్రాంతి సందర్భంగా విడుదల చేసిన ఫస్ట్ లుక్ ఫస్ట్ లుక్ పోస్టర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. త్వరలోనే టీజర్ ట్రైలర్‌ను కూడా రిలీజ్ చేస్తాం. మంచి కంటెంట్ ఉన్న చిత్రాలను తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారు. బాగా ఈ చిత్రానికి కూడా ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ దక్కుతుందని నమ్మకం ఉంది" అని చెప్పారు. ఈ చిత్రంలో అరుణ్ రాథోడ్, శ్రీధర్, గౌతమ్, సోమశేఖర్, విహాన్ కృష్ణ తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం: నోబిన్ పాల్, సినిమాటోగ్రఫీ: జైబిన్ పి జాకబ్.

చిత్రం: రాక్షస
నటీనటులు: డైనమిక్ ప్రిన్స్ ప్రజ్వల్ దేవరాజ్, అరుణ్ రాథోడ్, శ్రీధర్, గౌతమ్, సోమశేఖర్, విహాన్ కృష్ణ, జయంత్ తదితరులు.
బ్యానర్: కంచి కామాక్షి కోల్‌కతా కాళి క్రియేషన్స్
నిర్మాత: ఎం వి ఆర్ కృష్ణ
సినిమాటోగ్రఫీ: జైబిన్ పి జాకబ్, సంగీత దర్శకుడు: నోబిన్ పాల్
దర్శకుడు: లోహిత్ హెచ్, పీఆర్వో: వార్త.



# 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' నుంచి మెలోడీ సాంగ్

దక్షిణాది సినీరంగంలోని ప్రముఖ నిర్మాణ సంస్థల్లో ఒకటిగా ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ వరుసగా బ్లాక్ బస్టర్ చిత్రాలను నిర్మిస్తోంది. ఇక వీరి నిర్మాణంలో వచ్చిన 'లవ్ టుడే'తో దర్శకుడు ప్రదీప్ రంగనాథన్ హీరోగా పరిచయం అయిన సంగతి తెలిసిందే. తాజాగా మరోసారి ఈ హిట్ కాంబినేషన్ చేతులు కలిపి రూపొందిస్తోన్న చిత్రమే 'రైజ్ ఆఫ్ ది డ్రాగన్'. ఈ చిత్రానికి కల్పాతి ఎస్.అఘోరం, కల్పాతి ఎస్.గణేష్, కల్పాతి ఎస్.సురేష్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటిస్తోన్న ఈ మూవీని 'ఓరి దేవుడా' ఫేమ్ అశ్వత్ మారిముత్తు డైరెక్ట్ చేస్తున్నారు. ఏజీఎస్ ఎంటర్టైన్‌మెంట్ బ్యానర్‌లో 26వ సినిమాగా 'రైజ్ ఆఫ్ ది డ్రాగన్' రూపొందుతోంది. ఇంతకు ముందు రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ సినిమా అనౌన్స్‌మెంట్‌కు సంబంధించిన వీడియో, రీసెంట్‌గా రిలీజ్ చేసిన రైజ్ ఆఫ్ డ్రాగన్ అనే ఎనర్జిటిక్ సాంగ్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇక తాజాగా ఈ చిత్రం నుంచి ఓ మెలోడీ గీతాన్ని విడుదల చేశారు. లియోన్ జేమ్స్ అందించిన బాణీ, రామజోగయ్య శాస్త్రి సాహిత్యం, శరత్ సంతోష్, శ్రినిష జయసీలన్ గాత్రం ఈ పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ పాటను యూరోప్‌లో షూట్ చేసినట్టుగా లిరికల్ వీడియోని చూస్తే అర్థం అవుతోంది. ఇక ఈ పాట వినడానికే కాకుండా చూడటానికి కూడా ఎంతో ప్లెజెంట్‌గా కనిపిస్తోంది. ఈ ఎమోషనల్ మూవీకి అర్చనా కల్పాతి క్రియేట్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తుంటే ఐశ్వర్యా కల్పాతి అసోసియేట్ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా ఉన్నారు. లియోన్ జేమ్స్ సంగీతాన్ని అందిస్తున్నారు. నికేత్ బొమ్మి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ప్రదీప్ ఇ.రాఘవ్ ఎడిటర్‌గా, ఎస్.ఎం.వెంకట్ మాణిక్యం ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటిస్తోన్న ఈ చిత్రంలో కె.ఎస్.రవికుమార్, మిస్కిన్, వి.జె.సిద్ధు, హర్షత్ ఖాన్, అనుపమ పరమేశ్వరన్, కయాదు లోహర్, మరియం జార్జ్, ఇందుమతి మణికందన్, తేనప్పన్ తదితరులు ఇతర కీలక పాత్రల్లో మెప్పించనున్నారు.



# 'డియర్ కృష్ణ' ట్రైలర్ లాంచ్

పి.ఎన్.బి సినిమాస్ బ్యానర్‌పై రూపొందిన యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్ డియర్ కృష్ణ చిత్రం ట్రైలర్‌ను తాజాగా రైటర్ అండ్ డైరెక్టర్ విజయేంద్ర ప్రసాద్, హీరో శ్రీకాంత్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ ట్రైలర్‌కు సర్వత్ర మంచి స్పందన వస్తుంది. పీఎన్ బలరామ్ రచయిత, నిర్మాతగా, దినేష్ బాబు డైలాగ్స్, స్క్రీన్ ప్లే మరియు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం జనవరి 24న ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రంగం సిద్ధం అయింది. అక్షయ్ హీరోగా నటించిన ఈ చిత్రంలో ప్రేమలు చిత్రంతో తెలుగు వారి హృదయాన్ని కొల్లగొట్టిన బ్యూటీ మమిత బైజు కీలక పాత్రలో నటిస్తుండగా మరో బ్యూటీ ఐశ్వర్య హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ రచయిత విజయేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, డియర్ కృష్ణ ట్రైలర్ చాలా బాగుందన్నారు. ట్రైలర్‌లో ప్రతి షాట్ సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తుందని అని పేర్కొన్నారు. ఈ సినిమాలో ప్రేమలు హీరోయిన్ మమతా బైజు హీరోయిన్‌గా నటించడంతో మంచి అంచనాలు ఏర్ప డ్డాయి అన్నారు. ఈ సినిమా కచ్చితంగా ఘన విజయం సాధించాలని దర్శక నిర్మాతలకు శుభాకాంక్షలు తెలిపారు. సినీ నటుడు శ్రీకాంత్ మాట్లాడుతూ, డియర్ కృష్ణ ట్రైలర్ చాలా బాగుందని, వినూత్నమైన కథతో, వినూత్నమైన రీతిలో ప్రమోషన్స్ చేయడం నచ్చింది అని అన్నారు. రియల్ ఇన్సూరెన్స్ ఆధారంగా ఈ చిత్రాన్ని తలకెక్కించడం మెచ్చుకోదగ్గ విషయం అన్నారు. ఈ చిత్రం మలయాళం తెలుగులో ఒకేసారి విడుదల చేస్తున్నారని ఇలాంటి చిత్రాలు మరెన్నో చేయాలని చిత్ర యూనిట్‌కి శుభాకాంక్షలు విశ్వ హిందూ పరిశత్ వాళ్లు కూడా ట్రైలర్ చూసి మేకర్స్‌ను కొనియాడరు. ఇలాంటి కథలు చాలా అరుదుగా వస్తాయని, కచ్చితంగా డియర్ కృష్ణ చిత్రాన్ని ప్రేక్షకులు విజయవంతం చేస్తారని చెప్పారు. కథాకథనాలలో మాత్రమే కాకుండా, ప్రచార కార్యక్రమాల్లోనూ కొత్తదనాన్ని చూపిస్తోంది టీమ్. తాజాగా మరోక ఆసక్తికరమైన విషయాన్ని వెల్లడించింది. సినిమా టికెట్ బుకింగ్ చేస్తే అక్షరాల పదివేలు గెలుచుకునే అవకాశాన్ని కల్పిస్తుంది. మొదటి 100 టికెట్ల బుకింగ్‌లో ఒక టికెట్‌ను ఎంపిక చేసి ఆ టికెట్ దారుడికి రూ. 10000 క్యాష్ బ్యాక్ కింద బహుమతిగా అందించనున్నట్లు చిత్ర యూనిట్ వెల్లడించింది. ఈ ప్రక్రియను వారం రోజుల పాటు కొనసాగించనున్నట్లు చెప్పారు. యధార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రంపై మంచి అంచనాలు ఉన్నాయి. శ్రీ కృష్ణుడికి, కృష్ణ భక్తుడికి మధ్య జరిగిన ఒక మిరాకిల్ సంఘటనను ను ప్రేరణగా తీసుకొని ఈ చిత్రాన్ని రూపొందిం చారు. నిర్మాణంతర పనులు పూర్తి చేసుకున్న డియర్ కృష్ణ జనవరి24న ప్రేక్షకుల ముందుకు వస్తుంది. సినిమా టికెట్లను బుక్ చేసుకొని మీ అదృష్టాన్ని పరీక్షించుకుంటారని మేకర్స్ అభిప్రాయపడుతున్నారు. చిత్రం: డియర్ కృష్ణ, నటీనటులు: అక్షయ్, మమిత బైజు, ఐశ్వర్య, రచయిత, నిర్మాత: పి.ఎన్. బలరామ్, డైలాగ్స్, స్క్రీన్ ప్లే, డైరెక్షన్: దినేష్ బాబు, సినిమాటోగ్రఫీ: దినేష్ బాబు ఎడిటర్: రాజీవ్ రామచంద్రన్, సంగీతం: హరి ప్రసాద్, లిరిక్స్: గిరిపట్ల, చీఫ్ అసోసియేట్ అండ్ అడిషనల్ డైలాగ్స్: నాగ నందేశ్వర్ గిడుతురి (నందు).



17-1pg10.qxd:17-1pg10.qxd 1/1/02 6:22 AM Page 1





## విజయ్ హజారే ట్రోఫీలో
# ఫైనల్‌కు కర్ణాటక

**ఢిల్లీ:** విజయ్ హజారే ట్రోఫీ 2024-25లో కర్ణాటక ఫైనల్‌కు చేరింది. తొలి సెమీ ఫైనల్లో ఆ జట్టు హర్యానాపై 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన హర్యానా నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 237 పరుగులు చేసింది. హర్యానా ఇన్నింగ్స్‌లో ఎవరూ చెప్పుకోదగ్గ స్కోర్లు చేయలేదు. కెప్టెన్ అంకిత్ కుమార్ (48) టాప్ స్కోరర్‌గా నిలువగా, హిమాన్షు రాణా (44), అనుజ్ థక్రాల్ (23 నాటౌట్), రాహుల్ తెవాటియా (22), సుమిత్ కుమార్ (21),దినేశ్‌బనా(20),అమిత్‌రాణా(15 నాటౌట్), ఆర్ష్‌రంగా (10), నిషాంత్ సంధు (10) రెండంకెల స్కోర్లు చేశారు. కర్ణాటక బౌలర్లలో అభిలాష్ శెట్టి 4 వికెట్లు పడగొట్టగా, ప్రసిద్ధ్ కృష్ణ, శ్రేయస్ గోపాల్ తలో 2 వికెట్లు,హార్దిక్ రాజ్1వికెట్ దక్కించుకున్నారు. 238 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన కర్ణాటక, 47.2 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. దేవదత్ పడిక్కల్ బ్యాటింగ్‌లోనూ సత్తా చాటాడు. పడిక్కల్ 113 బంతుల్లో 8 ఫోర్లు, సిక్సర్ సాయంతో 86 పరుగులు చేశాడు. పడిక్కల్‌కు జతగా స్మరణ్ రవిచంద్రన్ కూడా రాణించాడు. స్మరణ్ 94 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సర్ల సా యంతో 76 పరుగులు చేశాడు. కర్నాటక కెప్టెన్ మయాంక్ అగర్వాల్ ఈ మ్యాచ్‌లో డకౌటయ్యాడు. అనీశ్ 22, కృష్ణన్ శ్రీజిత్ 3 పరుగులు చేసి ఔట్ కాగా, శ్రేయస్ గోపాల్ 23 నాటౌట్‌గా, అభినవ్ మనోహర్ 2 నాటౌట్‌గా కర్నాకటను విజయతీరాలకు చేర్చారు. హర్యానా బౌలర్లలో నిషాంత్ సంధు 2 వికెట్లు పడగొట్టగా, అన్షుల్ కంబోజ్, అమిత్ రాణా, పార్త్ వట్స్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు.

# టీమిండియాకు ఏమైంది?

## స్టార్ల ఫ్లాప్ వెనుక కారణాలు
## హెడ్ కోచ్, బౌలింగ్ కోచ్ ప్లేయర్ల మధ్య గ్యాప్
## భారత్ క్రికెట్ బోర్డు పోస్టుమార్టం

**ఢిల్లీ:** ఆటీమ్ ఇండియాకు అసలేమైంది? ఏరికోరి తెచ్చుకున్నోడే ఎసరు పెట్టేస్తున్నాడా? సమ్‌థింగ్ ఈజ్ గోయింగ్‌రాంగ్. టీం ఇండియాలో ఏదో జరుగుతోంది. ఆసీస్‌తో ఘోర పరాజయం కారణం పేలవమైన ఆట తీరునా? జట్టు రాజుకున్న జగడమా? వీటిపై ఇప్పుడు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ)పోస్ట్‌మార్టమ్ చేపట్టింది.ఆస్ట్రేలియాలో ఘోర పరాజయానికి సెంచరీలు సరే టీమ్ స్పిరిట్ లోపంగా గుర్తించింది. స్టారాధిస్టార్ క్రికెటర్ల ఫ్లాప్ షోకు కారణాలేంటనేదానిపై లోతుగా అధ్యయనం జరుగుతోంది. బోర్డ్ గవాస్కర్ ట్రోఫీ ఆసీసు కైవసం చేసుకుంది. రికార్డుల రారాజులున్న టీమ్ ఇండియాకు ఇంత పేలవ పరిస్థితి ఎందుకని దాపురించిందనేదానిపై ఇప్పటికే సీరియస్‌గా ఉంది. అంతకు ముందు కివిస్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లోనూ అదే టీమిండియా ఫెయిల్ తీరు. బౌండరీలు, సిక్సర్లు బాదుతూ సెంచరీలు కొట్టే హేమాహేమాలున్నా సరే సిరీస్ న్యూజీలాండ్ పరం కావడం, టీం ఇండియా పరాజయంలో ఎందుకు ఉందనేది ఇప్పుడు బీసీసీఐ ముందున్న పెద్ద ప్రశ్న. వీటన్నింటికి కారణం టీమిండియా హెడ్ కోచ్‌కు ప్లేయర్లకు మధ్య గ్యాప్ అనేది గుర్తించింది. రోహిత్‌శర్మ, విరాట్ కోహ్లీ వైఖరితో పాటు,గంభీర్ మోనార్క్‌లా వ్యవహరించడం ఇలా భారత్ క్రికెట్ బోర్డు లోతుగా పరిశీలన చేస్తోంది. అంతేకాకుండా బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్‌తో గంభీర్‌కు విభేదాలు తలెత్తినట్లు వెల్లడవుతోంది. ఆస్ట్రేలియా పర్యటనలో ఓ ప్రాక్టీస్ సెషన్‌కు మోర్నీ మోర్కెల్ లేటుగా రావడం గంభీర్‌కు నచ్చలేదట. దీంతో మైదానంలోనే దక్షిణాఫ్రికా పాస్ట్ బౌలర్‌ను గంభీర్ మందలించాడట. గంభీర్ ప్రవర్తనతో మోర్నీ మనస్థాపం చెందాడని, ఈ క్రమంలో అతడు మిగిలిన సిరీస్‌లో టీమ్‌తో అట్టీముట్టనట్లుగా ఉన్నాడు. ఇక సీనియర్లు కొత్త వాళ్లతో కలిసిపోవడం లేదని, స్టార్ ప్లేయర్స్ తమకు ఫలనా హోటల్‌లోనే బస ఏర్పాటు చేయాలని పట్టుపట్టారని, కొందరు ఆటగాళ్ల గొంతెమ్మ డిమాండ్లు హెడ్ వెయిట్ వైఖరితో హెడ్ కోచ్ గంభీర్‌కు చిర్రెత్తిందనే వాదన ఉంది. డ్రెస్సింగ్ రూమ్‌లోకి ఫ్యామిలీ మెంబర్స్‌ను అనుమతించకపోవడం వల్లే సీనియర్లకు కోపం తెప్పించిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇలాంటి టీమ్‌ను ఇచ్చేదని చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌కు, గంభీర్‌కు మధ్య అంతర్యుద్ధం రాజుకుందని ఇలా వివిధ అంశాలు, విమర్శలు, వారి పనితీరుపై ఫోకస్ పెట్టినట్లు సమాచారం. టీమ్ ఇండియాలో సఖ్యత కొరవడటంతోనే ఆస్ట్రేలియా టూర్‌లో చెత్తగా ఆడారనేది బీసీసీఐ నిర్వహించిన రివ్యూలో బలంగా విశ్వాసం వ్యక్తమ ఐంది. దాంతో టీం ఇండియాలో స్పిరిట్ కొరవడిందనే లుకలుకలు ఉన్నాయనే క్లారిటీకి వచ్చింది. ఇదే సమయంలో కొందరు సీనియర్లు కావాలని తనకు సహకరించడంలేదని గంభీర్ బీసీసీఐ వద్ద వాపోయినట్టు తెలుస్తోంది. ఎట్ ది సేమ్ టైమ్ గంభీర్ వ్యవహార



శైలిపై సీనియర్లు గుర్రుగా వున్నారట. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ-గంభీర్‌కు కొరకాని కొయ్యలుగా మారినట్లు, ఫలితంగా టీమ్‌ను నడిపించడంలో గంభీర్ ఆశించినంత సక్సెస్ కాలేదనేది తెరముందుకు వచ్చింది. ఇవన్నీ కాదన్నట్టు మరో రకమైన చర్చ రచ్చగా మారింది. ప్రతిభ వున్న సరే అంబటి రాయుడిలాంటి వాళ్లకు టీమ్‌లో చోటు దక్కకపోవడానికి కారణం కొందరు సీనియర్లు, వాళ్లకు వంతపాడే సెలక్టర్లే అనే విమర్శలు రావడంతో ఆ దిశగా కూడా అధ్యయనం చేస్తోంది.





## ఖో ఖో ప్రపంచ కప్‌లో..
# భారత్ మహిళల జట్టు విక్టరీ
## పురుషుల జట్టు హ్యాట్రిక్ విజయం

**ఢిల్లీ:** ఖోఖో ప్రపంచ కప్-2025 లో భారత మహిళల, పురుషుల జట్లు జైత్ర యాత్ర కొనసాగిస్తున్నాయి. న్యూఢిల్లీలో ఇరాన్‌పై భారత మహిళల జట్టు అద్భుత ప్రదర్శనతో మరో విజయం సాధించింది. ప్రియాంక ఇంగ్లే నేతృత్వంలోని భారత జట్టు దక్షిణ కొరియాపై ఘన విజయంతో ప్రారంభించింది. తదుపరి భారత మహిళల జట్టు ఆధిపత్యం ఇరాన్‌పై కూడా కొనసాగింది. టాస్ గెలిచిన తర్వాత టర్న్ 1లో భారత్ అటాక్ చేయాలని నిర్ణయించుకుంది. భారత అటాకర్స్ అద్భుతంగా ఆడి 15 మంది ఇరానియన్ డిఫెండర్లను ఔట్ చేసి 48 పాయింట్లు సాధించారు. ఇరాన్ టర్న్ 2లో కేవలం 10 పాయింట్లు మాత్రమే సాధించగలిగింది. భారత్ డిఫెండింగ్‌తో ఇరానియన్ అటాకర్స్‌కు ఎలాంటి ఛాన్స్ ఇవ్వలేదు. టర్న్ 2 ముగిసే సమయానికి, భారత్ ఇరాన్‌పై 52-10 ఆధిక్యంలో ఉంది. మొదటి అర్ధభాగంలో 42 పాయింట్ల ఆధిక్యం సంపాదించింది. రెండో అర్ధభాగం ప్రారంభమైన టర్న్ 3లో, భారత్ మళ్లీ అటాక్‌కు దిగి ఇరానియన్ డిఫెండర్లను దిక్కుతోచని స్థితిలోకి నెట్టివేసింది. భారత్ అదనంగా 44 పాయింట్లు సాధించి, టర్న్ 3 ముగిసే సమయానికి తమ ఆధిక్యాన్ని 92-10కి పెంచుకుంది. టర్న్ 4లో, ఇరాన్ తమ మొత్తం 16 పాయింట్లతో కేవలం ఆరు పాయింట్లు మాత్రమే జోడించగలిగింది. భారత మహిళల జట్టు వరుసగా రెండో మ్యాచ్‌లో 100 పాయింట్లు సాధించింది. అంతకు ముందు జరిగిన తొలి మ్యాచ్‌లో దక్షిణ కొరియాను 157 పాయింట్ల తేడాతో ఓడించింది. టోర్నమెంట్‌లో వరుసగా రెండో విజయంతో భారత మహిళల జట్టు గ్రూప్ ఎ లో ఆరు పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. ఇక భారత పరుషుల జట్టు గ్రూప్ ఎ లో అగ్రస్థానంలో కొనసాగుతోంది. 9 పాయింట్లతో నాకౌట్ దశకు దాదాపుగా అర్హత సాధించింది. భారత్ పెరూపై వరుసగా మూడో విజయం సాధించింది. గ్రూప్ దశలో నేపాల్, బ్రెజిల్‌పై గెలిచింది. ఇప్పటివరకు మూడు మ్యాచ్‌లలో భారత్ అంచనాలకు తగ్గట్టుగా ఆటను కొనసాగిస్తోంది. పెరూతో జరిగిన గ్రూప్ ఎ మ్యాచ్‌లో ప్రతీక్ వైకర్ నాయకత్వంలోని భారత జట్టు ఘన విజయం సాధించింది. టాస్ గెలిచిన భారత్ మొదటి టర్న్‌లో అటాకింగ్ ను ఎంచుకుంది. భారత అటాకర్స్ ఏడు నిమిషాలలో 15 పెరూ డిఫెండర్లను ఔట్ చేశారు. ఆ తర్వాత కూడా మొదటి టర్న్ ముగిసే సమయానికి భారత్ 36 పాయింట్లు సాధించింది. రెండో సగం ముగిసే సమయానికి భారత్ తన ఆధిక్యాన్ని 20 నుంచి 32 పాయింట్లకు పెంచుకుంది. వరుస విజయాలతో భారత్ గ్రూప్ ఎ లో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

## మహిళల టెన్నిస్ టోర్నీలో..
# భాటియా శుభారంభం



**ఢిల్లీ:** అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) డబ్ల్యు 50 మహిళల టోర్నమెంట్లో ఒక్కరు మినహా మిగిలిన భారత క్రీడాకారిణులకు నిరాశ ఎదురైంది. తొలి రౌండ్‌లోనే ప్రత్యర్థుల చేతుల్లో ఓటమి పాలయ్యారు. సింగిల్స్ విభాగంలో భారత్ నుంచి ఏడుగురు బరిలోకి దిగగా రియా భాటియా మినహా, మిగతా ఆరుగురు భమిడిపాటి శ్రీవల్లి రష్మిక, అంకితా రైనా, కర్మన్ కౌర్, ఆకాంక్ష, వైదేహి, వైష్ణవి తొలి రౌండ్లోనే నిష్క్రమించారు. తొలి రౌండ్ మ్యాచ్లో హైదరాబాద్ ప్లేయర్ రష్మిక 1-6, 3-6తో రష్యాకు చెందిన మరియా కొజిరెవా చేతిలో, అంకిత రైనా 1-6, 3-6తో చెక్ రిపబ్లిక్‌కు చెందిన లౌరా సామ్సన్ చేతిలో, కర్మన్ కౌర్ 4-6, 1-6తో హంగేరికి చెందిన పన్నా ఉద్వార్డి చేతిలో, వైదేహి 4-6, 4-6తో రష్యాకు చెందిన తాతియానా ప్రొజోరోవా చేతిలో, వైష్ణవి 6-7 (3/7), 2-6తో స్లొవేనియాకు చెందిన డాలియా జకుపోవిచ్ చేతిలో, ఆకాంక్ష 0-6, 1-6తో చైనాకు చెందిన ఫ్యాన్గాన్ టియాన్ చేతిలో ఓటమి చవిచూశారు. రియా భాటియా 7-6 (7/3), 2-6, 7-5తో జపాన్‌కు చెందిన ఎరి షిమిజుపై విజయం సాధించింది.

## ఓపెన్ వరల్డ్ బ్యాడ్మింటన్ టోర్నీ ప్రిక్వార్టర్ ఫైనల్స్‌లో
# సింధు, అనుపమ

**ఢిల్లీ:** ఇండియా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-750 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత స్టార్ షట్లర్లు పీవీ సింధు, అనుపమ ఉపాధ్యాయ్‌లు ప్రిక్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించి ముందంజలో కొనసాగుతున్నారు. మహిళల సింగిల్స్ తొలి రౌండ్లో మాజీ చాంపియన్ సింధు 21-12, 22-20తో చైనీస్ తైపీకి చెందిన షువో యున్ సుంగ్‌పై గెలిచింది. ఇక భారత్‌కే చెందిన అనుపమ ఉపాధ్యాయ్ ముందంజ వేయగా, మాళవిక బన్సోద్, ఆకర్షి కశ్యప్ తొలి రౌండ్లోనే ఓటమిపాలయ్యారు. అనుపమ 21-17, 21-18తో భారత్‌కే చెందిన రక్షిత శ్రీ పై నెగ్గి ప్రిక్వార్టర్ ఫైనల్ చేరుకుంది. ఇక మాళవిక బన్సోద్ 22-20, 16-21, 11-21తో చైనాకు చెందిన హాన్ యువె చేతిలో, ఆకర్షి కశ్యప్ 17-21, 13-21తో థాయ్‌లాండ్‌కు చెందిన పోర్న్‌పవీ చోచువోంగ్ చేతిలో ఓటమి చవిచూశారు. కాగా పురుషుల సింగిల్స్ విభాగంలో భారత స్టార్స్ లక్ష్య సేన్, హెచ్‌ఎస్ ప్రణయ్, ప్రియాన్షు రజావత్ తొలి రౌండ్‌లోనే నిష్క్రమించగా, కిరణ్ జార్జి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టాడు. తొలి రౌండ్ మ్యాచ్‌లో



లక్ష్యసేన్ 15-21, 10-21తో చైనీస్ తైపీకి చెందిన చున్ యి లిన్ చేతిలో, ప్రణయ్ 21-16, 18-21, 12-21తో చైనీస్ తైపీకి చెందిన లీ యాంగ్ సు చేతిలో, ప్రియాన్షు 16-21, 22-20, 13-21తో జపాన్‌కు చెందిన కొడాయ్ నరోకా చేతిలో పరాజయం పాలయ్యారు. కిరణ్ జార్జి 21-19, 14-21, 27-25తో జపాన్‌కు చెందిన యుషీ తనాకాపై గెలిచాడు. కాగా పురుషుల డబుల్స్ విభాగంలో భారత్‌కు చెందిన సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి ద్వయం ప్రిక్వార్టర్ ఫైనల్‌కు చేరింది. తొలి రౌండ్‌లో సాత్విక్-చిరాగ్ జంట 23-21, 19-21, 21-16తో మలేషియాకు చెందిన వె చోంగ్ మాన్-కాయ్ వున్ తీ జోడీపై నెగ్గారు. అలాగే మహిళల డబుల్స్ తొలి రౌండ్‌లో భారత్‌కు చెందిన ఐదో సీడ్ పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ జోడీ 21-23, 19-21తో జపాన్‌కు చెందిన అరిసా ఇగారిషి-అయాకో సకురామోటో ద్వయం చేతిలో ఓటమిపాలైంది.

# 20% పెరగనున్న రైల్వే బడ్జెట్!

**న్యూఢిల్లీ, జనవరి 16:** 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ ఫిబ్రవరి 1న బడ్జెట్ (యూనియన్ బడ్జెట్ 2024) ప్రవేశపెట్టబడుతుంది. ఇప్పటికే బడ్జెట్‌లో ఏయే రంగాల్లో కేటాయింపులు పెరుగుతున్నాయి, సువేటికి ప్రోత్సాహకాలు లభించే అవకాశం ఉందనే విషయంపై చర్చలు మొదలయ్యాయి. ప్రతీ సంవత్సరం సారించాల్సిన అవసరం ఉందని, ఈసారి బడ్జెట్ భారతీయ రైల్వే కేటాయింపుల్లో పెంపు ఉండొచ్చని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. భారతీయ రైల్వేకు సంబంధించి రానున్న బడ్జెట్‌లో ప్రత్యేక ప్రకటనలు ఉండే అవకాశం ఉంది. మూలధన వ్యయం కేటాయింపులో 15 20 శాతం పెరగవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అందించిన రూ.2,65 లక్షల కోట్ల నుంచి రూ.3 లక్షల కోట్లకు పెరగొచ్చని తెలుస్తోంది. రైల్వే స్టేషన్‌లను ఆధునికీకరించడం, రైళ్లను ప్రవేశపెట్టడం వంటి అంశాల



ను తీసుకోవద్దు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రైల్వేకు కేటాయించిన రూ.2.65 లక్షల కోట్లలో రూ.2 లక్షల కోట్లకు పైగా ఖర్చు చేశాం. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా మిగిలిన మొత్తం ఖర్చు చేస్తాం అని రైల్వే అధికారి తెలిపినట్లు సమాచారం. కొత్త ట్రాక్‌ల నిర్మాణం, ఇప్పటికే ఉన్న వాటిని అప్ చేయడం కోసం అధిక కేటాయింపులు జరుగుతాయి. లోకోమోటివులు, వ్యాగన్లు, కోచ్‌లతో పాటు ముంబయి-అహ్మదాబాద్ హైస్పీడ్ రైల్ కారిడార్, బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్ట్ కోసం మాదిరిగానే ఈసారి కూడా రైల్వే అభివృద్ధికి సహకరించేలా బడ్జెట్ రూపకల్పన ఉండనుందని అంచనాలు ఉన్నాయి. భద్రత, రైళ్ల సామర్థ్యం పెంపుపై దృష్టి ప్రత్యేక కేటాయింపులు ఉంటాయని, దేశీయ ఆర్థికవృద్ధి 2024 ఆర్థిక సంవత్సరంలో 8.2 శాతం ఉండగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 6.4 పరిమితి కావొచ్చని అంచనాలు ఉన్నాయి.

# ఏడేళ్లలో 7 సంస్థలను టార్గెట్ చేసిన హిండెన్‌బర్గ్

**వాషింగ్టన్, జనవరి 16:** అమెరికాకు చెందిన పెట్టుబడి, రీసెర్చ్ సంస్థ హిండెన్ బర్గ్ ప్రస్తుతం క్లోజ్ చేయాలని నిర్ణయించబడింది. సంస్థ వ్యవస్థాపకుడు నాటె యాండర్సన్ దీనికి సంబంధించిన ప్రకటనను వెలువరించారు. ప్రస్తుతం తాము పనిచేస్తున్న ప్రాజెక్టులు ముగిసిన తరుణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. కేవలం 10మంది ఉద్యోగులతో 2012లో స్థాపించబడిన ఈ సంస్థ అనేక కంపెనీలు అకౌంటింగ్ లోపాలు లేదా చేస్తున్న తప్పులను బయటపెట్టింది. ఈ క్రమంలో టార్గెట్ చేయబడిన అనేక కంపెనీల మార్కెట్ విలువను కరిగించేంది. 1937లో జర్మనీకి చెందిన హిండెన్‌బర్గ్ ఎయిర్‌షిప్ న్యూజెర్సీ లోకి ఎగురుతున్నప్పుడు మండిన హైప్రొఫైల్ ప్రమాదం పేరు మీద హిండెన్‌బర్గ్ అనే పేరు పెట్టారు. హిండెన్‌బర్గ్ కంపెనీ టార్గెట్ చేసిన 7పెద్ద కేసుల వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.. ముందుగా 2023 జనవరి చివరిలో భారతీయ వ్యాపార దిగ్గజం అదానీ గ్రూప్ కంపెనీల వ్యాపారాలపై హిండెన్ బర్గ్ తీవ్ర ఆరోపణ లు చేసింది. ఇది అదానీ కంపెనీల మార్కెట్ విలువను వేల కోట్ల మేర కరిగించేసింది. అయితే తర్వాతికాలంలో పెట్టుబడిదారుల్లో నమ్మకాన్ని నింపటంతో స్టాక్స్ తిరిగి నష్టాల నుంచి





పుంజుకోగలిగాయి. అలాగే భారతీయ స్టాక్ మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెబీ చీఫ్ మాదబీ పూరీబుచ్, ఆమె భర్త దవెల్ బుచ్ అదానీకి సహకరించారంటూ ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. 2020లో నికోలాకంపెనీ ఎలక్ట్రిక్ ట్రక్కుల తయారీలో తన వద్ద టెక్నాలజీ ఉందని పెట్టుబడిదారులను మోసం చేసినట్లు హిండెన్ బర్గ్ బయటపెట్టడంతో సఫలమైంది. కంపెనీ విడుదల చేసిన వీడియోలో అధిక వేగం సాధించి నట్లు చూపటాన్ని అబద్ధంగా రుజువు చేసింది. అలాగే 2023లో హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఇకాన్ ఎంటర్‌ప్రైజెస్ ఆర్థికనివేదికలపై విమర్శించింది. కంపెనీ తన పెట్టుబడిదారులకు అతిగా అంచనా వేసి డివిడెండ్‌లను చెల్లించడానికి పోంజీ లాంటి నిర్మాణంపై ఆధారపడిందని హిండెన్‌బర్గ్ ఆరోపించింది. దీంతో కంపెనీ షేర్ల పతనం దాదాపు 3 బిలియన్ డాలర్ల మేర ఇకాన్ నికర విలువ తగ్గటానికి దారి తీసింది. 2023లో కంపెనీ బ్లాక్ ఇంక్ కంపెనీలో కలిగి ఉన్న షార్ట్ పొజిషన్లను బహిర్గతం చేసింది. ట్విట్టర్ సహ వ్యవస్థాపకుడు జాక్ డోర్సే నేతృత్వంలోని చెల్లింపుల సంస్థ తన వినియోగదారుల సంఖ్యను ఎక్కువగా చూపించిందని, కస్టమర్‌అక్విజిషన ఖర్చులను తక్కువగా చూపించిందని ఆరోపించింది. క్రెడిట్ కార్డ్ పరిశ్రమను కదిలించే లక్ష్యంతో 2009లో తన శాన్‌ఫ్రాన్సిస్కో అపార్ట్‌మెంట్‌లో బ్లాక్‌ను సహ స్థాపించిన డోర్సేకి ఈ చర్య ఒక సవాలుగా భావించబడింది. 2022లో హిండెన్‌బర్గ్ ట్విట్టర్ ఇంక్‌లో షార్ట్, లాంగ్

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు





**ముంబై, జనవరి 16:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా మూడో రోజూ లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో సానుకూలసంకేతాల మధ్య ఉదయం లాభాల్లో ప్రారంభమైన మార్కెట్లు రోజంతా అదే బాటలో పయనించాయి. ముఖ్యంగా పవర్, మెటల్ షేర్లలో కొనుగోళ్లతో సూచీలు రాణించాయి. చివరికి సెన్సెక్స్ 318 పాయింట్లు పెరిగి 77,042.82 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 98.60 పాయింట్లు లాభపడి 23,311.80 పాయింట్ల వద్ద నిలిచింది. అదానీ పోర్ట్స్, ఎస్‌బిఐ, బజాజ్ ఫిన్‌సర్వ్, భారతీ ఎయిర్‌టెల్, టాటా మోటార్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, మారుతి సుజుకి, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి షేర్లు లాభపడ్డాయి. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, నెస్లే ఇండియా, ఇన్ఫోసిస్, హిందుస్థాన్ యూనిలీవర్, ఐటిసి, టిసిఎస్, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 81.86 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 2,735.40 డాలర్ల వద్ద కొనసాగింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.86.56 వద్ద స్థిరపడింది.

# ఒక్క రోజులో వేల కోట్లు పోగొట్టుకున్న శివ్ నాడార్

**ముంబై, జనవరి 16:** భారత దేశంలో ముఖేష్ అంబానీ, గౌతమ్ అదానీ వంటి చాలా మంది బిలియనీర్లు ప్రపంచపు అత్యంత సంపన్నుల లిస్టులో చోటు దక్కించుకున్నారు. అయితే శివ్ నాడార్ మాత్రం దాతృత్వానికి అతీతంగా నిలిచే వ్యాపారవేత్త. శివ్ నాడార్ హెచ్‌సిఎల్ టెక్ ఛైర్మన్. తాజాగా హెచ్‌సిఎల్ టెక్ కంపెనీ షేరు ధర పడిపోవడంతో శివ నాడార్ మొత్తం సంపద విలువ కూడా భారీగా క్షీణించింది. దీంతో 14 జనవరి మంగళవారం రోజున అతని సంపద విలువ రూ.46,485 కోట్లకు తగ్గింది. హెచ్‌సిఎల్ టెక్



షేరు ధర 9శాతం తగ్గడంతో శివ్ నాడార్ సంపద విలువ కూడా భారీగా క్షీ ణించింది. దేశంలోని అతిపెద్ద ఐటీ కంపెనీల్లో ఒకటైన హెచ్‌సిఎల్ టెక్ డిసెంబర్ 2024 త్రైమాసికఫలితాలను ప్రకటించిన తర్వాత షేర్లు పడిపోయాయి. షేర్‌మార్కెట్ ఆశించిన స్థాయిలో బిజినెస్ గ్రోత్ లేకపోవడమే ఇందుకు ప్రధానకారణం. బిఎస్‌ఇలో షేరు ధర 8.63శాతం తగ్గి రూ.1,813.95కి చేరుకుంది. నేషనల్ స్టాక్‌ఎక్స్ఛేంజీలో ఈ షేరు 8.51శాతం పడి పోయి రూ.1,819.95 వద్ద ముగిసింది. దీనితో బిఎస్ఇని అండ్ ఎన్‌ఎస్‌ఇలలో లిస్టెడ్ కంపెనీలలో హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ అతిపెద్ద క్షీ ణత నమోదు చేసింది. దీంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.4,92,245.28 కోట్లకు పడిపోయింది. హెచ్‌సిఎల్ మార్కెట్ క్యాప్ రూ.4,92,475 కోట్లకు పెరిగింది. ఇంత భారీ తగ్గుదల ఉన్నప్పటికీ ఫోర్బ్స్ నివేదిక ప్రకారం శివ నాడార్ రియల్ టైం మొత్తం సంపద విలువ 39.4 బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ. 3,40,793 కోట్లు. 79 సంవత్సరాల వయస్సుగల శివ్ నాడార్ కేవలం టెక్ మాగ్నెట్ మాత్రమే కాదు, భారతదేశ అత్యంత ఉదారమైన పరోపకారి కూడా. నవంబర్‌లో విడుదల చేసిన నివేదికప్రకారం అతను 2024లో ప్రతి రోజు రూ.5.9కోట్లకు సమానమైన రూ.2,153 కోట్లను విరాళంగా ఇచ్చాడు. అతను భారతదేశ అత్యంత ఉదారమైన పరోప కారిగా గుర్తింపు పొందడం ఐదేళ్లలో ఇదిమూడోసారి. స్టాక్‌మార్కెట్ అస్థిరత ఫలితంగా హెచ్‌సిఎల్ టెక్ వాల్యుయేషన్‌లో తాత్కాలికంగా తగ్గుదల ఏర్పడినప్పటికీ, భారతదేశ ఐటి రంగానికి శివ్ నాడార్ చేసిన కృషి ఇంకా అతని దాతృత్వ సేవల కారణంగా అతనిని నిజమైన మార్గదర్శకుడిగా అలాగే భవిష్యత్ తరాలకు రోల్ మోడల్‌గా నిలిపింది.

# సియట్, నెట్‌వర్క్ 18 లాభాలు డౌన్

**ముంబై, జనవరి 16:** టైర్ల తయారీ దిగ్గజం సియట్ (సీట్) లిమిటెడ్ ఈ ఆర్థిక సంవత్సరం(202425) మూడో త్రైమా సికంలో ఆసక్తికర ఫలితాలు వెల్లడయ్యాయి. కన్సాలిడే టెడ్ ప్రాతిపదికన అక్టోబర్‌డిసెంబర్(క్యూ3)లో నికర లాభం 46 శాతంపైగా క్షీణించి రూ.97 కోట్లకు పరి మితమైంది. పెరిగిన ముడిసరుకుల వ్యయాలు లాభాలను దెబ్బతీశాయి.ఇదేకాలంలో రూ.181 కోట్లుపైగా ఆర్జించింది. మొత్తం ఆదాయం మాత్రం రూ.2,963కోట్ల నుంచిరూ.3,300 కోట్లకు ఎగసింది. అయితే మొత్తం వ్యయాలు రూ.2,739కోట్ల నుంచి రూ.3,176 కోట్లకు పెరిగాయి. ముడిసరుకుల వినియోగ వ్యయాలు రూ.1,695 కోట్ల నుంచి రూ.2,117 కోట్లకు ఎగశాయి. అన్ని విభాగాల్లోనూ పటిష్ట ఆర్డర్ బుక్‌ను కలిగి ఉంది కంపెనీ ఎండీ, సీఈవో అర్నాబ్ బెనర్జీ. స్థిరమైన డిమాండ్ కారణంగా ఆదాయంలో వృద్ధి కొనసాగే వీలున్నట్లు అంచనా వేయబడింది. ప్రయివేట్‌రంగ సంస్థ నెట్‌వర్క్18మీడియా ఇన్వెస్ట్మెంట్స్ ఈ ఆర్థిక సంవత్సరం(2024-25) మూడో త్రైమాసికంలో భారీ నష్టాలు చవిచూసింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన అక్టోబర్-డిసెంబర్‌లో రూ.1,400 కోట్లనష్టం ప్రకటించింది. అయితే





అనుకోని పద్దులకు ముందు దాదాపు రూ.26కోట్ల నికర లాభం ఆర్జించినట్లు కంపెనీ కనుగొన్నట్లు. అనుబంధ సంస్థల గుర్తింపురాదు. 1,426 కోట్ల నష్టం నమోదైనట్లు. వీటిని ప్రొవిజనల్గా మదింపు చేసినట్లు తెలియజేసింది. స్టార్ ఇండియాతో అనుబంధ కంపెనీ వయాకామ్ 18విలీనం కారణంగా (2023-24) ఫలితాలను పోల్చదగినదని, కాగా మొత్తం ఆదాయం రూ.1,361 కోట్లకు చేరింది. స్టాండలోని ఆదాయం రూ.476 కోట్లను అధిగమించింది.

# వాణిజ్యం

## పాత పన్ను విధానం తొలగింపు?

**ముంబై, జనవరి 16:** కేంద్ర ప్రభుత్వం 2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఫిబ్రవరిలో ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌లో పాత వ్యక్తిగత ఆదాయపు పన్ను విధానంపై కీలక నిర్ణయాలు తీసుకోనుందని సమాచారం. క్రమంగా ఈ పాత పన్ను తొలగించే ప్రకటనలు ప్రభుత్వం యోచిస్తోంది. కొత్త పన్ను విధానాన్ని ఆర్థిక పన్ను దారుల ఎంపికగా మార్చే లక్ష్యంతో మంత్రి నిర్మలా సీతారామన్ రోడ్ మ్యాప్‌ను ప్రకటించే అవకాశం ఉంది. ఇప్పటివరకు పన్నుదారులు పాత, కొత్త విధానాల్లో ఏదైనా ఎంచుకునే వీలుంది. ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే ఇకపై వెసులుబాటు ఉండదని నిపుణులు చెబుతు న్నారు. 2021 ఆర్థిక సంవత్సరంలో ప్రవేశ పెట్టిన కొత్త పన్ను విధానం తక్కువ పన్ను రేట్లను అందిస్తుంది. కానీ పాత పన్ను విధానం లో ఉన్నన్ని మినహాయింపులు మాత్రం కొత్త విధానంలో లేవని కొందరు అభిప్రాయపడుతు





న్నారు. ఈ విధానంలో ప్రభుత్వం తీసుకొచ్చిన తక్కువ రేట్లకు పన్నుదారులు ఆకర్షితులయ్యా రు. వీరిని మరింత ప్రోత్సహించడానికి కొత్త శ్లాబ్‌లను తీసుకురావాలని ప్రభుత్వం వద్ద ప్రతి పాదనలు ఉన్నాయి. ప్రస్తుత విధానంలో ఏడాదికి రూ.3 లక్షల వరకు ఆదాయంపై పన్ను మినహాయింపు ఉంది. ఈ పరిమితిని రూ.4లక్షలకు పెంచే అవకాశంఉంది. మొదటి శ్లాబుగా ఉన్న రూ.3లక్షల నుంచి రూ.6 లక్షల పరిధిని రూ.4 లక్షల నుంచి రూ.7 లక్షలకు సర్దుబాటు చేయవచ్చు. కొత్త విధానం చాలా మందికి అనుకూలంగా ఉంటుంది, ఇంటి అద్దె భత్యం, పెట్టుబడులు, గృహ రుణ వడ్డీ వంటి వివిధ మినహాయింపు లు, వాటి వల్ల కలిగే ప్రయోజనం పొందే అవకాశం పాత విధానంలో మెరుగ్గా ఉండేదనే వాదనలు ఉన్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.